సాహితీ గత వారం వార్తలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
12-4-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 70 పేజీలు: 16 వెల: 6.50

## అమెరికాపై చైనా 125% సుంకాలు

## అన్నాడిఎంకెతో బిజెపి పొత్తు

5లో


శుక్రవారం ఒంటిమిట్ట కోదండరాముని కళ్యాణంలో భక్తులకు మాంగల్యం చూపుతున్న పురోహితుడు

## వైభవంగా ఒంటిమిట్ట సీతారాముల కళ్యాణం

### పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సిఎం చంద్రబాబు దంపతులు



పట్టు వస్త్రాలు తీసుకు వెళుతున్న సిఎం చంద్రబాబు నాయుడు దంపతులు

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** కల్యాణ వైభోగమే..శ్రీ సీతారాముల కళ్యాణ వైభోగమే అన్నట్లు ఒం టి మిట్టలో కోదండరాముని కల్యాణం >>2

## అందరికి అందుబాటులోకి 'కృత్రిమ మేధ'

### ప్రతి ఇంటిలో ఎఐ ప్రొఫెషనల్ ఉండాలి

### ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు ప్రోత్సాహం: సిఎం చంద్రబాబు



**విజయవాడ, ఏప్రిల్11 ప్రభాతవార్తప్రతినిధి:** పరిపాలనా వ్యవస్థలో సంస్కరణలో సాంకేతికతకు ప్రజాభ్యున్నతిని కాంక్షించే ప్రాధాన్యతను ఇస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సామాజిక వ్యవస్థలో చోటు చేసుకుంటున్న పరిణామాలన్నింటిని గమనించాల్సిన అవసరం ఉందని ఇందుకు అనుగుణంగా సాంకేతికంశాల్లో చోటు చేసుకుంటున్న నూతన ఆవిష్కరణలను వినియోగించుకోవాలన్నారు.దీనిని అతి కీలకంశంగా గుర్తించాలన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబంలో ఒక ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(కృతిమ మేధో) ప్రొఫెషనల్ ఉండాలనేదే ప్రభుత్వ ఆశయమని ప్రతి కుంటుంబంలోనూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను విరివిగా ఉపయోగించుకునేలా ఏఐని రాష్ట్రంలో పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఆయన నేడు ఉండవల్లి కార్యాలయంలో మహాత్మాజ్యోతిబా పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మీడియాతో ఇష్టాగొష్టి నిర్వహించారు. రాష్ట్రంలో సామాన్యులు సైతం ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నది తమ ప్రభుత్వ ఆశయమన్నారు.ముఖ్యంగా జ్యోతిరావు పూలే ఆశయాలకనుగుణంగా పేద వర్గాలకు విద్యను,ఉన్నత విజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.విదేశాల్లో చదువుకునే వారికి రూ.15 లక్షలు సాయం చేస్తున్నామని అన్నారు. సివిల్స్, గ్రూప్స్ పరీక్షలు రాసే వారికి అండగా ఉన్నామని తెలిపారు. అమరావతిలో సివిల్స్ కోచింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని, బ్యాచ్‌కు 500 చొప్పున కోచింగ్ ఇస్తామని వెల్లడించారు. ఆదరణ3 కింద ఏటా రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేస్తామని పేర్కొన్నారు. బీసీలకు అండగా ఉంటామన్నారు. వారి సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.అట్రాసిటీ యాక్ట్ ద్వారా ఎస్సీ, ఎస్టీలకు ఎలా అయితే రక్షణ కల్పిస్తున్నామో, త్వరలో బీసీల కోసం ప్రత్యేకంగా రక్షణ చట్టాన్ని తీసుకువస్తాం. దీనిపై సబ్ కమిటీ వేశాం. ఆ నివేదిక ఆధారంగా చట్టాన్ని రూపొందిస్తాం. స్థానిక సంస్థల్లో బీసీలకు మేం 34 శాతం రిజర్వేషన్లు ఇస్తే, గత ప్రభుత్వ హయాంలో 24 శాతానికి తగ్గించారు. మేం మళ్లీ 34 శాతానికి మళ్లీ రిజర్వేషన్ పెంచుతామన్నారు.నామినేటెడ్ పోస్టుల్లో 33 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేస్తాం.ఉన్నత విద్యసాంకేతిక రంగాల్లో బీసీలకు అండగా ఉంటామన్నారు. ఒకప్పుడు ఐటీని మనం సొంతం చేసుకున్నామని, ఇప్పుడు ఏఐని పెద్ద ఎత్తున ఉపయోగించుకుంటే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చన్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తే అదే వారికి చివరిరోజు అని హెచ్చరించారు. తప్పులు చేసేవారి పట్ల చండశాసనుడిగా ఉంటానని, వైఎస్సార్సీపీ హయాంలో రాష్ట్రంలో స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదని మండిపడ్డారు. తప్పు చేసిన వారిని శిక్షించే బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వంలో టెక్నాలజీని ఉపయోగించుకోవడం వల్ల పనితీరు మెరుగవుతుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించగలుగుతామని, సత్ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు ఏ విధంగా చేరుతున్నాయి, ఎక్కడైనా లోపాలున్నాయా.ఉంటే ఎందు కున్నాయి, దానికి పరిష్కార మార్గాలేమిటి అనేవి >>2

## నేడే ఇంటర్ ఫలితాలు

### వాట్సాప్‌లోనూ లభ్యం

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదలకు ముహూర్తం ఫిక్స్ అయింది. ఈ నెల12వ తేదీన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు విడుదల కానున్నాయి. శనివారం ఉదయం 11గంటలకు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు వెల్లడిస్తామని మంత్రి నారా లోకేశ్ సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా వెల్లడించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు అయిన తరువాత నుంచి వీలైనంత వేగంగా ఫలితాలు విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేశారు. ఏప్రిల్ 6నాటికే మూల్యాంకనం పూర్తైనట్లు తెలుస్తోంది. ఆ తర్వాత కంప్యూట రీకరణ వర్క్ పూర్తిచేశారు. దీనికి ఐదారు రోజులు సమయం పట్టింది. ఈ సారి >>2

### చంద్రబాబు నివాసంపై దాడికేసులో

## సిఐడి విచారణకు జోగి రమేష్

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి జోగి రమేశ్ తెలుగుదేశం అధినేత చంద్రబాబు నివాసంపై దాడి కేసులో సిఐడి విచారణకు హాజరయ్యారు. ఆయనతో సహా ఐదుగురు నిందితులు కూడా హాజరయ్యారు. శుక్రవారం ఉదయం విజయవాడ రీజనల్ సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. ప్రస్తుతం అధికారులు వారిని విచారిస్తున్నారు. వైకాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రెచ్చిపోయిన రమేష్ భారీ కాన్వాయ్‌తో ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంపైకి దూసుకుని వెళ్లడం,తీవ్రస్థాయిలో ఆందోళనకు దిగడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ కేసు దర్యాప్తును సీఐడీకి అప్పగించింది. విజయవాడలోని తమ కార్యాలయంలో హాజరు కావాలని రమేశ్‌కు సీఐడీ నోటీసులు జారీ చేసింది. వైకాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా అప్పటి ప్రతిపక్షనేతగా ఉన్న చంద్రబాబు ఇంటికి >>2

## వారం పాటు వర్షం

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు మండుతున్న నేపథ్యంలో వాతావరణశాఖ రాగల రోజుల్లో వాతావరణం చల్లబడే అవకాశాలున్నట్లు వెల్లడించింది. రాష్ట్రంలో వారం రోజులపాటు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. కోస్తా, రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాజస్థాన్-కోస్తాంధ్ర మధ్య ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. హిమాలయ ప్రాంతం నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు మరో ద్రోణి విస్తరించి ఉంది. వీటి ప్రభావంతో రాగల వారం రోజులు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఉష్ణోగ్రతలు సాధారణంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వాతావరణ హెచ్చరికలకు తగినట్లుగానే కృష్ణా,ఎన్టీఆర్, గుంటూరు, ఉమ్మడి గోదావరి, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ ప్రాంతాల్లో గత రెండు రోజులుగా సాయంత్రం సమయంలో సాధారణ వర్షాలు కురుస్తున్నాయి.శుక్రవారం కుడా అనేక జిల్లల్లో వాతావరణ పరిస్థితులు చల్లబడ్డాయి.

## ఖర్చు లేకుండా పట్టా రిజిస్ట్రేషన్

### రెండేళ్లలో ఇంటి పట్టా అమ్ముకునే హక్కు

### మంగళగిరిలో 'మన ఇల్లు-మన లోకేష్'లో మంత్రి నారా లోకేష్

**మంగళగిరి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చులేకుండా ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, రెండేళ్లలో ఇంటి పట్టా అమ్ముకునే హక్కు కూడా వస్తుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మన ఇల్లుమన లోకేష్ కార్యక్రమంలో భాగంగా నాలుగోరోజు మధ్యాహ్నం మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సభలో తాడేపల్లి మహానాడు ప్రాంతానికి చెందిన 430 మంది పేదలకు శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. నేడు మొత్తం 1030 పేదకుటుం బాలకు శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ 2019లో నేను తీసుకున్న నిర్ణయం నా జీవితాన్ని మార్చేసింది. 2019లో మంగళగిరిలో పోటీ చేయాలని నిర్ణయించుకున్నా. నేనేంటో మీకు తెలియదు. మీ సమస్యలేంటో నాకు అర్థంకాలేదు. ఫలితంగా 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. దీంతో కసిగా పనిచేసి మంగళగిరి ప్రజల మనస్సు గెలుచుకోవాలని భావించా. ఆ విధంగానే చేశా అన్నారు.ఈ నెల 13వ తేదీన


మంగళగిరిలో ఇంటిపట్టాలు అందజేస్తున్న మంత్రి లోకేష్

ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరు గుతుంది. ఏడాదిలోగా పూర్తిచేస్తాం. భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వాటర్ పైప్ లైన్, భూగర్భ గ్యాస్, భూగర్భ కరెంట్ అందిస్తాం. లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని కూడా అభివృద్ధి చేస్తాం. పార్కులు, చెరువులు అభివృద్ధి చేస్తాం. పిల్లలు ఆడుకునేందుకు క్రికెట్ టర్ఫ్‌లు, బాస్కెట్ బాల్ కోర్టులు ఏర్పాటుచేస్తాం.

**రూ.300 కోట్లతో రిటైనింగ్ వాల్:** తాడేపల్లిలో హెల్త్ క్లినిక్ ఏర్పాటుచేయడం జరిగింది. ఆరోగ్యంగా ఉండాలంటే అందరం నడవాలి. గంట సేపు వ్యాయామం చేయాలి. నడవాలంటే పార్క్ లు కావాలని ఆనాడు అడిగారు. కొన్ని వార్డుల్లో పార్క్ లు నిర్మిస్తున్నాం. ఇటీవల మంగళగిరిలో ఎస్ఎల్ఎన్ పార్క్ ను ప్రారంభించాం. మరో 6 పార్క్ లు సిద్ధమవుతున్నాయి. 31 కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని ఆనాడు కోరారు. అందులో 17 భవనాలకు భూములను కూడా గుర్తించాం. రెండుభవనాల పనులు కూడా పూర్తికాబోతున్నాయి. వాటిని త్వరలోనే ప్రారంభించబోతున్నాం. >>2


శుక్రవారం వారణాసి పర్యటనలో ప్రధాని మోడీకి జ్ఞాపికను బహూకరిస్తున్న యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్

## సొంతకుటుంబాల వృద్ధి కోసమే అధికారం

2లో

### విపక్షాలపై వారణాసిలో ప్రధాని మోడీ ధ్వజం

## విజయవాడ మెట్రో రైలుకు భూసేకరణ

**విజయవాడ ఏప్రిల్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుకు భూసేకరణ పనిలో అధికారులు సమయాత్తమయ్యారు.ప్రాజెక్టు రూపకల్పనకు గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాల పరిధిలో అవసరమైన భూసేకరణకు సర్వే ప్రారంభించారు.ఇందుకు సంబంధించిన వివిధ అంశాలపై అధికారుల చర్యలు చేపట్టారు. గన్నవరం కేసరపల్లిలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, రెవెన్యూ అధికారుతలో కలిసి విజయవాడ మెట్రో చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ జీపీ, రంగారావు పర్యటించారు. బస్టాండ్ హెచ్‌సీ ఎస్, కేసరపల్లి కూడలిలో 12:42 మీటర్ల నిష్పత్తితో నిర్మించనున్న మెట్రో స్టేషన్‌లకు >>2

## పిపిపి విధానంలో వైద్య కళాశాలల నిర్మాణానికి కమిటీ

**విజయవాడ ఏప్రిల్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** పీపీపీ విధానంలో వైద్య కళాశాలల నిర్మాణం చేపట్టాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది.ఈ క్రమంలో వైద్యకళాశాల నిర్మాణానికి ముందుకు వచ్చేవారితో రాయితీ ఒప్పందాలపై రాష్ట్ర ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. పీపీపీ విధానంలో ఆస్పత్రుల నిర్మాణంపై కేపీఎంజీ కన్సల్టెన్సీ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ నివేదికపై కమిటీ అధ్యయనం చేయనుంది. వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ నేతృత్వంలో కమిటీని ఏర్పాలు చేస్తూ వైద్యారోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీలో ఏపీఎంఎస్ఐడీసీ, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు, వైద్యవిద్యా డైరెక్టర్ ఉంటారు.

## బిసి సంక్షేమానికి రూ.48వేల కోట్లు

### ఆదరణ-3కు వేయి కోట్లు, త్వరలో బిసి రక్షణ కమిటీ: సిఎం చంద్రబాబు

**ఆగిరిపల్లి, ఏప్రిల్11,ప్రభాతవార్త :** దేశంలో వెనుకబడిన వర్గాలకు సంక్షేమం,విద్యా,ఉపాధి అందించడంలో తెలుగుదేశం ప్రభుత్వమే గత నాలుగు దశాబ్దాలుగా రికార్డు స్థాయిలో సేవలు అందించిందని ఏటా 48వేల కోట్లతో బీసిలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నారు. నూజివీడు డివిజన్ ఆగిరిపల్లి మండలం, వడ్లమాను గ్రామంలో శుక్రవారం ప్రజావేదిక నుండి ఆయన మాట్లాడారు. సుపరిపాలనకు నాంది పలుకుతూ అన్నీ వర్గాలకు న్యాయం చేస్తున్నామన్నారు.జ్యోతిరావు పూలే 198 జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సభలో ముఖ్యమంత్రి స్ఫూర్తిదాయక నేతలను గుర్తిచేసుకున్నారు.రాబోయే ఆదరణ-3కు వేయి కోట్లు మంజూరుచేయడం జరిగిందన్నారు. చేనేత రంగానికి 896 కోట్లు సబ్సిడీగా ఇవ్వడం జరిగిందన్నారు.బీసి వర్గాలు ఇల్లు నిర్మించుకుంటే అదనంగా 50వేలు సబ్సిడీ ఇస్తున్నామన్నారు. అప్పులు అవినీతి వల్ల సమాజం మనుగడ సాగించదని పిల్లలకు నేరాలు రౌఢీయిజం నేర్పవద్దని హితవు చెప్పారు.మహిళల విష యంలో తప్పు చేసిన వారిపట్ల ఛండశాసనుడిగా ఉంటా నన్నారు.నేరాస్తులకు అడ్డాగా సోషల్ మీడియా


శుక్రవారం వడ్లమాను గ్రామంలో ట్రాక్టర్ నడిపుతున్న సిఎం చంద్రబాబు

మారిందని రాజకీయాలు పూర్తిగా దిగజారిపోయాయని ఆవేదన వ్యక్తం చేసారు.తెలుగుదేశం పార్టీకి వెనుకబడిన వర్గాలే వెన్నెముకని పునరుద్ఘాటించారు.140 వెనుక బడిన వర్గాలకు 55 కార్పోరేషన్లు పెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు.పూలే చేసిన త్యా గాలను గుర్తిచేస్తూ మహిళ విద్యకు,బడుగులకు ఆయన అందించిన సేవలు స్ఫూర్తిదాయక మన్నారు. అదేవిధంగా మహిళా విద్యకు ప్రాధా న్యత ఇస్తూ ఎన్‌టిఆర్ మహిళా యూనివర్సిటీ నెలకొల్పారని బీసిలకు ఎన్‌టిఆర్ వచ్చిన తర్వాతే తగిన న్యాయం జరిగిందన్నారు.బీసి విద్యార్థుల విదేశి విద్యకు రూ.15లక్షలు సబ్సిడీగా ఇస్తూ న్నా మన్నారు. లక్షమంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా మార్చడానికి కృషి జరుగుతుందన్నారు. డిఎస్సీలో బీసి విద్యార్థులు 5,720 మందికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు.పి-4 మార్గదర్శి బంగారు కుటుంబం పథకం ద్వారా పేద కుటుంబాలను గుర్తించి వారికి అన్నీ విదాలు సహకారం ఇస్తూ ఉపాధి విద్యా రంగాలలో ఆ కుటుంబాలను పైకి తేవాలని జీరో ప్రావర్టీ పథకాన్ని ఎంచుకోవడం జరిగిందన్నారు.ముస్లిం మహిళ,వితంతు మహిళా కుటుంబాలను సభకువివరిస్తూ ఇటువంటి కుటుంబాలను పైకితేవడమే పి-4లక్ష్యం అన్నారు. సంపద కల్గినపదిశాతం మంది మిగతా 90 శాతం మందిని ఆదుకున్నప్పుడే తలసరి ఆదాయం పెరుగుతుందన్నారు. ఏలూరు >>2



## రాణాకు తీహార్ జైల్లో ప్రత్యేక సెల్

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా సంచలనం రేపిన 2008 నాటి ముంబాయి మారణకాండకు సూత్రధారి పాక్-కెనేడియన్ తహవూర్ రాణాకు తీహార్ జైల్లో ప్రత్యేక సెల్ కేటాయించారు. 18 రోజులపాటు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) కస్టడీలో వున్న రాణా కోసం తీహార్‌జైల్లో 14అడుగుల పొడవు అంతే వెడల్పు కలిగిన ప్రత్యేక సెల్‌ను కేటాయించారు. గురువారం మధ్యాహ్నం రాణాను అమెరికా నుంచి ప్రత్యేక విమానంలో ఎన్ఐఎ అధికారులు ఢిల్లీకి తరలించిన సంగతి తెలిసిందే. గురువారంరాత్రి ఇతన్ని >>2



శుక్రవారం ఒంటిమిట్ట సీతారాముల కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న పురోహితులు

## వైభవంగా ఒంటిమిట్ట సీతారాముల కల్యాణం

>> అంగరంగ వైభవంగా జరిగింది. శుక్రవారం రాత్రి పౌర్ణమి వెలుగులో సీతారాముల కళ్యాణ మహోత్సవం చరిత్రలో నిలిచి పోయేలా టిటిడి అట్టహాసంగా నిర్వహించింది. ఉదయమే స్నపన తిరుమంజన సేవతో సీతారామ లక్ష్మణ మూర్తులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆరోగ్య కోదండ రాముడు శివధనుర్బాణాలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం ఎదుర్కోలు కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దంపతులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కల్యాణానికి విచ్చేసిన సీఎంకు వేద పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గర్భాలయంలో స్వామికి సీఎం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన కళ్యాణ వేదిక వద్దకు చేరుకొని కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. వేద మంత్రాల సాక్షిగా టిటిడి వేద పండితులు సీతా రాముల కళ్యాణ క్రతువు నిర్వహించారు. గణపతి పూజతో కల్యాణోత్సవం ప్రారంభమైంది. పుణ్యాహవచనం కార్యక్రమం జరిగింది. అనంతరం రక్షాబంధనం జరిగింది. సీతమ్మ తల్లి కి వేద పండితులు శ్రీరాముని తరఫున రక్షాబంధనం చేశారు. అనంతరం శ్రీరామునికి యజ్ఞోపవీతం సమర్పించారు. సంకల్పం అనంతరం స్వామికి మధు పర్కం సమర్పించారు. శుభ లగ్నే అంటూ కన్యాదానం చేశారు. ఆ తర్వాత మహా మాంగల్య పూజ నిర్వహించారు. చివరగా అర్చక స్వాములు వారు శ్రీరాముని సన్నిధానంలో మాంగల్య ధారణ చేశారు. అనంతరం సాంప్రదాయ బద్ధంగా తలంబ్రాల వేడుక నిర్వహించారు. కళ్యాణానికి విచ్చేసిన సీఎంకు సీతారాముల చిత్ర పటాన్ని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, మంత్రి రామనారాయణ రెడ్డి, సీఎం వెంట రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి రామ నారాయణ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అనకాపల్లి బిజెపి ఎంపి సీఎం రమేష్, టీడీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు, టీడీపి పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్సీ లు ఆర్.మాధవి, పుత్తా సుధాకర్ యాదవ్, పుత్తా చైతన్య రెడ్డి, వరద రాజుల రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశీస్సులతో రాష్ట్రంలో రామరాజ్యం స్థాపిస్తాం

### పుణ్యక్షేత్రంగా ఒంటిమిట్ట అభివృద్ధి: సిఎం చంద్రబాబు

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** ప్రజల ఆశీస్సులతో రాష్ట్రంలో రామరాజ్యం స్థాపించి ప్రతి ఒక్కరికి మేలు చేయాలని తన లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఉమ్మడి కడప జిల్లా ఒంటిమిట్టలో సీతారాముల కళ్యాణం అనంతరం భక్తులను ఉద్దేశించి సీఎం మాట్లాడుతూ రామరాజ్య స్థాపన తన ముఖ్య లక్ష్యమన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మేలు జరగాలనేది తన ఆకాంక్ష అన్నారు. మానవసేవే మాధవసేవ అని అన్నారు. శ్రీరాముడు అంటే మంచి పరిపాలన దక్షుడని అన్నారు. శ్రీరామ స్ఫూర్తిగా రాష్ట్రంలో పరిపాలన సాగిస్తామన్నారు. రాష్ట్రానికి వారసత్వ సంపద ప్రధాన సంపదన్నారు. ఒంటిమిట్ట పుణ్యక్షేత్రంలో అన్నదానం కూడా ప్రారంభిస్తామన్నారు.

## ఖర్చు లేకుండా పట్టా రిజిస్ట్రేషన్

>> మిగతా భవనాలు కూడా యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తాం. రూ.300 కోట్ల వ్యయంతో రీటైనింగ్ వాల్ నిర్మించబోతున్నాం. కట్టించి ఇచ్చే బాధ్యత మేం తీసుకుంటాం.

**గతంలో ఇంటి పట్టాల కోసం చెప్పులరిగేలా తిరిగినా పట్టించుకోలేదు**

2019లో ఓడిపోయినప్పుడు అందరూ ఎగతాళి చేశారు. బాధ కలిగింది. ఇంత మెజార్టీ గెలిపించడంతో నా పరువును కాపాడారు. శాసనసభలో నా గౌరవం పెంచారు. కేబినెట్ లో మంగళగిరి ప్రజలకు ఏదైనా చేయాలంటే చర్చ అవసరం లేకుండానే మంజూరు చేస్తున్నారు. మా పైన బాధ్యత పెరిగింది. దశాబ్దాల కల అయిన శాశ్వత ఇంటి పట్టాలు అందించాలని కోరారు. మూడు, నాలుగు దశల్లో ఇంటి పట్టాలు అందిస్తామని ఆనాడు చెప్పా. ఏడాదిలోగా బట్టలు పెట్టి మొదటి దశ ఇంటి పట్టాలు ఇస్తానని చెప్పా. 11 నెలల్లో హామీని నిలబెట్టుకుంటూ మీ ముందుకు వచ్చా. వడ్డి ప్రకారం హామీలు నిలబెట్టుకుంటున్నాం. వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చు లేకుండా పట్టా రిజిస్ట్రేషన్ చేయించి ఇంటి పట్టా అమ్ముకునే హక్కునిచ్చే వారం నుంచి ఇంటి పట్టాను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఒక్క రూపాయి ఖర్చుపెట్టకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ తర్వాత అమ్ముకునే హక్కు కూడా మీకు వస్తుంది. దయచేసి ఎవరూ అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నా. మీ ప్రాంతం అద్భుతంగా అభివృద్ధి చెందుతుంది. మంగళగిరిని దెబ్బతీసే నగరంగా తీర్చిదిద్దుతున్నాం. అన్ని రంగాల్లో మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతా. ఇందుకు మీ అందరి సహకారం కావాలి. సస్యశ్యతతో మీ సహకారం కావాలి. మీరు నన్ను పెద్దఎత్తున గౌరవించారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 91వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారు. మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా. మీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని చెప్పారు.

గచ్చిబౌలి భూముల్లో గోల్‌మాల్

## రూ.10వేల కోట్ల కుంభకోణం

### ఒక బిజెపి ఎంపి సపోర్ట్‌తో కుంభకోణానికి తెరతీసిన

### తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి: కెటిఆర్ సంచలన ఆరోపణలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్ 11:** కంచ గచ్చిబౌలి భూ కుంభకోణం కర్త, కర్మ, క్రియ, సూత్రధారి, పాత్రధారి అంతా రేవంత్ రెడ్డే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూముల వెనుక రూ.10 వేల కోట్ల ఆర్థిక కుంభకోణం ఉందని, రేవంత్ ప్రభుత్వం ఆర్థిక నేరానికి తెరలేపిందని ఆరోపించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. అటవీ భూమిని తాకట్టు పెట్టడం, అమ్మే అధికారం ప్రభుత్వానికి కూడా లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసే భారీ ఆర్థిక నేరానికి పాల్పడ్డారని మండిపడ్డారు. ఒక బీజేపీ ఎంపీ సపోర్ట్‌తో రేవంత్ రెడ్డి హెచ్‌సీయూ భూముల కుంభకోణానికి తెరతీశారని వ్యాఖ్యలు చేశారు. ట్రస్ట్ ఎన్విజైస్ ఇన్వెస్ట్మెంట్ అనే కంపెనీ రేవంత్ రెడ్డికి బ్రోకరేజీ చేసిందన్నారు. అందుకు గాను సదరు కంపెనీకి రూ.170 కోట్లు అందినట్లు ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాలన అంటేనే మోసం, విధ్వంసం, దృష్టి మళ్లించడమని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందన్నారు. అటవీ భూమిని అమ్మే అధికారం రేవంత్ ప్రభుత్వానికి లేదని చెప్పారు. నామమాత్రపు జీవోతో అమ్ముకునేందుకు ప్రయత్నించారన్నారు. రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ప్రకారం ఆ భూమి విలువ రూ.5,239 కోట్లు అని చెప్పుకొచ్చారు. ఆ భూమి విలువ రూ.30 వేల కోట్లు అని ప్రభుత్వం చెబుతోందని.. లేని భూమి ఉన్నట్లు చూపి లోన్ తీసుకోవాలని చూశారని వ్యాఖ్యలు చేశారు. భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. పర్యావరణ విధ్వంసం మాత్రమే కాదు.. అతిపెద్ద కుంభకోణం అని వ్యాఖ్యలు చేశారు. భూమిని టీజీఐఐసీ ఎలా తాకట్టు పెట్టింది అని కేటీఆర్ ప్రశ్నించారు. స్కామ్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థలు, ఆర్‌బీఐకి ఫిర్యాదు చేస్తామన్నారు. స్కామ్‌లో రేవంత్ రెడ్డికి సహకరిస్తుంది ఎవరని ఆరోపించారు. ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థికమంత్రికి తెలియకుండా ఈ వ్యవహారం జరిగిందా అని ప్రశ్నించారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే సీబీఐ, సీవీసీ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య ఒప్పందం ఉన్నట్లే అంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూముల వెనుక క్విడ్ ప్రో కో ఉందన్నారు. సదరు బీజేపీ రేవంత్ రెడ్డి కొన్ని లాభాలు చేయబోతున్నారన్నారు. ఆర్బీఐ నిబంధనలు పాటించకుండా.. 10వేల కోట్లు తెచ్చారన్నారు. లిటిగేషన్ ల్యాండ్ కు ఐసీఐసీఐ బ్యాంక్ ఎలా లోన్ ఇచ్చిందని ప్రశ్నించారు. ఫీల్డ్ విజిట్ చేయకుండానే బ్రోకర్ ఆధారంగా బ్యాంక్ ప్రభుత్వానికి రుణం ఇచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ 15 16 నెలల్లో డిసెంబర్, డిప్రెషన్, డిస్ట్రక్షన్ అనే 3డీ మంత్రతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి బతుకుల్ని నాశనం చేస్తోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. హెచ్‌సీయూ పక్కన ఉన్న అటవీ భూములను అడ్డం పెట్టుకుని ఒక అతిపెద్ద ఆర్థిక మోసానికి రేవంత్ ప్రభుత్వం పాల్పడింది. ఇదొక నేరపూరిత కుట్ర. తెలంగాణ ప్రజల పట్ల విశ్వాసఘాతుకం. రాత్రికి రాత్రి బుల్డోజర్లను పెట్టి వందల ఎకరాల్లో చెట్లను కూల్చివేసి మూగ జీవాలకు నిలువ నీడ లేకుండా చేసిన రేవంత్ ప్రభుత్వ ఆరాటం వెనుక పదివేల కోట్ల రూపాయల స్కాం ఉంది. సుప్రీం కోర్టు తీర్పుల ప్రకారం ఆ 400 ఎకరాలు ముమ్మాటికి అటవీ భూమే అని కేటీఆర్ స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో తెలంగాణలో ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాని మోదీ ఆరోపించారు కానీ ఇప్పటివరకూ చర్యలు లేవని అన్నారు. దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అమృత్ స్కాంలో రేవంత్ రెడ్డి బావమరిదికి రూ.1137 కోట్ల రూపాయలు దారి మళ్లించారని ఆధారాలతో సహా కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తే ఇప్పటివరకూ ఎలాంటి చర్య తీసుకోలేదు. రెవెన్యూ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీద ఈడీ దాడులు జరిగితే ఇప్పటివరకూ అధికారిక ప్రకటన రాలేదు. ఈ వ్యవహారాలన్నీ ఈ ఆర్థిక మోసాన్ని కూడా అదే కోవలో కలిపేసి కాంగ్రెస్ బీజేపీ ఒకరినొకరు కాపాడుకుంటారో.. లేదంటే నిజంగానే సమగ్ర విచారణకు ఆదేశించి మేము నిజాయితీగా ఉన్నాం, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఈ దోపిడీని ఉపేక్షించమని చెప్పి కేంద్రం తన చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు.

## బనకచర్లను అడ్డుకోవాలి

### శ్రీశైలం కుడికాలువ లైనింగ్ పనులు నిలిపివేయాలి

### కెఆర్ఎంబికి ఇఎన్‌సి జి.అనిల్‌కుమార్ లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** బనకచర్ల ప్రాజెక్టుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు వెళ్ళకుండా గోదావరి నది యాజమాన్య బోర్డు అడ్డకోవాలని అదే విధంగా శ్రీశైలం కుడికాలువ లైనింగ్ పనులు చేయకుండా కృష్ణా నది యాజమాన్య బోర్డు చర్యలు చేపట్టాలని తెలంగాణ ఇఎన్‌సి జి.అనీల్‌కుమార్ లేఖలు రాశారు. గోదావరి నది యాజమాన్య బోర్డు సోమవారం నాటి 17వ సమావేశంలో బనకచర్ల డిపిఆర్ సభ్య రాష్ట్రంకు సమర్పించలేదని అదేవిధంగా జలశక్తి మంత్రి, ఆర్థిక మంత్రి లేఖలు సభ్య రాష్ట్రంకు తెలుపకుండా గోప్యంగా పెడుతున్నారని దానిని నిలిపివేయాలని కోరామని జిఆర్ఎంబి ఏ చర్యలు చేపట్టకుండా ఉందని ఆయన లేఖలో ఆవేదన వ్యక్తంచేశారు. బనకచర్ల ప్రతిపాదనలు మాత్రమే అంటూ కొట్టిపడేసిన జిఆర్ఎంబి సమావేశంలో కొట్టిపడేసిన ఆంధ్రప్రదేశ్ మరోవైపు జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని ఇఎన్‌సి అనిల్‌కుమార్‌తెలిపారు. రూ.80112 కోట్ల తో నిర్మించే పోలవరం బనకచర్ల ప్రాజెక్టు కారణంగా తెలంగాణ ప్రయోజనాలకు ఇబ్బంది కలుగుతోందని పెన్నా బేసిన్ వరకు తరలించడం వల్ల గోదావరి బెసిన్ అవసరాలు తీరడం కష్టమని ఆయన లేఖలో పేర్కొన్నారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ ఉత్తర్వులును ఉల్లఘించి శ్రీశైలం కుడి ప్రధాన కాలువకు లైనింగ్ పనులతో ముందుకు పోతునంది పలు పరాయయలు కెఆర్ఎంబికి లేఖలు రాసినా అడ్డుకోవడంలేదని కెఆర్ఎంబికి లేఖలో వివరించారు. 2020 అక్టోబర్ 2న అపెక్స్‌కౌన్సిల్ దృష్ఠికి తీసుకెళ్ళామని 1973 కెడబ్ల్యుడిటి-1 అవార్డు ప్రకారం బేసిన్‌లో భవిష్యత్‌లో నిర్మించబోయే ప్రాజెక్టులకు ముందు ప్రాధాన్యతతో నీటి కేటాయింపులు జరిపాకనే బేసిన్ బయటకు నీటిని తరలించాలని ఇతర బేసిన్‌కు వెళేందుకు నీటినికేటాయించకూడదని తెలిపారని పేర్కొన్నారు. శ్రీశైలం కేవలం జలవిద్యుత్ కేంద్రమని 1976-77 చెన్నైకి 15వందల క్యూసెక్కుల నీటి సామర్థ్యంతో కాలువను ఏర్పాటు చేశారని వివరించారు. కెడబ్ల్యుడిటి -1అవార్డుకు భిన్నంగా సెంట్రల్ వాటర్ కమీషన్ అనుమతితో శ్రీశైలం కుడికాలువ నుంచి నీటిని తరలిస్తున్నదని ఆరోపించారు. తెలంగాణలోని కృష్ణాబేసిన్‌లోని అనేక గ్రామాలు, జనవాసాలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నాయని సిడబ్ల్యుసి, ట్రిబ్యునల్‌లో వాజ్యం కూడా ఉందని పేర్కొన్నారు. సిడబ్ల్యుఎస్ఎస్, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్, శ్రీశైలనం కుడికాలువ, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ వంటివి నిర్మించి 1980 నుంచి నీటిని అక్రమంగా తరలించడం మొదలు పెట్టిందని ఆరోపణలతో లేఖను రాశారు. పోతిరెడ్డిపాడు 44,600క్యూసెక్కులు, శ్రీశైలం కుడికాలువ 19150క్యూసెక్కులులు, బనచకర్ల 48525క్యూసెకులు తరలిస్తున్నారని ఇక లైనింగ్ చేసేనత 1,56,100 క్యూసెక్కుల నీటిని తరలించుకొని పోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎస్ఆర్ఎంసి శ్రీశైలం రైట్‌మెన్ కెనాల్ 81975క్యూసెక్కుల సామర్థ్యం కుపెరుగుతుందని పేర్కొన్నారు. శ్రీశైలం లైనింగ్‌పై ఏ చర్య తీసుకోవడంలేదని అనిల్ పేర్కొన్నారు. బనకచర్లను అడ్డుకోవాలని పోలవరం నిర్మాణం పూర్తైన వెంటనే తాడిపూడి ప్రాజెక్టు వదిలిపెట్టాలని ట్విన్‌టన్నెల్ పరిమాణం పెంచకుండాచూడాలని ఆయన లేఖలో పేర్కొన్నారు.

## రూ. 150 కోట్ల నయీం ఆస్తులు జప్తు

### ఇడి విచారణ వేగవంతం

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** తొమ్మిదిదేళ్ల క్రితం పోలీసు ఎన్‌కౌంటర్‌లో హతమైన గ్యాంగ్‌స్టర్ నయీంకు సంబంధించిన కేసు విచారణను కేంద్ర దర్యాప్తు సం స్థ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ వేగవంతం చేసింది. నయీం ఎన్‌కౌంటర్ తరువాత అతని కుటుంబీకుల పేరిట వున్న 150 కోట్ల రూపాయల విలువచేసే 35 ఆస్తులకు సంబంధించి వివాదాలు నెలకొనడంతో దీనిపై వివరాలు ఇవ్వాలని ఈడీ అధికారులు సంబంధిత వ్యక్తులను పలుమార్లు కోరినా స్పందించక పోవడంతో వీటిని జప్తు చే సేందుకు నిర్ణయించింది. గ్యాంగ్‌స్టర్‌గా వున్న కాలంలో నయీం వందల కోట్ల రూపాయల ఆస్తులను కూడా బెట్టడం తెలిసిందే. ఇందులో అనేక ఆస్తులను తన కుటుం బీకుల పేరిట రిజిస్ట్రేషన్ చేయించడం విదితమే. 2016 ఆగస్టులో షాద్‌నగర్ వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో నయీం చనిపోయిన తరువాత అతని అనుచరులు, కుటుం బీకుల్లో చాలా మంది పోలీసులకు లొంగిపోయి సాధారణ జీవితం గడుపుతుండగా కొందరు మాత్రం నేర జీవితం వైపు మళ్లీ జైలు పాలయ్యారు. కాగా నయీం సంపాదించిన వందల కోట్ల రూపాయల ఆస్తుల్లో చాలా వరకు ప్రభుత్వం అప్పట్లోనే జప్తు చేసింది. ఇందులో కొన్ని తమ నుంచి బలవంతంగా లాక్కున్నట్లు ఆయా ప్రాం తాల రైతులు పోలీసులకు ఫిర్యాదు చేయగా దీనిపై విచారణ సాగుతోంది. మరోవైపు నయీం బినామీ ఆస్తులపై వివరాలు సేకరించేందుకు 2022 మార్చి నెలలో ఈడీ అధికారులు రంగంలో దిగి మనీలాండరింగ్ చట్టం కింద కేసు నమోదు చేశారు. నయీం వందల కోట్ల రూపాయల ఆస్తులను ఎలా సంపాదించాడు...? ఐటి ఎందుకు చెల్లించలేదు...? అనే కోణంలో ఈడీ అధికారులు విచారించారు. ఈడీ నమోదు చేసిన కేసులో నయీం భార్య హసీనా బేగం పేరును చేర్చారు. నయీం బినామీ ఆస్తు ల్లో అతని కుటుంబ సభ్యులె తహీరా బేగం, సలీమా బేగం, అబ్దుల సలీం, అహేలా బేగం, సయ్యద్ నిలోఫర్, ఫిర్దోస్ అంజుం, మహమ్మద్ ఆరిఫ్, హసీనా కౌసర్‌ల పేరిట ఎక్కువగా వున్నట్లు ఈడీ గుర్తించింది. దీనిపై వివరణ ఇవ్వాలని ఈడీ అధికారులు పలుమార్లు వీరికి నోటీసులు ఇచ్చినా సమాధానం లభించలేదు. దీంతో వీరి పేరిట వున్న 35 ఆస్తులను జప్తు చేయాలని ఈడీ నిర్ణయించినట్లు తెలిసింది. కాగా నయీం ఎన్‌కౌంటర్ తరువాత అతని అక్రమాలపై విచారిం చేందుకు సిట్‌ను ఏరా ్పటు చేయగా 250కి పైగా కేసులు నమోదయ్యాయి. నయీం27కు పైగా హత్యలు, పదుల సంఖ్యలో కిడ్నాపులు, అత్యాచారాలు, దాడులకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో తేలినా ఈ కేసుల విచారణ నేటికీ పూర్తి కాలేదు.

## రాణాకు తీహార్ జైల్లో ప్రత్యేక సెల్

>> ఎన్ఐఎ ప్రత్యేక కోర్టులో హాజరు పరిచారు. అనంతరం రాణాను 2008 ముంబాయి మారణకాండపై లోతుగా విచా రించేందుకు కస్టడీకి ఇవ్వాలని ఎన్ఐఎ అధికారులు కోర్టును కోరగా అందుకు న్యాయమూర్తి సమ్మతించి 18 రోజుల కస్టడీకి ఇచ్చారు. రాణా కోసం ఈ సెల్‌లో ఎసి సౌ కర్యం కల్పించారు. ఇందులో ఒక మంచం, అటాచ్ టాయ్‌లెట్ వుంది. అయితే రాణాకు టివి, పుస్తకాల సౌకర్యం కల్పించలేదు. భోజనంతో పాటు మంచి నీరు, వైద్య సదుపాయాలు జైలు అధికారులే ఏర్పాటు చేశారు. కాగా రాణా వున్న సెల్‌లో వెళ్లేందుకు ఎన్ఐఎకు చెందిన సీనియర్ అధికారులు 12 మందికి మాత్రమే అనుమతినిచా ్చరు. రాణా తరఫున వాదిస్తున్న న్యాయవాదికి కోర్టు నిబంధనల మేరకు అతన్ని కలిసేందుకు అనుమతి ఇచ్చారు. రాణాను వుంచిన సెల్‌పై 24 గంటలు సిసి టివిలతో నిఘా వుంచారు. గది బయట ఐదుగురు సిఆర్‌పిఎఫ్ కమాండో లతో పాటు ఢిల్లీ పోలీసుల పహారా ఏర్పాటు చేశారు. రాణాను భారత్‌కు తీసుకువచ్చిన తరువాత ఢిల్లీలో ఎన్ఐఎ కార్యాలయం వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు,

## విజయవాడ మెట్రో రైలుకు భూసేకరణ

>> అవసరమైన భూసేకరణపై సమాలోచనలు చేశారు. ప్రాజెక్టు మొదటి కారిడార్‌లో 26 కిలో మీటర్లు మేర మెట్రో నిర్మాణాన్ని ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కారిడార్ పీఎన్‌బీఎస్ నుంచి గన్నవరం వరకు ఉంటుంది. ఎట్టి పరిస్థితుల్లో రెండు ,మూడు నెలల లోపలే భూసేకరణ పూర్తి చేసి, ప్రాజెక్టు నిర్మాణాన్ని మొదలు పెట్టాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఆ దిశలో మెట్రో రైలు ప్రాజెక్టు అధికారులతో ప్రభుత్వ ఉన్నత అధికార వర్గం ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటుంది.

## నేడే ఇంటర్ ఫలితాలు

>> వాట్సప్‌లోనే ఫలితాలు విడుదల చేస్తున్నారు. ఇందుకోసం ఒక్కో విద్యార్థి మార్కులను పీడీఎఫ్ రూపంలో ఇవ్వాల్సి ఉంటుంది. ఇవే విద్యార్థులకు షార్ట్ మెమోలుగానూ ఉపయోగపడనున్నాయి. గతంలో ముందుగా ఫలితాలు ఇచ్చి, ఆ తర్వాత షార్ట్ మెమోలను ఆన్‌లైన్‌లో ఉంచేవారు. అయితే ఈసారి వాట్సప్‌లో ఫలితాలు ఇస్తున్నందున పీడీఎఫ్ రూపంలో మార్కులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇంటర్మీడియట్ విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ప్రభుత్వ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులను ప్రైవేటు కాలేజీలకు దీటుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో నూతన విద్యావిధానాన్ని అమలు చేస్తోంది. ఎన్నడూ లేని విధంగా ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఈనెల 1 నుంచే తరగతులు ప్రారంభించారు. ఇంటర్ ఫలితాలను లో చూడవచ్చు. లేదంటే ఎంతో సింపుల్‌గా వాట్సప్ ద్వారా తెలుసుకోవచ్చు. మనమిత్ర వాట్సప్ నంబర్ 9552300009కు హాయ్ మెసేజ్ చేసి ఫలితాలు తెలుసుకోవచ్చు. తద్వారా ఫోన్ లోనే రెండే రెండు నిమిషాల్లో రిజల్ట్స్ చూసుకోవచ్చు. ముందుగా మనమిత్ర వాట్సప్ నంబర్ 9552300009కు హాయ్ మెసేజ్ చేయాలి. తరువాత మనకు సేవను ఎంచుకోండి అనే ఆప్షన్ వస్తుంది. అందులో మనకు కావలసిన విద్య సేవలు అనే ఆప్షన్ ఎంచుకోవాలి. అందులో ఇంటర్మీడియట్ ఫలితాలు అనే కాలమ్ ఉంటుంది. దానిని సెలక్ట్ చేసుకుని, నిర్ధారించండి అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. అనంతరం హాల్ టికెట్ నెంబర్ ఎంటర్ చేస్తే, ఫలితాలు వస్తాయి.

## సిఐడి విచారణకు జోగి రమేష్

>> జోగి రమేష్ తన అనుచరులతో వచ్చి ఆందోళన చేసారు. దీనిపై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేసు నమోదయింది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం సీఐడీ అధికారులు విచారణకు రావాల్సిందిగా జోగి రమేష్‌ను పిలిచారు. దీంతో ఆయన ఇవాళ విచారణకు హాజరయయారు. చంద్రబాబు ఇంటిపై దాడికి ప్రయత్నించిన వ్యవహారంలో కూటమి ప్రభుత్వం 20 మందికి పైగా కేసులు నమోదు చేసింది. వీరిలో వైసీపీ నేతలు దేవినేని అవినాష్, మాజీ మంత్రి జోగి రమేష్ ఉన్నారు. అయితే చంద్రబాబు ఇంటిపై దాడి చేసే నాటికి జోగి రమేష్ కేవలం ఎమ్మెల్యేగానే ఉన్నారు. ఈ కేసులో వారిని ఇప్పటికే పోలీసులు పలుమార్లు విచారించారు. అయితే ఈ కేసులో తమను అరెస్టు చేయకుండా సుప్రీం కోర్టుకు వెళ్లి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. అయితే దేశం విడిచి వెళ్లొద్దని, పోలీసుల దర్యాప్తుకు సహకరించాలని కోర్టు ఆంక్షలు విధించింది.

## 'కృత్రిమ మేథ'

>> రియల్ టైమ్‌లో విశ్లేషించాలన్నారు. ప్రభుత్వంలోని అన్ని శాఖల డాటాను అనుసంధానం చేసే ప్రక్రియ వేగంగా నిర్వహిస్తున్నట్లు సేకరించిన డేటా ఆధారంగా ప్రతి గ్రామానికి ఒక ప్రత్యేక ప్రొఫైల్ రూపొందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వంలోని 40 శాఖలకు సంబంధించి వివిధ శాఖాధిపతులు, విభాగాధిపతుల వద్ద ఉన్న డేటాను సేకరించి అనుసందిస్థామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ డేటాలో లేకుండా ఉన్న పౌరుల డేటాకు కూడా కొత్తగా సేకరించామని తెలిపారు. ఆధార్ నమోదు చేసుకోని పౌరులను గుర్తించి వారిని వివరాలు కూడా సేకరించామన్నారు. ఆగస్టు 15వ తేదీ నాటికి 5 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మార్గదర్శి బంగారు కుటుంబాలఖి నమోదు చేపడుతున్నట్టు సమీక్షలో అధికారులు సీఎంకు వివరించారు. ఇందుకోసం మిలాప్, డొనేట్‌కార్ట్, రంగ్‌దే సంస్థలు ప్లేయర్లుగా పీ4లో భాగస్వాములు అవుతున్నాయని తెలిపారు. దాతలు కుటుంబాలను, మండలాలను, గ్రామాలను కూడా దత్తత తీసుకోవడంతో పాటు, నిధులు సమకూర్చేలా పీ4 రూపకల్పన చేశామన్నారు. దాతలు తాము ఎవరికి ఆర్థికంగా సాయం చేయాలి అనుకుంటున్నారో ఆన్ లైన్ ద్వారా కూడా వారికి సాయం అందించే అవకాశాన్ని కల్పించామన్నారు. దాతలు ముందుగా పీ4ప్లాట్ ఫామ్ ద్వారా లాగిన్ అవ్వడంతో ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. ఇప్పటికే ఈ పథకంలో బంగారు కుటుంబాలు, మార్గదర్శులు తమ కార్యక్రమాలను ప్రారంభించారన్నారు. ఆగస్టు నాటికి ఈ నమోదు ప్రక్రియ పూర్తి చేసి కార్యరూపం దాల్చేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. వచ్చే ఉగాది నాటికల్లా పీ4 కార్యక్రమం ద్వారా ఏడాది కాలంలో ఏం సాధించామనే దానిపై వార్షిక ప్రగతి నివేదిక విడుదల చేయాలని స్పష్టం చేశారు.



శుక్రవారం మేకల పెంపకాన్ని పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి పార్థసారథి

## బిసి సంక్షేమానికి రూ.48వేల కోట్లు

>> జిల్లాలో ఆగిరిపల్లి తలసరి ఆదాయం తక్కువుగా ఉందని అందువల్ల ఈ గ్రామంలో 206 కుటుంబాలను గుర్తించడం జరిగిందన్నారు. ఎంత సంపద ఉన్నా బంగారం తినలేమని, బంగారం మంచం మీద పడుకోలేమని అందువల్ల మన మనస్సుకు సంతృప్తి కల్గించే మంచి పనిని ఎంచుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా నూజివీడు సీడ్స్ అధినేత ప్రభాకరరావు, సిద్ధార్థ, గౌతమ్, నితిన్ కృష్ణ, పిన్న మనేని ధనప్రకాశ్ తదితరులు తమ ద్వారా అందే సహకారాన్ని అందుకు తగిన ప్రణాళికలను సభలోముఖ్యమంత్రికి ముఖాముఖిగా వివరిం చారు. ప్రభాకర్ మాట్లా డుతూ ఆగిరిపల్లితో పాటు పి-4క్రింది తమ స్వగ్రామమైన తుక్కులూరును కూడా అభివృద్ధి చేస్తా మన్నారు.

**మంత్రి పార్థసారథికి కితాబు:** రాష్ట్ర సమాచార శాఖా మంత్రి నూజివీడు ఎమ్మెల్యే కొలుసు పార్థ సారధిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. నూజివీడు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఆయనకు అండగా తాను ఉంటానన్నారు. నీటిసమస్య రాకుండా చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తిచేస్తామన్నారు. జనాభా పెరుగుదల అవసరమని ప్రజలే రాష్ట్రానికి ఆస్థి అన్నారు. తొలిత ముఖ్యమంత్రికి రాష్ట్రమంత్రులు పార్థసారధి, సబిత, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి, ఎంపీ పుట్టా మహేష్‌కుమార్, ఎమ్మెల్యేలు బడేటి రాధా కృష్ణయ్య, పత్సమట్ల ధర్మరాజు, కామనేని శ్రీనివాస్, సొంగా రోషన్‌కుమార్, ఏలూరు రేంజ్ ఐజి కిషోర్ కుమార్, ఎస్పీ కె.ప్రతాప్ కిషోర్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, కాపు కార్పోరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ఏలూరు మేయర్ నూర్జహాన్ తదితరులు ఆయనకు స్వాగతం పలికారు.

## సొంతకుటుంబాల వృద్ధి కోసమే అధికారం

**వారణాసి, ఏప్రిల్ 11:** అధికారాన్ని కోరుకునేవారు తమ సొంత కుటుంబాల వృద్ధిపైనే దృష్టి పెడతారని, తమ ప్రభుత్వం మాత్రం సమ్మిళిత అభివృద్ధి కోసమే పని చేస్తోందని విపక్షాలను ఉద్దేశించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యలు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సొంత నియోజకవర్గమైన వారణాసిలో పర్యటించిన ప్రధాని, అక్కడ రూ.3,880కోట్ల విలువైన 44 గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగించిన ప్రధాని మోదీ ప్రతిపక్ష పార్టీలపై ఈ మేరకు విమర్శలు చేశారు. దేశానికి సేవ చేయడంలో మా ప్రభుత్వం సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ మంత్రంతో ముందుకు సాగుతోంది. కానీ అధికారం దాహం కోసం ఆరాటపడే వారు రాత్రి, పగలు రాజకీయ ఆటలు ఆడుతున్నారు. జాతీ ప్రయోజనాలకు కాకుండా కుటుంబాల అభివృద్ధిపైనే దృష్టి పెడుతున్నారు. ప్రతిపక్షాలు పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్ అనే మంత్రంతోనే వ్యవహరిస్తున్నారు. ఈ రోజున భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో కలిసి ముందుకు సాగుతోంది. అందుకు కాశీనే ఒక ఉదాహరణగా మారుతోంది. ఇక ఆయుష్మాన్ భారత్‌తో పేదలు అప్పులు చేయకుండా మెరుగైన వైద్యం లభిస్తోంది. మరోవైపు యువతకు క్రీడా రంగంలో వృద్ధి అవకాశాలను అందించడానికి మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి మేము మా శాయశక్తులా ప్రయత్నిస్తున్నాము. కానీ ఒలింపిక్స్‌లో మెరవాలంటే, యువత ఈరోజే నుంచే శిక్షణ ప్రారంభించాలిఖి అని ప్రధాని మోదీ అన్నారు. ప్రధాని మోదీ ప్రారంభించిన ప్రాజెక్టుల్లో 130 తాగునీరు, 100 అంగన్వాడీ కేంద్రాలు, 356 లైబ్రరీలు, పాలిటెక్నిక్ కాలేజీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రోడ్లు, హాస్టళ్ల ఉన్నట్లు వారణాసి డివిజనల్ కమిషనల్ కౌశల్ రాజ్ శర్మ తెలిపారు. అంతేకాకుండా ముగ్గురు వృద్ధులకు ఆయుష్మాన్ కార్డులు, పాడిరైతులకు బోనస్‌లు అందజేశారు. అంతకుముందు వారణాసిలో ల్యాండ్ అవగానే అక్కడ 19 ఏళ్ల యువతిపై జరిగిన సామూహిక అత్యాచారం ఘటనపై పోలీసు కమిషనర్, డివిజనల్ కమిషనర్‌తో పాటు జిల్లా మెజిస్ట్రేటుతో ఆరా తీశారు. నిందితులపై సాధ్యమైనంత కఠినమైన చర్యలు తీసుకోవాలని, మరోసారి ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారికి ప్రధాని సూచించారు.

## వారం - వర్జ్యం

తేది : 12-04-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
పౌర్ణమి పూర్తి
హస్త సా.6.08
వర్జ్యం రా.3.09 - తె.4.58
దు.తె.5.55 - ఉ.7.33
శుభసమయం : ఉ.6.16-6.55
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్తులాభం.

**వృషభం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వస్తు వస్త్రాలు కొణాలగోలు చేస్తారు. దైవదర్శనాలు.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**కర్కాటకం :** జీవిత భాగస్వామితో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. శుభకార్యలలో పాల్గొంటారు.

**సింహం:** ఋణ యత్నాలు ముమ్మరం చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు. స్వల్ప ధనలాభం.

**కన్య :** దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త కొంత ఊరట చెందుతారు. ఖర్చులు పెరుగుతాయి. ప్రయాణాలు.

**తుల :** ఋణ బాధలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్త అవసరం. సోదరుల కలయిక.

**వృశ్చికం:** విలువైన పత్రాలు, వస్తువులు జాగ్రత్త అవసరం. ప్రయాణాలలో తొందరపాటు వద్దు. శ్రమాధికం.

**ధనుస్సు:** ఉద్యోగాలలో మార్పులు వుంటాయి. అనుకోని అవకాశాలు లభిస్తాయి. వీటిని సద్వినియోగం చేసుకోండి.

**మకరం:** పూర్వపు మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కుంభం:** కుటుంబసభ్యుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు. ప్రయోగాలలో ఆటంకాలు ఎదురువుతాయి.

**మీనం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. వాహన యోగం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

12-04Pg3exHMNWJQEKCR.qxd:12-04Pg3exHMNWJQEKCR.qxd 1/1/02 6:48 AM Page 1



# పంటల సాగు విస్తీర్ణం మేరకు ఉత్పాదకత పెంపు

## - చిత్తూరు మామిడికి బహిరంగ మార్కెట్‌లో ఎక్కువ ప్రాధాన్యం

## - రాష్ట్ర ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖల డైరెక్టర్ కె.శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

**చిత్తూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లాలో మామిడి పంట సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని, ఈ మేరకు మామిడి ఉత్పాదకతను సైతం పెంచాల్సిన అవసరం వుందని రాష్ట్ర ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ డైరెక్టర్ కె.శ్రీనివాస్ అన్నారు. చిత్తూరులో ఎన్‌పిసి పెవిలియన్‌లో శుక్రవారం మామిడి రైతులు, కొనుగోలుదార్లు నిర్వహించిన ఉద్యాన పంటల సదస్సుకు రాష్ట్ర ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ డైరెక్టర్ కె.శ్రీనివాస్ హాజరయ్యారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కలెక్టర్ సుమిత్‌కుమార్, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలిరిరి మురళీమోహన్, మేయర్ అముద, చుడా ఛైర్పర్సన్ కఠారి హేమలత తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ డైరెక్టర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక హెక్టర్ విస్తీర్ణంలో 12 వేల మెట్రిక్ టన్నుల మామిడి ఉత్పత్తి అవుతుందని, అదే గుజరాత్‌లో ఒక హెక్టర్ విస్తీర్ణంలో 15 వేల మెట్రిక్ టన్నుల మామిడి ఉత్పాదకత వుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా చూస్తే మన దేశంలో ఒక హెక్టార్‌కు 9 మెట్రిక్ టన్నులు వుండగా బ్రెజిల్ లాంటి దేశాల్లో ఒక హెక్టారుకు 20 నుండి 25 మెట్రిక్ టన్నుల ఉత్పాదకత వుందన్నారు. మామిడి పంటతో పాటు ఇతర ఉద్యాన పంటల ఉత్పాదకత, మార్కెటింగ్, ప్రాసెసింగ్, గిట్టుబాటు ధరలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఆర్థిక ఇబ్బందులు వున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన పంటల సాగుకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గత ఏడు నెలల్లో లక్ష హెక్టార్లకు మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు అమలు చేయడం జరిగిందని, దేశ స్థాయిలో గత ఏడాది కాలంలో 1.12 లక్షల హెక్టార్ల మైక్రో ఇరిగేషన్ అమలు చేసి రాష్ట్రం దేశ స్థాయిలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. అలాగే ఉత్పాదకత లేని మామిడి తోటలను తిరిగి పునరుజ్జీవం చేసేలా, పంట తెలుగు నివారణపై శాస్త్రజ్ఞులతో పరిశోధనలు చేస్తున్నామని, బయో లిక్విడ్ వాడకం ద్వారా భూసారం పెంచగలిగితే ఉత్పాదకత పెరిగే పరిస్థితి వుంటుందన్నారు. ఈ విధంగా చేస్తే గతంలో 5 వేల రూపాయలు ఆదాయం చూసిన రైతు 30 వేల రూపాయల ఆదాయం చూడవచ్చునన్నారు. రాష్ట్రంలో మొదటి సారిగా మామిడి పంటకు ఇన్సురెన్స్ చేయడం జరిగిందని, 20 వేల రైతులు ఇన్సురెన్స్ చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా చిత్తూరు మామిడికి చాలా ప్రాధాన్యత వుందని, రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతుకు అండగా నిలుస్తోందన్నారు. జిల్లాలో 75 వేల మంది రైతులు మామిడి పంటపై ఆధారపడి జీవిస్తున్నారని, జిల్లాలో 90 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు వుండగా అందులో 70 వేల హెక్టార్ల విస్తీర్ణంలో మామిడి పంట వుందన్నారు. గత పదేళ్ళుగా చెరకు, వేరుసెనగ రైతులు మామిడి పంటపై అధిక దృష్టి సారించడంతో మామిడి సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు. ప్రతి ఏడాది 10 నుండి 15 శాతం మామిడి పంట సాగు విస్తీర్ణం పెరగడం గుర్తించామన్నారు. జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులు అధికంగా మామిడి పంటపై ఆధారపడ్డారని, మామిడి, ఇతర పంటలను మార్కెటింగ్ చేయడానికి తగిన సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే మామిడి పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.



# 'స్వర్ణ' రథంపై 'శేషాద్రివాసుడు'

**తిరుమల,ఏప్రిల్ 11ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరుల్లో కొలువైన శ్రీనివాసుడు శుక్రవారం ఉదయం స్వర్ణమయమైన మహోన్నత రథం అధిరోహించి భక్తులను కటాక్షించాడు. ఏడుకొండలస్వామికి వేసవితాపం నుండి ఉపశమనానికి జరిపిస్తున్న వసంతోత్సవాల్లో రెండవరోజు శుక్రవారం ఉదయం శ్రీదేవిభూదేవిసమేతుడై మలయప్పస్వామి బంగారురథంపై భక్తులను కటాక్షించడం ఆనవాయితీ. ఉదయం నిత్యకైంకర్యాలు ముగించుకున్న తరువాత బంగారుదేవుడు ఉభయదేవేరులతో కలసి బంగారురథంపై భక్తులకు దర్శనమిచ్చాడు. స్వర్ణరథోత్సం ఒక విశిష్టమైన వాహనం. స్వర్ణమయమైన రథం ఆలయం వద్ద నుండి బయలుదేరింది. దాసభక్తుల నృత్యాలు ఆకర్షణీయంగా కనువిందుచేశాయి. భగవంతుడు శైల్య, సుగ్రీవ, మేఘ,పుష్ప, పలహాకా అనే నాలుగు గుర్రాలు పూన్చిన రథమెక్కి విహరించాడు. దారుకుడు ఆయనసారధి. ఈ రథంమీద పయమినస్తూన్న శ్రీమలయప్ప స్వామిని దర్శించిన భక్తులు గోవిందనామంతో పునీతులయ్యారు. స్వర్ణరథాన్ని మహిళా భక్తులు లాగారు. ఈవాహనసేవలో టిటిడి బోర్డు సభ్యుడు జ్యోతులనెహ్రూ, టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్ఒ సురేంద్ర, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## మలయప్ప ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా వసంతోత్సవం



**తిరుమల,ఏప్రిల్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి వేసవితాపం నుండి ఉపశమనం కోసం రెండవరోజు శుక్రవారం మధ్యాహ్నం విశేష స్నపనతిరుమంజనం నిర్వహించారు. మూడురోజుల వసంతోత్సవాల్లో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఆలయ అర్చకులు పాలు,పెరుగు, తేనె, కొబ్బరినీరు, పసుపు, గంధంతో ఆగమోక్తంగా అభిషేకించారు. ఉత్సవర్ల అభిషేకసమయంలో తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతిమంత్రాలు,దివ్యప్రబంధంలోని అనుసంధానం పాశురాలను జీయంగార్లు పఠించారు. సాయంత్రం వసంతమండపం నుండి బయలుదేరి ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

### - శ్రీవారిని దర్శించుకున్న డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు



**తిరుమల,ఏప్రిల్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సుభిక్షంగా వుండాలని,ప్రజలు అన్ని విధాలా ఆర్థికంగా అభివృద్ధిచెందాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమరాజు తెలిపారు. తిరుమలలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, దర్శనాలు మార్పు రావడంతో అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి పనులు చేస్తోందన్నారు. పి4 విధానంతో ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారిని ఆయన దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి శేషవస్త్రం,చిత్రపటం బహుకరించారు.

## ప్రపంచ భాషలలో సంపూర్ణ శ్రీమద్భగవద్గీతను రూపొందించడమే లక్ష్యం: డాక్టర్ గజల్ శ్రీనివాస్



**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ బాషలలో సంపూర్ణ శ్రీమద్భగవద్గీత ఆడియో ను రూపొందించడమే తన లక్ష్యమని ప్రఖ్యాత గజల్‌గాయకుడు,దేవాలయాల పరిక్షణ సమితి నేత మ్యాస్ట్రో డాక్టర్ కేశిరాజు శ్రీనివాస్ వెల్లడించారు. ఇప్పటికే 25 భాషల్లో రికార్డింగ్ పూర్తి అయ్యిందన్నారు. శ్రీమద్భగవద్గీత యూట్యూబ్ , ఇతర మాధ్యమాల ద్వారా ఉచితంగా వినవచ్చునని, పల్లె పల్లె కు, గుండె గుండె కు , ఖండఖండాతరాలకు గీతను చేర్చాలన్నదే నా ఆశయమని శ్రీమద్భగవద్గీత తెలుగు ఆడియో లోకార్పణ సభలో డా.గజల్ శ్రీనివాస్ అన్నారు. తన స్వస్థలమైన పాలకొల్లు లయన్స్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన గీత ఆవిష్కరణ సభలో డా గజల్ శ్రీనివాస్ తండ్రి కేశిరాజు నరసింహారావు (93) చేతుల మీదుగా డా.గజల్ శ్రీనివాస్ స్వరపరిచి, గానం చేసిన శ్రీమద్భగవద్గీత ఆవిష్కరణ జరిగింది. ఈ సభలో పూర్వ శాసన సభ్యులు డా. సి.హెచ్. సత్య నారాయణ మూర్తి(బాబ్జిగారు) పూర్వ శాసన మండలి సభ్యులు అంగర రామ మోహన్, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ అధ్యక్షులు గుమ్మడి గోపాలకృష్ణ, కళారత్న రసరాజు, రోటరీ అంతర్జాతీయ డైరెక్టర్ డా. వడ్లమాని రవి , సేవ్ టెంపుల్స్ భారత్ సభ్యులు మేడికొండ శ్రీనివాస్, అడ్డాల వాసుదేవరావు, శ్రీ ముచ్చర్ల సత్య నారాయణ, శ్రీ వితకుల రమణ, రెడ్డప్ప ధవీజీ , మాంటిస్సోరి వర్మ , శ్రీ తటవర్తి కృష్ణ మూర్తి , స్థానిక పెద్దలు , పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ సభలో పాల్గొని డా.గజల్ శ్రీనివాస్ గీతా గాన యాజ్ఞాన్ని అభినందించారు.

## శ్రీవారి ఆశీస్సులందుకున్న తెలుగురాష్ట్రాల ఎన్నికల కమిషనర్లు



**తిరుమల,ఏప్రిల్ 11ప్రభాతవార్తప్రతినిధి:** రెండు తెలుగురాష్ట్రాలు అన్ని విధాలా బావుండాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని ఇరురాష్ట్రాల ఎన్నికల కమిషనర్లు ఆకాంక్షించారు శుక్రవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిషనర్ నీలంసాహ్ని, తెలంగాణ కమిషనర్ రాణికుముదిని ఇరువురూ ఆలయంలోనికి చేరుకుని కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నారు. టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ స్వామివారి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు పోషకాహారం

**విజయవాడ ఏప్రిల్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు మంచి పోషక ఆహారం ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఈ దిశలో ఇప్పటికే చర్యలు చేపట్టింది. పోషకాహారాన్ని రుచికరమైనది అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.ఆహారంలో ఎక్కువ పోషకాలుంటే చిన్నారులు ఆరోగ్యంగా ఎదుగుతారనే ప్రభుత్వం అభిప్రాయం,అందుకే డైటిషియన్స్, న్యూట్రిషన్‌తో చర్చించి కీలక నిర్ణయం తీసుకుంది. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే 3-6 వయసున్న పిల్లలకు మధ్యాహ్న భోజనం మెనూలో మార్పులు చేయనుంది. వారంలో ఉడికించిన శనగలు అందించనుంది. అన్ని కూరలు, పప్పులో మునగ పొడిని వినియోగించనుంది. బాలామృతంలోనూ చక్కెర స్థాయిని తగ్గించి మార్పులు చేసింది. బాలామృతంలో పోషకాలు పెంచేందుకు చేయాల్సిన మార్పులపై యునిసెఫ్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రీషన్ సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ టాటా ట్రస్ట్ మంగళగిరి ఎయిమ్స్ ప్రతినిధుల బృందంతో కమిటీని వేసి మహిళా శిశు సంక్షేమ శాఖ సంక్షేమ శాఖ అధికారులు పలు దఫాలు చర్చించారు. వారిసూచనలు సలహాల ఆధారంగా

## - బాలామృతంలోను కొన్ని మార్పులు

చక్కెర స్థాయిని తగ్గించి పోషకాలు పెంచేందుకు పెసరపప్పు గోధుమపిండి వేయించిన వేరుశనగ పొడి, శనగ పొడిని కలిపి పైలట్ ప్రాజెక్టుగా అమలు చేశారు. చక్కెర లేకపోవడంపై పిల్లల తల్లిదండ్రుల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కొంతమేర చక్కెర లేదా బెల్లం కలపాలని పలువురు సూచించారు. శ్రీకాకుళం జిల్లా గార ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని తల్లిదండ్రులు బాలామృతంలో వేరుశనగ కలపడం వల్ల వాసన వస్తోందని జీలకర్ర కలిపితే అది తగ్గుతుందని అభిప్రయాపడ్డారు. చిత్తూరు గ్రామీణ ఐసీడీఎస్ పరిధిలో చక్కెర కలపొద్దని సూచించారు. ఇప్పటివరకు 6 నెలల నుంచి 3 ఏళ్ల వయసు పిల్లలకు నెలకు రెండున్నర కిలోల బాలామృతం అందిస్తుండగా ఇకపై దాన్ని 2 విభాగాలుగా చేయనున్నారు. 7 నుంచి 12 నెలల చిన్నారులను జూనియర్‌గా 13 నుంచి 3 ఏళ్ల పిల్లలను సీనియర్‌గా పరిగణించనున్నారు. అందించాల్సిన పోషకాలతో బాలామృతంలో మార్పులు చేయనున్నారు. ఈ బాధ్యతను అక్షయపాత్రకు అప్పగించారు. తొలుత దీన్ని అధికారులు పైలట్ ప్రాజెక్టు కింద విశాఖ, ఏలూరు, ఒంగోలు, కర్నూలు జోన్ల పరిధిలోని ఒక్కో అంగన్‌వాడీ కేంద్రంలో నెలపాటు అమలు చేశారు. మార్పులపై అక్కడి తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. వాటి ఆధారంగా మరిన్ని మార్పులు చేసి, మరో పది రోజుల్లో 26 జిల్లాల్లోని ఒక్కో అంగన్‌వాడీ కేంద్రంలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తారు. నెల తరువాత ఆయా కేంద్రాల పరిధిలోని తల్లిదండ్రులు, పిల్లల అభిప్రాయాల నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి, తదుపరి అమల్లోకి తీసుకువచ్చేలా చేశారు.



జ్యోతిరావు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న విజయానంద్


**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** మహాత్మా జ్యోతి బా పూలే 199 వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయా నంద్ పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.అదే విధంగా రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా, సిఎం కార్యదర్శి ఎవి రాజమౌళి,,ఐటి శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ తదితర అధికారులు పాల్గొని జ్యోతిబా పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా సిఎస్ విజయానంద్ మాట్లాడుతూ సమాజానికి పూలే అందించిన సేవలు ఎనలేనివని మహారాష్ట్రలో జన్మించిన కుల వ్యతిరేక కార్యకర్త,రచయిత,ఆలోచనా పరుడు మరియు సామాజిక సంస్కర్త జ్యోతిబా పూలే అని పేర్కొన్నారు.అదే విధంగా భారతదేశంలో సామాజిక మార్పును పెంపొందించడంలో ఆయన చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు.ఆయన జయంతి రోజైన నేడు దేశ పౌరులు బహుముఖ ప్రజ్ఞాశాలైన సామాజిక సంస్కర్త గురించి ప్రతి ఒక్కరూ తెల్సుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.అంతేగాక జ్యోతిబా పూలే భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళల విద్య కోసం విశేష కృషి చేశారని చెప్పారు.పూలే సమాజానికి చేసిన సేవలను గుర్తుంచుకుని సామాజిక సంస్కర్తగా ఆయన కాలంలో ఎదుర్కొన్న ఇబ్బందులు మరియు చేసిన త్యాగాలను కూడా మనం పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని సిఎస్ అన్నారు. 1873లో కుల వ్యవస్థ వల్ల కలిగే సామాజిక ఆర్థిక అసమానతలను తిప్పికొట్టడానికి సత్యశోధక్ సమాజ్ ("సత్యశోధక్ సమాజ్") అనే సంస్కరణ సంఘాన్ని పూలే స్థాపించారని సిఎస్ విజయానంద్ ఈసందర్భంగా గుర్తు చేశారు.పూలే బాల్య వివాహాలను వ్యతిరేకించడం తోపాటు వితంతు పునర్వివాహం చేసుకునే హక్కును సమర్థించారని సిఎస్ విజయానంద్ గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పిల్లల అల్లరిని భరించలేకున్నాం..

## పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తాం!

### - తల్లిదండ్రులకు ఆమిద్యాల జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం జి.వి.నాగమంజుల లేఖ

**ఉరవకొండ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త** మీ పిల్లల అల్లరిని భరించలేకున్నామని ఇప్పుడెలాగో విద్యార్థులను ఉపాధ్యాయులు దండించే పరిస్థితి లేదు..తల్లిదండ్రులుగా మీరు వారిని కట్టడి చేయలేకపోతే వారిపై పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయాల్సి వస్తుందని ఉరవకొండ మండలం ఆమిద్యాల జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి.నాగమంజుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు లేఖ రాశారు. ఈనెల 10వ తేదీన లేఖను రాసి పాఠశాలకు చెందిన 9వ తరగతి బి సెక్షన్ విద్యార్థుల తల్లిదండ్రుల వాట్సాప్ గ్రూప్‌లో పోస్టు చేశారు. ఈ లేఖ తీవ్ర కలకలంరేపి సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. గత నెలలో విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పెంట జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం విద్యార్థులకు సాష్టాంగ నమస్కారంచేసి మేము కొట్టలేం..తిట్టలేం ఏమీ చేయలేం, మీ ఎదుట చేతగానివారిలా చేతులు కట్టుకొని ఉండాల్సి వచ్చింది. క్రమశిక్షణ తప్పితే మిమ్మల్ని శిక్షించబోం. మాకు మేమే శిక్ష అనుభవిస్తాం అంటూ వారి ఎదుటే గుంజీలు తీసిన ఘటన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. అదే తరహాలోనే ఇప్పుడు ఆమిద్యాల జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం లేఖ సంచలనంగా మారుతోంది. వివరాల్లోకి వెళితే... 9వ తరగతి విద్యార్థులు కొందరు చేస్తున్న అల్లరిని, పాఠశాలలో చేస్తున్న విధ్వంసాన్ని భరించకలేక ఆమిద్యాల జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి.నాగమంజుల తీవ్ర ఆవేదనతో ఈ లేఖను తల్లిదండ్రులకు రాసినట్లు తెలుస్తోంది. హెచ్ఎం రాసిన లేఖ పూర్తి సారాంశంలోకి వెళితే...పాఠశాలలో ప్రస్తుతం పరీక్షలు జరుగుతున్నాయని పరీక్షల మధ్యలో నీళ్ల కోసం బయటకు వెళుతున్నారని అలాగే ఇంటికి వెళ్లిపోతున్నారు. 9వ తరగతి విద్యార్థులు కొంతమంది అల్లరి గ ా ్య ం గ ్ గ ా తయారవుతున్నారు. ఎన్నిసార్లు వాళ్లకు మంచిగా చెప్పినా వినడంలేదు. స్కూల్ టైంలో ఏదైనా జరిగితే అందుకు అందరూ బాధపడాల్సి వస్తుంది. కనుక మీ పిల్లల విషయంలో మీరు కొంత శ్రద్ధ తీసుకోవాలి. అంతేకాక అల్లరి గ్యాంగ్ పనులు చూసి మిగిలిన తరగతుల విద్యార్థులు అలాగే తయారవుతున్నాయన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు దండించలేని పరిస్థితి. ఇప్పుడు 10వ తరగతి పరీక్షలు వ్రాసి వెళ్లిన విద్యార్థులు బెంచీల పలకలు, స్క్రూలు తీసివేసి విరగొట్టడం, ఇంటికి తీసుకొని వెళ్లడం, కాంపౌండ్ గోడకు ఉన్న బండలు విరగ్గొట్టడం, స్విచ్ బోర్డులు విరగొట్టడం వంటి పనులు చేసినారు. అదేవిధంగా ఇప్పుడు 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు కూడా ఫ్యాన్‌లు వంచడం, స్విచ్ బోర్డులు పీకడం, ఆండ్రాయిడ్ బాక్సులు, స్టాండ్లు పగులగొట్టడం వంటి పనులు చేశారు. మళ్లీ ఇలాగే జరిగితే విద్యార్థుల మీద పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఇవ్వాల్సి ఉంటుంది. దయచేసి అర్థ ం చేసుకొని మీ పిల్లల ప్రవర్తన గమనించి సరిచేయవలసినదిగా కోరుచున్నాను. అంటూ లేఖలో పేర్కొన్నారు. గతంలో ఉరవకొండలోని జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాలలోనూ ఇదే పరిస్థితి ఏర్పడగా విద్యార్థులు కొందరు ఎదురుతిరిగి హెచ్ఎం, ఉపాధ్యాయులు తమను మందలిస్తున్నారని ఏకంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వారిపై పిర్యాదు చేసిన ఘటన అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఆ తరువాత హెచ్ఎం విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి వారి చేష్టలను వారికి తెలియజేసి ఇలాంటివి మరోమారు జరుగకుండా పూర్తీ బాధ్యతను తాము తీసుకుంటామని పూచికత్తు లేఖలు రాయించుకున్న విషయం తెలిసిందే.



విద్యార్థుల చేతిలో ధ్వంసమైన సీలింగ్ ఫ్యాన్

# టిడ్కో కాలనీల్లో ఎంఎస్ఎంఇ యూనిట్లతో మహిళలకు జీవనోపాధి: మంత్రి నారాయణ

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల్లో నివసించే మహిళలకు సుస్థిర జీవనోపాధి కల్పించేందుకు ఏపీ మున్సిపల్ శాఖ వేగంగా అడుగులు ముందుకు వేస్తుంది...ఈ ఏడాది రాష్ట్రంలో లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారుచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారు..పట్టణ ప్రాంతాల్లో 30 వేల మంది మహిళా పారిశ్రామిక వేత్తలను రూపొందించాలనేది ఉద్దేశం గా పెట్టుకున్నారు.ఇదినికోసం ఏపీ పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ కొంతకాలంగా వివిధ రాష్ట్రాల్లోని కీలక నగరాల్లో మంత్రి పొంగూరు నారాయణ నేతృత్వంలో పర్యటించి అధ్యయనం చేస్తోంది.ఈ క్రమంలోను ఎంఎస్ఎంఈ యూనిట్ల అధ్యయనానికి హైదరాబాద్ లో మంత్రి నారాయణ బృందం పర్యటించింది..రాష్ట్రంలోని టిడ్కో గృహాల్లో నివసించే మహిళల ద్వారా ఎంఎస్ ఎంఈ యూనిట్లు నెలకొల్పి వారికి జీవన భృతి కల్పించాలని నిర్ణయించింది.టిడ్కో నివాస సముదాయాల్లో ఖాళీ స్థలాలున్న 163 ప్రాంతాల్లో పట్టణ పేదరిక సంస్థ ద్వారా లైవ్ లీ హుడ్ సెంటర్లను ఏర్పాటుచేస్తున్నారు...ఈ జీవనోపాధి కేంద్రాల్లో(లైవ్ లీ హుడ్ సెంటర్ లు) మహిళలకు వివిధ నైపుణ్యాలకు శిక్షణ ఇవ్వడంతో పాటు వారితో ఎంఎస్ఎంఈ యూనిట్లు ఏర్పాటు చేయిస్తారు...అయితే ఎలాంటి యూనిట్లు ఏర్పాటుచేయాలి..ఏయే యూనిట్ల ద్వారా ఎక్కు వ ఆదాయం వస్తుంది,ఎలాంటి సాంకేతిక ఉపయోగించాలనే దానిపై అధ్యయనం చేస్తున్నారు. మహిళా పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడంలో భాగంగా హైదరాబాద్ లోని ప్రగతినగర్ లో మహిళా పారిశ్రామిక వేత్తలఅసోసియేష న్(ఎలీప్) ఆధ్వర్యంలోని ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్ ను సందర్శించింది మంత్రి నారాయణ బృందం.. ఈ పర్యటనలో మంత్రి సందర్శించారు.



ఎంఎస్ఎంఈ యూనిట్ల అధ్యయనానికి హైదరాబాద్ ప్రగతినగర్ లో మంత్రి నారాయణ బృందం పర్యటన

## మహాత్ముడు జ్యోతిరావ్ పూలే

**విజయవాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం ఏపి బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవివిఎస్ మూర్తి అన్నారు. శుక్రవారం జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా విజయవాడలో రాష్ట్ర బిసి సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద వున్న జ్యోతిరావ్ పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

VMRDA విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ

పత్రికా ప్రకటన

Rc. No. 11021/24/2025/L8 (E-2785627), తేది.11-04-2025

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా M/s.శ్రీ శ్రీనివాసనగర్ మేనేజింగ్ భాగస్వామి శ్రీ యెన్నంటి అప్పలరాజు, విజయనగరం జిల్లా, విజయనగరం మండలం, జమ్మునారాయణపురం గ్రామం నందలి సర్వే సంఖ్య .73/6p, 8p, 9p, 10p, 16p, 17p, 18, 19p, 20p, 21p, 22 to 25, 74/6p, 7, 8, 9, 10, 11p, 13, 14, 75/12, 19, 20,76/1, 2, 3p, 4 to 22, 77/1 to 29, 30p, 31, 32p, 33, 34p, 35p, 78/1 to 9, 79/1p, 2p, 3 to 12,13p, 14, 15, 16, 17p, 80/1 to 13, 15p, 81/10p, 11p, 12p, 13p, 18p, 19, 20p, 82/1 to12, 13p, 16p,,17p, 18, 83/1 to 7, 84/1 to 18, 85/7 to 19, 86/1, 2, 3, 95/1, 2,5, 96/1 to 10, 97/1 to 12, 98/1 to 15, 99/1 to 16, 100/1p, 107/1 to 3, 4p, 5 to 14 లలో ఎకరములు 78.8401 సెంట్లు గల భూమిని లేఔట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆర్.సి.నెం. 1167/0018/LP/VMRDA/2025 నందు పరిశీలన నిమిత్తమైయున్నది. కావున పైన తెలిపిన లేఔట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

12- 4pg6exHMNWJQE.qxd:12- 4pg6exHMNWJQE.qxd 1/1/02 6:41 AM Page 1



# రైల్వే అకౌంట్స్ సిబ్బందికి రూ.3.52లక్షల నగదు అవార్డులు

గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 11,ప్రభాతవార్త
తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే అకౌంట్స్ విభాగంలో అంకితభావంతో పనిచేస్తూ ప్రతిభా సామర్థ్యాలను కనబరిచిన 190మంది సిబ్బందికి రూ.3.52లక్షల నగదు అవార్డులను జోనల్ ఉన్నతాధికారులు మంజూరు చేశారు. గుంతకల్లు రైల్వే డివిజన్‌లోని సీనియర్ డిఎఫ్ఎం కార్యాలయంలో పనిచేస్తున్న కిరణ్ క ు వ ా ర్ , బ . ా స ్ క ర్ కుమార్,శ్రీనివాస నాయుడు, బాలరాజు, షేక్ రిజ్వాన బేగం,కౌషల్ కుమార్,నరేంద్ర, సుజితలతో కూడిన సమూహానికి రూ.14,500ల నగదు అవార్డును మంజూరు చేశారు. అలాగే సెంట్రల్ బడ్జెట్‌లో పనిచేస్తున్న 16మంది సిబ్బందికి రూ.40వేలు, విజయవాడ డివిజన్‌లో ఎనిమిది మంది సిబ్బంది గల గ్రూప్‌కు రూ.14,500లు, నిర్మాణాల విభాగంలో పనిచేస్తున్న అకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న ఐదుగురు సిబ్బందికి గల రూ.9వేలు, జనరల్ అకౌంట్స్ విభాగంలో బుక్స్,ఫైనాన్స్,అడ్మిన్ పాలసీ,అడ్మిన్ బిల్స్,ఐటిసెల్ హెడ్ క్వార్టర్స్,ఎఫిషియన్సీ,ఆడిట్,ఇన్స్‌పక్షన్,ఆర్అండ్ డి,పి ఎఫ్ , ఎక్స్ పెండెచర్,ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్‌లలో పనిచేస్తున్న మొత్తం 44మందికి రూ.79వేలు, గుంటూరు డివిజన్ అకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న ఆరుగురికి రూ.11వేలు,హైదరాబాద్ డివిజన్ అకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న ఐదుగురు సిబ్బందికి ర ూ . 9 , 5 0 0 ల ు , స ి బ ్ బ ం ద ి క ి రూ.10,500లు,నాందేడ్ డివిజన్‌లో అకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న ఆరుగురు సిబ్బందికి రూ.12వేలు,ఆఫీసర్స్,స్టాఫ్ పెన్షన్ సెక్షన్‌లో పనిచేస్తున్న 16మందికి రూ.40వేలు, జనరల్ ఇన్స్‌పెక్షన్ సెక్షన్‌లో పనిచేస్తున్న పదిమంది సిబ్బందికి రూ.26వేలు,రాయనపాడు వర్క్‌షాప్ అకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న ఐదుగురికి రూ.9వేలు,సికింద్రాబాద్ డివిజన్ అకౌంట్ విభాగంలో పనిచేస్తున్న 9మందికి రూ.17,500లు,స్టోర్స్ అకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న 13మంది సిబ్బందికి రూ.25,500లు,

తిరుపతి సిఆర్ఎస్ వర్క్‌షాప్‌లో అకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న ముగ్గురికి కలిపి రూ.5వేలు,ట్రాఫిక్ అకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న 36మంది సిబ్బందికి రూ.65,500లు చొప్పున రైల్వే జోన్ వ్యాపితంగా అకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న మొత్తం 190మంది సిబ్బందికి రూ.3,52,500లు నగదు
అవార్డులను జోనల్ ఉన్నతాధికారులు మంజూరు చేశారు.

# నంది వాహనంపై ఆదిదంపతులు



ఇంద్రకీలాద్రి [illegible] స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం [illegible] దృశ్యం

ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం నాడు రాత్రి 10.30 గంటలకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దివ్య లీలా కళ్యాణోత్సవం కమనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ పండితులు, కవులు సాయంత్రం 7 గంటలకు జరిగే శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణానికి సంబంధించిన రాయభారం నిర్వహించారు. వధూవరులయిన శ్రీ స్వామి అమ్మవార్ల వైభవాన్ని, వారి గొప్పదనాన్ని వివరించారు. ఈ ఎదుర్కోలు ఉత్సవంలో ఆలయ స్థానాచార్యులు శివప్రసాద్, ఆలయ ప్రధానార్చకులు దుర్గాప్రసాద్, మల్లేశ్వర శాస్త్రి పాల్గొన్నారు. అనంతరం 10.30 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణం కమనీయంగా జరిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దివ్య లీలా కళ్యాణోత్సవంలో ఉభయ దాతలు రు.1116 (దంపతులకు) చెల్లించి పాల్గొన్నారు.

– నంది వాహనంపై ఆదిదంపతులు:
శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లు శుక్రవారం నందివాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. శ్రీ గంగాభవానీ సమేత మల్లేశ్వర స్వామివార్లను నందివాహనంపై వేంచేపు చేసి శ్రీ మల్లేశ్వర స్వామివార్ల మండపం నుండి కనకదుర్గానగర్, రథం సెంటర్, బ్రాహ్మణవీధి, కొత్తపేట, సామారంగంచౌక్, మెయిన్‌బజార్ లలో విహరించి భక్తుల జేజేలందుకున్నారు. తిరిగి కనకదుర్గానగర్ అక్కడినుండి శ్రీ మల్లేశ్వర స్వామివార్ల మండపానికి చేరుకున్నాక పండితులు శ్రీ స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

**-నేడు గిరి ప్రదక్షిణ:**
ప్రతి పౌర్ణమి పర్వదినాన వేడుకగా నిర్వహించే గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని శనివారం చైత్రమాసం పౌర్ణమి సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. ఉదయం 5.55 గంటలకు ఇంద్రకీలాద్రి పాత గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాత, శ్రీ గణపతి స్వామివార్లకు పూజాదికాలు జరిపిన అనంతరం టెంకాయలు కొట్టి గిరి ప్రదక్షణను ప్రారంభిస్తామన్నారు.

**- నేడు సింహ వాహన సేవ :**
ఏప్రిల్ 12వ తేదీ శనివారం నాడు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లు సింహ వాహనంపై నగర విహారం చేసి భక్తులను అనుగ్రహిస్తారని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. అలాగే 13వ తేదీ నదీ విహారము జరుగుతాయన్నారు.

– దుర్గమ్మవారికి బంగారు హారం కానుక :
దుర్గమ్మవారికి హైదరబాద్‌కు చెందిన భక్తుడు దేవినేని సురేంద్ర 110 గ్రాముల బరువైన బంగారు హారాన్ని శుక్రవారం నాడు ఆలయ ఇఒ కె రామచంద్ర మోహన్‌కు అందించారు. దాతకు వారి కుటుంబసభ్యులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం దుర్గమ్మవారి



నగరవిహారంకు ముందుగా ప్రదర్శనలతో అలరిస్తున్న భక్తుల బృందాలు

ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- అలరించిన నృత్యనీరాజనం:**
దుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం నాడు విజయవాడకు చెందిన శ్రీ సాయిరాం నృత్య అకాడమి నాట్యాచార్యులు భాగవతుల శ్రీనివాస్ నేతృత్వంలో శిష్యబృందం అద్భుతంగా కూచిపూడి నృత్యనీరాజనాలర్పించారు. మూషికవాహన, మహిషాసుర మర్ధని, రామాయణశబ్దం, కృష్ణం కలయసఖి, ముద్దుగారే యశోద, శృంగార లహరి, తదితర కీర్తనలకు 25 మంది కళాకారులబృందం నృత్యనీరాజనాలర్పించి భక్తుల మన్ననలందుకున్నారు. అనంతరం వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, ప్రసాదం, చిత్రపటం అందించారు.

# ఇ.ఎస్.ఐ సేవలను మరింత మెరుగుపరుస్తాం

## - కార్మిక శాఖ రాష్ట్ర అదనపు అదనపు కార్యదర్శి గంధం చంద్రుడు

**విజయవాడ, ఏప్రిల్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ఇ.ఎస్.ఐ హాస్పిటల్‌లో అందుతున్న వైద్య సేవలను మరింత మెరుగుపర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని కార్మిక శాఖ రాష్ట్ర అదనపు అదనపు కార్యదర్శి గంధం చంద్రుడు స్పష్టం చేసారు. శుక్రవారం ఉదయం విజయవాడ ఇ.ఎస్.ఐ హాస్పిటల్‌ను సందర్శించిన చంద్రుడు, ఓపీ రిజిస్ట్రేషన్, లాబరేటరీ, ఇన్‌పేషెంట్, అవుట్‌పేషెంట్ విభాగాలను పరిశీలించారు. రోగుల నుంచి నేరుగా ఫీడ్‌బ్యాక్ తీసుకుని, వైద్య సేవలు మరింత ప్రభావవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.
ధన్వంతరి ఆన్లైన్ రిజిస్ట్రేషన్, ఆధార్ అనుసంధానం వంటి అంశాలను సమీక్షించిన చంద్రుడు, రిజిస్ట్రేషన్ వ్యవస్థను మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. చందాదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన సేవలు అందించాలని పేర్కొన్నారు.
హాస్పిటల్ అభివృద్ధికి అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం అందించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేసిన చంద్రుడు, ఇ.ఎస్.ఐ డైరెక్టర్ వి. ఆంజనేయులకు తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. వి. జ్యోతి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



విజయవాడ ఇఎస్ఐ ఆస్పత్రిని తనిఖీ చేస్తున్న కార్మిక శాఖ రాష్ట్ర అదనపు అదనపు కార్యదర్శి గంధం చంద్రుడు

# సామాజిక సంస్కరణలకు నాంది పలికిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే : మంత్రి సవిత

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక సంస్కరణలకు నాంది పలికిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అనిరాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత కొనియాడారు.దేశంలో బడుగు,బలహీన వర్గాలు విద్యావంతంగా చైతన్యం కావడానికి జ్యోతిరావు పూలే చేసిన కృషి మరువలేనిదన్నారు.శుక్రవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళులు మంత్రి సవిత అర్పించారు. ఈ సందర్భంగా కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అన్నారు. స్త్రీల అభ్యున్నతికి, స్త్రీ విద్యకు కృషిచేసిన మహనీయుడు తొలి బాలికల పాఠశాలను ప్రారంభించిన విద్యావేత్తగా శ్లాఘించారు. సమ సమాజ స్థాపనే జ్యోతిరావు పూలే లక్ష్యమని మంత్రి సవిత అన్నారు.బీసీల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు చేస్తున్న కృషి అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిసి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండ(పారేపల్లి) రాకేష్, పలువురు డైరెక్టర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



జ్యోతిరావు పూలేకు నివాళిని అర్పిస్తున్న మంత్రి సవిత

# ఐస్‌క్రీంలో సైనేడ్ కలిపి కుమారునికి తినిపించి, తాను కూడా తిన్న తండ్రి - ఇద్దరూ మృతి

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** అప్పులు,అవసరాలు,ఆకలి మనిషిని నిరంతరం వెన్నంటి ఉండే సమస్యలు,వాటిని స్థిరంగా పరిష్కరించుకోవాలి.ఆత్మహత్యలు వాటికి పరిష్కారం చూపవు.జీవన అవగాహనలేని ఓ తండ్రి పిరికితనంతో సైనేడ్ తన కొడుకును చంపి.తాను ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు,విచారిస్తున్నామని పోలీసులు శుక్రవారం తెలిపారు.విజయవాడ నగర సమీపంలోని యనమలకుదురులో ఈ దురదృష్టకర ఘటన లో జరిగింది. ఈ ఘటనకు చోటు చేసుకున్న పరిస్థితులను గమనిస్తే పాత బస్తీలో బంగారం పనులు చేసే సాయిప్రకాశ్‌రెడ్డి భార్య, పిల్లలతో యనమలకుదురు వినోద్ పబ్లిక్ స్కూల్ రోడ్డులో ఉంటున్నాడు. భార్య లక్ష్మీభవాని గాంధీనగర్‌లోని ఓ మెడికల్ షాపులో పనిచేస్తోంది. వారికి 11 ఏళ్ల పాప, ఏడేళ్ల బాబు తక్షిల్ ఉన్నారు. కరోనా సమయంలో సరిగ్గా వ్యాపారం, పనులు లేక రూ.10 లక్షల వరకు అప్పయ్యాడు. వాటిని ఎలా తీర్చాలో తెలియక కొద్దిరోజులుగా మనస్థాపానికి గురవుతున్నాడు. భార్యాభర్తలు ఎవరి పనులకు వారు వెళ్లి మధ్యాహ్న సమయంలో ఇంటికి వచ్చారు. ఒంటిపూట బడులు కావడంతో పిల్లలు ఇంట్లోనే ఉన్నారు. తల్లి లక్ష్మీభవానీ మెడికల్ షాపునకు వెళ్లిపోయింది. సాయంత్రం 4.30 గంటల సమయంలో సాయిప్రకాశ్‌రెడ్డి.. కుమారుడు తక్షిల్‌కు సైనైడ్ కలిపిన ఐస్‌క్రీమ్ తినిపించి తానూ తిన్నాడు. కాసేపటికే ఇద్దరూ అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. స్థానికులు గమనించి వారిద్దరినీ పటమటలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తంవిజయవాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి ఇద్దరూ మృతిచెందినట్లు తెలిపారు.
సైనైడ్ సేవించే ముందు సాయిప్రకాశ్‌రెడ్డి తన స్నేహితుడు విజయ్‌కు ఒక మెసేజ్ చేశాడు. ఇద్దరం సైనైడ్ తిన్నామని,
క్షమించమని మెసేజ్ పెట్టాడు.
పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయం గత రాత్రి వెలుగులోకి వచ్చింది.

# జయప్రద సంస్థ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత వైద్యశిబిరాలు

## -13న జగ్గయ్యపేటలో మెగా నేత్ర వైద్యశిబిరం

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అనే ఎన్‌టిఆర్ అందించిన స్ఫూర్తితో ఆవిర్భవించిన జయప్రద ఫౌండేషన్ సేవా సంస్థ ద్వారా గత ఏడు సంవత్సరాల కాలంగా అసంఖ్యాకంగా ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు మాజీఎంఎల్‌సి, సేవా సంస్థ చైర్మన్ తొండెపు దశరథజనార్ధన్ వెల్లడించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023లో జయప్రద ఫౌండేషన్ సేవా సంస్థ ఏర్పాటుచేసిన నాటి నుండి నేటి వరకు కొన్ని వేల మందికి సేవలు అందించామన్నారు.
వత్సవాయి మండలంలోని లింగాల, గంగవల్లి, పోచారం గ్రామాలను దత్తత తీసుకుని అనేక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించటంతోపాటు వారికి ఉచితంగా మందిలందించి ఖర్చులకు అవసరమైన ఆర్థిక సహాయం కూడా అందించామన్నారు. సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఉపకార వేతనాలు, ఉన్నత విద్యాభ్యాసానికి పేదలకు ఆర్థిక సాయం వంటి కార్యక్రమాలను





సమవేశంలో ప్రసంగిస్తున్న మాజీఎంఎల్‌సి, జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండెపు దశరథజనార్ధన్.

నిర్వహించామన్నారు. ఈనెల 13వ తేదీ సాయంత్రం జగ్గయ్యపేట పట్టణ శివారులోని పివికె ఫంక్షన్‌హాలులో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుచేస్తుననట్లు తెలిపారు. ఈకార్యక్రమాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రారంభిస్తారన్నారు.
విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, శంకర్ నేత్ర చికిత్సాలయ ఎండి డాక్టర్ స్వాతి, రోటరీక్లబ్ ఆఫ్ అమరావతిచెన్నుపాటి వినయ్ హాజరవుతారని వివరించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల వారు ఈఅవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని విజ్ఞప్తిచేశారు.కాగా సమావేశంలో టిడిపి నేతలు కట్టా వెంకటనరసింహారావు,మేకా వెంకటేశ్వర్లు, వడ్లమూడి రాంబాబు, చింతల సీతారామయ్య, గింజుపల్లి రమేష్, వేగినేటి గోపాలకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ల పేరుతో ఆర్టీసీపై అసత్య ఆరోపణలు

## దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన యాజమాన్యం

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** కొందరు వ్యక్తులు యూనియన్ల పేరుతో సంస్థపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని .. వారు చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు టిజిఎస్ఆర్‌టిసి ప్రకటించింది. కొంతకాలంగా తమ మనుగడ కోసం కొందరు వ్యక్తులు తమ ఇష్టారీతిన మాట్లాడుతూ, ప్రకటనలు జారీ చేస్తూ ఆర్‌టిసి ఉద్యోగులను గందరగోళానికి గురిచేస్తున్నారని సంస్థ శుక్రవారం జారీ చేసిన ప్రకటనలో మండిపడింది. తాజాగా ఎస్ఆర్ బీఎస్‌ను ఆర్‌టిసి సంస్థ రద్దు చేస్తోందంటూ ఉద్యోగులను తప్పుదారి పట్టించి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని.. సంస్థ ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా ఉద్దేశపూర్వకంగా చేస్తోన్న ఈ దుష్ప్రచారాన్ని యాజమాన్యం తీవ్రంగా ఖండించింది. యూనియన్ లీడర్లమంటూ కొందరు చేస్తోన్న తప్పుడు ప్రచారాన్ని, పుకార్లని నమ్మి ఆందోళనకు గురికావొద్దని ఉద్యోగులకు యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. ఆర్‌టిసికి ఉద్యోగులే వెన్నుముకని.. వారంతా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించడం వల్లే సంస్థ మన గలుగుతోందని ప్రకటనలో పేర్కొంది. సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయడంతోనే మంచి ఫలితాలు కూడా వస్తున్నాయని.. ఆర్‌టిసిని అన్ని తామై ముందుకు నడిపిస్తున్న ఉద్యోగుల సంక్షేమం విషయంలో యాజమాన్యం ఏమాత్రం రాజీపడటం లేదని సంస్థ ప్రకటనలో స్పష్టం చేసింది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న 2017 సిఆర్‌సిని 21 శాతం ఫిట్ మెంట్‌తో 2024 మే నెలలో అందించిందని గుర్తు చేసింది. పెండింగ్‌లో ఉన్న 11 డీఏలను 2019 నుంచి దశలవారీగా ఉద్యోగులకు విడుదల చేసిందని తెలిపింది. ఆర్‌పిఎస్ 2013 బాండ్లకు సంబంధించిన రూ.280 కోట్లను ఆర్టీసీ ఉద్యోగుల ఖాతాల్లో సంస్థ జమచేసిందని.. ప్రమాదవశాత్తు అకాల మరణం చెందిన, శాశ్వతంగా దివ్యాంగులైన సిబ్బందికి రూ.1.20 కోట్ల ప్రమాద బీమాను సంస్థ అందిస్తోందని తెలిపింది. గత మూడున్నరేళ్లలో పీఎఫ్‌కు రూ.2,348.35 కోట్లను, సీసీఎస్ కు రూ. 1300.73 కోట్లను యాజమాన్యం చెల్లించిందని.. 2021-22 నాటికి పీఎఫ్ బకాయిలు రూ. 1,352.82 కోట్లు ఉండగా.. వాటితో పాటు రికవరీ మొత్తాలను ప్రతి నెల క్రమతప్పకుండా చెల్లిస్తూ ప్రస్తుతం రూ.580.37 కోట్లకు తగ్గించిందని ప్రకటించింది. అలాగే సీసీఎస్ బకాయిలు 2021- 22 నాటికి రూ. 887.48 కోట్లు ఉండగా.. రికవరీ మొత్తాలను ప్రతి నెల క్రమతప్పకుండా చెల్లిస్తూ రూ.451.09 కోట్లకు సంస్థ తగ్గించిందని తెలిపింది. సంస్థలో పీఎఫ్, సీసీఎస్ బకాయిలు 2012 నుంచే ఉన్నాయని.. ఇప్పుడే ఆ నిధులను వినియోగించుకున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. ఇది పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేసింది. పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగానే డిపోల ప్రైవేటీకరణ అంటూ లేనిపోని అపోహలను ఉద్యోగుల్లో సృష్టిస్తున్నారని మండిపడింది. ఎలక్ట్రిక్ బస్సులతో ఒక్క ఉద్యోగిని కూడా తొలగించే పరిస్థితి ఉండదని యాజమాన్యం స్పష్టం చేసింది మరణించిన, మెడికల్ అన్‌ఫిట్ అయిన 2511 మంది ఉద్యోగుల పిల్లలు, జీవిత భాగస్వాములకు కారుణ్య నియమాకాలు.

# కుల గణనతో బిఆర్ఎస్ పార్టీలో వణుకు పుట్టింది..

## అందుకే నిందలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తోంది

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** కులగణతో వణుకు పుట్టిన బిఆర్ఎస్ నిందలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని పిసిసి చీఫ్ మహేష్‌కుమార్ విమర్శించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ పదేండ్లలో భూ దోపిడి చర్చకు సిద్ధమా? దమ్ము దైర్యం ఉంటే చర్చకు రండి.. అని కేటీఆర్ కి పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సవాల్ చేశారు. కరెప్షన్ కి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ కుటుంబం అని ఆయన నిర్వ చించారు. లిక్కర్ స్కాం చేసింది కేసీఆర్ కుటుంబం, అడ్డమైన వాళ్లు వచ్చి మాట్లాడుతున్నారని, తెలంగాణ ప్రజలరా నమ్మకండి అని ఆయన పిలుపునిచ్చారు. కేటీఆర్ ఇంత దిగజారుతాడా? కేసీఆర్ కుటుంబంపై సీబీఐ విచారణ జరపాలని అన్నారు. అత్యంత తక్కువ సమయంలో అత్యంత ఎక్కువ ధనం దోపిడీ చేసింది కేసీఆర్ కుటుంబం అని మహేష్‌కుమార్ ఆరోపించారు. బిల్లీ రావుతో కేటీఆర్ ఒప్పందం చేసుకున్నాడని అన్నారు. కేటీఆర్ గుంటూరులో ఏం చదువు నేర్చు కున్నాడో సగంసగం తెలుసుకొని రాజకీయ లబ్ది కోసం కేటీఆర్ మాట్లాడుతారని ఆయన అన్నారు. బిసి కుల గణన వల్ల బిఆర్ఎస్ పార్టీకి వణుకు పుట్టింది.. బిఆర్ఎస్ పదేళ్లలో ఎన్ని వేల ఎకరాలను కొల్లగొట్టారో తెలి యదా?రైతులు బాగుపడుతుంటే కెటిఆర్‌కి కడుపు నొప్పి వస్తోంది. ప్రభుత్వం టెండర్లను పిలిచింది ట్రస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ మొత్తం వైట్‌మనీ ఇచ్చింది. టెక్నాలజీతో వీడియోలు చేయించి తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి పంపారు. తెలంగాణకి ఉద్యోగాలు రాకూడదా?బిఆర్ఎస్ దోపిడీని భరించలేకనే కాంగ్రెస్ పార్టీని గెలిపించారని అన్నారు. డ్రామరావు పేరును కేటీఆర్ సార్థకం చేసుకుంటున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. హెచ్ సి యు భూములపై పూటకో డ్రామా ఆడుతూ కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జిహెచ్ఎంసి పరిధిలో పదివేల ఎకరాలకు పైగా భూములు అమ్మిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని అన్నారు. హైదరాబాద్ చుట్టూ పక్కల అత్యంత విలువైన ప్రభుత్వ భూములను మీ అస్మదీయులకు కట్టబెట్టింది వాస్తవమా కాదా కేటీఆర్ ? అని ప్రశ్నించారు.పదేళ్లలో యదేచ్ఛగా భూములు దోపిడీ చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదే అన్నారు.హెచ్ సియు భూములకి సంబంధించి కేటీఆర్ ఐఎంజీ సంస్థ బిల్లి రావుతో 30 శాతం ముడుపులు మాట్లాడుకొని కుదుర్చుకున్న ఒప్పందం చెప్పారు.ముడుపుల ఒప్పందం బెడిసి కొట్టడంతో కేటీఆర్ నానాయాగి చేస్తున్నారుహెచ్ సి యు భూములు ప్రైవేట్ పరంగా కాకుండా కాపాడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. ఆ భూములు ప్రభుత్వానివే. గైడ్ లైన్స్ పరంగా టిజిఐఐసి తో కంపెనీ తో 10 వేల కోట్లు ఒప్పందం అన్నారు.భూముల ఒప్పందం ద్వారా వచ్చిన 10 వేల కోట్ల రూపాయలను రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం ఉపయోగించిది అన్నారు. అఫిషియల్ గా ట్రస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ అనే కంపెనీకి రూ.170 కోట్లు రూపాయలు బదిలీ జరిగిందని తెలిపారు. హెచ్‌సియు భూములను అప్పటి ఎన్డీయే ప్రధాని అటల్ బిహారీ వాజపేయిసీఎం చంద్రబాబు కలిసి ఐఎంజీ భారత్ కంపెనీకి అప్పగిస్తే కోర్టులో కొట్లాడి వైఎస్ఆర్ రద్దు చేయించారని గుర్తుచేశారు. హెచ్ సియుభూములపై కుట్ర పూరితంగానే ఏఐ టెక్నాలజీ తో నెమళ్ళు, జింకలు రోదిస్తున్నాయని అంటూ అవాస్తవాలు ప్రచారం చేశారని అన్నారు. అసత్యాలు అవాస్తవాలు ప్రచారం చేసిన వాళ్లను వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తెలంగాణ అభివృద్ధికి అడుగడుగునా ప్రతిపక్షాలు అడ్డ పడుతున్నాయి కేటీఆర్ అరెస్టును అడ్డుకుంటుంది ఎవరో అందరికీ తెలుసు అని అన్నారు. కేటీఆర్ జైలుకు పోవడం ఖాయం అని చెప్పారు. ఫార్ములా ఈ కార్ రేస్ లో అరెస్టు అవుతానని కేటీఆర్ కి తెలుసు మంత్రి వర్గంలో భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ చర్చించుకొని ముందుకు వెళ్లే వెసులుబాటు కాంగ్రెస్ పార్టీలో ఉందని ఆయన వివిరంచారు కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛకి కొదవ లేదు, పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ యూనివర్సిటీల భూముల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఇప్పుడు విమర్శలు చేయడం విడ్డూరమని అన్నారు.హెచ్‌సీయూకి చెందిన 134 ఎకరాలను కేసీఆర్ టీఎన్జీఓలకు ఇచ్చినప్పుడు కేటీఆర్‌కు యూనివర్సిటీల భూమి అని తెలిసిరాలేదా..? అని ప్రశ్నించారు. అప్పుడు యూనివర్సిటీ భూమి పరిరక్షణపై ఎందుకు నోరు మెదపలేదు..? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ప్రయోజనం కలిగించేలా వర్సిటీ భూముల్లో రోడ్డు వేసింది మీ బిఆర్ఎస్ సర్కార్ కాదా కేటీఆర్ బిఆర్ఎస్ పాలనలో రియల్ ఎస్టేట్ కంపెనీల యాడ్స్ కంటే సర్కారీ భూముల అమ్మకాల ప్రకటనలే పేపర్లలో పెద్దఎత్తున కనిపించిన సంగతి మర్చి పోయావా అని నిలదీశారు. కేటీఆర్ యూనివర్సిటీలకు అన్ని ఎకరాల భూమి ఎందుకంటూ కేసీఆర్ పాలనలోనే యూనివర్సిటీలపై వివక్ష చూపిస్తూ భూముల కబ్జాపై కేటీఆర్ కన్నేశారు హెచ్‌సీయూలో వివాదాస్పద భూమిని మినహాయించి మిగతా భూమి పరిరక్షణకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోలేదు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

## నివాళులర్పించిన సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. అంబర్‌పేట అలీకేఫ్ చౌరస్తాలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. పూలే విగ్రహం వద్ద నుంచి ప్రజలకు, పెద్దఎత్తున వచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు సిఎం అభివాదం చేశారు. పూలేకు నివాళులర్పించిన వారిలో పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మాజీ ఎంపి వి.హనుమంతరావు, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్, మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు బల్మూర్ వెంకట్,
అద్దంకి దయాకర్, ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, అంబర్‌పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రోహిన్‌రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్, పిసిసి కార్యదర్శులు లక్‌పతి యాదగిరిగౌడ్, శంభుల శ్రీకాంత్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు దిడ్డి రాంబాబు, పి.నారాయణస్వామి, పులి జగన్, సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, సత్తిబాబు తదితరులు ఉన్నారు.
కాగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్యక్రమం పూర్తయ్యాక వివిధ పార్టీలకు చెందిన నేతలు జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద నివాళులర్పించారు. బిజెపి రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,
మాజీమంత్రి కృష్ణాయాదవ్, బిసి కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ తదితరులు పూలేకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

12-4Pg5.qxd:12-4Pg5.qxd 1/1/02 5:45 AM Page 1



# అమెరికాపై చైనా 125%సుంకాలు



**బీజింగ్, ఏప్రిల్ 11:** యూఎస్ చైనా మధ్య వాణిజ్యయుద్ధం మరింత ముదురుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా ఎగుమతులపై 145 శాతం విధించినందుకు ప్రతీకారంగా, చైనా శుక్రవారం అమెరికా దిగుమతులపై సుంకాలను ఏకంగా 125శాతానికి పెంచింది. ఇంతకు ముందు అమెరికన్ దిగుమతులపై చైనా 84 శాతం వరకు సుంకాలు విధించింది. దీనితో యూఎస్ దిగుమతులపై చైనా కొన్ని ఆంక్షలు విధించింది. తరువాత ఈ సమస్య పరిష్కారానికి డొనాల్డ్ ట్రంప్‌తో చర్చలు జరపడానికి కూడా సిద్ధమైంది. అయితే ట్రంప్ మొండి వైఖరితో చైనా తీరులో మార్పు వచ్చింది. తాము ఎక్కడా తగ్గబోమని స్పష్టం చేసింది. తాజాగా అమెరికా దిగుమతులపై సుంకాలను 125 శాతానికి పెంచినట్లు చైనా వాణిజ్య మంత్రిత్వశాఖ తెలిపింది. అమెరికా సుంకాలు పెంచడంపై తాము కూడా డబ్ల్యూటీఓలో దావా వేసినట్లు చైనా వాణిజ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. తాజా అమెరికా టారిఫ్ నోటిఫికేషన్ ప్రకారం, చైనాపై మొత్తం వాణిజ్య సుంకాలు 145 శాతంగా ఉన్నాయి. వాస్తవానికి ట్రంప్ చైనా, భారత్‌తో సహా చాలా దేశాలపై ప్రతీకార సుంకాలు విధించారు. కానీ ఏ దేశం కూడా యూఎస్‌పై ప్రతీకార సుంకాలు విధించేందుకు సిద్ధపడలేదు. కానీ ఒక్క చైనా మాత్రం అమెరికాను ఢీకొంటూ పోటాపోటీగా ప్రతీకార సుంకాలు విధిస్తోంది. రెండు దేశాలూ పోటాపోటీగా ఒకరిపై ఒకరు సుంకాలు విధించుకుంటున్నాయి. డ్రాగన్‌పై అమెరికా 145 శాతం ప్రతీకార సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఇక ట్రంప్ బెదిరింపులకు చైనా సైతం ఏమాత్రం వెనకడుగు వేయట్లేదు. అగ్రరాజ్యంపై ప్రతీకార సుంకాలతో దాడి చేస్తోంది. గతంలో అమెరికా దిగుమతులపై సుంకాలు 84 శాతానికి పెంచిన డ్రాగన్.. ఇప్పుడు మరింత పెంచింది. అమెరికాపై 125 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది. గత మార్చి వరకు చైనా వస్తువులపై అమెరికా 10 శాతం సుంకాన్ని విధించింది. ఇటీవల పెంచిన పన్నుతో ఇది 54 శాతానికి చేరుకున్నది. దీనిపై డ్రాగన్ దీటుగా స్పందించింది. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది దీనిపై ఆగ్రహించిన ట్రంప్ టారిఫ్‌ల విషయంలో వెనక్కి తగ్గాలంటూ డ్రాగన్‌కు వార్నింగ్ ఇచ్చారు. మరో 50 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో టారిఫ్‌లు 104 శాతానికి చేరాయి. అయినా చైనా వెనక్కి తగ్గలేదు. అమెరికాపై 84 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించింది. ట్రంప్ హెచ్చరికలను చైనా పెడచెవిన పెట్టడంతో మళ్లీ అదనపు సుంకాల పోటు తప్పలేదు. చైనా నిర్ణయంతో ట్రంప్ బుధవారం మరో 21 శాతం బాదారు. దీంతో చైనాపై ప్రతీకార సుంకాలు 125శాతానికి చేరింది. ఇక ఫెంటానిల్ అక్రమ రవాణాలో చైనా పాత్ర ఉందన్న ఆరోపణలకుగాను ప్రత్యేకంగా 20 శాతం సుంకాలు విధించడంతో మొత్తం టారిఫ్‌లు 145 శాతానికి చేరింది. మొత్తానికి ఈ పరస్పర సుంకాలతో ఇరుదేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధం మరింత పెరిగినట్లయింది. మరోవైపు అమెరికాసుంకాల యుద్ధమే చేయాలనుకుంటే తుదివరకూ తామూ పోరాడతామని చైనా స్పష్టంచేసిన విషయం తెలిసిందే. అమెరికా చర్చలకు రావాలంటే తమ తలుపులు తెరిచే ఉంటాయని వెల్లడించింది. తాము ఘర్షణకు ప్రయత్నించబోమని, ఎలాంటి ఒత్తిడిని ఎదుర్కోవడానికైనా వెనుకాడబోమని స్పష్టం చేసింది. 'చైనా వైఖరిస్పష్టంగా, స్థిరంగా ఉంది. కవ్వింపు చర్యలకు భయపడం. అమెరికా మాట్లాడాలనుకుంటే మా తలుపులు తెరిచే ఉంటాయి. కానీ పరస్పర గౌర వం, సమానత్వం ఆధారంగా సంభాషణ జరగాలి. చైనాతో డీల్ చేయాలంటే ఒత్తిడి, బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ వంటివి పనిచేయవు' అని చైనా వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రతినిధి హి యోంగ్కియాన్ అన్నారు.



## ప్రపంచదేశాలపై టెక్నాలజీ, టారిఫ్‌ల ప్రభావం:జైశంకర్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** ప్రపంచ భౌగోళిక రాజకీయాల్లో రెండు టీలు కీలకంగా పనిచేస్తున్నాయని విదేశాంగమంత్రి జైశంకర్ అన్నారు. టెక్నాలజీ, ట్యారిఫ్‌లపై ఆయన వ్యంగ్యోక్తులు విసిరారు. మారుతున్న పరిస్థితుల క్రమంలో టిపదం చర్చించేందుకు సమావేశం అయ్యామన్నారు. ప్రపంచంతో అనుసంధానమయ్యే విధానాన్ని యుఎస్ ప్రాథమికంగా మార్చేసింది. దాంతోప్రపంచంపై దానిపరిణామాలుకూడా ఉంటాయి. ముఖ్యంగా టెక్నాలజీరంగంలో అవి మరింత తీవ్రంగా ఉంటాయి. అమెరికా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండటం ఒకటే అందుకు కారణంకాదు. దాంతోపాటు ఆదేశ సాంకేతిక పురోగతి అత్యంతకీలకం. అమెరికాను మళ్లీ గొప్పగా మార్చడంలో టెక్నాలజీ కీలకంగా పనిచేస్తోందన్నారు. అందుకే మేక్ అమెరికా గ్రేట్ అగైన్(మాగా)కు టెక్‌కు మధ్య సంబంధంఉంది. 2016 నుంచి 2020 వరకూ ఇది అంత స్పష్టంగా లేదని అన్నారు. చైనా స్థిరమైన ఎదుగుదలను ప్రస్తావిస్తూ ఐరోపాలో నెలకొన్న ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు కూడా ప్రస్తావించారు. టారిఫ్=పరంగా ట్రంప్ కఠినవైఖరి ప్రపంచ మార్కెట్లపై ప్రభావం చూపిస్తోందని అన్నిచోట్ల టారిఫ్ పదమే ఘోషిస్తోందన్నారు. అలాగే ఇపుడు సాంకేతికరంగంలో కృత్రిమమేధ ఎక్కువ వినిపిస్తోందని అమెరికా, చైనా పోటాపోటీగా ముందుకు వెళుతున్నాయని, దేశ ఎదుగుదలలో టెక్నాలజీ పాత్ర అత్యంత కీలకమనే ఉద్దేశంలో తాజాగా మంత్రి మాట్లాడారు.



## ఆనాటి ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నాం: అసోం సిఎం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** ముంబయి ఉగ్రదాడి ప్రధాన కుట్రదారుడు తహవ్వుర్‌హుస్సేన్ రాణాను ఎన్ఐఎ ఢిల్లీ తీసుకువచ్చిన క్రమంలో అస్సాం సీఎం ఆనాటి భయంకర సంఘటనలు గుర్తు చేసుకున్నారు. ఉగ్రదాడులు జరిగిన రోజున తాను ముంబయి తాజ్ హోటల్‌లో బస చేయాల్సి ఉండగా షెడ్యూలు మారడంతో మరో హోటల్‌లో దిగానని తెలిపారు. దాంతో ఆ దాడు లనుంచి తృటిలో తప్పించుకోగలిగానని అన్నారు. ఎన్ఎస్జీ ఆపరేషన్ ఇంకా తన కళ్ల ముందే మెదులుతోందని కర్మ సిద్ధాంతం ప్రకారం ఉగ్రదాడుల వెనక ఉన్న సూత్రధారులకు ఏదోఒకరోజు శిక్షపడుతుందని తాను భావించినట్లు తెలిపారు. పదహారేళ్ల తర్వాత తహవ్వుర్ రాణాను దేశంలో చూస్తుంటే న్యాయవ్యవస్థపై మరింత విశ్వాసం పెరుగుతోందన్నారు. కేంద్రంలో ఉన్న బలమైన నాయకత్వం ఇటువంటి చర్యలు తీసుకోవడంద్వారా భారత్‌పై దాడులుచేయాలంటే ముష్కరులు రెండోసారి ఆలోచిస్తారని హిమంత బిశ్వశర్మ తన సోషల్ మీడియాలో పోస్టుచేసారు. ప్రపంచాన్ని వణికించిన ముంబయి ఉగ్రదాడి ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహవ్వుర్‌రాణా పాకిస్థాన్ మూలాలున్న కెనడా జాతీయుడు. ముంబయి దాడుల కుట్రదారుగా భారత్ ఆధారాలు ఇవ్వడంతో రాణాను 2009 అక్టోబరులో ఎఫ్‌బిఐ అరెస్టుచేసింది. చికాగాలో ఆతడిని పట్టుకుంది. అయితే తనకు ఇందులోభాగస్వామ్యంలేదని కేసునుంచి తప్పించుకున్నాడు. 2011లో మరో కేసులో ఆతడు అరెస్టుకావడంతో 14 ఏళ్ల జైలు శిక్షపడింది. అప్పటినుంచి భారత్ ఆతడికోసం ప్రయత్నిస్తోంది. రాణాను భారత్‌కు అప్పగించడానికి ట్రంప్ అంగీకరించిన క్రమంలో అక్కడి అధికారులు ఆతడిని ఎన్ఐఎకు అప్పగించారు.

# అత్యాచారఘటనపై ప్రధాని సీరియస్

## కఠిన చర్యలు తీసుకోవాలని వారణాసి కలెక్టర్, ఎస్పీలకు ఆదేశాలు

**వారణాసి, ఏప్రిల్ 11:** ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో చోటుచేసుకున్న దారుణ సామూహిక అత్యాచారఘటన దిగ్భ్రాంతికి గురిచేసిందని ప్రధాని మోడీ అన్నారు. ఆరు రోజులపాటు 23 మంది వ్యక్తులు 19ఏళ్ల యువతిపై అత్యాచారం చేయడం అమానవీయ ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని శుక్రవారం వారణాసి కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసారు. వారణాసికి వచ్చిన వెంటనే ఈఘటనపై మోడీ ఆరా తీసారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని ఆదేశించారు. గతనెల 29వ తేదీ బాధిత యువతి కొంత మంది స్నేహితులతో కలిసి బయటకు వెళ్లింది. ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ



సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. దాంతో సామూహిక అత్యాచారం గురించి వెలుగులోకి వచ్చింది. పోలీసులకు ఆ యువతి వెల్లడించిన వివరాలప్రకారం కొందరు యువకులు తనను పలు హోటళ్లు, హుక్కాబార్లకు తిప్పుతూ అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పింది. దర్యాప్తులో పోలీసులు తొమ్మిదిమందిని అరెస్టు చేసారు. కోర్టు వారిని జ్యుడిషియల్ కస్టడీకి పంపించింది. ఇదిలా ఉండగా వారణాసి పర్యటనలో భాగంగా బహిరంగసభలోమోడీ పాల్గొన్నారు. 70 ఏళ్లు దాటిన ముగ్గురులబ్ధిదారులకు ఆయుష్మాన్ కార్డులను అందచేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాశీనాది. నేను కాశీకి చెందినవాడిని అని కార్యకర్తలనుద్దేశించి అన్నారు. వారణాసి మోడీ సొంత నియోజకవర్గం. 2014 నుంచి ఇప్పటివరకూ మూడుసార్లు అక్కడి నుంచి విజయం సాధించారు.

# హిందువులపై తమిళమంత్రి అవమానకర వ్యాఖ్యలు

**చెన్నై,ఏప్రిల్ 11:** హిందువులు నుదుట పెట్టుకునే తిలకం ఆచారంపై మంత్రి అసభ్యకర వ్యాఖ్యలు చేశారు. వేశ్యతో ముడిపెట్టి ఒక జోక్ వేశారు. దీంతో ఆ మంత్రిపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో పార్టీ పదవి నుంచి ఆయనను తొలగించారు. తమిళనాడు అటవీ శాఖ మంత్రి, సీనియర్ డీఎంకే నేత కే పొన్ముడి ఇటీవల ఒక బహిరంగ కార్యక్రమంలో మాట్లాడారు. హిందూ మతపరమైన బొట్టును శృంగారంతో ముడిపెట్టారు. 'మహిళలు, దయచేసి అపార్థం చేసుకోకండి. ఒక వ్యక్తి ఒక వేశ్య వద్దకు వెళ్తాడు. అతడు శైవుడా లేదా వైష్ణవుడా అని ఆమె అడిగింది. అతడికి అర్థం కాకపోవడంతో ఆమె స్పష్టత ఇచ్చింది. అడ్డ బొట్టు లేదా నామం వైష్ణవానికి సంబంధించిన నిలువు తిలకం అతడు ధరిస్తాడా అని అడిగింది. ఆ వ్యక్తి శైవుడైతే 'పడుకునే' పొజిషన్, వైష్ణవుడు అయితే 'లేచి నిలబడే' పొజిషన్ ఉంటుందని ఆమె వివరించింది' అని జోక్ వేశారు. కాగా, డీఎంకే మంత్రి పొన్ముడి వివాదస్పద వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. డీఎంకే ఎంపీ కనిమొళి కూడా ఆయన వ్యాఖ్యలను ఖండించారు. 'మంత్రి పొన్ముడి సంగం ఆమోదయోగ్యం కాదు. ప్రసంగానికి కారణం ఏమైనప్పటికీ, అలాంటి అసభ్యకరమైన వ్యాఖ్యలు ఖండించదగినవి' అని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. బీజేపీ నాయకురాలు ఖుష్బు సుందర్, సింగర్ చిన్మయి శ్రీపాద తదితరులు ఘాటుగా విమర్శించారు. మరోవైపు డీఎంకే కూడా వేగంగా స్పందించింది. పార్టీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పదవి నుంచి పొన్ముడిని తొలగించింది. ఆయన స్థానంలో ఎన్ శివను నియమించింది. కాగా, 2011 నాటి ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో పొన్ముడికి విధించిన శిక్షను సుప్రీం కోర్టు గత ఏడాది నిలిపి వేసింది. దీంతో సీఎం స్టాలిన్ ఆయనను తిరిగి మంత్రివర్గంలోకి తీసుకున్నారు. అయితే పొన్ముడి వ్యాఖ్యల నేపథ్యంలో పార్టీ పదవి నుంచి ఆయనను తప్పించినప్పటికీ మంత్రి పదవి నుంచి తొలగించలేదు.

# హంతకుడిని పట్టించిన ముక్కుపుడక!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** దేశరాజధాని నగరంలో నెల రోజులక్రితం జరిగిన ఒక హత్యకేసును పోలీసులు ఛేదించారు. మృతురాలు శరీరంపై ఉన్న ముక్కుపుడకనే ఈకేసు ఛేదనకు కీలకంగా ఉపయోగపడింది. ముక్కుపుడక ఆధారంగా కేసును ఛేదించిన పోలీసులు నిందితుడిని అరెస్టుచేసి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. ఢిల్లీలోని అనిల్‌కుమార్ అనే వ్యాపారి భార్య సీమాసింగ్‌ను నెలరోజులక్రితం గొంతునులిమి హత్యచేసాడు. ఆ తర్వాత మృతదేహాన్ని బెడ్ షీట్‌లో చుట్టి దానికి రాళ్లు, ఇటుక కట్టి కారులో తీసుకెళ్లి దక్షిణ ఢిల్లీలోని మురుగుకాల్వలో పడేశాడు. గతనెల 15న కాల్వలో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దాంతొ ఘటనాస్థలానికి చేరుకన్న పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టానికి తరలించారు. పోస్టుమార్టంలో ఆమెను గొంతునులిమి చంపినట్లు తేలింది. కానీ మృతు



రాలు ఎవరనేది గుర్తించడం కష్టం అయింది ఈ క్రమంలోపోలీసులు ఆమె ఒంటిపై లభించిన ముక్కుపుడకపై పడింది. దక్షిణ ఢిల్లీలోని ఒక జ్యుయెలరీ దుకాణంలో ఆముక్కుపుడకను చూపిస్తే అది తామే అమ్మినట్లు జ్యుయలరీ యజమాని గుర్తించారు. బిల్లును తీస్తే అది అనిల్‌కుమార్‌పేరిట ఉంది. అనిల్‌ను అదుపులోకి తీసుకుని పోలీసులు ఇంటరాగేషన్‌చేస్తే నేరం అంగీకరించాడు. సీమాసింగ్‌పుట్టింటివివరాలు తెలుసుకున్న పోలీసులు ఈనెల 1న వారిని పిలిపించి మృతదేహాన్ని గుర్తించాలనికోరారు. దాంతో సీమాసింగ్ సోదరి, కుమారుడు ఆమె మృతదేహాన్ని గుర్తించారు. ఆ తర్వాత వారికి సీమాసింగ్ భౌతికకాయం అప్పగించారు. సోదరి బబితాసింగ్ మాట్లాడుతూ పోలీసులు చెప్పే వరకూ తమ సోదరి హత్య జరిగిందన్న విషయం దాచి పెట్టారన్నరు. గతనెల 11న చివరిసారి సీమాకు ఫోన్ చేసానని కానీ అనిల్ మాట్లాడాడని బబిత చెప్పింది. ప్రస్తుతం సీమా మనసు బాగోలేదని మాట్లాడే మూడ్‌లో లేదని ఆమె మంచి మూడ్‌లోకి వచ్చినపుడు తానే మాట్లాడిస్తానని అనిల్‌కుమార్ చెప్పినట్లు ఆమె వెల్లడించింది. కానీ పోలీసులు హత్యవార్త చెప్పే వరకూ అనిల్‌కుమార్ ఫోన్ చేయించలేదని తెలిపింది.

# అన్నాడిఎంకెతో బిజెపి పొత్తు: అసెంబ్లీ ఎన్నికల్లో కలిసే పోటీ

## తమిళనాడు బిజెపి చీఫ్‌గా నయినార్ నాగేంద్రన్

**చెన్నై, ఏప్రిల్ 11:** తమిళనాడు ప్రతిపక్షపార్టీ అన్నాడిఎంకె, భారతీయ జనతాపార్టీల మధ్య పొత్తులు కుదిరాయి. వచ్చే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో రెండుపార్టీలు కలిసి పోటీచేస్తాయని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించారు. మాజీ సీఎం ఎడప్పాడి పళనిసామి నేతృత్వంలో రాష్ట్రంలో ఎన్నికల్లోపోటీచేస్తామని ఆయన స్పష్టంచేసారు. చర్చల అనంతరం జరిగిన మీడియాతోమాట్లాడిన అమిత్‌షా పొత్తులపై స్పష్టత ఇచ్చారు. మాజీసీఎం పళనిసామి మాట్లాడుతూ రెండుపార్టీలు గతంలో పొత్తులు పెట్టుకున్నాయన్నారు. రెండుపార్టీలు కలిసే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి వెళతాయన్నారు. అవసరమైన రెండుపార్టీలు కనీస ఉమ్మడి ప్రణాళికను రూపొందించుకుంటాయని అమిత్‌షా చెప్పారు. అన్నాడిఎంకెకి ఎలాంటి షరతులు, డిమాండ్లు లేవని, ఆపార్టీ అంతర్గత విషయాల్లో తాము జోక్యంచేసుకోమని ఈకూటమి ఎన్డీయేకి అన్నా డిఎంకెకి రెండింటికి ప్రయోజనకరంగా ఉంటుందని అమిత్‌షా చెప్పారు. 1988లో దివంగతమాజీ సీఎం జయలలిత నేతృత్వంలో బిజెపి అన్నాడిఎంకె పార్టీలు పొత్తులు పెట్టుకున్నపుడు లోక్‌సభలో భారీ విజయం నమోదుచేసాయని అమిత్‌షా అన్నారు. ఒక దశలో ఈక ఊటమి తమిళనాడులోని 39 లోక్ సభ స్థానాలకు 30 స్థానాలు గెలుచుకుందన్నారు. తమిళనాడు ఎన్నికల్లో ఎన్డీయే సులువుగా గెలుస్తుందని షా ధీమా వ్యక్తంచేసారు. ఇక సీట్లపంపిణీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రిత్వశాఖల పంపిణీ రెండూ కూడా తర్వాత నిర్ణఇస్తామని అమిత్‌షా అన్నారు. తమిళనాడులో నిజమైన సమస్యల నుంచి దృష్టిమళ్లించడానికి డిఎంకె సనాతన ధర్మ, త్రిభాషా విదానం వంటి వాటిని లేవనెత్తుతోందని ఆయన విమర్శించారు. రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డిఎంకె అవినీతి, శాంతిభద్రతల సమస్యలు, దళితులు మహిళలపై దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజలుఓటేస్తారని చెప్పారు. రూ.39వేలు కోట్లమధ్యం కుంభకోణం, ఇసుక తవ్వకాల కుంభకోణం, ఎస్సీటీఓ స్కామ్, రవాణా కుంభకోణాలను డిఎంకె పార్టీచేసిందని అమిత్‌షా దుయ్యబట్టారు. తమిళనాడుప్రజలకు డిఎంకెపార్టీ, సీఎం స్టాలిన్ ఆతడి కొడుకు ఉదయనిధి స్టాలిన్ సమాధానాలు చెప్పాలని డిమాండ్‌చేసారు.



**తమిళనాడు బిజెపి చీఫ్‌గా నాగేంద్రన్:** కాగా తమిళనాడు బిజెపి అధ్యక్ష ఎన్నికల బరిలో తాను లేనని ఇటీవల ప్రస్తుత చీఫ్ అన్నామలై ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈపదవికి తిరునల్వేలి బిజెపి ఎమ్మెల్యే నయినార్ నాగేంద్రన్ నామినేషన్‌పత్రాలు సమర్పించారు. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా కొనసాగుతున్నారు. టినగర్‌లోని రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి వచ్చిన ఆయన ఒక్కరే నామినేసన్ దాఖలుచేయడంతో ఆయన ఎన్నిక లాంఛనమేనని వార్తలు వస్తున్నాయి. రాష్ట్ర అధ్యక్షపదవికి నాగేంద్రన్ పేరును అన్నామలై, కేంద్ర మంత్రి ఎల్‌మురుగన్, కేంద్రమాజీ మంత్రిపోన్ రాధాకృష్ణన్‌తోపాటు మహిళా మోర్చా అధ్యక్షురాలు వనతి శ్రీనివాసన్‌లు ప్రతిపాదించారు. ఇదిలా ఉండగా బిజెపి అధ్యక్షుడు అన్నామలై సేవలను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రశంసించారు. ఆయన పనితీరుప్రశం సనీయమని, ప్రధానిమోడీ విధానాలనుప్రజలకు చేరవేయడం లోనైనా, పార్టీ కార్యక్రమాలను గ్రామగ్రామానికి తీసుకెళ్లడం లోనైనా ఆయన పనితీరు కృషి అపూర్వమని కొనియాడారు. అన్నామలై సంస్థాగత నైపుణ్యాలను పార్టీ జాతీయ స్థాయిలో వినియోగిం చుకుంటుందని ఆయన అన్నారు.



# ఇడికి ప్రాథమిక హక్కుంటే.. జనం గురించి ఆలోచించాలి: సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి)కు ప్రాథమిక హక్కులుంటే.. ప్రజల ప్రాథమిక హక్కుల గురించి కూడా ఆలోచించాలని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. నాగరిక్ అపుర్తి నిగమ్ (ఎన్ఎఎన్) స్కామ్ దర్యాప్తును ఛత్తీస్‌గఢ్ నుంచి ఢిల్లీకి బదలీ చేయాలని ఇడి దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 అనేది వ్యక్తుల ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లిన సమయంలో కోర్టులను ఆశ్రయించి వాటిని పునరుద్ధరించుకోవడానికి అవకాశం కల్పిస్తుందని బెంచ్ పేర్కొంది. రాజ్యాంగం ద్వారా పరిష్కారాలు పొందే హక్కును కల్పిస్తుందని గుర్తు చేసింది. బెంచ్ ఈ వ్యాఖ్యలు చేసిన తర్వాత సోలిసిటర్ జనరల్ ఎస్.వి.రాజు స్పందిస్తూ పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతి కోరారు. అదే సమయంలో మాట్లాడుతూ 'ఇడికి కూడా ప్రాథమిక హక్కులు ఉంటాయి' అని వ్యాఖ్యానించారు. దీనికి బెంచ్ స్పందిస్తూ 'ఇడికి ప్రాథమిక హక్కులు ఉంటే.. అది ప్రజల ప్రాథమిక హక్కుల గురించి కూడా ఆలోచించాలి.' అని చురకలు అంటించి.. పిటిషన్ ఉపసంహారణకు అనుమతించింది.

ఈ కేసులో నిందితుడైన మాజీ ఐఎఎస్ అధికారికి గతేడాది మంజూరైన ముందస్తు బెయిల్ దుర్వినియోగమైందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆరోపించింది. దీనికి తోడు ఆ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన కొన్ని ఏజెన్సీలు ఓ హైకోర్టు జడ్జితో టచ్‌లో ఉంటున్నాయని పేర్కొంది. దీంతో మనీలాండరింగ్ కేసులోని కొందరు నిందితులకు న్యాయపరంగా ఉపశమనం కల్పిస్తున్నాయని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. అప్పట్లో ఈ ఆరోపణలు సంచలనం సృష్టించాయి. ఈ కేసులో అత్యున్నత స్థాయి వ్యక్తులకు కేటాయించిన ముందస్తు బెయిళ్లను కూడా రద్దు చేయాలని ఇడి కోరుతోంది. దీంతోపాటు కేసును ఢిల్లీకి బదలీ చేయాలని పిటిషన్ దాఖలు చేసింది. ఛత్తీస్‌గఢ్‌లో ప్రజా పంపిణీ వ్యవస్థ కార్యక్రమాలను పర్యవేక్షించే నాగరిక్ అపుర్తి నిగమ్ కార్యాలయాలపై 2015లో రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ దాడులు చేసి, రూ. 3.6కోట్ల నగదు స్వాధీనం చేసుకొంది. బియ్యం నమూనాలు చాలా నాసిరకంగా ఉన్నట్లు గుర్తించింది. అవి అసలు మనుషులు తినేలా లేవని తేల్చింది. నాడు ఈ సంస్థకు అనిల్ తుతేజా ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు.

# ఇజ్రాయెల్ దాడులు.. హమాస్ స్నైపర్ ఫోర్స్ కమాండర్ హతం



**టెల్అవీవ్, ఏప్రిల్ 11:** గాజాపై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ అట్టుడుకుతోంది. హమాస్ కీలక ఆయుధ స్థావరాలు, నేతలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దళాలు విరుచుకుపడుతున్నాయి. గురువారం ఐడిఎఫ్‌కు చెందిన విమానాలు, డ్రోన్లు, హెలికాప్టర్లు హమాస్‌కు చెందిన 40 స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇందులో హమాస్ స్నైపర్ ఫోర్స్ టెల్ సుల్తాన్ బెటాలియన్ కమాండర్ అహ్మద్ ఐయాద్ మహమ్మద్ ఫర్హాత్ హతమయినట్లు వెల్లడించారు. మహ్మద్ ఫర్హాత్ హమాస్ ఇజ్రాయెల్‌పై అనేక దాడులకు పథక రచన చేసినట్లు, సైన్యాన్ని ముందుండి నడిపినట్లు తెలుస్తోంది. అతడిని హతమార్చడంలో ఇజ్రాయెల్ మరో విజయం సాధించిందని ఐడిఎఫ్ పేర్కొంది.

రఫా, ఖాన్ యూనిస్, మొరాగ్ కారిడార్ ప్రాంతాల్లో తమ దళాలు దాడులు చేయగా పలువురు హమాస్ కార్యకర్తలు మృతి చెందినట్లు వెల్లడించింది. పెద్ద మొత్తంలో భూగర్భ మౌలిక సదుపాయాలు ధ్వం సమయ్యాయని తెలిపింది. బుధవారం వైమానిక దాడిలో కూడా దాదాపు 40 హమాస్ లక్ష్యాలను నాశనం చేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇప్పటికే గాజాలో 50 శాతం భూభాగాన్ని ఆధీనంలోకి తెచ్చు కున్నట్లు పేర్కొంది.

గత 18 నెలలుగా సాగుతున్న గాజా యుద్ధంలో 50వేల మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. వీరిలో ఎక్కువ మంది మహిళలు, పిల్లలు. హమాస్ వద్ద ఉన్న ఇజ్రాయెలీ బందీలను విడుదల చేసేంత వరకూ దాడుల తీవ్రత పెంచుతూనే ఉంటామని ఇజ్రాయెల్ స్పష్టం చేసింది. కాగా పాలస్తీనియన్లకు నిలువ నీడ లేకుండా చేయడమే ధ్యేయంగా మౌలిక సదు పాయాలు మళ్లీ వాడుకోలేని విధంగా తాము ధ్వంసం చేస్తున్నామని అసోసియేటెడ్ ప్రెస్ (ఎపి)కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఐదుగురు ఇజ్రా యెల్ సైనికులు పేర్కొన్న విషయం తెలిసిందే.



# హెలికాప్టర్ ప్రమాదానికి మూలం పెంగ్విన్

## జనవరిలో జరిగిన ప్రమాదంపై దక్షిణాఫ్రికా సిఎఎ నివేదిక

**ఈస్టర్న్‌కేఫ్(సౌతాఫ్రికా), ఏప్రిల్ 11:** హెలికాప్టర్ సుడులు తిరిగుతూ కూలిపోయిన సంఘటనకు ప్రధాన కారణం ఒక పెంగ్విన్ అని దర్యాప్తులో తేలింది. ఈ ఏడాది జనవరి 19న ఈస్టర్న్ కేప్ ప్రాంతంలోని బర్డ్స్ ద్వీపంనుంచి రాబిన్సన్ ఆర్44 రావెన్2 అనే హెలికాప్టర్ పైకి ఎగిరింది. 50 అడుగుల ఎత్తుకు లేవగానే ఒక్కసారిగా అదుపుతప్పి నేలను ఢీకొంది. ఈ ప్రమాదం నుంచి అందులోని ప్రయాణీకులు ప్రాణాలతో బయటపడ్డారు. దక్షిణాఫ్రియా సివిల్ ఏవియేషన్ అథారిటీ దీనిపై దర్యాప్తుచేపట్టింది. ఈ నాలుగు సీట్ల హెలికాప్టర్‌లో పెట్టెలో ఉంచిన పెంగ్విన్ ప్రమాదానికి కారణమని దర్యాప్తు బృందం తేల్చింది. సురక్షితపద్ధతుల్లో ఉంచకపోవడంతోనే ఇదంతా జరిగిందని తేల్చింది. విమానంలో పైలట్ ముగ్గురు ప్రయాణీకులున్నారు. వీరిలో ఒక నిపుణుడు పంగ్విన్‌ను పోర్టు ఎలిజబెత్‌కు తరలించాలని కోరడంతో పైలట్ కూడా రిస్క్‌ను అంచనా వేయకుండా అంగీకరించి తీసుకున్నాడు. ఆ పెంగ్విన్‌ను ఒక కార్డు బోర్డు బాక్స్‌లో ఉంచి హెలికాప్టర్‌లో పైలట్ పక్కనే ఉన్న వ్యక్తి ఒడిలో ఉంచారు. ఆ లోహ విహంగం 50 అడుగుల ఎత్తు ఎగరగానే ఆ బాక్స్ ఒక్కసారిగా పైలట్ సైక్లిక్‌పిచ్ కంట్రోల్ లివర్‌పై పడింది. దీనితో హెలికాప్టర్ అదుపు తప్పి దాని రెక్కలు నేలను తాకడంతో అది కూలిపోయింది. తగిన ఏర్పాట్లు లేకుండా పెంగ్విన్‌ను హెలికాప్టర్లలో తరలించడం సరైన చర్యకాదని దక్షిణాఫ్రికా సిఎఎ తన నివేదికలో వెల్లడించింది. పైలట్ కూడా దానిని కార్డుబోర్డు బాక్స్‌లో తరలించి ముప్పును అంచనా వేయడాన్ని విస్మరించాడని విశ్లేషించింది.



# విషు పర్వదినం నుంచి అయ్యప్ప బంగారు లాకెట్లు

**తిరువనంతపురం, ఏప్రిల్ 11:** అయ్యప్ప భక్తులకు ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు (టీడీబీ) కొత్తపథకం అమలుకు తెచ్చింది. అయ్యప్ప విగ్రహంతో కూడిన ప్రత్యేక బంగారు లాకెట్‌ను మలయాళ కొత్త సంవత్సరం విషు పర్వదినం (ఏప్రిల్ 14) సందర్భంగా అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రకటించిందివిషు సందర్భంగా ఈ లాకెట్ అందుబాటులోకి వస్తుందని పేర్కొంది. 1, 2, 4, 8 గ్రాముల్లో లాకెట్లు అందుబాటులో ఉండనున్నాయి. అయ్యప్ప భక్తులు లాకెట్లను రెండు విధాలుగా కొనుగోలు చేయవచ్చని దేవస్థానం బోర్డు తెలిపింది. ఆన్ లైన్ లేదా ఆలయ ప్రధాన ప్రాంతమైన సన్నిధానంలోని దేవస్వం పరిపాలనా కార్యాలయంలో నగదు చెల్లించడం ద్వారా పొందవచ్చని వెల్లడించింది. బంగారు లాకెట్‌ను ఆలయ పవిత్ర గర్భగుడి లోపల పూజలు నిర్వహించి అందజేస్తారు. ఇలా చేయడం వల్ల భక్తులకు అదనపు ప్రత్యేకతను ఇస్తుందని దేవస్థానం పేర్కొంది. జీఆర్‌టీ, కల్యాణ్‌కు బంగారు లాకెట్ల టెండర్లు అయ్యప్ప స్వామి ఫొటోతో బంగారు లాకెట్లను తయారు చేసి సప్లై చేసే టెండర్లను తమిళనాడుకు చెందిన జీఆర్‌టీ జ్యువెల్లర్స్, కేరళకు చెందిన కల్యాణ్ జ్యువెల్లర్స్ దక్కించుకున్నాయి. 1 గ్రాము, 2 గ్రాములు, 4 గ్రాములు, 8 గ్రాముల సైజుల్లో ఈ లాకెట్లు లభిస్తాయి. విషు పర్వదిన వేడుకల్లో ఈ బంగారు లాకెట్లు ముఖ్యమైన భాగం. ఇది శబరిమల సందర్శించే వేలాది మంది భక్తులకు ఆధ్యాత్మిక అనుభవాన్ని మరింత సుసంపన్నం చేస్తుందనే భావన ఉంది. ఇదిలా ఉండగా, మలయాళ నెల మీనం మొదటి రోజు (శుక్రవారం) పవిత్రమైన ఆరాట్టు ఊరేగింపు ప్రారంభమైంది. ఉదయం 8:30 గంటలకు సన్నిధానం నుంచి పంప వరకు ఉత్సవ ప్రయాణంతో ఊరేగింపు ప్రారంభమయింది. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా వెలినల్లూర్ మణికందన్ పాల్గొన్నారు. పంపాలో ఆరాట్టు ఆచారం ఉదయం 11:00 గంటలకు జరిగింది. ఆరాట్టు ఊరేగింపు తర్వాత, అయ్యప్పను పంప గణపతి ఆలయంలోని మండపానికి తీసుకెళ్తారు. అక్కడ భక్తులు ప్రార్థనలు చేసుకునే అవకాశం ఉంటుంది. పూజా కార్యక్రమాలు, ప్రార్థనల తర్వాత ఆరాట్టు ఊరేగింపు సన్నిధానంకు తిరిగి వెళుతుంది.

## హైస్కూల్ విద్యార్థులకు ఆచరణాత్మక శిక్షణ



ఆనందపురం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

ఆనందపురం పాఠశాలలో శుక్రవారం సాంకేతి క విద్య బోధనలో భాగంగా అందం - ఆరోగ్యం అనే అంశంపై విద్యార్థులకు ఆచరణాత్మక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారం భించారు. నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె.రామకృష్ణ పట్నాయక్ మాట్లాడుతూ విద్యతో పాటు స్వయం ఉపాధి మెరుగుపడే విధంగా విద్యార్థుల నైపుణ్యాలు మెరుగు పరచడమే శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుంటే ఉద్యోగావకాశాలు మెరుగవుతాయని చెప్పారు. వృత్తి విద్య ఉపాధ్యాయురాలు అమ్మాజీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే ఓ గొప్ప సంఘ సంస్కర్త

గాజువాక,ఏప్రిల్ 11,ప్రభాతవార్త



హిందుస్థాన్ షిప్ యార్డ్ ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసిఘనంగానివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాలకు అశాజ్యోతి పూలే అని అన్నారు. అంటరానితనంపై పోరాటం చేసి, వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యా వకాశం కల్పించిన గొప్ప సామాజిక సంస్కర్త పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత మొదటి సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిబా పూలే



గాజువాక,ఏప్రిల్ 11,ప్రభాతవార్త

మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా శుక్రవారం గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం కూడలిలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ తొలి సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిబా పూలే అని అన్నారు. అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు, మహిళోద్ధరణకు కృషి చేసారని అన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బొండా యల్లాజీరావు జిల్లా మీడియా పేనలిస్టు గూటూరు శంకరరావు,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతవరం, పాతకొవ్వాడ గ్రామాలలో మంచినీటి బోరుబావులకు భూమిపూజ

పద్మనాభం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



మండలంలో అనంతవరం, పాతకొవ్వాడ గ్రామాలలో లక్షలాది రూపాయలతో ఏర్పాటు చేయనున్న మంచినీటి బోరువావులకు మండల బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ రాజ్యసభ సభ్యులు జి.వి.ఎల్.నర్సింహారావు భూమిపూజ చేసారు. అయితే గతంలో పార్లమెంటు అభివృద్ధి నిధుల కింద మంజూరైన నిధులతో అనంతవరం గ్రామంలో రెండుచోట్ల, పాతకొవ్వాడ గ్రామంలో ఒకటి బోరుబావులు వేయడానికి పూజ చేసారు. మండువేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడమే తమ లక్ష్మమని ఆయన అన్నారు. అనంతరం అదే గ్రామంలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లుర్పించారు. జ్యోతిరావు పూలే చేసిన సేవలను వివరించారు. ఎఎంసి చైర్మన్ రాముస్వామినాయుడు, బిజెపి రాష్ట్ర వైద్యవిభాగ కన్వీనరు ఆర్ రవికుమార్, మండల బిజెపి అధ్యక్షురాలు నాగమణి, కూటమి నాయకులు, కె.వి వెంకటేశ్వరరావు, అప్పారావు, కృష్ణారావు, సోమేశ్వరరావు,వెంకట్రావు, ఎర్రిబాబు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు



జగదాంబ ఏప్రిల్ 11 ప్రభాతవార్త

శ్రీ అయ్యప్ప స్వామి పుట్టినరోజు, ఆరాట్టు సందర్భంగా శుక్రవారం శంకరమఠంలోని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉదయం 6.30 గంటల నుండి పూజలు, పంచామృతం అభిషేకాలు నిర్వహించారు. ఉదయం 8:30 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అయ్యప్ప స్వామి వారి అఖండ నామ సంకీర్తన నిర్విరా మంగా జరిగింది. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ సాయంత్రం 6 గంటల నుంచి పడి పూజ జరిగింది.శ్రీ పూర్ణ పుష్కల అయ్యప్ప సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. పైల ఆదిమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తరించారు.

## అలరించిన సినీ సంగీత విభావరి

జగదాంబ ఏప్రిల్ 11 ప్రభాతవార్త



ద్వారకానగర్ పబ్లిక్ లైబ్రరీలో శ్రీ సాయి సుస్వరవాణి వ్యవస్థాపకురాలు ఎం రత్న కుమారి గాయనిగా, సిహెచ్ సత్యనారాయణ ప్రోగ్రాం కన్వీనర్గా, నిర్వహించిన "శ్రీరాముని చరితమును" తెలిపెదమమ్మ శీర్షికన నిర్వహించిన సినీ సంగీతం విభావరి అందరినీ అలరించింది. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ , సన్మార్తి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. సీనియర్ గాయని ఎం రత్నకుమారితోపాటు నగరానికి చెందిన సి వి రాజేశ్వరి, పావని, కదలి, వి ప్రభాకర్, ఎంఎస్ మాధవ్, ఎం పుండరి కుమార్, ఎన్ రమేష్ , మెలోడీ సత్యనారాయణ తదితరులు వివిధ తెలుగు చలనచిత్రాలలోని గీతాలను మధురంగా ఆలపించారు . సోమేశ్ బృందం సంగీత వాద్య సహకారం అందజేయగా కళాభిమానులు వివిధ సాంస్కృతిక సంగీత సంస్థల అధినేతలు తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో ఘనంగా పల్లెకి పోదాం కార్యక్రమం



పద్మనాభం,ఏప్రిల్ 11,ప్రభాతవార్త

మండలంలో అనంతవరం, పెంట, కొవ్వాడ గ్రామాలలో మండల బిజెపి ఇనచార్జి, అధ్యక్షురాలు ఆర్.రవికుమార్, టి.నాగమణి ఆధ్వర్యంలో శుక్రవారం పల్లెకి పోదాం కార్యక్రమాన్ని బిజెపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మాజీ రాజ్యసభ సభ్యులు జి.వి.ఎల్.నర్సింహారావు అనంతవరంలో గోపాలమిత్రలు, పశువైద్యులు, రైతులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అలాగే కొవ్వాడలో అంగనవాడీ కేంద్రంను సందర్శించి పిల్లలతో ముచ్చటించారు. అనంతరం రామాలయం వద్ద గ్రామ ప్రజలతో రచ్చబండ కార్యక్రమంను నిర్వహించి కేంద్ర ప్రభుత్వం అములు చేసిన పలు సంక్షేమ పథకాలను వివరించారు.

## నేడు హనుమాన్ బైక్ ర్యాలీ

ఆనందపురం ఏప్రిల్ 11, ప్రభాతవార్త:



హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆనందపురం నుంచి విశాఖపట్నం ఆర్కే బీచ్ కాళీమాత ఆలయం వరకు శనివారం బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు హనుమాన్ విజయ ఉత్సవ కమిటీ ప్రతినిధి తమ్మిన నర్సింగ్ రావు శుక్రవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం మధ్యాహ్నం 2-30 గంటలకు ఆనందపురం గాయత్రి డిగ్రీ కళాశాల మైదానం నుంచి ప్రారంభమయ్యే బైక్ ర్యాలీ ఆనందపురం పూల మార్కెట్, మధురవాడ, పీఎం పాలెం, విశాలాక్షి నగర్, తెన్నేటి పార్కు గుండా కాళీమాత ఆలయానికి చేరుకుంటుందని చెప్పారు. అనంతరం కాళీమాత ఆలయం నుంచి బీచ్ రోడ్ లో శోభాయాత్ర ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆనందపురంతో పాటు పద్మనాభం, భీమిలి మండలాల నుంచి వచ్చే సుమారు 15 వందల మంది హనుమాన్ భక్తులు బైకులతో పాల్గొంటారని చెప్పారు. ఇందులో రాజకీయాలకు అతీతంగా హనుమాన్ భక్తులు ఎవరైనా పాల్గొన వచ్చని చెప్పారు.

## 510 కోట్లు ఆస్తి పన్ను వసూళ్లకు జీవీఎంసీకి ఉత్తమ అవార్డు

### జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



2024-25 ఆర్థిక సంవత్సరమకు సంబంధించి మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ఆస్తి మరియు ఖాళీ జాగా పన్నులు వసూళ్లలో 510 కోట్ల రూపాయలు వసూలు చేసి రాష్ట్రం లోనే ప్రథమ స్థానంలో నిలిచిందని, అందుకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్.సురేష్ కుమార్, విజయవాడలో గురువారం జీవీఎంసీకి లభించిన ఉత్తమ స్థానం అవార్డును జివిఎంసి అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మకు అందించారని , ఇది పూర్తిగా విశాఖ నగరంలో గల గృహ యజమానులు, ఆస్తిపన్నుదారులు అధిక మొత్తంలో పన్నులను చెల్లించి సహకారం అందించినందుకు గాను ఈ అవార్డు జీవీఎంసీకి లభించిందని విశాఖ జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ ఎం ఎన్. హరేంధిర ప్రసాద్ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ అవార్డును జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్. సోమన్నారాయణ జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ కమిషనర్ కు శుక్రవారం కలెక్టర్ ఆఫీసులోని ఆయన చాంబర్లో అందించగా కమిషనర్ సంతోషం వ్యక్తం చేస్తూ ఆస్తి పన్నుదారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవీఎంసీ ఆస్తి, ఖాళీ జాగా పన్నులను వసూలు చేయుటలో జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణ, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ), రెవిన్యూ అధికారులు, సిబ్బంది కృషి ఉందని తెలిపారు. ప్రస్తుతం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి, ఖాళీ జాగా పన్నులను ఒకేసారి చెల్లించిన యెడల 5 శాతం రాయితీ ఈ నెల అనగా ఏప్రిల్ 30వ తేదీ వరకు ప్రభుత్వం కల్పించిందని, అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మార్చి నెలలో ప్రభుత్వ సెలవులు ఎక్కువగా ఉన్నందున చాలామంది ఆస్తి మరియు ఖాళీ జాగా పన్ను పై ప్రభుత్వం కల్పించిన 50 శాతం వడ్డీ రాయితీని వినియోగించుకో లేనందున వారికి మరొక సదవకాశం కల్పిస్తూ 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న బకాయిలతో సహా ఆస్తి, ఖాళీ జాగా పన్నులను ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి, ఖాళీ జాగా పన్నుల వడ్డీ పై 50 శాతం రాయితీని 2025 ఏప్రిల్ 30వ తేదీ వరకు పొడిగించిందన్నారు. కావున జీవీఎంసీ పరిధిలోని ఆస్తి, ఖాళీ జాగా పన్నుదారులు,గృహ యజమానులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విశాఖ నగర అభివృద్ధికి, మహం విశాఖపట్నం నగరపాలక సంస్థ ఆర్థిక పరిపుష్టికి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆస్తి పన్నుదారులకు విజ్ఞప్తి చేశారు.

## నేటి తరానికి మీ దంపతులు ఆదర్శం కావాలి

### గంటా నూకరాజుకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన గంటా శ్రీనివాసరావు -భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, భీమిలి జోన్ 3వ డివిజన్ కార్పొరేటర్ గంటా అప్పలకొండ దంపతులకు శుక్రవారం భీమిలీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు 35వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. విశాఖపట్నం ఎంవీపిలో ఉన్న గంటా శ్రీనివాసరావు నివాసంలో గంటా నూకరాజు దంపతులకు శాలువా కప్పి మొక్కను బహుమతిగా ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసారు. మీ దాంపత్యం నూరేళ్లు ఈ మొక్కలా పచ్చగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆశీర్వదించారు. మీ దాంపత్య జీవితం నేటి తరానికి ఆదర్శంగా ఉండాలని, ఇంకా భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు పొంది మీరనుకున్న లక్ష్య సాధనలో అజేయంగా నిలవాలని ఆకాంక్షిస్తూ ఇరువురు దంపతులకు గంటా పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు, కార్పొరేటర్ గంటా అప్పలకొండ దంపతులు ఎమ్మెల్యేకి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ మా ప్రియతమ నాయకులు, మాకు రాజకీయాల్లో ఎంతో ఆదర్శంగా ఉండే మా నియోజకవర్గం శాసనసభ్యుల శుభాకాంక్షలు మాకు ఎంతో ధైర్యాన్ని, నమ్మకాన్ని ఇచ్చాయని అన్నారు.

## ధ్యాన సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

### -విశాఖలో ప్రారంభమైన చైతన్య రథ యాత్ర -సహజ యోగ ధ్యాన కేంద్రం రాష్ట్ర కో-ఆర్డినేటర్ కల్లూరు రామకృష్ణ

విశాఖపట్నం,ఏప్రిల్ 11, ప్రభాతవార్త



సహజ యోగ ధ్యానాన్ని ప్రతిరోజూ ఆచరించటం వలన మరియు కుండలినీ జాగృతి అవ్వడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందొచ్చునని సహజ యోగ రాష్ట్ర కోఆర్డినేటర్ కల్లూరు రామకృష్ణ అన్నారు. శ్రీ మాతాజీ నిర్మలా దేవి సహజ యోగ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేటి నుంచి 28 వ తేదీ వరకూ ఉమ్మడి విశాఖ జిల్లాలో సహజ యోగ చైతన్య ప్రచార రథ యాత్ర జరుగ నున్నది. ఈ రథం తెలంగాణా రాష్ట్రంలో హైదరాబాద్, కోదాడ, హుజూర్ నగర్, మఠంపల్లి నుంచి జగ్గయ్యపేట వద్ద ఎన్టీఆర్ జిల్లా మీదుగా నేడు విశాఖలో ప్రవేశించింది. ఉదయం 8 గంటలకు నగరానికి చేరుకుంది. 11.30 గంటల వరకూఎన్ ఏడి నుండి ప్రారంభమైన యాత్ర డాబాగార్డెన్స్ పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చైతన్య రథమునకు సహజ యోగులు ఘన స్వాగతం పలికారు. శ్రీ మాతాజీ నిర్మలా దేవి మానవులు తమ లో వున్న దైవ శక్తితో అనుసంధానింపబడాలనే సదుద్దేశ్యంతో 1970 మే 5న సహజ యోగ ధ్యానాన్ని ప్రవేశపెట్టారని కల్లూరు రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ రీజినల్ కోఆర్డినేటర్ సుభాషిణి, రాష్ట్ర కమిటీ మెంబర్స్ స్వాతి ప్రియా, శ్రీనివాస్ రావు, జిల్లా కోఆర్డినేటర్ రమేష్, మీనాక్షి లు మాట్లాడుతూ సహజ యోగ ధ్యానం వలన సమాజంలో శాంతి ప్రస్థాపించ బడును అన్నారు. విద్యార్థులు, మహిళలు, ఉద్యోగస్తులు అందరికి సులభంగా సాధన చేసుకో గలిగే ధ్యాన పద్ధతి ఇది అని అన్నారు. ఈ ధ్యానము అందరికి ఉచితంగా నేర్పించ బడును అని తెలిపారు. ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకూ ఆరు నెలల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఈ రథయాత్ర జరగనుంది అన్నారు. సుమారు 150 దేశాల్లో సహజ యోగాన్ని ప్రజలు ఆచరిస్తున్నారని తెలిపారు.

## అవంతి రీసెర్చ్ అండ్ టెక్నాలజికల్ అకాడమీలో క్యాంపస్ డ్రైవ్

భీమునిపట్నం ఏప్రిల్ 11, ప్రభాతవార్త



భోగాపురం మండలం బసవ పాలెం గ్రామంలో ఉన్న అవంతి రీసెర్చ్ అండ్ టెక్నాలజికల్ అకాడమీలో శుక్రవారం హైదరాబాద్కు చెందిన టెక్ మహేంద్ర బహుళ జాతి కంపెనీకి చెందిన హెచ్ఐర్ టీం పాల్గొని బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న 100 మంది విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, గ్రూప్ డిస్కషన్స్ నిర్వహించి, అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వ్యక్తిగతంగా ఇంటర్వ్యూ నిర్వహించి, 60 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు సెలెక్ట్ చేశారు. ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన విద్యార్థులకు 3 ఎల్పిఏ ప్యాకేజ్ ఇవ్వనున్నారు. ఈ క్యాంపస్ డ్రైవ్ కార్యక్రమంలో అవంతి రీసెర్చ్ అండ్ టెక్నాలజికల్ అకాడమీ ప్రిన్సిపాల్ డా.పి.గోవిందరావు, అవంతి కళాశాలల ప్రతినిధి ముత్తంశెట్టి మహేష్, వైస్ ప్రిన్సిపల్ కే.భాస్కరరావు, ఏవోజి.అశోక్ కుమార్, ప్లేస్మెంట్ ఇంచార్జ్ కే.శ్రీనివాసరావు, కళాశాల వివిధ విభాగాల అధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల వైపు రైతుల ఎదురుచూపులు

భీమునిపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



ఈ ఏడాది ఖరీఫ్ పంటలో ధాన్యం దిగుబడి ఎక్కువగా రావడంతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. డిసెంబర్ లో పడిన వర్షాలకు చెరువులు నిండటంతో ఖరీఫ్ లో ధాన్యం, వరి,మొక్కజొన్న పంటలు బాగా పండాయి. ప్రభుత్వం కొనకపోయినా సరే దళారులు కొంటారనుకుంటే 2,000 విలువ చేసే ధాన్యం బస్తాను 1400 కు దళారులు అడుగుతునడంతో వారికి అమ్మ లేక, వరి పంటను పొలాల్లో నిలబెట్టుకోలేక రైతులు నానా అవసర పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దాన్యం రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## రిజర్వేషన్లు సాధించడమే జ్యోతిబా పూలేకి ఇచ్చే నిజమైన నివాళి

విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త





జ్యోతిబా పూలే జన్మించి ఈ రోజుకు సరిగ్గా 198 సంవత్సరాలు అయింది ఎందరో మనుషులు పుడుతూ ఉంటారు. వారిలో ఎవరో ఒక మహా పురుషుని జీవితం మాత్రమే మనకు అదర్శప్రాయమవుతుంది. దాదాపు రెండు శతాబ్దాల క్రితం పుట్టిన వారిలో ఆయన్ని మించిన మహాత్ముడు లేరంటే అతిశయోక్తి కాదు. మన వాడల్లో గ్రామంలోనే ఉంటూ పీడించే వారినుంచి ప్రజలను రక్షించే ప్రయత్నం చేసిన గొప్ప సామాజిక వాదీ మార్గదర్శకుడు జ్యోతిబా పూలే. ఆయన సమాజ సేవ చేసిన కాలంలో దేశం బ్రిటిష్ వారి ఏలుబడిలో ఉంది. కానీ బ్రిటిష్ వాళ్ళు వెళ్ళినా మన అభిమాన భారత రత్నాల చేతిలోకి రాజ్యాధికార పగ్గాలు వచ్చినా, అన్నీ వర్గాల ప్రజలకు మరీ ముఖ్యంగా బిసిలకు రాజ్యాధికార వాటా ఇంకా దక్కలేదు. అందుకే జ్యోతిబా పూలే మార్గమే బిసిలకు, అగ్రవర్ణాలైన ఆంధ్ర బ్రాహ్మణ వైశ్య వెలమ వర్గాలకు శరణ్యం. తెల్లదొరల దాస్యం కంటే దారుణమయింది మన రాష్ట్రంలోని కమ్మ, రెడ్డి నాయకుల రాజకీయ పెత్తనం. జ్యోతిబా పూలే మాటల్లో చెప్పాలంటే మన రాష్ట్రంలోని కమ్మ, రెడ్డి నాయకుల బందెల దొడ్లో నుంచి బిసిలు, రాజకీయ బిసిలైన కొన్ని అగ్రవర్ణాలు బయటకు వస్తేనే వారి బ్రతుకులు బాగు పడతాయి. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి ఇప్పటివరకు మన అసెంబ్లీలో ఎన్నికయిన 2902 ఎంఎల్ఎలలో బిసిలు ఎన్నికయినది కేవలం 498 మాత్రమే. జనాభాలో బిసిలకన్న 6 రెట్లు తక్కువ జనాభా వున్న రెడ్డి కులానికి చెందిన ఎంఎల్ఎలు 658 మరియు కమ్మ కులానికి చెందిన ఎంఎల్ఎలు 459 ఎన్నికయ్యారు. కొన్ని వివరాలలోకి వెళ్తే బిసిల సమస్య సరిగా అవగతమవుతుంది. మేధావులు రాజకీయ నాయకులు ఈ విషయాలను తెలుసుకోవడం ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి అవసరం. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు కులగణన నిర్వహించాలని బిసి వర్గాల డిమాండ్ జాతీయస్థాయిలో ముందుకొచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కులగణనకు అనుకూలంగా, బీజేపీ వ్యతిరేకంగా ప్రచారం చేశాయి. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ బీహార్ రాష్ట్రంలో కులగణన నిర్వహించి 65% గా తేలిన బిసి జనాభాకు అనుగుణంగా 65% రిజర్వేషన్లను ప్రకటించారు. బీహార్ తర్వాత దేశంలో కులగణన చేపట్టిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను నిలబెడతానని అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కులగణన చేపట్టారు. 2024 జనవరి, ఫిబ్రవరి మాసాల్లో జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చి కులగణనను నిర్వహించారు. బీహార్ రాష్ట్రంలో లాగా కులగణన లెక్కలను ఆంధ్ర రాష్ట్రంలో బయటపెట్టలేదు మరియు జనాభా ప్రకారం బిసిలకు రిజర్వేషన్లు ఇవ్వలేదు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వ అధినేత చంద్రబాబు నాయుడు కూడా ఈ కులగణన లెక్కలను బయట పెట్టలేదు. సామాజిక సమీకరణల వ్యూహంతో గెలుస్తానన్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వపరంగా నిర్వహించిన కులగణన లెక్కలను ఎన్నికలలో వాడుకున్నాడు. ఇప్పటి కూటమి ప్రభుత్వం కూడా ఈ కులగణన లెక్కలను తమ రాజకీయ అవసరాలకు ఉపయోగించుకుంటున్నది. ఈ క్రమంలో ప్రభుత్వం వద్ద నుండి కులగణన లెక్కలు బయటకు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న కులగణన లెక్కల ప్రకారం బిసిలు 51.69%, ఓసీలు 23.54%, ఎస్సీలు 18.80%, ఎస్టీలు 5.86% ఉన్నట్లు బహిర్గతమయ్యింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి ఇప్పటివరకు అసెంబ్లీకి 2902 ఎంఎలీలు ఎన్నికయ్యారు. సమాజిక సమతుల్యత ఎంత లోపించిందో కింది ఇచ్చిన కులగణన లెక్కలు తేట తెల్లం చేస్తాయి.

## మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు

గాజువాక,ఏప్రిల్ 11,ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డ్ పరిధి అప్పికొండ కాలనీలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎన్నేటి రమణ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198 జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. శుక్రవారంజరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు 87 వ వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పాల్గొని పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ మహిళలు అభివృద్ధికి పాటుపడిన వ్యక్తిగా ఆయన భార్యకి మొట్టమొదటి మహిళకి చదువు నేర్పే వ్యక్తిగా అలాగే ఆడబిడ్డలకు అక్షరలు పండించేవాడుగా మతం మత్తు కత్తుల మీద కులాల కాళ్ళను నరికేవాడుగా వితంతువుల నోసుట మీద కుంకం మెరిపించేవాడిగా ఆ మహానుభావుడు జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు 87 వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ప్రగడ వేణుబాబు,ముద్దపు దామోదర్, దుర్గపు దానపులు, వైసీపీ వార్డు ప్రధాన కార్యదర్శి బోండా గోవింద రాజులు, ప్రగడ శంకర్రావు, ఎన్నేటి కుమారి,సారి పిల్లి గణపతి, పోలవరపు గోవిందా, సార్పిల్లి సత్యవతి,సారి పిల్లి పార్వతి, ఎన్నేటి వెంకటి, గండేపల్లి బుజ్జమ్మ, సార్ పిల్లి చిన్న, కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మోదకొండమ్మ జాతర ముహూర్తపు రాట

హుకుంపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



మండల కంద్రంలో మే నెల 4, 5, 6 తేదీలలో జరిపే గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు మే 4,5,6 తేదీల్లో నిర్వహిస్తున్న సందర్భంగా శుక్రవారం హుకుంపేట గ్రామం శతకం పట్టు వద్ద పందిరి ముహూర్తం రాట వేసే కార్యక్రమం సర్పంచ్ సమీడా. పూర్ణిమ, ఉత్సవ కమిటీ అధ్యక్షులు పాంగి అనిల్ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ వెంకట పూర్ణిమ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మోదకొండమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ ఉత్సవాలకు భక్తులందరూ విచ్చేసి ఉత్సవాలను విజయవంతం చేయాల్సిందిగా కోరారు.పండగ జరిగే మూడు రోజులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.జాతరకు విచ్చేయుచున్న భక్తులకు ఎటువంటి అవంతరాలు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని పేర్కొన్నారు. రంగురంగుల విద్యుత్ అలంకరణతో జాతరను అంగరంగ వైభవంగా వహించడానికి తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ గోవింద్, వార్డ్ మెంబర్స్ వెంకట్, నూకరాజు,పేసా కమిటీ సభ్యులు గోవింద్, నాగమణి, ఉత్సవ కమిటీ సభ్యులు రామకృష్ణ, శివ, సాయిరాం, అనిల్ కుమార్, శివ బాలు, గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు మండలంలో తెల్ల రాయి అక్రమ తవ్వకాలు

### గ్రామసభ ఆమోదం లేకుండానే ఏజెన్సీ సంపద లూటి -ఉన్నతాధికారుల స్పందించాలి : సిపిఎం

చింతూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



చింతూరు మండలంలో మైనింగ్ మాఫియా విచ్చలవిడిగా అక్రమాలకు పాల్పడుతుందని, ఏజెన్సీలో ఉన్న లక్షల రూపాయలు విలువ చేసె తెల్ల రాయి ని కొల్లగొడుతున్నారని, అధికారులకు తెలిసిన అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని తక్షణమే మైనింగ్ మాఫియాపై చర్యలు తీసుకోకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటం నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పల్లపు వెంకట్, జిల్లా కమిటీ సభ్యులు సిసం సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో పల్లపు వెంకట్, సీసం సురేష్ మాట్లాడుతూ ఏజెన్సీలో గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు లేక ప్రజలందరూ అనేక తీవ్ర అవస్థలు పడుతున్నారని, మంచినీరు, రోడ్లు, విద్యుత్తు తదితర మౌలిక సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు వెనుక పడుతున్నాయని అన్నారు. కానీ ఏజెన్సీ లో ఉన్న లక్షల విలువ చేసే సంపదను మాత్రం ఏ రకంగా అయినా దోచుకు వెళ్లాలని ప్రభుత్వాలు మారినప్పుడల్లా ప్రభుత్వంలోని పెద్దల అండతో మైనింగ్ మాఫియా విజృంభిస్తుందని తెలిపారు. ఏజెన్సీలో గ్రామసభలు పీసా కమిటీలు ఉన్నప్పటికీ గ్రామ సభల ఆమోదం లేకుండానే గ్రామాల్లో ఉన్న తెల్ల రాయిని తరలిస్తున్నారని అన్నారు. మండలంలో గూడూరు, నర్సింగపేట గ్రామాల్లో తెల్లరాయి తరలింపు జరుగుతుందని తెలిపారు. మైనింగ్ అనుమతులు లేకుండా, గ్రామ సభల తీర్మానాలు లేకుండా తెల్ల రాయి తరలించడానికి అధికారులు ఎలా అనుమతులు ఇస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారుల జోక్యం చేసుకొని మైనింగ్ మాఫియాను కట్టడి చేయాలని, ఏజెన్సీలో లక్షలు విలువ చేసే సంపదను ఆదివాసి గ్రామాల అభివృద్ధి కొరకు ఉపయోగించాలని, పెసా గ్రామ సభలకు ప్రాధాన్యత ఇవ్వాలని, గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి చూపించాలని, అక్రమ మైనింగ్ పాల్పడుతున్న వారి పైన క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా పోరాటం తప్పదని హెచ్చరించారు.ఈ సమావేశంలో లో చింత రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## 13న పాడేరు డివిజన్లో విద్యుత్ అంతరాయం

పాడేరు, ఏప్రిల్11, ప్రభాతవార్త

ఈ నెల 13వ తేదీ ఆదివారం మధ్యానం 3 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పాడేరు డివిజన్లోని 132 కెవి ఎండపల్లి వలస సబ్ స్టేషన్లో 132 జేవి అరకు-పాడేరు ఫీడర్ సర్క్యూట్ 1, సర్క్యూట్లో మరమతుల నిమ్మితం హుకుంపేట, పాడేరు, పెదబయలు, ముంచింగిపుట్టు మరియు జి.మాడుగుల మండలలో అన్నీ గ్రామాలకు విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడనుందని పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎవియన్ ఎం.అప్పారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా అంతరాయాన్ని వినియోగదారులు సహకరించాలని ఈ ఈ అప్పారావు కోరారు.



# బీసీ హాస్టల్లో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్

విశాఖపట్నం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని ఇసుకతోట బీసీ హాస్టల్ విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ సహఫంక్తి భోజనం చేశారు. ఈ క్రమంలో విద్యార్థులతో ముచ్చటించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మహనీయుని స్ఫూర్తిని కాపాడుతూ ఒక తీపి గుర్తుగా ఉండాలనే ఉద్దేశంతో మీ అందరితో కలిసి భోజనం చేశానని విద్యార్థులతో అన్నారు. బీసీ వర్గాల అభ్యున్నతికి, పేద ప్రజల సంక్షేమానికి పూలే 8వ పేజీలో

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శనివారం 12, ఏప్రిల్ 2025




## ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా నియోజకవర్గ ప్రణాళికలు రూపొందించాలి

మే 15 నాటికి అన్ని ప్రక్రియలను పూర్తి చేసి నివేదించాలి -కెపాసిటీ బిల్డింగ్ రెండురోజుల వర్క్ షాప్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



8లో

## ఆదర్శంగా నిలిచిన పూర్వ విద్యార్థులు




8లో

# గుడ్ మార్నింగ్ వేంపాడు కార్యక్రమానికి

# విశేష స్పందన..!




నడుస్తూ.. సమస్యలు వింటూ..
యోగక్షేమాలు తెలుసుకుంటూ..
అడుగులేసిన హెూం మంత్రి 'అనిత'..

8లో

# విశాఖ విమానాశ్రయం వెలవెల

ఎడాపెడా సర్వీసులకు మంగళం -ఏప్రిల్ 1 నుంచి విజయవాడకు విమానాల నిలిపివేత -మే 1 నుంచి మలేసియా, బ్యాంకాక్ సర్వీసలూ బంద్ -ఆర్థిక, పారిశ్రామిక రాజధానిగా విశాఖకు పేరు -సర్వీసులు పెంచాల్సింది పోయి తగ్గించడంపై అసంతృప్తి

విశాఖపట్నం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థిక రాజధాని.. ఐటీ హబ్.. టూరిజం కేపిటల్.. ఫార్మా సెంటర్‌గా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నానికి విమాన సర్వీసులు ఒక్కొక్కటిగా రద్దయిపోతున్నాయి. కొత్త సర్వీసలు రావలసింది పోయి.. ఉన్నవాటినే తీసేయడం ఏమిటో ఎవరికీ అంతుబట్టడం లేదు..! విశాఖపట్నం నుంచి ఇంతకుముందు ఐదు అంతర్జాతీయ విమాన సర్వీసలు (దుబాయ్, సింగపూర్, మలేసియా, శ్రీలంక, బ్యాంకాక్) నడిచేవి. కరోనా సమయంలో అవన్నీ ఆగిపోయాయి. ఆ తర్వాత సింగపూర్, మలేసియా, బ్యాంకాక్ సర్వీసలను 8వ పేజీలో






స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికల సూచనలు ఇస్తున్న జిల్లా కలెక్టర్
విశాఖపట్నం, ప్రభాతవార్త

## కలెక్టరేట్లో చలివేంద్రం

ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రం -లాంఛనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



8లో

## కేజీహెచ్‌లో జనన ధృవీకరణ కేంద్రం మిషన్ ప్రారంభం

కేజీహెచ్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా -కూటమి ప్రభుత్వం పేదల వైద్యం కొరకు ప్రత్యేక శ్రద్ధ -కేజీహెచ్ రూపురేఖలు మార్పు చేసి అందుబాటులో తీసుకువస్తా : ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



8లో

## టీడీపీ కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



8లో

## రామానాయుడు స్టూడియోకు షోకాజ్ నోటీసులు

నిబంధన ఉల్లంఘనపై పది రోజుల్లో వివరణ కోరిన ప్రభుత్వం



8లో

## పేదరికం లేని సమాజాన్ని స్థాపించాలి

దేశానికి ఆదర్శంగా నిలవాలి : జాయింట్ కలెక్టర్ జాహ్నవి



8లో

## రావణాపల్లి రిజర్వాయరుకు పోలవరం నీరు అందిస్తాం..

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్



8లో

# గుడ్ మార్నింగ్ వేంపాడు కార్యక్రమానికి..



నక్కపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

గుడ్ మార్నింగ్ అంటూ మండలంలోని వేంపాడు గ్రామంలో ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత నిర్వహించిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.! ఈ మార్నింగ్ వాక్ ద్వారా ప్రజలను మంత్రిగా కాకుండా నియోజక వర్గం ఆడపడుచుగా కలుసుకుంటూ ఉదయపు నడక చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆ గ్రామానికి ఉదయం 6.30గంటలకు సిద్ధమై వచ్చిన ఆమెకు ఊహించిన రీతిలో పెద్ద ఎత్తున మహిళలు ,గ్రామ ప్రజలు మా ఆడపడుచు మా గ్రామానికి వస్తుందంటూ మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ పువ్వుల వర్షం కురిపించారు. గ్రామానికి వచ్చిన ఆమెకు ముందుగా టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో గ్రామ ఉప సర్పంచ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు అయినంపూడి అప్పల రాజుతో పాటు నాయకులు కల్లేపల్లి చిన అప్పల రాజు (బాబ్జి రాజు), సుబ్బరాజు, విజయ్ రాజు, వెంకటపతి రాజు, రవిరాజు, శ్రీను రాజు, దత్తుడు అప్పలరాజు, రాము రాజు, వరహాల రాజు, చింతా మణి, శివ వర్మ, కుంచే మధు, పల్లా రాంబాబు, నాగరాజు, దారబాల బుజ్జి, అప్పారావు, కడిమి బాబురావు లతోపాటు పలువురు ఘనంగా స్వాగతం పలికారు. ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు ముందుగా కాలినడకన వీధిలో నడుస్తున్న హోం మంత్రి అనిత దృష్టికి పలు సమస్యలు వివరించారు. ఆ మేరకు సమస్యలు తెలుసుకున్న ఆమె ఆత్మీయ పలకరింపులతో ముందు నడుస్తూ గ్రామస్తులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఏనాడు ఈ విధంగా ఎవరు చేయని సాహసం మా మంత్రి అనితమ్మ చేయడం మమ్మల్ని కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వేంపాడు గ్రామస్తులు ఆనందభరితులయ్యారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం వేంపాడులో హోం మంత్రి వంగలపూడి అనిత మార్నింగ్ వాక్ చేస్తూ గ్రామస్తులతో ముచ్చటించారు. ఆమె వెంట గ్రామస్తులు అడుగులో అడుగులు కలిపారు. ఉదయం 6:30 నిమిషాలకు మొదలైన కాలినడక 9:30 వరకు గ్రామంలో కొనసాగింది. ఏ వీధికి వెళ్ళినా ఏ చోటకు వెళ్లిన ప్రతి ఒక్కరు ఆప్యాయతగా పలకరిస్తూ మా అనితమ్మ వచ్చింది మాకు ఇక పర్వాలేదని అంటూ సంతోషంతో ముందడుగు వేశారు. కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు హోమ్ మంత్రి అనితమ్మ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వాకింగ్ చేస్తూనే ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఉదయం వాకింగ్ చేస్తూ గ్రామస్తుల సమస్యలను హోంమంత్రి అడిగి తెలుసుకోవడంపై గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేశారు. వేంపాడులో సీసీ రోడ్డు అవసరమని గుర్తించిన హోం మంత్రి రామాలయం వీధిలో వెంటనే సీసీ రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు కొన్ని సమస్యలు నాదృష్టికి తీసుకువచ్చారని, త్రాగునీరు, డ్రైనేజీ,రోడ్లు ప్రధాన సమస్యలుగా గుర్తించామని,గ్రామాల్లో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారం చేస్తున్నామని,15 రోజుల్లో త్రాగునీరు సమస్య పరిష్కారం అవుతుందని హామీ ఇచ్చారు.త్వరలో ఇంటింటికి కులాయి ఇవ్వబోతున్నామని మంత్రి అనిత చెప్పారు. అన్ని వీధుల్లో పర్యటించిన ఆమె పెద్ద ఎత్తున సమస్యలు తెలుసుకొని అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి పరిష్కార దిశగా ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఈ మార్నింగ్ వాక్ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా సిఐ కె.కుమారస్వామి ఆధ్వర్యంలో ఎస్సై సన్నీ బాబు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆమెతోపాటు రాష్ట్ర, జిల్లా, మండల పార్టీ నాయకులు కురందాసు నూకరాజు, గింజల లక్ష్మణరావు, కొప్పిశెట్టి బుజ్జి, వైబోయిన వెంకటరమణ, నల్లల వెంకట్రాజు, అల్లు నరసింహమూర్తి, అమల కంటి అబద్ధం, గుర్రం రామకృష్ణ, కోన అప్పలరాజు, జానకి శ్రీను, గొట్టివాడ బాబ్జి, విలియం కేరి, కోన అప్పలరాజు, దార్ల కృష్ణ, రాఘవులు, కాళ్ళ శ్రీను, గుణగాల రామకృష్ణ, వెలగా శ్రీను, సుధాకర్, తిరుమల రాజు అప్పలరాజు, గింజల శ్రీనివాసరావు, కొండ్రకాసులు, గోసల శ్రీకాంత్, సుధా దెవలపర్స్ ఇందుకూరు రవిరాజు, సుధారాజు, బిజెపి కిసాన్ మార్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవి వర్మ, ఇన్చార్జ్ ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# విశాఖ విమానాశ్రయం వెలవెల

7వ తరువాయి ..

పునరుద్ధరించారు. దుబాయ్ విమానం కూడా తెస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు హామీ ఇచ్చారు. అది నెరవేరక ముందే ప్రస్తుతం ఉన్న మూడు సర్వీసుల్లో రెండింటికి బుకింగ్స్ నిలిపివేశారు. మే ఒకటో తేదీ నుంచి మలేసియా, బ్యాంకాక్ సర్వీసులు నడపడం లేదని ఎయిర్ ఆసియా ప్రకటించింది. అంటే విశాఖకు ఒకే ఒక అంతర్జాతీయ సర్వీస్ (సింగపూర్ విమానం) మిగులుతుందన్నమాట.

### విజయవాడ విమానాలు రద్దు

విశాఖపట్నం నుంచి విజయవాడకు ఇండిగో ఎయిర్‌లైన్స్ రోజూ ఉదయం రెండు సర్వీసులు నడుపుతోంది. వాటిని ఈ నెల ఒకటో తేదీ నుంచి నిలిపివేసింది. కారణాలు వెల్లడించలేదు. ఇప్పుడు విశాఖ నుంచి విజయవాడ వెళ్లాలంటే రైళ్లు లేదా బస్సులే ఆధారం. భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వచ్చేసరికి విశాఖ విమానాశ్రయాన్ని పూర్తిగా ఖాళీ చేయాలనే ఉద్దేశంతోనే ఇలా వ్యవహరిస్తున్నారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. 'విజయవాడకు విమానాలు రద్దు చేయడం వల్ల రాజకీయ నాయకులతో పాటు అధికారులు, వ్యాపారులు కూడా ఇబ్బంది పడుతున్నారు. వెంటనే విజయవాడ విమాన సర్వీసులు పునరుద్ధరించాలి' అని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు కోరారు.

### కేంద్ర మంత్రి స్పందించాలి...

### టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు ఓ.నరేశ్‌కుమార్

'విశాఖకు పారిశ్రామిక నగరంగా బ్రాండ్ ఇమేజ్ ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చాక అది మరింత పెరిగింది. కానీ ఇటు చూస్తే అంతర్జాతీయ విమాన సర్వీసులతో పాటు రాజధాని సర్వీసులు కూడా తీసేశారు. తక్షణమే మంత్రి రామ్మోహన్‌నాయుడు స్పందించి వాటిని పునరుద్ధరించాలి.

# కలెక్టరేట్లో చలివేంద్రం

విశాఖపట్టణం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

వివిధ పనులపై కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం, ఉచిత మజ్జిగ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ శుక్రవారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. దీంతో పాటు ఎండవేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు వీలుగా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ కౌంటర్ను కూడా ప్రారంభించి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ క్రమంలో కలెక్టరేట్ సిబ్బందికి, ప్రజలకు ఆయన చేతుల మీదుగా మజ్జిగ అందజేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాల్లో చల్లని తాగునీరు, ఉచిత మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో ఉంటాయని డీఆర్వో భవానీ శంకర్ తెలిపారు. కలెక్టరేట్ కు వచ్చే ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డీఆర్వోతో పాటు, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, ఆరోగ్య శాఖ సిబ్బంది, రెడ్ క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

విశాఖపట్నం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జ్యోతిరావు పూలే ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని అన్నారు. ఆయన చేసిన సేవలు మరువలేనివి అని చెప్పారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ సీతం రాజు సుధాకర్, పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిన విజయ్ కుమార్, ప్రధాన కార్య దర్శి అన సూరి మధు, రాజమండ్రి నారాయణ, కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, కోట నరేష్, విల్లూరి చక్రవర్తి, గొల్లంగి ఆనందబాబు, కోయిలడ వెంకటేష్, కేదారి లక్ష్మి, బోడ్డేపల్లి లలిత, మహమ్మద్ గౌస్, త్రినాధ్, సనపల కిర్తి, రవి శంకర్ మధు, సారి పల్లి మహేష్, ఉరుకూటి గణేష్, అబ్దుల్ అనీఫ్,ఉరుకూటి పైడి రాజు తదితరులు పాల్గొన్నారు,

# ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా..

విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

క్షేత్రస్థాయి పరిస్థితులను, అవసరాలను పరిగణనలోకి తీసుకొని నియోజకవర్గ స్థాయి ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా 2047 విజన్ ప్రణాళికలు రూపొందించాలని, మే 15 నాటికి అన్ని ప్రక్రియలను పూర్తి చేసి నివేదించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాల్లోని అధికారులకు శుక్రవారం స్థానిక ఉడా చిల్డ్రన్ ఎరీనాలో నిర్వహించిన కెపాసిటీ బిల్డింగ్ రెండు రోజుల వర్క్ షాప్ లో ఆయన వివిధ అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. క్షేత్ర స్థాయి అంశాలను అవగతం చేసుకుంటూ.. ప్రజల ఆకాంక్షలకు పెద్దపీట వేస్తూ ప్రణాళికలు తయారు చేయాలని నిర్దేశించారు. ఈ మేరకు ఆయా నియోజకవర్గాల పరిధిలో పని చేయాల్సిన అధికారుల బృందాలను ప్రకటించారు. జిల్లాకు కలెక్టర్ చైర్మన్ గా, నియోజకవర్గానికి ఒక డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారి ఇన్చార్జిగా, ఆయా జోనల్ లేదా మండల స్థాయిలో జోనల్ కమిషనర్, ఎంపీడీవోలు కన్వీనర్లుగా వ్యవహరిస్తారని, ఒక్కో కమిటీలో ఐదుగురేసి సచివాలయ సిబ్బంది కూడా ఉంటారని వెల్లడించారు. వీరంతా సమన్వయం వహించి స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళిక అనుగుణంగా తాత్కాలిక వార్షిక ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు. ఆయా నియోజక వర్గాల్లో ఉండే ప్రజ అవసరాలను ప్రధానంగా తీసుకోవాలని, భవిష్యత్ రూపురేఖలు మార్చే విధంగా ప్రణాళికలు ఉండాలని పేర్కొన్నారు. ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాల్లోని గుర్తించిన సెక్టార్లను గుర్తిస్తూ చర్యలు తీసుకోవాలని చెప్పారు. మే 15వ తేదీ నాటికి ప్రణాళికలు తయారు చేసి నివేదించాలని కలెక్టర్ నిర్దేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర నోడల్ అధికారి, మూడు జిల్లాల ఉన్నత స్థాయి అధికారులు, ఆర్డీవోలు, డిప్యూటీ కలెక్టర్లు, ప్రణాళిక విభాగం అధికారులు, సీపీఓ శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేజీహెచ్‌లో జనన ధృవీకరణ కేంద్రం మిషన్ ప్రారంభం

విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజీహెచ్)లోని ప్రసూతి గైనకాలజీ (ఓబీజీవై) విభాగంలో జనన ధృవీకరణ కేంద్రాన్ని ప్రారంభించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కేజీహెచ్‌లో జనన ధ్రువీకరణ మిషన్ ను ఆయన ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ శిశు సంరక్షణ విభాగం చేసిన అభ్యర్థన మేరకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కేజీహెచ్ సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు గుర్తింపు అనేది ఒక ప్రాథమిక హక్కు అని, ఈ గుర్తింపునకు ముఖ్య ఆధారం జనన ధృవీకరణ పత్రం అని తెలిపారు. ఇప్పటివరకు జనన ధృవీకరణ పత్రం కోసం తల్లిదండ్రులు వేర్వేరు కార్యా లయాలకు వెళ్లవలసి వచ్చేది. దీనివలన వారికి సమయం మరియు శ్రమ వృథా అయ్యేదిఅని తెలిపారు. ఇప్పుడు, ఈ నూతన జనన ధృవీకరణ కేంద్రం ఓబీజీవై విభాగంలోని ప్రసూతి గదికి సమీపంలోనే ఏర్పాటు చేయబడటం వలన, పుట్టిన శిశువు జనన ధృవీకరణ ప్రక్రియ సులభతరం అవుతుంది. కేవలం 24 గంటల్లోనే జనన ధృవీకరణ పత్రం అందించబడుతుంది. అంతేకాకుండా, తల్లులు తమ ఆధార్ కార్డుతో వచ్చిన వెంటనే ఈ ప్రక్రియ పూర్తి చేయబడుతుందనీ సూపరిండెంట్ శివానంద తెలిపారు. అదేవిధంగా నామకరణం జరిగిన తర్వాత, తల్లిదండ్రులు తిరిగి వచ్చి శిశువు పేరును జనన ధృవీకరణ పత్రంలో మార్చుకునే సౌలభ్యం కూడా ఇక్కడ కల్పించబడింది. ఇది నిజంగా ఒక గొప్ప విషయం అని అన్నారు. కార్యక్రమానికి సహకరించిన ఆంధ్ర ప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, కేజీహెచ్ సూపరిం టెండెంట్, ఓబీజీవై విభాగాధిపతి సిబ్బంది అందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కేజీహెచ్ సిబ్బంది, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# ఆదర్శంగా నిలిచిన పూర్వ విద్యార్థులు

విశాఖపట్నం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మైత్రి పూర్వ విద్యార్థుల సంఘం 1980-82 ఇంటర్మీడియట్ బ్యాచ్ సభ్యులు ఆదర్శంగా నిలిచారు. నర్సీపట్నం 26వ వార్డు గచ్చపు వీధిలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సుమారు రూ.3.80 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన స్టేజిని పాఠశాలకు అందజేశారు.ఈ స్టేజి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా అదే కాలేజీలో చదువుకున్న స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తన సతీమణి పద్మవతి తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ "ఇక్కడే ఇంటర్మీడియట్ చదువుకున్న రోజులు నాకు గుర్తొస్తున్నాయి అని చెప్పాడు. అప్పట్లో డిగ్రీ కాలేజీ లేకపోవడంతో చదువు కోసమై కాకినాడకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది అని అన్నారు. చదువు విషయంలో నేను ఎదుర్కొన్న ఇబ్బందులే నన్ను నర్సీపట్నంను ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేయాలన్న సంకల్పానికి దారి తీశాయి," అని తెలిపారు. "ఈ ప్రాంతానికి డిగ్రీ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీ, ఐటీఐ కాలేజీ, పెద్ద బొడ్డేపల్లిలో గురుకుల పాఠశాలను తీసుకురావడం నా కృషి ఫలితమే. గురుకుల పాఠశాలలో చదువుకున్న విద్యార్థుల్లో 42 మంది డాక్టర్లు కావడం గర్వకారణం. రాజకీయ లబ్ధి కోసమో, స్వలాభం కోసమో కాలేజీలు పెట్టలేదు. నా కాలంలో నేను ఎదుర్కొన్న బాధను మరే విద్యార్థి అనుభవించకూడదన్న ఉద్దేశంతో ఈ ప్రయత్నాలు చేశాను," అని వివరించారు. ఇంటర్మీడియట్ వరకు తల్లిదండ్రులే విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. "స్పీకర్ పదవి ఎంతో గౌరవభరితమైనది. ఈ బాధ్యతను నాకు అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు. ఈ పదవికి న్యాయం చేస్తూ నర్సీపట్నం పేరు దేశవ్యాప్తంగా వినిపించేలా చేస్తాను," అని చెప్పారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన మైత్రి పూర్వ విద్యార్థుల సంఘాన్ని ఆయన హృదయ పూర్వకంగా అభినందించారు. మైత్రి 1980-82 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్లో విద్యార్థులు కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్

7వ తరువాయి ..

విశేషమైన సేవలందించారని.. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులంతా ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, సమాజ సేవ చేయాలని హితవు పలికారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని, ఏమైనా అవసరాలు ఉంటే బీసీ సంక్షేమ అధికారిణి ద్వారా తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఈ సందర్భంగా విద్యార్థులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారిణి శ్రీదేవి, హాస్టల్ వెల్ఫేర్ అధికారిణి నాగలక్ష్మి, సహాయక బీసీ వెల్ఫేర్ అధికారి కృష్ణారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామానాయుడు స్టూడియోకు..

విశాఖపట్నం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

రామానాయుడు స్టూడియో కు స్టూడియో నిర్మాణం కోసమని ప్రభుత్వం భూమిని కేటాయిస్తే నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణాలు చేపడుతున్నారని శుక్రవారం కలెక్టర్ రెవిన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి సిసో దియా ఆదేశాల మేరకు షోకాజ్ నోటీసులు అందజేశారు. నోటీసులు అందిన పది రోజుల్లో ప్రభుత్వానికి సరైన వివరణ ఇవ్వాలని లేదంటే బోర్డ్ ఆఫ్ స్టాండర్డ్ ఆర్డర్స్ (24) ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

# పేదరికం లేని సమాజాన్ని స్థాపించాలి

అనకాపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకొని పేదరికం లేని సమాజాన్ని స్థాపించాలి, దేశానికి ఆదర్శంగా నిలవాలని జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి అన్నారు. శుక్రవారం స్థానిక గుండాల జంక్షన్ వద్ద ఉన్న ఎస్.ఆర్. శంకరన్ మీటింగు కాంప్లెక్స్ నందు వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఇంచార్జి జిల్లా కలెక్టరు ఎమ్.జాహ్నవి అధ్యక్షతన నిర్వహించిన మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో ముందుగా మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఇంచార్జి జిల్లా కలెక్టరు ఎమ్. జాహ్నవి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే భారతదేశంలో సామాజిక, సాంఘిక సంస్కరణలకు మూలపురుషుడని తెలిపారు. స్త్రీలను గౌరవించాలని, కులాల మధ్య వివక్ష ఉండకూడదని, సమాజంలో అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని మహాత్మా జ్యోతిబా పూలే కృషిచేసారని తెలిపారు. ఆయన ఆలోచనలతోనే తరువాత తరం సామాజిక కార్యకర్తలు సమాజంలో మార్పుకోసం పోరాటాలు చేసారని, అణగారిన వర్గాలకు చేయూత అందించడానికే రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని, దానిని సానుకూల పరిణామంగా గుర్తించాలని తెలిపారు. స్త్రీలు ప్రస్తుతం అన్నిరంగాలలో రాణిస్తున్నారని, అంతరిక్షానికి కూడా వెళుతున్నారని, అయినా మహిళలందరికి సమాన అవకాశాలు కల్పించేవరకు కృషిచేయాలని తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలు ఆదర్శంగా తీసుకొని మంచి సమాజాన్ని స్థాపించాలని తెలిపారు. వెనుక బడిన తరగతుల సంక్షేమం, సాధికారత అధికారిణి కె.రాజేశ్వరి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే జీవిత విశేషాలను తెలియజేసారు. ఆయన ఆశయాల సాధన స్ఫూర్తిగా ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నదని, స్వయం ఉపాధికి ఋణాల మంజూరు, ఆదరణ పనిముట్లు పంపిణీ, స్కాలర్ షిప్ పంపిణీ పథకాలు, మెగా డిఎస్సికి ఉచిత కోచింగు అందించడం జరిగిందని, ఆన్లైన్ ఉచిత కోచింగు అందించుటకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నామని, వసతిగృహాలు మరమ్మత్తులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, దూళి రంగనాయకులు, బొడ్డాడ శ్రీనివాసరావు, బొట్ట చిన్నియాదవ్, బూసిరాజు మహాత్మా జ్యోతిబా పూలే జీవిత విశేషాలు, వారి జీవిత పోరాటాల గూర్చి ప్రసంగించారు. కార్యక్రమంలో చివరగా 400 లబ్దిదారులకు మంజూరైన ఎనిమిది కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కును లబ్దిదారులకు అందజేసారు. అనకా పల్లి బిసి వసతిగృహవిద్యార్థినులు, లండకృష్ణ కళాకారుల బృందం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# విదేశాలకు పారిపోయిన ఆర్థిక నేరగాళ్లను దేశానికి తీసుకురావాలి

## సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ నారాయణ

నర్సీపట్నం,ఏప్రిల్ 11,ప్రభాతవార్త




కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చాలా ప్రమాదకరంగా మారిందని లక్షల కోట్లు దోచుకెళ్లిన కార్పొరేట్ కంపెనీల యజమానులకు వత్తాసు పలుకుతూ పేదలపై పెనుభారం మోపుతుందని సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. నర్సీపట్నం కృష్ణ ప్యాలెస్‌లో శుక్రవారం రాజ్యాంగ రక్షణ లౌకికవాదం పరిరక్షణకై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా సదస్సు నిర్వహించారు. జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూట్లాడుతూ భారత దేశంలో విలువైన అటవీ సంపద, ఏజెన్సీ ఉత్పత్తులు ఉన్నప్పటికీ మన ప్రజలకి ఉపయోగపడకుండా కార్పొరేట్ కంపెనీలు వారు పేదలపై పెత్తనం చలాయిస్తూ వారిని దోచుకుంటున్నారన్నారు. పాలకులకు చిత్త శుద్ధి ఉంటే విదేశాలకు పారిపోయిన ఆర్థిక నేరస్తులను దేశానికి తీసుకురావాలని సవాల్ విసిరారు. మూడుసార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం అణగారిన వర్గాలు మహిళలపై అత్యాచారాలు జరుగుతున్న తీసుకుంటున్న చర్యలు ఏమి కానరావడం లేదన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వకపోగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 100 రోజుల పని కల్పించాల్సింది పోయి ఆ చట్టాన్ని దివాలా తీసే విధంగా చేస్తున్నాదన్నారు. గత ప్రభుత్వంలోనూ ప్రస్తుత ప్రభుత్వంలోనూ పేదల సొంతింటి కల నెరవేరిన దాఖలాలు. ఏమి కనిపించట్లేదు అన్నారు. పేద ప్రజల సమస్యలపై కమ్యూనిస్టులు పోరాడితే అర్బన్ నక్సల్స్ పేరుతో జైల్లో పెడుతున్నారని వారి మీద అక్రమ కేసులు బనాయిస్తున్నారని. మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర పాలకుల తీరు మారకపోతే కమ్యూనిస్టు పార్టీ నుంచి ఆందోళన ఉదంతం చేస్తామని హెచ్చరించారు. డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ విశాఖపట్నం పర్యటన సందర్భంగా జేఈఈ పరీక్షలు రాయకుండా నష్టపోయిన విద్యార్థులకు పవన్ కళ్యాణ్ నరేంద్ర మోడీతో మాట్లాడి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్‌కు నరేంద్ర మోడీ అమితాతో ఉన్న పరిచయాలను ఉపయోగించుకొని, విద్యార్థుల చేత మళ్లీ పరీక్షలు రాయించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలీసులు అత్యుత్సాహంతోనే ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతో విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోలేకపోయారన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి రామునాయుడు, రాజాన దొరబాబు, నాలుగు మండలాల నుంచి కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో బ్రహ్మకుమారీల పాత్ర ప్రశంసనీయం

## రాజయోగ మెడిటేషన్‌తో మానసిక ప్రశాంతత -దాదీ రతన్ మోహినీ మృతిపట్ల ఘన నివాళులు

విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



ప్రపంచ వ్యాప్తంగా సామాజాభివృద్ధి కోసం ప్రజాపిత బ్రహ్మకుమారీస్ అందిస్తున్న సేవలు అత్యంత ప్రశంసనీయమని ఏపీ ఈపీడీసీఎల్ విశ్రాంత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.రమేష్‌ప్రసాద్ కొనియాడారు. ఇక్కడ బాలయ్యశాస్త్రిలేవుట్ వద్ద ఉన్న సింధూర గెస్ట్ హౌస్ జర్నలిస్టులకు వత్తిడిని అధిగమించేందుకు బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రమేష్ ప్రసాద్ మాట్లాడుతూ ఇక జర్నలిస్టులకు ఇటువంటి సెమినార్లు నిర్వహించడం ఎంతో ఉపయుక్తమన్నారు. కొవిడ్‌లో సైతం వారు అందించిన మానసిక స్థైర్యం ఎంతో మందికి స్ఫూర్తి దాయకంగా నిలిచిందన్నారు. గౌరవ అతిథిగా మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా ఎంతో కొంత మందికి తగిన సాయం చేయాలన్నారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తునే ఉన్నామన్నారు. ఉంటాయన్నారు. అనంతరం దాదీరతన్ మెఆహీనీకి ఘన నివాళులు బ్రహ్మకుమారీస్ గ్లోబల్ సెంటర్ల చీఫ్ అడ్మినిస్ట్రేటీవ్ హెడ్ దాదీ రతన్ మెఆహినీ మృతి అత్యంత విచారకరమని అతిథులంతా సంతాపం వ్యక్తం చేశారు. మానవ విలువలతోపాటు ఆధ్యాత్మిక ఔన్యత్యాన్ని చాటిచెప్పిన రతన్ మోహినీ ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కోరియో గ్రాఫర్ నాగరాజు పట్నాయక్, శాంతినగర్ శాఖ నిర్వాహకురాలు లలితతో పాటు పెద్ద ఎత్తున జర్నలిస్టులు, బ్రహ్మకుమారీస్ తదితరులు పాల్గొన్నారు.

# రావణాపల్లి రిజర్వాయరుకు..

విశాఖపట్నం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

నర్సీపట్నం నియోజకవర్గంలోని పలు గ్రామాలకు సాగునీరు అందిస్తున్న రావణాపల్లి రిజర్వాయరుకు రాబోయే రోజుల్లో పోలవరం ఎడమ కాలువ నుంచి నీరు తీసుకురావడంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు చర్యలు తీసుకుంటున్నారని, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పేర్కొన్నారు. శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడో, నాలుగో, ఐదో వార్డుల్లో సీసీ రోడ్లు, కల్వర్టులు, కాలువల అభివృద్ధి పనులకు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, విజయ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలు విన్న విజయ్, వాటి పరిష్కారానికి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రావణాపల్లి రిజర్వాయర్ ద్వారా ప్రస్తుతం రెండు వేల ఎకరాలకు పైగా సాగునీరు అందుతున్నదని, భవిష్యత్తులో ఈ నీటి సరఫరాను పది వేల ఎకరాలకు విస్తరించే లక్ష్యంతో చోడవరం వద్ద పోలవరం ఎడమ కాలువ నుంచి నీటిని తరలించే ప్రణాళికలు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూపొందించారని తెలిపారు. రాబోయే ఎన్నికల ముందు ఈ ప్రాజెక్టును పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు. అలాగే 3, 4, 5 వార్డుల్లో రూ. 60 లక్షలతో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, కల్వర్టుల వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టినట్టు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పైపులైన్‌లు వేసేందుకు రోడ్లను తవ్వి అలాగే వదిలేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. భవిష్యత్తులో అలా కాకుండా, అవసరమైతే తవ్విన రోడ్లను వెంటనే మూసివేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిధుల కొరత లేకుండా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో తాండవ గేట్ల మరమ్మత్తులకు కేవలం రూ.7 లక్షలు ఖర్చు చేయలేని దుస్థితి అని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి దగ్గర నుంచి అవసరమైన నిధులను తీసుకురాగల సత్తా స్పీకర్ అయ్యన్నపాత్రుడు కే ఉందని అన్నారు. రాబోయే నాలుగేళ్లలో నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేలా ఆయన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మూడవ వార్డు టీడీపీ నాయకులు మర్రా అప్పలరాజు, వెంకట రిషి కుమార్, నాలుగవ వార్డు నాయకులు దాడి శ్రీను, కొల్లాన పరదేశి నాయుడు, ఐదో వార్డు ఇంచార్జ్ శ్రీకాంత్, బాబురావు తదితర వార్డు కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బడుగు, బలహీనవర్గాలకు అశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే


## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, మహి ళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్బంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఈరోజు మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి ఉత్సవాల సందర్భంగా దేశ వ్యాప్తంగా ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరుగుతోందని అన్నారు. జ్యోతిరావు పూలే జాతికి చేసిన సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ తెలిపారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం జీవితం అంకితం చేసిన మహనీయుడు అని కొనియాడారు. సమాజంలో అంటరానితనం లేకుండా ఉండడానికి కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని, అటువంటి మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకున్నారని కలెక్టర్ తెలిపారు. కులం, మతం బేధాలు లేకుండా ఆడ, మగ తేడా లేకుండా ప్రశాంతమైన వాతావరణం కల్పించడం ముఖ్యమని నమ్మిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. ఈ సందర్భంగా బీసీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్ మరియు ఈ డబ్ల్యూ ఎస్ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కింద 50% బ్యాంకు రుణము, 50% ప్రభుత్వం సబ్సిడీతో 400 యూనిట్లకు గాను రూ.10.45 కోట్ల చెక్కును లబ్ధిదారులకు కలెక్టర్ అందజేశారు. వివిధ బ్యాంకు అధికా రులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. చివరగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ మధుసూదనరావు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఏ కృష్ణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ ఎమ్.రవికుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నారాయణమూర్తి, నాయకులు జిల్లా అధికారులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే : సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ




విశాఖపట్నం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

సామాజిక వేత్త, సంఘ సంస్కర్త, సమాజ సేవకుడు, మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప దేశభక్తి గల వ్యక్తి అని సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ అన్నారు. పూలే 198వ జయంతిని శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో విశాఖలో నిర్వహించిన కార్యక్రమంలో నారాయణ మాట్లాడుతూ పూలే దంపతులు సమాజలో నిమ్నజాతి వర్గాలు, అనగారిన వర్గాల అభ్యున్నతికీ విద్యభివృద్ధికి విశేషంగా పనిచేసారని నివాళులు అర్పించారు. పూలే, అంబేద్కర్ తదితర నాయకుల జయంతి వర్ధంతిలకు నాయకులఅందరూ పూలదండలతో నివాళులు అర్పిస్తూ అవెంటనే గ్రామాల్లోకి, విధుల్లోకి వెళ్లి దళితులు, ఆదివాసీలుపై వేరే దాడులు చేయిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశానికి స్వాతంత్ర వచ్చి 77 సంవత్సరాలు నిండినప్పటికీ అట్టడుగున ఉన్న ఆయా వర్గాల ఇంకా దారిద్ర్య రేఖకు దిగువనే ఉన్నారని తెలిపారు. పాలకులు సిత్తశుద్ధి లేకపోవడమే ఇందుకు కారణమని వీటిని అదిగమించడానికి ప్రభుత్వాలు కృషి చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి ఎం పైడిరాజు, కార్యవర్గ సభ్యులు ఎ విమల, సి ఎన్ క్షేత్రపాల్, నాయకులు ఎన్ నాగభూషణం, బి పుష్పలత, జి కాసులరెడ్డి, యు నాగరాజు, ఎ ఆదినారాయణ, ఎ రవి ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# సీతం కళాశాలలో బొత్స ఝాన్సీ లక్ష్మి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

మాధవధార, ఏప్రిల్ 11, ప్రభాతవార్త




బొత్స ఝాన్సీ లక్ష్మి జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం విజయనగరం సీతం కళాశాలలో ఎన్ సి సి,ఎన్ ఎస్ ఎస్ యూనిట్లు రక్తదాన శిబిరం నిర్వహించారు.శిబిరంలో విద్యార్థులు,అధ్యాపకులు, వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని 100 యూనిట్ల వరకు రక్తాన్ని దానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మంది మృతి చెందుతున్నారన్నారు.ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు ఆరు నెలలకు ఒక్కసారి రక్తదానం చేయాలని కోరారు.ఈ రక్తదాన శిబిరంలో 100 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు చెప్పారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ శశిభూషణరావు,ప్రిన్సిపాల్ రామమూర్తి,వైస్ ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి, నరేంద్రకుమార్,ప్రసూన,సతీష్ కుమార్,రాజు,ప్రశాంత్, సత్యవేణి,వరలక్ష్మి,మహేష్,రవికుమార్, ప్రసాదరావు రాములను సత్కరించారు.

## మహాత్మా జ్యోతిబాపూలేకి ఘన నివాళులు..



నక్కపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

బహుముఖ ప్రజ్ఞాశాలి, మహాత్మ జోతీభా పూలే జయంతి వేడుకలు సందర్భంగా శుక్రవారం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, వేంపాడు ఎంపీటీసీ కుంచే మధు, గ్రామ పెద్దలు పల్లా రాంబాబు,స్కూల్ చైర్మన్ కమిడి బాబూరావు, కాండ్రకోట చిన్ని, గోరింట సోంబాబు, మామిడి అప్పారావు,కమిడి వెంకట రమణ,అల్లు నాగసూరి, ధారబాల బుజ్జి, పల్లా నాగరాజు, కమిడి రాము,పెండ్యాల నాగేశ్వరరావు, తాతపూడి సత్యనారాయణ, ఇసరపు పాపారావులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు

నక్కపల్లి/ పాయకరావుపేట,ఏప్రిల్ 11, ప్రభాతవార్త



జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధి విషయమై అధికారులతో సమీక్ష సమావేశం పాయకరావుపేట ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో శుక్రవారం నిర్వహించారు. ఆ సందర్భంగా పలు కార్యక్రమాలపై చర్చించారు. ఆమెతో పాటు డిఆర్ఓ సత్యనారాయణ, పాయకరావుపేట ఈఓఆర్డి చక్క చంద్రశేఖర్, నక్కపల్లి టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్, టిడిపి మండల శాఖ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, గుర్రం రామకృష్ణ,పెద్దిరెడ్డి శ్రీనివాసరావులు తదితరులు ఉన్నారు.

## రాయితీపై రైతులకు వ్యవసాయ పనిముట్లు : హెూం మంత్రి అనిత



నక్కపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

వ్యవసాయం చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై పంపిణీ చేసే వ్యవసాయ పనిముట్లు రాష్ట్ర హెూమ్ మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా ఏవో ఉమా ప్రసాద్ ఆధ్వర్యంలో మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద శుక్రవారం పంపిణీ చేశారు. పాయకరావుపేట నియోజక వర్గం నాలుగు మండలలోని రైతులకు సుమారు 8.5లక్షల విలువ గల పవర్ టిల్లర్లు, రోటోవేటర్లు, పవర్ స్ప్రేయర్స్, దమ్ము సెట్లు, దుక్కి సెట్లు, బ్రష్ కట్టర్లు రాయితీ పై రైతులు కు వ్యవసాయ పనిముట్లు రైతులకు అందజేశారు. మంత్రి అనిత మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో రైతులకు జరగని మేలు వ్యక్తిగతంగా కావాల్సిన వ్యవసాయ పనిముట్లు రాష్ట్ర ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో ఆలోచించి అందజేయడం జరిగిందని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వ్యవసాయ రంగంలో స్థూల అదనపు విలువ పెంపు కోసం రైతులకు కావలసిన మేలైన యాజమాన్య పద్ధతులు, ఉత్పాదకాలు వ్యవసాయ పనిముట్ల కోసం ఒక ప్రణాళిక సిద్ధం చేయమని వ్యవసాయ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమములో మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, అమల కట్టి అబద్ధం, జానక శ్రీను, గుర్రం రామకృష్ణ, కురం దాసు నూకరాజు, కొప్పిశెట్టి బుజ్జి, వంగలపూడి గోవిందు, వైబోయిన వెంకటరమణ, గొట్టి వాడ బాబ్జి, కోన అప్పలరాజు, దార్ల కృష్ణ, నల్లల దొరబాబు, నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు ఉమా ప్రసాద్ ,సౌజన్య, ఆది నారాయణ, సరోజినీ ఏఈఓలు సత్యనారాయణ, సాయి కుమారి ఆర్ఎస్ కె సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## కల్వర్టులు తనిఖీ.!

నక్కపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత మండలంలోని వేంపాడు గ్రామంలో మార్నింగ్ వాక్ కు వస్తున్న నేపథ్యంలో భద్రతా చర్యల్లో భాగంగా ఏఆర్ సిబ్బంది ప్రధానమైన చోట్ల, కల్వర్టులు వద్ద విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

## వేంపాడులో హెూంమంత్రి అనితకు ఘన స్వాగతం



నక్కపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత మండలం లోని వేంపాడు గ్రామంలో మార్నింగ్ వాక్ నిర్వహించిన సందర్భంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు బిజెపి వెంకటేష్ నాయకత్వంలో గ్రామం ఉప సర్పంచ్ ,టిడిపి మండల ఉపాధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు అయినంపూడి అప్పలరాజు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఆయనతోపాటు గ్రామ టిడిపి నాయకులు కల్లేపల్లి సుబ్బరాజు, విజయబాబు రాజు, సుధా దెవలపర్స్ ఇందుకూరి రవిరాజు, సుధా రాజు, వరహాల రాజు, దత్తుడు అప్పలరాజు, రాము రాజు, రవి రాజు, శీను రాజు, చింతామణి రాజు, వెంకటపతి రాజు, శివ వర్మ, కుంచె మధు ,పళ్ళ రాంబాబు ,నాగరాజు, దారబాల బుజ్జి ,కమ్మిడి బాబురావు, పాపారావు తదితరులు ఉన్నారు.

## కల్లేపల్లి కుటుంబాలను పరామర్శించిన హెూంమంత్రి 'అనిత'





నక్కపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు గ్రామంలో కల్లేపల్లి కుటుం బాలను రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత శని వారం పరామర్శించారు. మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు, కల్లేపల్లి చిన్న అప్పలరాజు (బాబ్జి రాజు)ను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు. ధైర్యంగా ఉండండి మీకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం కుటుంబీకులతో యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు అనారోగ్యం గురైన కల్లేపల్లి వెంకటపతి రాజును పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులైన కల్లేపల్లి సుబ్బరాజు, అప్పలరాజు, రవిరాజు, శీను రాజులతో మాట్లాడారు.

## కూలి డబ్బులు ఇప్పించండి: సిపిఎం

నక్కపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు గ్రామానికి వచ్చిన రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత దృష్టికి సిపిఎం పార్టీ నాయకులు యాదగిరి నవీన్ వినతి పత్రం అందజేశారు. మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకాని కి సంబంధించి ఏడు వారాలుగా బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తక్షణమే వాటిని ఇప్పించాలని కోరారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు



అనకాపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

అణగారిన వర్గాల ఉన్నతి కోసం నిరంతరం పోరాడిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని, అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు పాల్గొని పూలే విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ "మహాత్మా జ్యోతిరావు పూలే కుల వివక్షను అధిగమించి, మహిళా విద్యా ప్రాధాన్యతను సమాజానికి చాటిచెప్పిన గొప్ప సమాజ సంస్కర్త. ఆయన ఆశయాలను మనం ప్రతి రోజూ మన కార్యాచరణలో పాటించాలని అన్నారు. విద్య, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలి" అని అన్నారు.డిటిసి డిఎస్పీ బి.మోహన రావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణ్ మూర్తి, లక్ష్మీ, రమేష్ గఫూర్, ఎస్సైలు సురేష్ బాబు, అంజిబాబు, మదీనవల్లి ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కల్లేపల్లి చిన్న అప్పలరాజు( బాబ్జి రాజు) గ్రామానికి వచ్చిన రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితకు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో స్వాగతం పలికిన దృశ్యం... (నక్కపల్లి ప్రభాతవార్త)

## టీడీపీ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు



అనకాపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

సంఘ సంస్కర్త సత్యశోధక సమాజ స్థాపకుడు జ్యోతిరావు పూలే 199వ జయంతి పురస్కరించుకొని అనకాపల్లి పార్లమెంట్ టీడీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, మాజీ శాసనమండలి సభ్యులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పుష్పమాల అలంకరించి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాతయ్య బాబు, నాగ జగదీష్ మాట్లాడుతూ పూలే సమాజంలో జరుగుతున్న అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు విశేషమైన కృషి చేశారని, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందడానికి సత్యశోధక సమాజ్‌ను ఏర్పాటు చేశారని అన్నారు. దేశంలోనే తొలి బాలికా పాఠశాలను ప్రారంభించిన మహెూన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం నిరంతరం అన్ని వర్గాల ప్రజలు కృషిచేయాలని నాగ జగదీష్ అన్నారు. భోగలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, కుప్పిలి జగన్, మల్ల గణేష్, సాలాపు నాయుడు, బోడి వెంకటరావు, బుద్ధ భువనేశ్వరరావు, యలమంచిలి బంగారు రాజు, దాడి వేణు, వేగి వెంకటరావు, విల్లూరి రమణబాబు, కొణతాల బాల పాల్గొన్నారు.

## హెూంమంత్రి 'అనిత'కు స్వాగతం పలికిన మహిళలు

నక్కపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేంపాడు గ్రామానికి వచ్చిన రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనితకు వందలాదిగా మహిళలు రోడ్లకు ఇరువైపులా నిలబడి మా ఆడపడుచుకు స్వాగతం అంటూ టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో గ్రామ ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, వేగేశ్న సాయి, విజయబాబు రాజు, పళ్ళ రాంబాబు, కుంచే మధు నాతోపాటు పలువురు టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి అనిత అమ్మతో కలిసి మహిళలు పెద్ద ఎత్తున మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు. అనంతరం నూకాలమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సనాతన క్షాత్రం పోస్టర్ ఆవిష్కరణ



అనకాపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

శ్రీ నూకాంబికా అమ్మవారి కొత్త అమావాస్య జాతర మహెూత్సవాలలో భాగంగా మన స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న నెల రోజుల జాతరలో భాగంగా ఈనెల 13 ఆదివారం సాయంత్రం 5గంటలకు "సనాతన క్షాత్రం" అనే ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం జరుగుతుందని ప్రముఖ సంఘ సేవకులు కాండ్రేగుల శ్రీరామ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబందించిన పోస్టర్‌ను శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చేతులు మీదుగా శుక్రవారం విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిలుగా డా.ఎల్.వి.గంగాధర శాస్త్రి, సంతోష్ కుమార్ ఘనపాటి, ఆమోగ్ దేశ్ పతి, మువ్వా శుభ రాజేశ్వరి హాజరు అవుతారని శ్రీరామ్ తెలిపారు. సనాతన ధర్మం మూలాలపై జరుగుతున్న ఈ ఆధ్యాత్మిక సమావేశంలో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని శ్రీరామ్ కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో దూలం గోపి, చదరం నాగేశ్వరావు, మంగ ఈశ్వర్, గంగుపాం జగదీష్, కోనా వాసు, గంగాధర్, దొడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

## అడుగడుతున్న గ్రామ గ్రంథాలయాలు

రోలుగుంట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా రోలుగుంటలో గ్రంథాలయం సుమారు 50 సంవత్సరాలు క్రితం నుంచి ఉందని ఇంతకుముందు అద్దె బిల్డింగ్‌లో ఉండేది కానీ ప్రస్తుతం సొంత బిల్డింగ్ లోనే నడుస్తుందని గ్రంథా లయ అధికారి అన్నారు. రోలుగుంట గ్రంథాల యం గత 2019కు ముందు గ్రంథాలయానికి వచ్చే సంఖ్యా రికార్డు ప్రకారం సుమారు 60 నుంచి 100 మంది పైనే వచ్చేవాళ్ళు కానీ ప్రస్తుతం నేటికి గ్రంథాలయానికి వచ్చే సంఖ్య 30 మందిలోపే వస్తున్నారని ఆమె అన్నారు.అయితే అలాగని గ్రంథాలయంలో మార్పు ఏదైనా జరిగా యని అంటే అదే పాత ఫీజులు పాత పద్ధతులే ప్రకారమే నడిపిస్తున్నాము కానీ లేటెస్ట్ సిలబస్ సంబంధించిన పుస్తకాలు, లేటెస్ట్ కరెంట్ అఫైర్స్ పుస్తకాలు, డీఎస్సీ పుస్తకాలు, గ్రూప్ ఫోర్, టు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్న గ్రంథాలయానికి వచ్చి వారే సంఖ్య క్రమేపి తగ్గిపోతుందని ఆమె అంటున్నారు. దీనికి అంత కారణం అంతా ఆన్లైన్ మయం పుస్తకాలు చదివే వాళ్లు పోయి సెల్ ఫోన్లు చూసేవాళ్ళు రావడం అంతా సెల్ఫోన్ మయంఅయిపోయిందని గ్రంథాలయ అధికారి వరలక్ష్మి అంటున్నారు.

## లింగంపేటలో గ్రామీణ ఉపాధి పనులు ప్రారంభం

గొలుగొండ ఏప్రిల్ 11, ప్రభాతవార్త



జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులు లింగంపేటకు పంచాయతీలో శుక్రవారం కూటమి నాయకులు ఆధ్వర్యంలో ప్రారంభించారు. టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు మరిసా వెంకటరమణ ఉపాధి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామంలో 395 జాబ్ కార్డులు కలిగి ఉన్నారని ఈ ఏడాది అన్ని జాబ్ కార్డులు ద్వారా వంద రోజులు పని దినాలు పూర్తి అయ్యేటట్లుగా సభ్యులను సిద్ధం చేస్తామన్నారు. ప్రస్తుతం కందకాలు, ఫారం ఫాండ్స్ పనులను ప్రారంభించమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు గోలకొండ శ్రీకాంత్, ఎంపీటీసీ గొంతిన మహాలక్ష్మి, టిడిపిపార్టీ నాయకులు మరిసా దేవుడు, తోకల బాబ్జి, గొంతిన తాతాజీ, ముచ్చకర్ల నర్సింగరావు, సంధిపర్తి వెంకు నాయుడు, అగ్రహారపు రత్నం, మిడతన సత్యనారాయణ, విఆర్పి మండపాక వెంకటరమణ, పలువురు ఉపాధి పని కూలీలు పాల్గొన్నారు.


## కేజేపురం సంతోషిమాత ఆలయానికి వాటర్ ప్యూరిఫైడ్ విరాళం

వి.మాడుగుల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



మండలంలోని కేజే పురం జంక్షన్లో గల సంతోషిమాత ఆలయానికి వాటర్ ప్యూరిఫైడ్ ను దాత విరాళంగా అందించారు. శుక్రవారం కేజే పురం గ్రామానికి చెందిన జలుమూరు వెంకట సత్య నారాయణ జ్ఞాపకార్థం వాటర్ ప్యూరిఫైడ్ మిషన్ను వారి కొడుకు రామ్మోహనరావు, కోడలు వరలక్ష్మి విరాళంగా అందించి నట్ట ఆలయ ధర్మకర్త కాళ్ళ అమ్మ తల్లి నాయుడు తెలిపారు. అలాగే వారి కుటుంబానికి అమ్మ తల్లి నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా ప్రయోజన సమస్యలపై పెందుర్తి ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేసిన కూటమి నాయకులు



అగనంపూడి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

లంకెలపాలెం పర్యటనకు వచ్చిన పెందుర్తి ఎమ్మెల్యే పంచికర్ల రమేష్‌ని ఏడిపటసఖ సి చైర్మన్ సత్యనారాయణ కలిసి సిటీ నుండి లంకెలపాలెం వరకు మెట్రో ట్రైన్ ఏర్పాటు చేయాలని, అగనంపూడి టాటా హామి బాబా క్యాన్సర్ ఆస్పత్రిలో స్థానిక యువతి యువకులకు ఉపాధి కల్పించాలి, లంకెలపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ కార్యాలయం శిథిలావస్థంగా ఉన్నది అది ఇంట్లో నడుపుతున్నారు. కావున నూతన భవనం నిర్మించాలి, సహకార సంఘలో సంఘ ఎన్నికలు నిర్వహించాలి, ఆర్ఇసిఎస్ ఈపీడీసీఎల్‌లో విలీనం చేసినట్ల, చెయ్యలేదా విద్యుత్ వినియోగదారులు అయోమయంగా ఉన్నారు. కావున ఆర్ఇసిఎస్ ఎన్నికలు నిర్వహించాలి, గాజువాక మండలం అగనంపూడి రెవిన్యూ పరిధిలో ఉన్న జడ్పీ ఎంపీపీ పాఠశాలను పరవాడ మండలం నుండి గాజువాక మండలం విలీనం చేయవలసిందిగా కోరుతున్నాం. బొగ్గు లారీల ఫార్మాసిటీల కాలుష్యాన్ని నియంత్రణ చేయాలి వినతి పత్రం అందజేయడం జరిగినది. సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు బోండా అప్పారావు కసిపల్లి శ్రీనివాసరావు జనసేన పార్టీ వీర మహిళలు గొన్న రమాదేవి జి పావని నాయుడు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

పాయకరావుపేట, ఏప్రిల్11, ప్రభాతవార్త



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రముఖ సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు పాయకరావుపేట, తుని జంట నగరాల్లో శుక్రవారం ఘనంగా జరిగాయి. రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ మల్ల గణేష్, అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ డైరెక్టర్ దోమాడ సుందరరావు సహా బిసి ఐక్యవేదిక ప్రతినిధులు, అధికారులు సహా ప్రజా సంఘాల నాయకులు పలువురు తుని పట్టణంలోని పార్కు వద్ద గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పేట పట్టణ నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సగరపు సత్యనారాయణ, బీసీ ఐక్యవేదిక ప్రతినిధులు గొర్ల వెంకటరమణ, మాచవరపు బుజ్జి, అధికారులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

## మాడుగుల వాసవి క్లబ్ నూతన ప్రెసిడెంట్ కొట్యాడ రమేష్

వి.మాడుగుల,ఏప్రిల్ 11, ప్రభాతవార్త



మాడుగుల వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు జరిగింది. శుక్రవారం స్థానిక వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. మాడుగుల వాసవి క్లబ్ ప్రెసిడెంట్‌గా కోట్యాడ రమేష్, సెక్రటరీగా కోట్యాడ దేముళ్ళు, ట్రెజరర్ జాగాని కామేష్, 10మంది కార్యవర్గ సభ్యులను నియమించారు. అలాగే వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్‌గా పుట్టా రాధిక, సెక్రటరీ శ్రీనాదు ఉమా, ట్రెజరర్ బత్తుల అరుణ 5 మంది మహిళలు కార్యవర్గ సభ్యులు నియమితులు అయ్యారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ముఖ్య అతిధిగా అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు వై నర్సింగరావు. జిల్లా గవర్నర్. కే.పార్వతి (పూర్ణిమ), కాబినిట్ ట్రెజరర్ వి రత్నవాలి, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనాదు శ్రీనివాసరావు,ఆర్సీ పుట్టా నానాజీ, జిల్లాఆఫీసర్ పుట్టా మోహన్ రావు, జోన్ చైర్మన్ పుట్టా మాధవి హాజరయ్యారు.ఈ సందర్భంగా అతిధులను, నూతన పాలకవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల వాసవి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గర్భిణులు ఆరోగ్యంపై దృష్టి సారించండి

అగనంపూడి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంపై దృష్టి సారించాలని అగనంపూడి ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ భారతి అన్నారు. జాతీయ సురక్షిత మాతృత్వా దినోత్సవ సందర్భంగా హాస్పిటల్ జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికమైన ఆహారాన్ని సేమించి డాక్టర్ సలహాలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీల ప్రభుత్వం అనేక నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్లే కార్లు పట్టుకొని గర్భిణీ స్త్రీలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఉష, గోపికృష్ణ, ప్రమీల, ఏవో రవి రాజు, నర్సింగ్ సూపరింటెండెంట్, హేమ లక్ష్మి, నర్సింగ్ సిబ్బంది, పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అన్యువల్ డే ఫేర్వెల్ ఉత్సవాలు



చోడవరం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం యానివల్ డే, ఫేర్వెల్ దినోత్సవ వేడుకలు ఘనగ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఈ కిరణ్ కుమార్, చోడవరం సబ్ ఇన్స్పెక్టర్ నాగ కార్తీక్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహాత్మ పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల పూర్వ విద్యార్థులు బాలికల కోసం నిర్మించిన టాయిలెట్స్ శ్రీనివాస్ గుప్తా, గౌరీ శంకర్ మాస్టారు, దేవుడు మాస్టారు ద్వారా ప్రారంభించారు.స్థానిక శాసనసభ్యులు ఎస్ఎన్ఎస్ రాజు ద్వారా ప్రారంభించవలసి ఉండగా అనివార్య కారణాల చేత హాజరు కాలేకపోయినా కళాశాలకు సందేశం అందజేశారు. కళాశాల అభివృద్ధి కొరకు వాటి ఉన్నత కు ఎమ్మెల్యే సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి కొరకు చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించి విద్యార్థులు దీని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఎస్సై నాగ కార్తీక్ మాట్లాడు తూ విద్యార్థులు వారి తల్లిదండ్రుల కష్టాల్ని గుర్తుకు తెచ్చుకొని కష్టపడి చదివిన యెడల ఉన్నత స్థానానికి చేరుకోవచ్చన్నారు. వారి జీవితంలో ఐదు ఉద్యోగాలు పొందినట్టు, మీరు కూడా విద్యార్థులుగా ఉన్నత స్థానానికి ఎదగాలని తెలిపారు. అన్యువల్ డే సందర్భంగా తృతీయ సంవత్సరం చదువుతున్న 6 గ్రూపులు విద్యార్థులకు ఉత్తమ సిజిపి గ్రేడ్ సాధించిన మొదటి, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్ ప్రధానం చేశారు.

## ముగిసిన గోవాడ షుగర్ క్రషింగ్.. 1,08,000 టన్నులు గానుగాట

చోడవరం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



గోవాడ చక్కెర కర్మాగారంలో గానుగాట ముగిసింది. ఈ సీజన్లో మొత్తం లక్ష 08వేల 758 పన్నుల చేరకును క్రషింగ్ చేశారు. గత ఏడాది 1,70,000 టన్నులు జరగగా ఈ ఏడాది నెలకొన్న పరిస్థితుల్లో నేపథ్యంలో అతి కష్టం మీద జరిగింది. ఈ సీజన్ సంబంధించి జనవరి 21న క్రషింగు ప్రారంభించగా ఈనెల 10వ తేదీ రాత్రితో క్రషింగ్ ముగిసింది. ఈ ఏడాది మొదటి నుంచి కూడా అవాంతరాలు ఎదురవుతూ వచ్చాయి. అయినప్పటికీ ఎప్పటికప్పుడు ఈ యాజమాన్యం తగు చర్యలు చేపట్టి ఎట్టగాలకు లక్ష టన్నులు దాటే విధంగా కృషి చేశారు. ఈ సందర్భంగా ఎండి వీఎస్ నాయుడు శుక్రవారం విలేకరితో మాట్లాడుతూ ఈ సేజనకు సంబంధించి కొన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ సభ్య రైతులు, కార్మికులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకారంతో కొనసాగించడం జరిగిందని చెబుతూ వారందరికీ యాజమాన్యం తరపున ధన్యవాదాలు తెలిపారు.

## వైడివాడ ఉపసర్పంచ్ సూరిబాబును అభినందించిన వైఎస్ఆర్సిపి నాయకులు గండి రవి

సబ్బవరం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



సబ్బవరం మండలం పైడివాడ అగ్రహారం నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్ సూరిబాబు లను శుక్రవారం మొగలిపురంలో గండి రవికుమార్‌ని ఆయన కార్యాలయంలో పైడివాడ గ్రామ వైస్సార్సీపీ నాయకులు అందరూ సర్పంచ్ వడ్డాది అప్పలరాజుతో వచ్చి నూతనంగా ఎన్నికైన పైడివాడ గ్రామ ఉప సర్పంచ్ మడక సరోజిని సూరిబాబును, అలాగే మాజీ ఉప సర్పంచ్ కొండబాబును పైడివాడ గ్రామ నాయకులు అందరూ కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షులు తెలిపారు. అనంతరం గండి రవికుమార్ మాట్లాడుతూ పైడివాడ గ్రామంలో అందరూ కలిసిగట్టుగా ఉండి గ్రామ అభివృద్ధికి తోడ్పడి పంచాయతీలో అన్ని సమసయ్యలు ను ఒక్కక్కటిగా పూర్తి చేసుకొని ప్రజలు మన్నలను పొంది రాబోవు రోజులలో మీ గ్రామంలో వైస్సార్సీపీ బలోపేతం చేసే విధంగా పని చేయాలని సూచించారు.

## కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఉచిత పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కోచింగ్

గొలుగొండ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



ఉమ్మడి విశాఖ జిల్లా ఏజెన్సీకి ముఖ ద్వారాగా ఉన్న ఏఎల్ పురంలో కృష్ణా దేవిపేట పోలీస్ ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఎల్ పురం బస్టాండ్ ఎదురుగా ఉన్న యుపి స్కూల్లో ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేశామని ఎస్ఐ తారకేశ్వర రావు తెలిపారు. ఏజెన్సీ నుండి మైదాన ప్రాంతం నర్సీపట్నంకు కోచింగ్ కోసం 28 కిలోమీటర్ల వెళ్లాల్సి ఉండగా ఈ ప్రాంత విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. ఇటీవలే పదవ తరగతి పరీక్షలు పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హలో ఈ కోచింగ్ సెంటర్ నందు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే కోచింగ్ ఇప్పించడం జరుగుతుందన్నారు. ఎం.నాని బాబు ఎంఎస్సీ బీఈడీ పూర్తి చేసిన అనుభవజ్ఞుడైన ఫ్యాకల్టీని ఏర్పాటు చేశామన్నారు. గాది సూర్య ప్రకాష్ ఉపాధ్యాయులు సహకారంతో ఈ ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభించామని తెలిపారు. ఎంపీ యూపీ స్కూల్ వద్ద మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కోచింగ్ నిర్వహిస్తున్నామన్నారు. మరి కొంతమంది ఫ్యాకల్టీలను కూడా విద్యార్థులకు అనువుగా తీసుకురావడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## సంఘ సంస్కర్త మాహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో అంతా నడుచుకోవాలి

### జనసేన సీనియర్ నాయకులు తోట నగేష్



పాయకరావుపేట ఏప్రిల్11, ప్రభాతవార్త

ప్రముఖ సంఘ సంస్కర్త, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో భావి తరాలు నడుచుకోవాలని జనసేన సీనియర్ నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ అన్నారు. మహాత్మా జ్యోతీరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన పట్టణంలో దళిత సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్ మాట్లాడుతూ సమాజోద్ధరణకు మహాత్మ పూలే సేవలు చిరస్మరణీయంగా నిలచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దళితు సంఘాల నాయకులు మేఘరంజన్, ఇంజరపు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పతకాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభ



రాజవొమ్మంగి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

విజయవాడ డ్రీమ్ ఆర్ట్ వారు నిర్వహించిన జాతీయస్థాయి చిత్రలేఖ నంలో నాలుగు బంగారు పతకాలు, నాలుగు వెండి పతకాలు సాధించగా ఇరవై నాలుగు మంది విద్యార్థులు మెరిట్ ప్రశంసా పత్రాలు రాజ వొమ్మంగి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యా ర్థులు పొందారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు డి వి గోపాలకృష్ణ, పిఎంసి చైర్మన్ ఎం.శ్రీనివాస్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం అభినందన కార్యక్రమం జరిగింది. హెచ్ ఎం మాట్లాడుతూ మన పాఠశాల విద్యార్థులు చిత్రలేఖన పోటీల్లో జాతీయ స్థాయిలో బంగారు, వెండి పతకాలు పొందడానికి డ్రాయింగ్ మాస్టర్ మిరియాల కొండబాబు విద్యార్థులకు చిత్రలేఖనంలో మంచి శిక్షణ ఇస్తున్నారన్నారు. మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, సర్పంచ్ గొల్లపూడి రమణి విద్యార్థులు, చిత్రలేఖన ఉపాధ్యాయుడను అభినందనలు తెలియ జేశారు. డ్రాయింగ్ ఉపాధ్యాయుడను దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. బంగారు పతకాలను, ఎస్ కె. ఇస్సాక్ అహ్మద్, ఎం హిమాశ్రీ, ఎస్ శ్రీమణి కంత టి.హారిక, వెండి పతకాలను బి జీవన్ దుర్గేంద్ర, డి శృతి, యు వల్లిక సాయి శరణ్య, డి అమృత, విద్యార్థిని విద్యార్థులు పాఠశాల హెచ్ ఎం, పాఠశాల చైర్మన్, పి ఎం సి సభ్యులు, షేక్ ఎం మహబూబ్ అలీ, పాపాని వీర భద్ర రావు వారి చేతుల మీదుగా పతకాలను అందచేశారు. ఉపాధ్యాయులు, పి ఎం సి సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలు ఆపద కాలంలో రక్షణ కవచం శక్తి యాప్ : శిక్షణ ఎస్.ఐ భాగ్యశ్రీ

రాజవొమ్మంగి, ఏప్రిల్ 11, ప్రభాత వార్త



మహిళలు ఆపద కాలంలో రక్షణ కవచం శక్తి యాప్ అన్ని ట్రైనీ ఎస్. ఐ. భాగ్యశ్రీ అన్నారు.జడ్డంగి గ్రామంలో శుక్రవారం ఎస్.ఐ చిన్నబాబు ఆధ్వర్యంలో శక్తి యాప్ డౌన్ లోడ్ చేసుకొనే పద్ధతిని ట్రైనీ ఎస్.ఐ భాగ్యశ్రీ మహిళలచే చేయించారు. ఈసందర్భంగా భాగ్యశ్రీ మాట్లాడుతూ ఎస్.ఓ.ఎస్ బటన్‌ను ఒక్కసారి నొక్కితే మహిళ ఉన్న ప్రాంతం వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం చేరుతుందన్నారు. ఈసందర్భంగా ఎస్.ఐ చిన్నబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా తీసుకొచ్చిన ఈ శక్తి యాప్‌లో కీలకమైన ఫ్యూచర్స్ ఉన్నాయి. ఫిర్యాదు నమోదు, తప్పిపోయిన పిల్లల గురించి రిపోర్టు చేయడం, అక్రమ కార్యకలాపాలపై రిపోర్టు చేయడం, నైట్ షెల్టర్స్, భద్రతతో కూడిన ప్రయాణం, పోలీసు అధికారుల వివరాలు మరియు మొబైల్ నంబర్లు, వాట్సాప్ గవర్నెన్స్, అత్యవసర కాంటాక్ట్.. ఇలా ఎన్నో అధునాతన ఫీచర్స్‌ను ఈ "శక్తి" యాప్ లో పొందుపరిచింది ఏపీ పోలీసుశాఖ. కాగా, ఆడబిడ్డల భద్రత కోసం ప్రత్యేకంగా యాప్ తీసుకురావడం జరిగిందన్నారు.

## కష్టపడ్డ వాడికి కడకాళ్ళు.. కూర్చునోడికి గుండె కాయలు..!

### టిడిపిలో నిజమైన కార్యకర్తకు గుర్తింపు లేదు- మండల కార్యదర్శి బంటు లక్ష్మణ్



కొయ్యూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

'కష్టపడ్డోడికి కడకాళ్ళు.. కూర్చున్నోడికి గుండె కాయలు' అన్న చందంగా టిడిపిలో ప్రస్తుతం నిజమైన కార్యకర్తకు గుర్తింపు లేదని మండల టిడిపి కార్యదర్శి బంటు లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చేందుకు కూటమిలోని ప్రధాన పార్టీయైన టిడిపిలోని కొంతమంది నిజమైన కార్యకర్తలు, నేతలు ఎన్నికలలో ఎంతో కృషి చేశారన్నారు. అయితే ఓటమి అధికారంలోకి వచ్చాక అటువంటి నిజమైన కార్యకర్తలకు, నేతలకు గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, అధికారుల్లో గుర్తింపు లేకపోవడం ఒక బాధ అయితే, సొంత పార్టీ నియోజకవర్గ స్థాయి నేతల్లో కూడా నిజమైన కార్యకర్తలకు, నేతలకు గుర్తింపు లేకపోవడం ఎంతో బాధాకరమన్నారు. అయినప్పటికీ పార్టీ అధ్యక్షులు, సీఎం చంద్రబాబు నాయుడు పై ఉన్న అపారమైన గౌరవంతోనూ, నమ్మకంతోనూ ఎన్నడూ పార్టీకి కట్టుబడి ఉంటామని ఆయన స్పష్టం చేశారు. పార్టీలో ఇదే తంతు కొనసాగితే రానున్న స్థానిక సంస్థలు, పంచాయితీ ఎన్నికలలో పార్టీ గెలుపు ప్రశ్నార్ధకమేనని? ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నియోజకవర్గ స్థాయి నేతలు పార్టీ కార్యకర్తలను, నేతలను ఏకతాటిపై నడిపించడానికి కృషి చేయాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

## 16 తేదీ నుండి దోమలు మందు పిచికారీ ప్రారంభం

రాజవొమ్మంగి, ఏప్రిల్ 11, ప్రభాత వార్త

ఈ నెల 16 తేదీ నుండి జడ్డంగి పి. హెచ్. సి పరిధిలో గల గ్రామాల్లో దోమలు మందు పిచికారీ ప్రారంభ మవుతుందని జడ్డంగి పి. హెచ్. సి డా. నాగార్జున తెలిపారు. దోమలు మందు పిచికారీకి ప్రత్యేకా ధికారిగా సి. డి. పి. ఓ. ఎల్. దేవమణి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్, యం. పి. హెచ్. ఇ. ఓ కోసూరి లక్ష్మణరావు పర్యవేక్షణ విధులను నిర్వహిస్తారని డా. నాగార్జున వివరించారు. 16 తేదీ బుధవారం పూదేడు, 17 తేదీ గురువారం ఒకుర్తి, 18 తేదీ శుక్రవారం మారేడుబాక, 19 తేదీ శనివారం రత్నాలపేట, 21 తేదీ సోమవారం పెదగర్రంగి, పెదరెల్లంగిపాడు, 22 తేదీ మంగళవారం దుర్గానగర్, 23 తేదీ బుధవారం జి.శరభవరం, 23 తేదీ బోర్నగూడెం, 24 తేదీ గురువారం మర్రిపాలెం గ్రామంతో పిచికారీ ముగుస్తుందని అన్నారు. పది గ్రామాల్లో 604 గృహాల్లో గల 1,552 గదులు, ఇంటిబయట కూడా పిచికారీ జరుగుతుందని డా. నాగార్జున అన్నారు. పిచికారీకి ప్రజలు సహకరించాలని కోరుతున్నారు.

## గిరిజన ప్రాంతాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం విరమించుకోవాలి

### ఆదివాసి జేఏసీ డిమాండ్

రాజవొమ్మంగి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త




టూరిజం అభివృద్ధి పేరుతో గిరిజన ప్రాంతాలను కార్పొరేట్ సంస్థ లకు అప్పజెప్పే ప్రయత్నంను తక్షణం ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు మానుకోవాలని ఆదివాసి జేఏసీ జిల్లా నాయకులు వంతు బాలకృష్ణ పీసా కమిటీల మండల అధ్యక్షులు తాము సూరిబాబు పలువురు జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం నెల్లిమెట్ల గ్రామంలో జేఏసీ నాయకులు వంతు బాలకృష్ణ అధ్యక్షతన ఆదివాసి జేఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ నేతలు వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు మాట్లాడుతూ. ఈనెల9న రంపచోడవరం ఐటిడిఎలో వర్క్‌షాపు నిర్వహించిడం జరిగిందన్నారు. టిడిపి ఎమ్మెల్యే, వైసిపి ఎమ్మెల్సీ, అధికార పార్టీ నాయకులతో మాట్లాడించి ఒక నోట్ తయారు చేసి విడుదల చేసినట్లు చెప్పారు. అభివృద్ధి, టూరిజం మాటున ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపదను దోచుకోవడమే దీని వెనుకనున్న మర్మమని ఆరోపించారు. ఈ ప్రక్రియ గత రెండు మూడు నెలల నుంచి కొనసాగుతుందన్నారు. గతంలో శాసన సభ స్పీకర్ అయన్నపాత్రుడు 1/70 చట్టానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం, తాజాగా గిరిజన ప్రాంతాల్లో పర్యటించిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ టూరిజం ప్రోత్సహించాలని చేసిన వాఖ్యలు ఇందులో భాగమేనన్నారు. గత ఎన్నికల్లో గిరిజన చట్టాలను, హక్కులకు, జీవోలకు ఎటువంటి హాని తలపెట్టకుండా వాటిని గౌరవిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం నేడు ఏజెన్సీ ప్రాంతాల్లో గనులు అటవీ భూములు ఉత్పత్తులు సుగంధ ద్రవ్యాలు వంటి సహజ వనరు టూరిజం పేరుతో ప్రైవేట్ సంస్థలకు ధార దత్తం చేయడానికి ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఏజెన్సీలోని అపారమైన సహజ వనరులు ప్రైవేట్ పెట్టుబడిదారులకు సంస్థలకు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. చదువుకునే గిరిజన యువతకు టూరిజం అభివృద్ధి చెందితే హోటల్స్‌లో, బార్లలో ఉద్యోగాలు గిరిజనులకు వస్తాయని చెప్పడం అర్ధరహితం అన్నారు. అభివృద్ధి అంటే ఇదేనా అని ప్రశ్నించారు. గిరిజన సలహా మండలి ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలు తెలుసుకోవాలని, పీసా చట్ట ప్రకారం గ్రామసభలు నిర్వహించి గిరిజనుల అభిప్రాయలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గిరిజన ప్రాంతంలోకి కార్పొరేట్ సంస్థలను అనుమతించి భూగర్భ సంపద కొల్లగొట్టుకు పోయే విధానాలను గిరిజన ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నేతలు ఈకా నాగరాజు, నైని సత్తిబాబు, బొరగా ప్రసన్నకుమార్, పూసం పండరీనాథ్,ఈకా పవన్ కుమార్, జర్తా నూకరాజు, ఈకా శివ, ఈకా రాజారావు, పాల్గొన్నారు.

## పేదవాడి అభ్యున్నతికే కేంద్ర ప్రభుత్వసంక్షేమ పథకాలు

### రామన్నపాలెం 'పల్లెకు పోదాం'లో బిజెపి మండల అధ్యక్షుడు సంపరి

కొయ్యూరు ఏప్రిల్ 11 ప్రభాతవార్త



దేశంలోని ప్రతి పేదవాడి ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రధాని నరేంద్ర మోడీ నేతృ త్వంలోని బిజెపి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని బిజెపి మండలా ధ్యక్షుడు సంపరి శివకుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం మం డలంలోని చిపింపాడు పంచాయతీ, రామన్న పాలెంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ- ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల గూర్చి ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా గాదె శ్రీనివాస రావు, మండల నేతలు వనముల మల్లేష్, చిన్నిరాజు, వనముల స్వామి నాయుడు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేవాలయం, బస్ షెల్టర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాతలు

### దాతలను సన్మానించిన పోలీసులు




రాజవొమ్మంగి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ ఎదురుగా జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా టాయిలెట్స్, బస్ సెల్టర్ తొలగించడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్‌లో సి.ఐ. సన్యాసి నాయుడు, ఎస్.ఐ నరసింహామూర్తి మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు, పాత్రికేయులతో సమావేశం శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సమావేశంలో రాజవొమ్మంగి గ్రామానికి చెందిన చింతలపూడి వెంకటరమణ మరుగుదొడ్లు నిర్మాణానికి అయ్యే మొత్తం ఖర్చు భరిస్తూ స్వర్గీయ చింతలపూడి చక్రరావు జ్ఞాపకార్థం ఏర్పాటు చేస్తానని తెలిపారు. దేవాలయం, బస్సు షెల్టర్, మరుగుదొడ్లు ఏర్పాటు చేసేందుకు మంచి సంకల్పంతో ముందుకొచ్చిన గొల్లపూడి పెద్దిరాజు, చింతలపూడి వెంకటరమణలను సి.ఐ. సన్యాసినాయుడు, ఎస్.ఐ.నరసింహామూర్తిలు సాలువాలను కప్పి సత్కరించారు. సి.ఐ., ఎస్.ఐలను కూడా అందరూ సత్కరించారు. సి. ఐ సన్యాసినాయుడు, ఎస్.ఐ నరసింహామూర్తి, ఎస్. బి హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు, గొల్లపూడి పెద్దిరాజు, చింతలపూడి వెంకటరమణ, వ్యాపారులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి దుక్కిటెద్దు మృతి

కొయ్యూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



మండలంలోని అతి మారుమూల బూదరాళ్ల పంచాయితీ, అన్నవరం గ్రామానికి చెందిన గిరిజన రైతు తాంబేల రమేష్ యొక్క దృక్కిటెద్దు గ్రామ సమీపంలో ఉన్న బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తగిలి శుక్రవారం ఉదయం మృతి చెందింది. ఆ దృక్కిటెద్దు మీద ఆధార పడిన గిరిజన రైతు తాంబేలు రమేష్, తను జీవనోపాధి కోల్పోయానంటూ లబోదిబోమంటున్నాడు. ఆ గిరిజన రైతుకి ప్రభుత్వం నుండి నష్టరిహారం అందించాలని సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, వార్డ్ సభ్యులు సంజీవ్ లు ఒక ప్రకటనలో కోరారు.

## గిరిజనాభివృద్ధికి పీఎం జుగా : జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్




పాడేరు, ఏప్రిల్11,ప్రభాతవార్త

ప్రధాన మంత్రి జనజాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్ యోజన (పీ ఎం – జుగా) అమలు చేయడానికి సమగ్రమైన సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. పి ఎం జుగా అమలుపై శాఖల వారీగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో పి ఎం జుగా అమలుపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పి.ఎం. జన్‌మన్లో అమలు చేస్తున్న పథకాల అమలును పరిశీలించాలన్నారు. పథకాలు గిరిజనులకు సక్రమంగా అందుతున్నది లేనది పరిశీలించాలని పేర్కొన్నారు. పి.ఎం. జుగా సర్వే ప్రొఫార్మాలను జిల్లా అధికారులకు అందించి సర్వే చేయాలని ఆదేశించారు. జిల్లాలో వెనుకబడిన 521 గ్రామాల్లో పి. ఎం. జుగా కార్యక్రమం అమలుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. పాడేరు ఐటిడి ఏ పరిధిలో 260, రంపచోడవరం 204, చింతూరు ఐటిడిఏ పరిధిలో 57 గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని స్పష్టం చేసారు. పి. ఎం. జుగా పథకంలో గిరిజనులకు పక్కా గృహాలు, విద్యుత్ సౌకర్యం, తాగునీటి పథకాలు, ఆయుష్మాన్ భారత్ కార్డులు అందిస్తారన్నారు. గ్రామాల్లో రహదారుల నిర్మాణాలు, మొబైల్ కనెక్టివిటీ, ఇంటర్నెట్ సదుపాయం, ఆరోగ్యం, పోషకాహారం, విద్యా సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తారని చెప్పారు. వారం రోజుల్లో సర్వే పూర్తి చేసి నివేదికలు సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో ఐటిడి ఏ ఇంచార్జి ప్రాజెక్టు అధికారి జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, డి ఆర్ ఓ కె. పద్మలత, ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు 16 మంది ఎంపిక

పాడేరు,ఏప్రిల్11,ప్రభాతవార్త



ఈ నెల 20 నుండి 22వ తేదీ వరకు రాజస్థాన్ రాష్ట్రం కోట లో జరుగనున్న కుస్తీ పోటీలకు జిల్లా నుండి ఎంపికైన 16 మంది విద్యార్థులు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలసి కలెక్టర్ ఆశీస్సులు తీసుకున్నారు. శుక్రవారం ఐటిడిఎలో జరిగిన మీ కోసం కార్యక్రమం అనంతరం కొయ్యూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల పిడిలు నూక రాజు, సింహాచలం ల ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలలో పాల్గొన్న విద్యార్థులు 16 బంగారు పథకాలను, రెండు కాంస్య పథకాలను సాధించి కలెక్టర్ వద్ద ప్రదర్శించి కలెక్టర్ చేతుల మీదుగా పథకాలను పొందారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆ విద్యార్థులు జాతీయ స్థాయిలో కూడా బంగారు పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జేసి డా. అభిషేక్ గౌడ, డిఆర్ఓ కె. పద్మ లత, కొయ్యూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాటశాల పిడిలు నూక రాజు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల నిర్మాణంలో నిర్దిష్టమైన విధానం అమలు

### జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



పాడేరు, ఏప్రిల్11,ప్రభాతవార్త

రహదారుల నిర్మాణంలో నిర్దిష్టమైన విధానాన్ని అనుసరించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ శాఖ, పి ఐ యు, రహదారులు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల నిర్మాణానికి ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని కాని ఒక విధానాన్ని అమలు చేయడం లేదని అన్నారు. రహదారుల నిర్మాణాలు డేటా ఉందా ? అని ఆరా తీసారు. వేసిన రోడ్లకే మళ్లీ ప్రతిపాదనలు పంపిస్తున్నారని చెప్పారు. ప్రతీ రోడ్డు చెక్ చేయలేము కదా రహదారుల నిర్మాణానికి ఒక యాప్ తయారు చేసి యాప్లో ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. వంద మీటర్ల రోడ్డు నిర్మించడానికి మండలానికి ఒక రేటు చెల్లిస్తున్నారు ఎందుకని ప్రశ్నించారు. రహదారుల నిర్మాణాపై చెల్లిస్తున్న జిఎస్ టి గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశం ఇంచార్జి ఐటిడి ఏ పి ఓ , జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, పర్చువల్‌గా రంపచోడవరం పి ఓ కె. సింహ చలం, చింతూరు పి ఓ అపూర్వ భరత్, పిఐయు ఇఇ శ్రీనివాస రావు, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇలు కె. వేణుగోపాల్, జి.డేవిడ్ రాజు, డి. ఇ.లు, ఎఇలు పాల్గొన్నారు.

## త్రైమాసిక జాబ్ మేళా క్యాలండర్ ఆవిష్కరించిన కలెక్టర్

పాడేరు,ఏప్రిల్11,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 2025-26 ఆర్ధిక సంవత్సరంకు సంబంధించి మొదట త్రైమాసిక జాబ్ మేళా క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ ఆవిష్కరించారు. శుక్రవారం స్థానిక ఐటిడిఎలో జరిగిన మీకోసం కార్యక్రమం అనంతరం జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమం లో జాబ్ మేళా క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 17 వ తేదీన అరకు వాలీ గవర్నమెంట్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, మే నెల 2 వ తేదీన పాడేరులో, అదేవిధంగా జూన్ నెల 6 వ తేదీన రంపచోడవరంలో ఈ మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలలో అనేక ప్రముఖ కంపెనీలు పాల్గొని వారికి అవసరమైన నిరుద్యోగులను ఎంపిక చేసుకుని ఉపాధి కల్పిస్తారని, అవసరమైతే శిక్షణను కూడా అందిస్తారని కలెక్టర్ వివరించారు. ఈ సదవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. మరిన్ని వివరాలకు 94910 57527 నెంబర్ ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, డిఆర్ఓ కె. పద్మ లతా, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా.పి. రోహిణి, జిల్లా ప్లేస్మెంట్ ఆఫీసర్ గంగాజి, నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రతినిథులు, తదితరులు పాల్గొన్నారు.

## రహదారులు నిర్మాణంలో లోపించిన నాణ్యత

### అధికారుల పర్యవేక్షణ లోపంపై గిరిజనుల ఆగ్రహం



కొయ్యూరు ఏప్రిల్ 11 ప్రభాతవార్త

ఎంతో సొమ్ము వెచ్చించి మారుమూల గ్రామాలలో నిర్మిస్తున్న రహదారులను నాణ్యతగా నిర్మించాలని యు.చీడిపాలెం పంచాయతీ గిరిజనులు కోరుతున్నారు. మండలంలోని యు.చీడిపాలెం పంచాయితీలో గత కొన్ని నెలలుగా రహదారులు నిర్మాణాలు జరుగుతు న్నాయి. ఈ నిర్మాణంలో నాణ్యత లోపించడం వలన ఈ వర్షాలకు వాహనదారులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు, నిర్మాణంలో ఎర్త్ వర్క్ చేసి, తర్వాత మెటల్ వేసి ఆపై గ్రావెల్ మట్టి వేయాల్సివుండగా, గుత్తేదారులు మాత్రం మెటల్ పై ఎర్రమట్టి వేస్తున్నారు. దీని కారణంగా నాణ్యత లోపించి, వర్షాలకు మట్టి మొత్తం బంకలా మారి వాహనాలు వెళ్ళాదానికి వీలుకాకుండా తయారైంది,సకాలంలో సంబంధిత అధికారులు నిర్మాణపనులను పరిశీలిస్తుంటే ఏ మట్టి వాడుతున్నారో తెలిసేదని గిరిజనులు వాపోయారు. అధికారులు రోడ్డు పనులు పరిశీలించకపోవడం వలన గుత్తేదారులు వారికి నచ్చినట్టు న్యాణ్యతాలోపంగా రహదారులు నిర్మిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా నిర్మాణం పనులు క్వాలిటీగా చెయ్యకపోతే, వెంటనే పైఅధికారులకు తెలియజేస్తామ ని యు. చీడిపాలెం పంచాయతీ పరిధి గ్రామాల గిరిజనులు హెచ్చరిస్తున్నారు.

## విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ టాప్‌ల బహూకరణ

పాడేరు,ఏప్రిల్11, ప్రభాతవార్త



విభిన్న ప్రతిభావంతులైన ముగ్గురు డిగ్రీ విద్యార్థులకు ల్యాప్ టాప్ లను జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఇంటర్మీడియట్ ఆపై బడి చదువుతున్న విభిన్న ప్రతిభావంతులిన్ విద్యార్థులు టచ్ ఫోన్లకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. శుక్రవారం స్థానిక ఐటిడిఎలో జరిగిన మీకోసం కార్యక్రమం అనంతరం విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో ఈ ల్యాప్ టాప్ లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జేసి డా.అభిషేక్ గౌడ, డిఆర్ఓ కె.పద్మలత, ఎపిఒ ఎం. వెంకటేశ్వర రావు, విభిన్న ప్రతిభావంతుల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ 11 మండలాలకు అంబులెన్సులు పాడేరు ఎంపీ గుమ్మ తనుజారాణి



చింతపల్లి ఏప్రిల్ 11 ప్రభాతవార్త.

గిరిజన ప్రాంత పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రారంభించామని, జల ప్రాంతాల్లో మెరుగైన సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకుంటు న్నామని అరకు ఎంపీ డాక్టర్ గుమ్మ తనువారాణి అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలం లో పర్యటిం చిన ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఏఎస్ఆర్ జిల్లా పర్యాటక అభివృద్ధికి అనుకూలమైన ప్రాంతమ న్నారు. అరకు నుంచి లంబసింగి వరకు ప్రముఖ సందర్శక ప్రాంతాల్లో వ్యూపాయింట్లు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నా మన్నారు. తరాబు జలపాతం అభివృద్ధికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామన్నారు. అరకు, పాడేరు (చింతపల్లి) నియో జక వర్గాల్లో రూ.40లక్షల ఎంపీ నిధులతో సామాజిక్ భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. ప్రత్యేక నిధు లతో పాడేరు రెవెన్యూ డివిజన్ పరిధి 11 మండలాలకు ఒక్కొక్క అంబులెన్సు అందజేస్తామన్నారు. ప్రతి గిరిజన గ్రామానికి ఎంపీ నిధులతో వీధి దీపాలు పది రోజుల్లో ఎంపిణీ చేస్తామన్నారు. సీఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్స్ నిర్మించనున్న మన్నారు. గిరిజన కాఫీ రైతులు నాణ్యమైన కాఫీ ఉత్పత్తికి రైతులందరికి పల్పింగ్ యూనిట్లు అందజేయాలని కేంద్ర కాఫీ బోర్డుని కోరడం జరిగిందన్నారు. మిరియాల రైతులకు గ్రేడింగ్ పరికరాలు, నిచ్చేనలు అందజేయాలని కాఫీబోర్డుని కోరడం జరిగిందన్నారు. సంబంధిత మంత్రిత్వశాఖ అదికారులు ఈఏడాది పంపిణీ చేస్తామని హామి ఇచ్చారన్నారు. ప్రధానంగా గిరిజన గ్రామాల్లో టూరిజయం, వ్యవసాయ అభివృద్ధికి ఆమె ప్రాధాన్యం ఇస్తన్నామన్నారు, ఆనంతరం క్రైస్తవులు, ముస్లింలు శ్వాశవాటికలో ప్రహరీ గోడులు నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎంపీకి వినతి పత్రం అందజేశారు. వైసీపీ కార్యకర్తలకు మంచి రోజులొస్తాయని అరకు ఎంపీ డాక్టర్ గుమ్మ తనుజారాణి అన్నారు. మండల కేంద్రంలో కార్యకర్తలు. ప్రజాప్రతినిధులతో ఆమె మాట్లాడుతూ కార్యకర్తలు నిరుత్సాహంగా ఉండాల్సిన అవసరంలేద న్నారు. మూడేళ్లలో వైసీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని, కార్యకర్తలకు సుముచిత స్థానం లభిస్తుందన్నారు. కార్యకర్తలు తొందరపడి పార్టీ వ్యతిరేక నిర్ణయాలు తీసుకోరాదన్నారు. కార్యకర్తలందరికి తాను అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కో రాబు అనుషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య. సర్పంచుల పోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, వైసీపీ మం డలాధ్యక్షుడు పాంగి గణబాబు, స్థానిక పాస్టర్ల సంఘం నాయకులు డి. ఈనాక్. వి. సోమరాజు, జ్యోతిరాజు, రాజు, వినోద్, జాన్వాల్ ముస్లిం సంఘ అధ్యక్షుడు మీరా. నూరు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంత అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం

### తారు రోడ్డు శంకుస్థాపనలో రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,ఏప్రిల్11,ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గం గుమ్మ లక్ష్మీపురం మండలం జి శివడ నుండి రామన్నగూడ అలాగే రామన్నగూడ నుండి కిందవాయి వరకు తారు రోడ్డును రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణితో కిడారి శ్రావణ్ కుమార్ స్థానిక ఎమ్మెల్యే జగదీశ్వరి తో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర జిసిసి చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంత అభివృద్ధి ఏ ధ్యాయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని తారు రోడ్డు లేని గ్రామం ఉండకూడదని నారా చంద్రబాబునాయుడు గారు ఇప్పటికే సూచనలు చేస్తున్నారని ప్రతి గ్రామంలో రహదారి సౌకర్యం కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని గత వైసిపి పాలనలో అభివృద్ధి సంక్షేమం గాలికొదిలి పరిపాలన చేశారని కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం ప్రజలకు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రజలు కూటమి ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయమని గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధికి నిధులు కేటాయించే వారే కాదని కేవలం బటన్ నొక్కుడు కార్యక్రమాలే జరిగేవని అందుకే వైసిపి పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా ప్రజలు ఇవ్వలేదని గిరిజన ప్రాంత అభివృద్ధికి గిరిజన మంత్రి సంధ్యారాణి ఎంత నిధులైన కేటాయించడానికి సిద్ధంగా ఉన్నారని కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చేసి చూపిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ట్రైకార్ డైరెక్టర్ పువ్వుల లావణ్య టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేశ్ చంద్రదేవ్ అలాగే రాష్ట్ర జిల్లా మండల స్థాయి టిడిపి, జనసేన కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ గిరి గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడిని నివారించండి. ఎంపీ డా.గుమ్మ తనుజరాణి

చింతపల్లి ఏప్రిల్ 11 ప్రభాతవార్త




గిరిజన గ్రామాల్లో త్రాగునీటి సమస్యలేకుండగా అధికారులు చర్యలు తీసుకోవాలని అరకు ఎంపీ డాక్టర్ గుమ్మ తనుజారాణి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశమందిరంలో ఎంపీపీ కొరాబు అనుషదేవి అధ్యక్షతన సాధారణ సర్వ సభ్య సమావేశం జరిగింది. తొలుత వివిధశాఖల అధికారులు ప్రభుత్వం చేపడు తున్న అభివృద్ధి కార్యక్రమాలను సభ్యులకు వివరించారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖలో జరిగిన చర్చలో తాజంగి గ్రామ పంచాయతీలో ప్రజలు తాగునీటి కోసం ప్రజలు అవస్థలు పడుతున్నారని జల జీవన్ మిషన్ పథకం సాధ్యమై నంత వేగంగా నిర్మించాలని, మండలంలో జేజేఎం పనులు ప్రారంభించని కాంట్రాక్టర్ల టెండర్లు రద్దు చేయాల న్నారు. చింతపల్లి మండల కేంద్రంలో సాయినగర్ లో మంచినీటి సరఫరా జరగడంలేదని, పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఎంపీటీసీ సభ్యులు ధారలక్ష్మి, జయలక్ష్మి అన్నారు. దీనికి ఏఈఈ గడుతూరి స్వర్ణ లత సమాధానం ఇస్తూ సాయినగర్ లో మంచినీటి సమస్య పరిష్కరించేందుకు రూ. పదిలక్షల నిధులు మంజూ రు చేయడం జరిగిందని, నిర్మాణ పనులు ప్రారంభంకానున్నాయన్నారు. పనులు ప్రారంబించని జేజేఎం 180 టెండర్ల రద్దుచేశామని, మంచి నీటి పదకాలు సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే అంతర్ల గ్రామంలో నెలరోజులుగా మంచినీటి సరఫరాలేదని ఖాళీ బిందెలతో నిరసన కార్యక్రమాన్ని తెలిపారు . పంచాయతీ రాజ్ శాఖపై జరిగిన చర్చలో పెద్దగెడ్డ నుంచి పెద్దూరు వరకు రహదారి అత్యంత అధ్వానంగా తయా రైందని, దీంతో ఆర్టీసీ సర్వీసు రద్దు చేశారని యర్రబొమ్మలు ఎంపీటీసీ సభ్యుడు సెగ్గె సత్తిబాబు తెలిపారు. 19గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారన్నారు. దీంతో నూతనంగా నాబార్డు %×% నిధులతో రహదారి నిర్మా ణానికి ప్రతిపాదనలు పంపించామని పీఆర్ ప్రాజెక్టు ఏఈఈ వెంకటేశ్ తెలిపారు. ఎంపీపీ మాట్లాడుతూ సభకు హాజరుకాని అధికారులపై జిల్లా కలెక్టర్కి ఫిర్యాదు చేయాలని ఎంపీడీవో యూఎస్బీ శ్రీనివాసరావుని ఆదేశించారు. ఎంపీ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతి నిధులు సమన్వయంతో ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడిలేకుండగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం ఐసీడీఎస్ పోషణ పక్వాడ పోస్టర్లు ఆవిష్కరిం చారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, వైస్ఎంపీపీలు గోపీనాయక్ శారద. సాగిన వెంగళరావు, ఎంపీడీవో యూఎస్బీ శ్రీనివాసరావు, సర్పంచ్ల ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుషలత, వివిదశా ఖల అధికారులు పాల్గొన్నారు.

# పాయకరావుపేట నియోజకవర్గాన్ని జిల్లాలోనే అభివృద్ధి హబ్‌గా తీర్చిదిద్దుతా

## రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత




పాయకరావుపేట, ఏప్రిల్11, ప్రభాతవార్త

పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గాన్ని జిల్లాలోనే అత్యంత అభివృద్ధి హబ్‌గా తీర్చి దిద్దుతానని రాష్ట్ర హోం, అగ్నిమాపక, విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత భరోసా ఇచ్చారు. పాయకరావు పేట నియోజకవర్గ అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు తీరు తెన్నులపై స్థానిక పంచాయతీరాజ్ అతిథి గృహంలో శుక్రవారం ఆమె జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి అధికారులతో పూర్తిస్థాయిలో సమీక్షించారు. ఆమె నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు జరుగుతున్న విధి విధానాల గురించి పలు ప్రభుత్వ విభాగాల శాఖాధికారులతో సుదీర్ఘ స్థాయిలో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆమె ప్రముఖ సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హోం మంత్రి అనిత మాట్లాడుతూ,రానున్న పదేళ్లలో పాయక రావుపేట అసెంబ్లీ నియోజకవర్గం విశాఖ, గాజువాక తరహాలో అభివృద్ధి చెందబోతుందన్న భరోసానిచ్చారు. పాయకరావుపేట అనకాపల్లి జిల్లాలోనే అత్యధిక వనరులున్న నియోజకవర్గం అన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు అనువైన పరిస్థితులు ఇక్కడ ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని, ఆయన నాయకత్వంలో పాయకరావుపేట నియోజకవర్గానికి బల్క్ డ్రగ్ పార్క్ సహా స్టీల్‌ప్లాంట్ వంటి ప్రధాన పరిశ్రమలు రాబోతున్నాయన్న విషయాన్ని ఈ సందర్భంగా హోంమంత్రి అనిత గుర్తు చేశారు.బల్క్ డ్రగ్ ప్రాజెక్టు పూర్తయితే రూ.11 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయన్నారు. ఇందులో యువతకు భారీగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని మంత్రి అనిత తీవ్రంగా విమర్శించారు. పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆమె నొక్కి వక్కాణించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న 2014 నుంచి 2019 వరకు సుమారు రూ.1500 కోట్లతో పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తుచేశారు.పోలవరం ప్రాజెక్టును జీవనాడిగా పేర్కొంటూ ఆమె పోలవరం పనులు త్వరలో పూర్తవుతాయన్నారు. గత ఐదేళ్లలో ఇరిగేషన్ రంగం తీవ్రంగా గాడితప్పిందన్నారు. ఇప్పుడు 2047 విజన్‌కు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని చెబుతూ ఆమె, త్వరలో ఇంటింటికి కులాయి ద్వారా తాగునీరు అందించేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు సహా నియోజకవర్గ స్థాయి అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# చోడవరం నియోజకవర్గంలో వైస్సార్సీపీకి శరాఘాతం

## బుచ్చయ్యపేట మండలం నుండి ఇద్దరు సర్పంచులు జనసేన పార్టీలో చేరిక

చోడవరం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



చోడవరం నియోజకవర్గ పరిధిలో గల బుచ్చయ్యపేట మండలం వైస్సార్సీపీ పార్టీకి చెందిన పెదమదీన సర్పంచ్ కొల్లిమల్ల వెంకటరమణ, చిన మదీన గ్రామ సర్పంచ్ పచ్చి కూర మంగావేణి గోవిందరావులు వైసీపీకి రాజీనామా చేశారు. వీరితో పాటు పెద మదీన ఉపసర్పంచ్ డి పాపారావు, కోపరేటివ్ మాజీ డైరెక్టర్ కొల్లిమల్ల మాణిక్యం, కుమ్మరి శాలివాహన సంఘ అధ్యక్షులు మాకవరపు లక్ష్మి, యాదవ సంఘం అధ్యక్షులు వియ్యపు గోవింద్, పెద మదీన పంచాయతీ వార్డు సభ్యులు అప్పారావు, జగదీష్, రామారావు, మహేష్, స్కూల్ కమిటీ మాజీ అధ్యక్షులు మహేష్, బుల్లిబాబులతో పాటు సుమారు 100 కుటుంబాలు వైసిపి నుండి శుక్రవారం చోడవరం నియోజక వర్గ ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు, ఉమ్మడి విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు, పెందుర్తి శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వారందరినీ పార్టీలోకి ఆహ్వానించి కండువాలు వేసి అభినందించారు. రమేష్ బాబు మాట్లాడుతూ పార్టీలో కొత్తగా చేరిన నాయకులందరూ పార్టీని బలోపేతం చేస్తూ ప్రజలకు నిజాయితీతో కూడిన సేవలు అందించాలని, అందరు కలిసి పనిచేద్దామని భవిష్యత్తులో జనసేన పార్టీకి చోడవరం కంచుకోట కావాలని పిలుపునిచ్చారు. పివిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ నేడు పార్టీలో చేరిన నాయకులు అందరూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, వచ్చే ఎన్నికల్లో విజయంతో పాటు ప్రజల్లో అభివృద్ధి చేసే క్రమంలో ఎప్పుడూ ముందుండాలని, అలాగే నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి నాయకత్వంలో జనసేన పార్టీ నాయకులు సైనికులు వీర మహిళలు పని చేస్తున్నారని ఇదే పని విధానంతో భవిష్యత్తులో మనందరం కలిసి పనిచేసే చోడవరం అభివృద్ధి లక్ష్యంగా పని చేద్దామని చెప్పారు. ఈరోజు జాయిన్ అవుతున్న నాయకులందరికీ మనస్ఫూర్తిగా స్వాగతం తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు డివిఎస్ నాయుడు, ఉపాధ్యక్షులు తుమ్మపాల రమేష్, పార్టీ సీనియర్ నాయకులు దాడి సూరి నాగేశ్వరరావు, దాడి గోవింద, మండపాక బలరామ్, దొండా రాంబాబు, కోటకొండ సూరి అప్పారావు, పాలవలసెట్టి కృష్ణ, బుదిరెడ్డి అరుణ్, కొలిమల్ల నాగేశ్వరరావు, కొలిమల్ల శ్రీను, గంట్ల నరేష్, కొల్లి కొండాజీ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి

నర్సీపట్నం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



నర్సీపట్నం వైసీపీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెదబద్దేపల్లి పెద్ద చెరువు వద్ద గల జ్యోతిరావు పూలే... విగ్రహంకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పార్టీ టౌన్ అధ్యక్షులు ఏకా శివ మాట్లాడుతూ సమసమాజ నిర్మాణంలో పూలే కీలక పాత్ర పోషించారన్నారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు భేతిరెడ్డి విజయ్, తమరాన శ్రీను, కణితి వాసు, దాడి బుజ్జి, యాదగిరి శేషు, కోఆప్షన్ మెంబర్ రోజా పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

కసింకోట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు శుక్రవారం కసింకోట ఆర్ఇసిఎస్ భవనంలోనూ, కసింకోట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోనూ రాష్ట్ర బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పెదపాటి కళ్యాణి ఆధ్వర్యంలో, సిబ్బంది ఆధ్వర్యంలో ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే రంగానికి కృషిచేసి సమాజాన్ని మేల్కొల్పారాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పెదపాటి కళ్యాణి, ఏపీ ఈపీడీసీఎల్ ఈ ఈ ఎస్ రామకృష్ణ, పిఈ జె ప్రసాదరావు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బోడిమెట్టలో 16న సామాజిక సర్వే

రోలుగుంట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



రోలుగుంట మండలంలో రాజన్నపేట రెవెన్యూ పరిధిలో బోడిమెట్ట వద్ద నల్ల రాయి క్వారీ నిర్వహణలో భాగంగా పంట చెరువును ఆక్రమించి రహదారిని నిర్మించాలని జనసేన నియోజకవర్గం ఇన్చార్జ్ టీవీఎస్ ఎన్ రాజు, నాయకులు క్వారీ నిర్వాహకులపై జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేయడం జరిగింది. దానిలో భాగంగా శుక్రవారం ఇరిగేషన్ ఏఈ సూర్య మైనింగ్ అధికారి వెంకటరమణ రెవెన్యూ విఆర్ఓతో సర్వే నిర్వహించారు. నల్లరాయి క్వారీ ఆవరణలో భూపతి రాజు చెరువు గర్భం 3.6 సెంట్లు కాగా 57-7 సర్వే నంబర్లో ఉందని 57 సర్వే నెంబర్లు 0.58 సెంట్లు ఉన్నట్లు విఆర్ఓ తెలియజేసి నట్లు తెలిపారు. దీనిపై పూర్తి వివరాలు తెలియాలంటే ఈనెల 16న సామాజిక సర్వే నిర్వహిస్తున్నట్లు ఇరిగేషన్ ఏఈ తెలిపారు. ఇరిగేషన్ ఏఐ సూర్య మైనింగ్ అధికారి వెంకటరమణ పాల్గొన్నారు.

# కోరుకొండ నాయుడు కుటుంబానికి కూటమి నాయకుల పరామర్శ

సబ్బవరం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



సబ్బవరం మండలం బాటజంగాలపాలెం గ్రామంలో నిన్న గుండె పోటు తో మరణించిన కోరుకొండ నాయుడు కుటుంబాన్ని బీజేపీ నాయకులు, కూటమి నాయకులు గ్రామ పెద్దలతో కలసి పరామర్శించారు, ఆ కుటుంబానికి ధైర్యాన్నిచ్చారు. వారికి అండగా ఉంటామని వనం సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు జిల్లా ఇంచార్జి చిట్టిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు వనం సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ పడాల శ్రీను, మండల అధ్యక్షులు గొంప నరసింగరావు, ప్రధాన కార్యదర్శి చక్రవర్తి, వార్డ్ మెంబెర్స్ గొర్లి నూకరాజు, బలిరెడ్డి నూకరాజు నాగులాపల్లి కోటిలింగం, కార్యదర్శి గొర్లి దేముడుబాబు దాసరి నలమారి, కూటమి నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ

## జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



పాడేరు,ఏప్రిల్11,ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. ఫిర్యాదులు పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ, డిఆర్ఓ కె.పద్మలతతో కలసి వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 110 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2347 ఫిర్యాదులను ఆడిట్ చేయవలసి ఉందన్నారు. వ్యవసాయను బంధ రంగాలలో 15 వృద్ధి రేటును సాధించాలని చెప్పారు. అరకు వ్యాలీ మండలం గిరిజన సంక్షేమ రెసిడెన్సియల్ పాఠశాల (బాలురు పివిటిజి) పాఠశాలకు ప్రహరీ గోడ మంజూరు చేయాలని జి.మల్లేశ్వరరావు వినతి పత్రం సమర్పించారు. చింతపల్లి మండలం బెన్నవరం పంచాయతీ కట్టువీధికి మంచినీటి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు గడుతూరు జీవరత్నం, వెలగ దావీదు వినతి పత్రం అందజేసారు. పాడేరు మండలం బంట్రోతుపుట్టు గ్రామంలో అంగన్వాడీ కేంద్రం నిర్మాణం మధ్యలో నిలిచిపోయిందని భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని గెమ్మిలి నాగేశ్వరరావు దరఖాస్తులో పేర్కొన్నారు. జి.మాడుగుల మెయిన్ రోడ్డు నుండి చుట్టు మెట్ట వరకు రింగు రోడ్డు నిర్మించాలని వంతాల తిమోతి వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్బి ఎస్ నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి ఎ. రమేష్ కుమార్ రావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్ రజనీ, ఈ ఈ వేణుగోపాల్, జి.డేవిడ్ రాజు, పాడేరు తహాశీల్దార్ వి.త్రినాధరావు నాయడు, ధ్వమా పి.డి. డా.విద్యా సాగర్, డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్. కుమార్, పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకలు డా.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# రిఫ్రెషింగ్ లాంజ్ సద్వినియోగం చేసుకోండి

## జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



పాడేరు,ఏప్రిల్11,ప్రభాతవార్త

జిల్లా ప్రధాన కేంద్రం పాడేరు ఐటిడిఎ వద్ద అనకాపల్లి శ్రీ లక్ష్మీనరసింహ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన సులభ్ కాంప్లెక్స్, రిఫ్రెషింగ్ లాంజ్‌లను జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్, జేసి డా.అభిషేక్ గౌడతో కలసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సొసైటీ ఆధ్వర్యంలో దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ నిర్మాణాలు చేపట్టి గిరిజన ప్రజల ఆదరాభి మానాలు పొందడం గొప్ప విషయమన్నారు. అదే స్ఫూర్తితో నిర్వహణ భాద్యతలు చేపట్టి అవసరమైన వారికి సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా స్థానిక ప్రజల కోసం కాకుండా బయట నుండి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అవసరమైన వారిఆదార్ కార్డు ఆధారంగా వారికి లాంజ్ కేటాయించాలని, సులాబ్ కాంప్లెక్స్ నిర్వహణ సక్రమంగా చేపట్టాలని, వారి నుండి నామ మాత్రంగా కొంత ఫీజు తీసుకుని సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. పై అంతస్తులో అయిదు గదులతో డార్మిటరి నిర్మించి అందుబాటులోకి తెస్తే రంపచోడవరం, చింతూరు లాంటి దూర ప్రాంతాల నుండి వచ్చి తిరిగి వెళ్ళలేని వారికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఐటిడిఎ అధికారులు, పంచాయతి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ఎటువంటి గొడవలు రాకుండా పోలీస్ వారి సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా పివిటిజి గ్రామాలను దత్తత తీసుకోవడానికి సొసైటీ స్వచ్ఛందంగా ముందుకు రావలాని కోరారు. అరకు లో కూడా ఈ తరహా లాంజ్ సులాభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ముందుకు వస్తే స్థలం కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. శ్రీ లక్ష్మీనరసింహ సొసైటీ అధ్యక్షులు ఎస్.ఎం నాయుడు మాట్లాడుతూ నిర్మాణానికి సుమారు రూ.85 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని, అప్పట్లో స్థలాన్ని చారిటీగా వినియోగించే నిమిత్తం అప్పటి పిఒ రోణంకి గోపాల కృష్ణ స్థలం కేటాయించారని, తదుపరి వి.అభిషేక్ ప్రతుత పిఓ డా. అభిషేక్ గౌడ సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఈ ఆవరణలో ఉచిత వైఫై, టివి, హాట్ వాటర్, 24 గంటలు వాటర్, సోఫా, బెడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గిరిజనులు కోసం ఒక నాణ్యమైన సులాభ్ కాంప్లెక్స్, లాంజ్ ఏర్పాటు చేసి వారికి సేవలు అందించడంలో సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. సొసైటీ సభ్యులు ఎస్.జగదీశ్వర రావు జిల్లాలో ఒక పివిటిజి గ్రామాన్ని ఎంపిక చేసి తనకు దత్తత ఇస్తే ఆ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని, పిల్లలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తానని ముందుకు వచ్చారు.ఈ కార్యక్రమంలో జేసి డా.అభిషేక్ గౌడ, జిల్లా పంచాయతి అధికారి లవ రాజు, డివిజినల్ పంచాయతి అధికారి పీఎస్ కుమార్, తహసిల్దార్ త్రినాద్ రావు నాయుడు, సొసైటీ కార్యదర్శి బి. ఈశ్వర అప్పల నాయుడు, సభ్యులు ఎస్.జగదీశ్వర రావు, పాల్గొన్నారు.

# క్లస్టర్ మేపింగ్ కనీసం ప్రజాప్రతినిధుల అభిప్రాయం తెలుసుకోవాలి

పాడేరు,ఏప్రిల్11,ప్రభాతవార్త



అవగాహన లేని క్లస్టర్ మేపింగ్ కనీసం ప్రజాప్రతినిధుల అభిప్రాయం తెలుసుకోలేని దుస్థితిలో మండల అధికారులు, టీడీపీ డివిజన్ నాయకులు, పాంగి పాండురంగస్వామి అల్లూరి జిల్లా ముంచింగిపుట్టు మండల వ్యాప్తంగా జరుగుతున్న సచివాలయ క్లస్టర్ మేకింగ్ లిస్టు తయారు చేయడంలో మండల అధికారులకు అవగాహన లేదని టిడిపి డివిజన్ నాయకులు దారేలా సర్పంచ్ అన్నారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మండల అధికారులు ఇచ్చిన క్లస్టర్ మ్యాపింగ్ నివేదిక అస్తవ్యస్తంగా ఉందని కేవలం అధికారు లకు అవగాహన లేకపోవడమే దీనికి కారణం అని వను గుమ్మ మాకవరం. జోలపుట్ బరడా. కర్రీ ముక్కుపుటు బాబు శాల. ఇలా అస్తవ్యస్తంగా ప్రభుత్వ అధికారులు జిల్లా కలెక్టర్‌కి నివేదిక పంపించాలని కనీసం స్థానిక ప్రజాప్రతినిధుల ఆలోచన విధానం అభిప్రాయాలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అధికారులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరించి ప్రజలకు ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు చేయడం మంచి పద్ధతి కాదని ఇప్పటికైనా ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకొని క్లస్టర్ మేపింగ్ చేస్తే బాగుంటుందని కనీసం ఎంపీటీసీ సెగ్మెంట్ ప్రకారంగా నైనా క్లస్టర్ మ్యాపింగ్ చేసిన బాగుండేదని అధికారులు ఇష్ట రాజ్యంగా వ్యవహరించడం మంచి పద్ధతి కాదని ఇప్పటికైనా అధికారులు తీరు మారాలని స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకోవాలని ఆ తరువాత జిల్లా కలెక్టర్కి నివేదిక ఇవ్వాలని టిడిపి డివిజన్ నాయకులు దారేలా సర్పంచ్. పాంగి పాండురంగ స్వామి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కిలో బలరాం మండల టిడిపి సెక్రెటరీ కె.జగత్ రాయి, కుమ్మడా మాజీ సర్పంచ్ కూడా వెంకట్రావు, టిడిపి నాయకులు చిన్ని, గోపాలంపాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలేకు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఘన నివాళులు

పాడేరు,ఏప్రిల్11,ప్రభాతవార్త



అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్.పి అమిత్ బర్దర్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి శుక్రవారం ఘనం గా నిర్వహించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఎస్పీ అమిత్ బర్దర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎస్.పి మాట్లాడుతూ సమాజంలో అసమానతలు మీద అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి, అణగారిన వర్గాల హక్కులపై వారి అభ్యున్నతి, విద్యాభివృద్ధి, మహిళా సాధికా రత కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతి రావు పూలే అని జిల్లా ఎస్పీ అమిత్ బార్దర్ పేర్కొన్నారు. నివాళులు అర్పించిన వారిలో పాడేరు ఏఎస్పీ ధీరజ్, సిఐలు అప్పలనాయుడు, సంజీవరావు ఎస్పీ , సిబ్బంది పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడు పూలే

పాడేరు,ఏప్రిల్11,ప్రభాతవార్త



మహాత్మా జ్యోతి రావు పూలే అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడు అని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ కొనియాడారు. శుక్రవార జ్యోతి రావు పూలే 198 జయంతి వేడుకలను కలెక్టరేట్ ఘనంగా నిర్వహించారు. పూలే చిత్ర పటానికి కలెక్టర్ పూల మాల వేశి ఘన నివాణులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళ ల అభ్యున్నతి కోసం కృషి చేసి తన జీవితాన్ని ధారా పోసిన మహాత్ముడు అని అన్నారు. దిగువ కులాల ప్రజలకు సమన హక్కు పొందటానికి సత్య శోధక్ సమాజ్(సొసైటీ అఫ్ స్పీకర్స్ అఫ్ ట్రూత్) ఏర్పాటు చేసి అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. పూలే మరియు అతని భార్య సావిత్రి భాయి పూలే దేశంలో మహిళా విద్య కు మార్గదర్శకులు అని తెలిపారు. మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలు చేసి దేశ ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె. పద్మలత, కలెక్టర్ కార్యాలయం అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జ్యోతి రావు పూలే 198 జయంతి వేడుకలను పాడేరు ఐటిడిఎ కార్యాలయంలో కూడా ఘనంగా నిర్వహించారు. ఐటిడిఎ ఇంచార్జ్ ప్రాజెక్ట్ అధికారి డా. ఎం జె అభిషేక్ గౌడ, సహాయా ప్రాజెక్ట్ అధికారులు వి ఎస్ ప్రభాకర్ రావు, ఎం వెంకటేశ్వరరావు జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాలకు అయన చేసిన సేవలను కొనియాడారు.

# అంతర్ల గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలి.. ఖాళీ బిందెలతో మహిళలు నిరసన

చింతపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



గత నెల రోజులుగా కుళాయిలు ద్వారా మంచి నీటి సరఫరా జరగక పోవడంతో త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మని మహిళలు ఆరోపిం చారు. చింతపల్లి మండల పరిషత్ సమావేశ మంది రంలో శుక్రవారం సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్యను అధికారులు దృష్టికి తీసుకువెళ్లి, సమస్యను పరిష్కరించు కోవడంలో భాగంగా మహిళలు, గ్రామస్తులు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఖాళీ బిందెలతో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మహిళలు, గ్రామస్తులు మాట్లాడుతూ చింతపల్లి సమీపం లోని ఆంతర్ల గ్రామంలో గత నెల రోజులుగా కుళాయిలు ద్వారా త్రాగునీరు సరఫరా కావడం లేదని, అన్నారు దీంతో త్రాగునీటి కోసం, అలాగే ఇతర నీటి అవసరాలు నిమిత్తం మైళ్ళ దూరం వెళ్లి ,నీళ్లను తీసుకు వచ్చే పరిస్థితి నేడు ఏర్పడిందని మహిళలు ఆవేదన చెందారు. అయితే సమస్యను అధికారులు దృష్టికితీసుకువెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని, దీంతో ఖాళీ బిందెలతో మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించుకున్నామన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం గ్రామానికి చెందిన మహిళలందరూ కలిసి ఇక్కడికి రావడం జరిగింద న్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తమ గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని మహిళలు కోరారు. ఈ నేపథ్యంలో అంతర్ల గ్రామంలో ఏర్పడిన మంచినీటి సమస్యపై, మండల పరిషత్ అభివృద్ధి అధికారి యుఎస్ వి శ్రీనివాసరావు స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత స్పందించారు. గ్రామానికి తక్షణమే వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీరు ను సరఫరా చేయనున్నట్లు వారు తెలిపారు దీంతో మహిళలు చేపట్టిన నిరసన కార్యక్రమం ను విరమించారు. ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం చేయండి: వీసం

నక్కపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



ఏపీఐఐసీ భూసేకరణలో భాగంగా భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయాలని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ కోరారు. నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టి డీటీ నారాయణ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి రాజేష్, ఎంపిటిసి గంట తిరుపతిరావు, సర్పంచ్ తల్లా భార్గవ్ లతోపాటు పలు రైతులు ఉన్నారు.

# వైభవంగా తోట ఉత్సవం

నక్కపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక గ్రామంలో శివాలయంలో శివ పార్వతుల కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి తోట ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు మహేష్, సంతోష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద తోట ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# ఉపాధి హామీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు మహా ధర్నా

పాడేరు,ఏప్రిల్11,ప్రభాతవార్త




అల్లూరి సీతారామ జిల్లా పాడేరులో ఉపాధి హామీ పథకంలో పని చేస్తూన్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కొరకు కథం తొక్కారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర అధ్యక్షుడు వి.వెంకట కిరణ్, మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లు అందరినీ గ్రామ సచివాలయం/ పంచాయితి ఉద్యోగిగా గుర్తింపు,ఉద్యోగ భద్రత, అన్ని శాఖల మాదిరిగా పీ అర్ సి 23% అమలు, గ్రెడ్ పీక్షేషన్, పూర్తి స్థాయి హెచ్ ఆర్ పాలసి అమలు, రాజకీయ అక్రమ తొలగింపు ఆపాలని, గ్రాట్యుటీ, నగదు రహిత వైద్యం, బదిలీలు, ప్రమోషన్లు, ఏజెన్సీ అలవెన్స్ కల్పించాలని భారీ సంఖ్యలో ర్యాలీ ద్వారా అంబేద్కర్ కూడలి నుండీ ఐటీడీఏకు వచ్చి జిల్లా కలెక్టర్ వారికి మేమోరండం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ రాష్ట్ర అధ్యక్షుడు వి.వెంకట కిరణ్, రాష్ట్ర సెక్రెటరీ ఎం.త్రినాధ్, రాష్ట్ర ఈసి మెంబర్ టి.రామ స్వామి, జిల్లా అధ్యక్షులు కె.సురేష్ కుమార్, డివిజన్ నాయకులకు యు.కోటేశ్వర రావు, ఉపాధ్యక్షులు ఎం. సురేష్ కుమార్ మిగతా అన్ని విభాగాలు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం.9-29-15/7, పద్మావతి టవర్స్,
బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టంగా" పరిగణించబడును) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత/హామీదారు: (1). బాలిరెడ్డి వెంకట రమణ, తండ్రి: బాలిరెడ్డి అప్పారావు, (2). జి. జనార్ధన రాజు వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము రూ.9,41,539.58/- (అక్షరాల తొమ్మిది లక్షల నలభై ఒక వేల ఐదు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మరియు యాభై ఎనిమిది పైసలు మాత్రమే) మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది 03-02-2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత(లు) సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని 09.04.2025 తేదీన స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీతలు మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

యావన్మంది ప్రజానీకమును మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)ను హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్ వారికి చెల్లించవలిసిన బకాయి రూ. 9,41,539.58/- (అక్షరాల తొమ్మిది లక్షల నలభై ఒక వేల ఐదు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మరియు యాభై ఎనిమిది పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోనటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

ఐటమ్ నెం-1: (డాక్యుమెంట్ నెం.4188/2013 గల ఆస్తి): విశాఖపట్నం జిల్లా, పెందుర్తి ఎస్ఆర్ఓ, పెందుర్తి మండలం, పెందుర్తి, రాజయ్యపేట పంచాయితీ మరియు గ్రామం, ఎస్.నెం. 68/2లో మొత్తం స్థలం ఎ. 0.54 సెంట్లులో 80 చ॥గ॥ లేదా 66.89 చ॥మీ॥ స్థలం. హద్దులు: తూర్పు: సక్కా అప్పలనాయుడు భూమి, దక్షిణం: ఉగ్గిన అప్పలనాయుడు మరియు ఇతరుల భూమి, పడమర: కొనుగోలుదారుని స్థలంలో ఉన్న ఆర్ సిసి శ్లాబ్, ఉత్తరం: బతంశెట్టి జగ్గారావు మరియు ఇతరుల భూమి.

ఐటమ్ నెం-2: (డాక్యుమెంట్ నెం.4191/2013 గల ఆస్తి): విశాఖపట్నం జిల్లా, పెందుర్తి ఎస్ఆర్ఓ, పెందుర్తి మండలం, పెందుర్తి, రాజయ్యపేట పంచాయితీ మరియు గ్రామం, ఎస్.నెం. 68/2లో మొత్తం స్థలం ఎ. 0.49 సెంట్లులో 533.6 చ॥గ॥ లేదా 446.158 చ॥మీ॥ స్థలం మరియు అందులోని క్రొత్త ఆర్‌సిసి శ్లాబ్ ఇల్లు. హద్దులు: తూర్పు: కొనుగోలుదారుని భూమి, దక్షిణం: ఉగ్గిన అప్పలనాయుడు మరియు ఇతరుల భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం: బతంశెట్టి జగ్గారావు మరియు ఇతరుల భూమి.

తేది: 09-04-2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం.9-29-15/7, పద్మావతి టవర్స్,
బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
1. శ్రీమతి అడుసుమిల్లి సుష్మ, భర్త: ఎ. మురళీకృష్ణ, 3 65 1261, 7టిఎఫ్1-శ్రీ గాయత్రీ ఎన్‌క్లేవ్, సౌండ్ అండ్ సౌండ్-లేఅవుట్, బక్కన్నపాలెం, మధురవాడ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
2. శ్రీ వీరవనేని మురళీధర్, 8 4 110, పంతులుగారి మేడ ఎదురుగా, పాత గాజువాక.

డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, దాబాగార్డెన్స్ బ్రాంచ్ నుండి శ్రీమతి అడుసుమిల్లి సుష్మ భర్త: ఎ. మురళీకృష్ణ, శ్రీ వీరవనేని మురళీధర్ గారు పొందిన లోన్స్ / ఋణ సౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | ఈ తేది నాటికి వడ్డీతో కలిపి బకాయి మొత్తం | వడ్డీ రేటు |
|---|---|---|---|
| OSL-Synd నివాస్ న్యూ కన్‌స్ట్రక్షన్-బిఆర్. అకౌంట్ నెం. 35807740000472 | రూ. 22,00,000/- తేది: 24-10-2014 | రూ. 19,30,820.58 | 9 % |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 27.02.2021న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ. 19,30,820.58/- (అక్షరాల పంతొమ్మిది లక్షల ముప్పై వేల ఎనిమిది వందల ఇరవై రూపాయలు మరియు యాభై ఎనిమిది పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

అసెస్‌మెంట్ ఐడి: 400009912951. విశాఖపట్నం జిల్లా మరియు మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు విశాఖపట్నం రిజిస్ట్రేషన్ జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విశాఖపట్నం గ్రామీణ మండలం, బక్కన్నపాలెం గ్రామం, సర్వేనెంలు. 73/పి.74/పి&75 (సర్వే నెం. 75/10బి మినహా)లో విశాఖపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వుడా) ఆమోదించిన ప్లాట్ నెం. 129 & 130 భాగం, ఆర్.సి.నెం. 2472/08/L5, తేదీ 29-06-2011 ప్రకారం "శ్రీ గాయత్రి ఎన్‌క్లేవ్" నందు మొత్తం విస్తీర్ణం 466.78 చ॥గ॥ (272.34 చ॥గ॥లలో ప్లాట్ నెం. 129 + 194.44 చ॥గ॥లలో ప్లాట్ నెం. 130) మరియు ఫ్లాట్ లెవెల్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. టి.ఎఫ్-1 (పడమర వైపు) మూడవ అంతస్తులో 1300 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (ఉమ్మడి ఏరియా మరియు బాల్కనీ) మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 100 చ॥అ॥ కారు పార్కింగ్‌తో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 46.59 చ॥గ॥ లేదా 38.95 చ॥మీ॥ల స్థలం హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెంలు. 144 & 143, దక్షిణం: ఫ్లాట్ నెం. 130 భాగం, పడమర: 40 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 60 అ॥ల వెడల్పు రోడ్డు. ఫ్లాట్ నెం. టి.ఎఫ్-1 హద్దులు: తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం, పడమర: ఉమ్మడి వరండా, ఉత్తరం: శూన్యాకాశం. టైటిల్ హోల్డర్: శ్రీమతి అడుసుమిల్లి సుష్మ.

తేది: 10.04.2025, ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## వెయ్యి రోజులు సంరక్షణతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం : ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి



మెరకముడిదాం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

వెయ్యి రోజులు సంరక్షణతో బిడ్డకు సంపూర్ణమైన ఆరోగ్యంతో పాటు నిండు నూరేళ్ల జీవితాన్ని ఇవ్వచ్చుని స్త్రీ శిశు సంక్షేమ పర్యవేక్షకురాలు శ్రీదేవి అన్నారు. శుక్రవారం శ్రీదేవి ఆధ్వర్యంలో మండలంలో గల గర్భాం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న నాలుగు అంగన్వాడీ కేంద్రాల సంయుక్త పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెయ్యి రోజుల తల్లి బిడ్డల సంరక్షణ కోసం గర్భిణి, బాలింతలను ఓ టీ ఆర్ ద్వారా నమోదు చేయడం, బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి కోసం ఐరన్, కాల్షియం మాత్రలు ఖచ్చితంగా వేసుకోవాలన్నారు. అంగన్వాడీ టీచర్స్ ఎస్ పద్మ, జి భారతమాత, జి శైలజ, కళావతి, ఉమ, చినతల్లి, ఏ ఎన్ ఎం ఆదిలక్ష్మి, ఆషా వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకం: ప్రభుత్వ విప్ జగదేశ్వరి

కురుపాం,ఏప్రిల్ 11, ప్రభాతవార్త



మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదేశ్వరి అన్నారు. శుక్రవారం కురుపాం నియోజకవర్గ కేంద్రంలో బీసీ మోడల్ స్కూల్లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పించడం తన అదృష్టమని అన్నారు.. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారు. స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే. సమసమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకం. పూలే ఆశయ సాధనకు పునరంకితం కావడమే మనం అర్పించే ఘన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కలిసేటి కొండయ్య, ఏఎంసీ చైర్మన్ కద్రక కళావతి, వెంపటాపు భారతమ్మ, దేవకోటి వెంకట్ నాయుడు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యోయ్యో ....! చీకట్లో ఎమ్మార్వో కార్యాలయం



సాలూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

రెవెన్యూ శాఖ కార్యాలయాల్లో కొందరు అధికారు లు సిబ్బంది చీకట్లో దందాలు వ్యవహారాలు చేస్తూంటారని పత్రికల్లో చదివాం టీవీల్లో చూసాం కాని శుక్రవారం సాలూరు పట్టణ ఎమ్మార్వో కార్యాల యంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో చీకట్లో ఆఫీసు సిబ్బంది ఒకరు మత్రమే సెల్‌ఫోన్ వెలుతురులో విధులు నిర్వహించడం గమనార్హం. కరెంటు లేదని బోర్ కొడుతుందని లేక ఇప్పుడు ఎవడు వచ్చి మమ్మల్ని దేఖుతారులే అని అనుకున్నారో ఏమో మధ్యా హ్నం 12 అయ్యేసరికి అయ్య వార్లు ఎవరు లేకపోవడంతో కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి. ప్రతీ రోజూ ప్రజలు ఎమ్మార్వో ఆఫీస్‌కు పనిమీద వస్తూతారనే ఉద్దేశంతో కరెంట్ లేకపోయినా విధులకు ఆటంకం కలగ కుండా ఉండేందుకు ఎన్నోలక్షలు పెట్టి జనరేటర్ కొన్నేళ్లే కిందట ఏర్పాటుచేసిన ఇప్పుడిది పనిచేయక మూల కు చేరిపోయింది. ఆఫీస్ పనులే డోంట్ కేర్ అని పట్టించుకోని అధికారులు ఇంకా నన్ను ఎవరు పట్టించు కుంటారని లైట్‌గా తీసుకుని ఆ జనరేటర్ సైలెంట్‌గా ఉండిపోయింది. ఇంకా జీతం తీసుకుంటున్నందుకు ప్రజలకు ఎంతవరకు న్యాయం చేస్తున్నామో అని వారి మనస్సాక్షికే వదిలేసి అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారా అని వేచిచూద్దాం.

## రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే

శృంగవరపుకోట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు.శుక్రవారం ఎస్.కోట పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పలు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కోళ్ల శంఖుస్థాపన చేశారు.రైతు బజార్ వద్ద ఏడు లక్షల రూపాయలతో సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు అలాగే ముంతాజ్ హెటల్ పక్కన 10లక్షలతో సీసీ రోడ్లు, గాంధీనగర్ రెండవ వీధిలో 5లక్షలతో రోడ్లు,డ్రైనేజీ పనుల నిర్మాణాలకు సంభందించి కోళ్ల శంకుస్థాపన చేశారు.అలాగే మండల పరిధిలోని పోతనాపల్లి కూనిరెడ్డి కల్లాలు వద్ద 10లక్షలతో సీసీ రోడ్డు, సంతగౌరమ్మపేటలో 5లక్షలతో సీసీ రోడ్డు, కుమ్మరిపేటలో 5లక్షలతో డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కోళ్ల శంఖుస్థాపన చేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న,మండల టీడీపీ కార్యదర్శి జి.రామసత్యం,పట్టణ అధ్యక్షుడు మల్లేశ్వరరావు,ఎస్.కోట జనసేన పార్టీ నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ కిరణ్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం చట్టం పగడ్బందీగా చెయ్యాలి

పాచిపెంట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం హొపాచిపెంట మండలం నీలం చెరువు వద్ద కోడి కాలవలస గరిల్ల వలస ఉపాధి కూలీల ఉద్దేశించి సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా సాధించుకున్న ఉపాధి చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయనిహొ పని చేసినహొహొప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలేదని ఆవేదనవ్యక్తం చేశారు. మంచినీటి సమస్య కూడా పరిష్కారం చేయడం లేదని గతంలో రెండు మూడు సంవత్సరాల క్రిందట గుణపాలు పారలు అందించారని ఇప్పుడు మాత్రం గుణపాలు పారలు మట్టి మోయడానికి తట్టలు అందించడం లేదని అన్నారు. సకాలంలో బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అవినీతికి తాగు లేకుండా కూలీలకు గిట్టుబాటు డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పనిచేసిన 14 రోజులకే ఉపాధి హామీ చట్టం ప్రకారం డబ్బులు చెల్లింపులు ఎక్కడా జరగడం లేదని అన్నారు. 200 రోజులు పని దినాలు పెంచాలని 300 రూపాయలకు తక్కువ లేకుండా కూలి చెల్లించాలని కేరళ రాష్ట్రం తరహాలో కూలీలకు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎంపీటీసీ సభ్యులు మాదల సత్యవతితో పాటు గరేల సావిత్రి పైల లక్ష్మణరావు బదనాన్న అప్పలస్వామి సుంకి జన్ని రవి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులు, బాలింతలు జాగ్రత్తలు తీసుకోవాలి

లక్కవరపుకోట, ఏప్రిల్ 11, మేజర్‌న్యూస్




మహిళలు తమ కడుపులో ఉన్న బిడ్డ నుంచి రెండు సంవత్సరాల వరకు ఆహారం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సెక్టార్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి పీహెచ్‌సి డా.అనిల్ కుమార్‌లు అన్నారు. శుక్రవారం మండలంలోని లక్కవరపుకోట మేజర్ పంచాయతీ అంగన్వాడీ 2 కేంద్రం పోషణ పక్వాడ్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. తల్లులకు 1000 డేస్ కేర్ గురించి అంటే తల్లి గర్భం దాల్చిన నుంచి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు తీసుకోవలసిన జాగ్రత్తలు ఆహారము గురించి సూపర్ వైసర్ అవగాహన కల్పించారు. గర్భిణీలు బాలింతలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమములో పీఎచ్‌సి ఎంపీ ఎచ్‌ఈఓ రాజేంద్రప్రసాద్ అంగన్వాడీ కార్యకర్త రామలక్ష్మి ఏఎన్ఎం ఇందిరా ఆశలు తల్లులు తదితరులు పాల్గొన్నారు

## 'ఓటర్ల' వినతులపై సత్వర పరిష్కారం చూపాలి

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి నూకరాజు



నెల్లిమర్ల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

ఓటర్ల జాబితాకు సంబంధించి కొత్త ఓటర్ల నమోదుకు ఫారం 6, తొలగింపులకు ఫారం -7, చేర్పులు మార్పులకు ఫారం 8లపై వచ్చిన దరఖాస్తులను తహసీల్దార్‌లు సకాలంలో పరిష్కరించాలని నెల్లిమర్ల నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నూకరాజు ఆదేశించారు. నియోజక వర్గ ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ వివిఆర్ జగన్నాధరావుతో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన పలు అంశాలపై సూచనలు జారీచేశారు. ఫారం 6,7,8 దరఖాస్తులకు సంబంధించి ఆన్‌లైన్‌లో ,స్వయంగా బిఎల్‌ఓలకు అందజేసిన దరఖాస్తులను నమోదుచేయడంతో పాటు సకాలంలో వాటిని విచారణ చేయడం, పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ విషయంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల తహసీల్దార్లు అప్రమత్తంగా వ్యవహారించాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో బిఎల్‌ఓల ద్వారా ఎప్పటికప్పుడు నివేదికలు, పెండింగ్ అంశాల తెప్పించుకుని పరిష్కార చర్యలు చేపట్టాలని అన్నారు. బిఎల్‌ఓలు సక్రమంగా పనిచేయకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరిం చారు. ఎన్నికల విభాగం కంప్యూటర్ ఆపరేటర్లు ప్రతి రోజు పై అంశాలపై తహసీల్దార్‌లకు నివేదికలు అందజేసి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఏ గ్రామంలో అయినా ప్రజల అభ్యర్థన మేరకు పోలింగ్ కేంద్రం మార్పు గాని, పోలింగ్ కేంద్రం భవనం మార్పుగాని అవసరం అనుకుంటే సంబంధించిన పోలింగ్ కేంద్రాల బిఎల్‌ఓలు, విఆర్‌ఓలు , పంచాయితీ కార్యదర్శిలు విచారణ చేసి తదుపరి తహసీల్దార్‌కు నివేదికలను అందజేసి తద్వారా తనకు నివేదించాలని సూచించారు. మరణించిన, వివాహం జరిగిన ఓటర్లు, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లపై విచారణ చేసి ఆ పేర్లను తొలగించడం ద్వారా ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా తయారీపై దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. డిప్యూటీ తహసీల్దార్ వివిఆర్ జగన్నాధరావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలోనే విద్యార్థులను చేర్పించాలి

చీపురుపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత పాఠశాల స్థాయికి చేరబోతున్న విద్యార్థులను ప్రభుత్వ హైస్కూల్లోనే చేర్పించడం ద్వారా మెరుగైన ఫలితాలను సాధించగలరని చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కే.చంద్ర శేఖర్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు శుక్రవారం నాడు మండలంలో పలు పాఠశాలలు పర్యటించి ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు చేర్పించడం ద్వారా వారికి అవసరమైన అన్ని వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని వారు వివరించారు. ప్రత్యేకించి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు స్కౌట్ మరియు జిల్లాలో ఏకైక ఎన్సిసి యూనిట్ గల పాఠశాలని వారు విద్యార్థులకు ఈ పాఠశాలలో చదువుకున్న పలువురు విద్యార్థులు నేవీ ద్వారా అగ్నివీర్ ఉద్యోగాలకు కూడా ఎంపికయ్యారని వారు ఎన్సిసి కోట ద్వారా ట్రిబుల్ ఐటీ పాలిటెక్నిక్ లో అవకాశాలను సాధించుకున్నారని, పాఠశాలలో చేరడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని విద్యార్థులను మోటివేట్ చేశారు. ఎన్సిసి అధికారి మామిడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఎస్ రమేష్, ఆర్ చిట్టి బాబు, మురళి మాస్టర్, ఎం కృష్ణారావు, ఎస్ రమేష్, కె.వి.ఆర్ మూర్తి, ఆర్ రాము నాయుడు పాల్గొన్నారు.

## సమ సమాజ స్థాపకుడు పూలే..




చీపురుపల్లి ఏప్రిల్ 11, ప్రభాతవార్త

సమ సమాజ స్థాపన కోసం ఎనలేని కృషి జరిపిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని చీపురుపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మిషన్గిరి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘసంస్కర్త,నిమ్నవర్గాల అభ్యున్నతకి కృషి చేసిన మహనీయుడు,మహిళా విద్య కై ప్రథమ పాఠశాల స్థాపించిన అభ్యుదయవాది అని పూలే అని, అతని భావాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో గొర్ల మండల అధ్యక్షులు యడ్ల సంతోష్,మీసాల సూరి నాయుడు,కోట్ల శిరీషా రాణి, విక్రం.రమ,అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావ్ పూలే గొప్ప సంఘసంస్కర : వైస్సార్సీపీ నాయకులు

చీపురుపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



మహిళ అభ్యున్నతతో పాటు బాలికా విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి జరిపిన జ్యోతిరావు పూలే భావితరాలకు ఆదర్శనీయుడని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు అన్నారు. జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని చీపురు పల్లి పాత బస్టాండ్ సమీపంలో గల పూలే విగ్రహమునకు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనం కుల వివక్షత మూఢనమ్మకాలు వ్యతిరేకముగా సమ సమాజ స్థాపన కోసం జ్యోతిరావు పూలే చేసిన సేవలు మరుగు లేనివని వారు కొనియాడారు. జిల్లా వైస్సార్సిపి కార్యదర్శి ఇప్పిలి అనంతం, జడ్పీటీసీ ప్రతినిధి, జిల్లా వైస్సార్సీపీ ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివానాయుడు, వైస్సార్సిపి చీపురుపల్లి మండల అధ్యక్షులు వరహాలనాయుడు, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణిశ్రీనివాస్, నియోజకవర్గం వైస్సార్సిపి యువజన అధ్యక్షులు బెల్లాన వంశీ కృష్ణ, ఎంపీటీసీ ప్రతినిధి కోరుకొండ దాలయ్య పువ్వులు దండలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గెరిడి రామదాసు, ముళ్ళు పైడిరాజు, పాండ్రానికి వాసు, గవిడి సురేష్ , అడ్డురి కృష్ణ, డి. రాము, ప్రభాత్ కుమార్, డబ్బాడ ఆనంద్, పి. గణేష్, వెంకీ, నాగచైతన్య, మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల వసతగృహ నిర్మాణానికి శంకుస్థాపన

పార్వతీపురం, ఏప్రిల్11, ప్రభాతవార్త



ఇప్పుడిప్పుడే పార్వతీపురం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. శుక్రవారం స్థానిక కొత్తవలస శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రాంగణంలో పి.ఎం.ఉషా పథకం కింద రూ.500 లక్షల అంచనా వ్యయంతో మంజూరైన ప్రభుత్వ బాలికల వసతి గృహం నిర్మాణానికి ఎమ్మెల్యే విజయ్‌చంద్ర శంకుస్థాపన చేశారు. ముందుగా ఎమ్మెల్యే విజయ్ చంద్రకు ఎస్.వి.డి.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.చలపతిరావు, సిబ్బంది, విద్యార్థులు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో, మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి అంటే ఏమిటో ప్రజలు పూర్తిగా మర్చిపోయారని, కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి అంటే ఏమిటో ప్రజలు ఇప్పుడే చూస్తున్నారని అన్నారు. ఈ భవన నిర్మాణం పూర్తయ్యే వరకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఎస్వీడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలపతిరావును ఆయన కోరారు. ఎస్ వి డి కళాశాలను మోడల్ కళాశాలగా తీర్చిదిద్దరమే ధ్యేయంగా ప్రిన్సిపాల్ చలపతిరావు పనిచేయడం అభినందనీయమని అన్నారు. అధికారులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, టిడిపి నాయకులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బెలగాన్ జయప్రకాష్ నారాయణ(జయబాబు), టిడిపి కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి జయంతోత్సవాలు




గరివిడి ఏప్రిల్,11 ప్రభాతవార్త

అయ్యప్ప స్వామి జయంతి ఉత్సవాలు శుక్రవారం గరివిడిలో ఘనంగా జరిగాయి. అయ్యప్ప సాధన గురు స్వాములు యడ్ల పైడి నాయుడు, నాగరాజుల ఆధ్వర్యంలో స్థానిక పిహెచ్‌సి సమీపంలో గల అయ్యప్పస్వామి పీఠంలో హెూమాలు, అభిషేకాలుతో శాస్త్రోక్తంగా అయ్యప్ప స్వామి పూజలు వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులు భక్తి పారవశ్యంతో మునిగిపోయారు. అయ్యప్పస్వామిని దర్శించి కొని, భక్తి పాటలను ఆలపించారు.వేడుకల్లో భక్తులు పోటెత్తారు.అనంతరం 4 వేల మంది భక్తులకు అన్నసంతర్పణ కార్య కార్యక్రమం జరిగింది. అయ్యప్ప పీఠం ప్రతినిధులు సీరపు శ్రీను, గొట్టిముక్కల సత్తిరాజు, కుప్పన్న బాలాజీ వర ప్రసాద్, అప్పల నాయుడు,వలిరెడ్డి బాబ్జీ, పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసిన ఎల్.కోట పోలీసులు

లక్కవరపుకోట, ఏప్రిల్11, ప్రభాతవార్త

మండలములోని రేవళ్ళపాలెం గ్రామంలో పేకాట శిభిరంపై ఎల్.కోట ఎస్ఐ నవీన్ పడాల్ ముందస్తు సమాచారం మేరకు శుక్రవారం సిబ్బందితో దాడి చేసి 14 మంది పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.23,631ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు జూదం పందాలు వంటి కార్యక్రమాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని పట్టుబడితే కేసులు తప్పవు అన్నారు.



## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

గరివిడి ఏప్రిల్,11 ప్రభాతవార్త

మహాత్మా జ్యోతిరావు పూలే 198 జయంతి వేడుకలు స్థానిక పశువైద్య కళాశాలలో శుక్రవారం ఘనంగా జరిగాయి. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాల లు వేసి జయంతి నివాళులు అర్పించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కెన శ్రీను అధ్యక్షత జరిగిన వేడుకల్లో తాటిగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలమూరు సత్య శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలే జీవిత విశేషాలు, ఆయన సంఘానికి అందించిన సేవలను వివరించారు. విద్యార్థులు మధ్య నిర్వహించిన ఎలొక్యూషన్ పోటీల్లో విజేతలుగా నిలిచిన పి.తరణి తేజ(ప్రథమ), సిహెచ్ వివేక్ (ద్వితీయ),షేక్ ఉమర్ (తృతీయ)లకు ఆలమూరు బహుమతులు ప్రధానం చేశారు. కళాశాల విద్యార్థుల కార్యక్రమ నిర్వహణాధికారి డాక్టర్ ఎం. మురలీధర్ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో కళాశాల బోధన,బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## టైక్వాండోతో ఆత్మరక్షణ : ఎస్సై లక్ష్మణరావు

గజపతినగరం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



విద్యార్థినీలు తమ ఆత్మ రక్షణ కోసం టైక్వాండో లాంటి ఆత్మ రక్షణ విద్యులు నేర్చుకోవడం ఎంతో అవసరమని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కే.లక్ష్మణరావు అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాంలో భాగంగా కరాటే మాస్టర్ తో కొద్దిసేపు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు కొన్ని ఆత్మరక్షణ నైపుణ్యాలను నేర్పించారు. కరాటే మాస్టర్ బృందం ప్రదర్శన ద్వారా చేసి చూపించి, మరల విద్యార్థులతో అవే నైపుణ్యాలను సమర్ధవంతంగా చేసేలా చేశారు. ఈ నైపుణ్యాలు తరచూ ప్రాక్టీస్ చేయడం వల్ల సమర్ధవంతంగా చేయగలు గుతారని, విద్యార్థినులకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని ఎస్సై లక్ష్మణ రావు అన్నారు. ప్రధానోపాధ్యా యులు సి.హెచ్. రమేష్ కుమార్,సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు అడ్డూరి పైడితల్లి, ఫిజికల్ డైరెక్టర్లు ధాత్రాజు ,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కర్రోతుని అభినందించిన ఐవీపీ

విజయనగరం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త ప్రతినిధి



విజయనగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితుడైన కర్రోతు వెంకట నర్సింగ రావుకి టీడీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి. రాజు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు తెలుగు తమ్ముళ్ళు కూడా ఆయన వెంట ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పవన్ కుమారుడు త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు



విజయనగరం , ఏప్రిల్ 10 ప్రభాతవార్త ప్రతినిధి

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని జనసేన నాయకుడు గురాన అయ్యలు విజయనగరం పైడితల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జనసైనికులు ఎంటి రాజేష్, ఎమ్.పవన్ కుమార్, పి.అభిలాష్, పృథ్వీ భార్గవ్ పాల్గొన్నారు.

## కొండపేటలో ఘనంగా పోషకాహార పక్షోత్సవ ర్యాలీ

నెల్లిమర్ల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

పోషకాహార పక్షోత్సవాలను పురస్కరించుకుని నగర పంచాయితీ పరిధిలోని తూర్పుమహారాజుపేట (కొండపేట)లో శుక్రవారం ఐసిడిఎస్ సూపర్ వైజర్ త్రినాద ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పరిశుభ్రత, వెయ్యి రోజుల సంక్షరణ లబ్దిదారుల నమోదు, బ్రెస్ట్ పీడింగ్ కాంప్లిమెంటరీ పీడింగ్ తదితర అంశాలపై తల్లులకు అవగాహన కల్పించారు. నెల్లిమర్ల అర్బన్ సెక్టార్ సూపర్‌వైజర్ త్రినాదతో పాటు అంగన్‌వాడీ బోధకులు, సహాయకులు, ఆశ వర్కర్లు, గ్రామపెద్దలు, హాజరయ్యారు

## పోషకాహార అవగాహన పక్షోత్సవాలు

రామభద్రపురం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త



రామభద్రపురం మండలం పరిధిలో 2 సెక్టర్లలో తల్లులకు అవగాహనా కల్పించుటకు అంగన్వాడీ సెంటర్లో సెక్టార్ లెవెల్ పోషకాహార అవగాహన పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా వెయ్యి రోజుల సంరక్షణపై శ్రద్ధ వహించుట, లబ్ధిదారులు స్వయంగా నమోదు చేసుకునే విధానం ప్రచారం చేయడం, పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించడం, పిల్లల్లో ఒబేసిటీని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవన విధానాలను గురించి తల్లులకు తెలిపారు. సర్పంచ్ బెవర రవణమ్మ ఎంపీటీసీ బెవర సునీత పంచాయతీ సెక్రెటరీ పి సరస్వతి ఎమ్మెస్ కే.లావణ్య ఏఎన్ఎంలు అనసూయ, అలేఖ్య అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్త తల్లులు పాల్గొన్నారు.

## బిజేపి ఆధ్వర్యంలో కొండగండ్రేడులో ఉచిత వైద్య శిబిరం



గుర్ల, ఏప్రిల్11, ప్రభాతవార్త

కొండగండ్రేడు గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో ఉచిత వైద్య మెగా శిబిరం శుక్రవారం నిర్వహిం చారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ ప్రారంభిం చారు. పుష్పగిరి కంటి ఆసుపత్రి, మెడికవర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సంయుక్తంగా మెగా వైద్య శిబిరాన్నీ ఏర్పాటు చేశారు. 250 మంది రోగులు కంటి, జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు.అవసరమైన రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి పరీక్షలు నిర్వహించుకున్న వారికి అవసరమైతే ఆపరేషన్ నిమిత్తం విజయనగరం పుష్పగిరి ఆసుపత్రికి తరలించనున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజేష్ వర్మ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నిత్యం నిరంతరం దేశ ప్రజల ఔనత్యాన్ని బాగోగులను చూసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని కొనియాడారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి కనకరాజు మండల ప్రధాన కార్యదర్శి ఆకుల మహేష్,కేవీ నాయుడు,మాధవరావు, నాగేశ్వరావు, గణేష్,పైడిరాజు గ్రామ పెద్దలు కార్యకర్తలు వైద్య సిబ్బంది,మెడి కవర్ ఆసుపత్రి పిఆర్ ఓహొ మురళీధర్ రావు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పుట్టినరోజు పూజలు

పార్వతీపురం, ఏప్రిల్11, ప్రభాతవార్త



కలియుగ ప్రత్యక్ష దైవం కోట్ల మంది భక్తుల ప్రగాఢ విశ్వాస పాత్రుడు అన్నదాన ప్రభువు అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకల ప్రత్యేక పూజా కార్యక్రమాలు పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వినాయక సుబ్రహ్మణ్య సరస్వతి పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఆలయ నిర్వాహకులు పట్నాయకుని సతీష్, ఆశా రాణి దంపతుల కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, భాగస్వామ్యంతో ప్రత్యేక పూజలను శబరిమల మాలికాపురోత్తమ ఆలయ మున్‌మేల్ శాంతి బ్రహ్మశ్రీ వేదమూర్తులైన రెజి కుమార్ నంబూద్రి సౌజన్యంలో శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పూజా కార్యక్రమాలలో పాల్గొని అయ్యప్ప స్వామి భక్తులందరికీ మేలు చేకూర్చాలని ముందు తరాలకు భక్తి భావాన్ని అందించాలని కోరారు. నిర్వాహకులు భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు. అయ్యప్ప సన్నిధానం గురుస్వాములు నాగేశ్వర గురుస్వామి, వై సంతోష్ గురు స్వామి, సుబ్రహ్మణ్య గురు స్వామీల సహకారం ఆలయ ప్రధాన అర్చకులు నందు స్వామి, పళ్లెం రాజు స్వామి, సత్యానందరావు స్వామీ, ఇతర గురుస్వాముల అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## పాలవలసలో సర్పంచ్‌గా వల్లూరు

గుర్ల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మండలంలో పాలవలస గ్రామంలో ఉప సర్పంచ్ శుక్రవారం సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ పొట్నూరు కనకమ్మ ఇటీవల మృతి చెందారు. ఆమె మృతి చెందడంతో సర్పంచ్ పదవి ఖాళీ అయింది. ఉప సర్పంచ్‌గా ఉన్న వల్లూరు రాము పంచాయతీ కార్యదర్శిహొ ప్రసాద్ సమక్షంలో సర్పంచ్ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వల్లూరు రాము మాట్లాడుతూ ఎంపీపీ పొట్నూరు ప్రమీల జిల్లా కార్యవర్గ సభ్యులు సన్యాసినాయుడు సహకారంతో గ్రామాభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు సహకరించాలని ఆయన కోరారు. సర్పంచ్నుహొ ఎంపిపి ప్రతినిధి, మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, గ్రామ పెద్దలు, పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు..

శృంగవరపుకోట, ఏప్రిల్11, ప్రభాతవార్త



ఎస్.కోట ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్‌హొ కె.రమేష్‌హొ ఆధ్వర్యంలోహొ మహాత్మా జ్యోతి రావు పూలే జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ తరతరాలహొ జ్యోతి రావు పూలే ఎన్నో సామాజిక ఉద్యమాలలో పాల్గొన్నారని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో డిపోలో వున్న రెండు అసోసియేషన్ ఎంప్లాయిస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు, ట్రాఫిక్, గ్యారేజ్, ఆఫీస్, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషించిన వ్యక్తి జైలుశిక్ష

రణస్థలం, ఏప్రిల్ 11ప్రభాతవార్త

మండలంలోని తెప్పలవలస గ్రామంలో అప్పటి వీఆర్‌ఓపై సరిహద్దు రాళ్ల విషయంపై అదే గ్రామానికి చెందిన తొమ్మిది మంది వ్యక్తులు వీఆర్‌ఓ విధులు ఆటంకం కలిగించడమే కాకుండా కులం పేరుతో దూషించినందున అప్పటి జెఆర్‌పురం ఎస్‌ఐ శ్రీనివాసరావు బలగ చిరంజీవిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈకేసుపై అప్పటి శ్రీకాకుళం డీఎస్పీ ఎమ్ మహేంద్ర ధర్యాప్తు జరపారు. కోర్టులో బలగ చిరంజీవి అనే వ్యక్తిపై నేరం రుజువు కావడంతో శుక్రవారం అతనికి కోర్టు రెండేళ్ల జైలుశిక్షతో పాటు రూ.1100లు జరిమానా విధించింది. మిగిలిన వారిపై కేసు కొట్టివేసింది.

# యంత్రసేవా కేంద్రాల పనితీరు పరిశీలన



రణస్థలం, ఏప్రిల్ 11ప్రభాతవార్త

మండలంలోని కోటపాలేం, పాతర్లపల్లి గ్రామాల్లో గత ప్రభుత్వం మంజూరు చేసిన యంత్ర సేవా కేంద్రాల పనితీరును జిల్లా వ్యవసాయాధికారి కోరాడ త్రినాధరావు శుక్రవారం పరిశీలించారు. రైతు సేవా కేంద్రం పరిధిలో రైతులకు పరికరాలు అందుబాటులో ఉండేలా చూడాని ఆయన సూచించారు. అలాగే రైతు సేవా కేంద్రాల పనితీరు రిజిస్టర్లు నిర్వహించడం విధిగా చేపట్టాలన్నారు.ఈ పరిశీలనలో ఎడిఎ భవాని శంకర్, వ్యవసాయాధికారి విజయ్‌భాస్కర్, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# పలు ఉత్పత్తులకు ప్రత్యేకం

ఎచ్చెర్ల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

పలు ఉత్పత్తులకు సంబంధించి అమెజాన్ పే భారీ రాయితీలను కలిగి ఉంది. ఏప్రిల్ 7 నుంచి ప్రారంభించి, విమానాలు, హోటళ్లు, మూవీ టిక్కెట్లు, మరియు ఇంకా ఎన్నో వాటిపై ప్రత్యేకమైన ప్రయోజనాలతో అమెజాన్‌పే వేసవి ప్రణాళికను సులభం చేసింది. ప్రయాణిస్తున్నా, బసను అప్‌గ్రేడ్ చేస్తున్నా లేదా సీజన్ కోసం షాపింగ్ చేస్తున్నా మీరు తక్కువ ఖర్చు చేస్తూనే ఎక్కువ ఆనందించడానికి అమెజాన్ పే సహాయం చేస్తోంది. అమెజాన్ పేతో విమానాలు బుక్ చేయడం ద్వారా వేసవి ప్రణాళికలు ప్రారంభివచ్చని, ఇండిగో, ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, స్పైస్ జెట్, ఆకాశ మరియు అలియెన్స్ ఎయిర్ సహా అన్ని ఎయిర్‌లైన్స్‌లో 25 శాతం వరకు తగ్గింపు ఉన్నట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

# నూతన సిరీస్ ఆవిష్కరణ

టెక్కలి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

హై-పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ అయిన ఐక్యూ, ఐక్యూ జెడ్ 10 మరియు ఐక్యూ జెడ్ 10 సిరీస్‌ను విడుదల చేయడం ద్వారా పరిశ్రమ బెంచ్ మార్క్‌లను మరోసారి సెట్ చేస్తోంది. అత్యాధునిక పనితీరు మరియు అద్భుతమైన ఆవిష్కరణను అందించడానికి రూపొందించబడింది. శక్తివంతమైన కనెక్టివిటీ, ఇమ్మర్సివ్ ఎంటర్‌టైన్‌మెంట్ మరియు రోజంతా నమ్మదగిన పనితీరును కోరుకునే కళాశాల విద్యార్థుల కోసం ఐక్యూ జెడ్ 10 సిరీస్ రూపొందించబడింది. ఈ సిరీస్ వినియోగదారులను అప్రయత్నంగా మెగా టాస్క్ చేయడానికి డైనమిక్ జీవనశైలిని నిర్వహించడానికి రోజంతా ఆత్మవిశ్వాసంతో కనెక్ట్ అవ్వడానికి శక్తినిస్తుంది.

# మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు మరువరానివి

కొత్తూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



కొత్తూరుకు ఆనుకుని ఉన్న కర్లెమ్మ గ్రామ పంచాయతీ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీలో శుక్రవారం కొత్తూరు మండల దళిత మహాసభ సభ్యుల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత మహాసభకు చెందిన పలువురు వక్తలు విశ్రాంత ఉపాధ్యాయులు దుర్గాశి జమ్మయ్య మాస్టారు, మహేంద్రలు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సంఘ సంస్కరణలు గురించి, సమాజానికి ఆయన చేసిన సేవలు గురించి కొనియాడారు. అలాగే మరికొందరు పూలే గొప్పతనాన్ని వివరించారు. అంతకంటే ముందు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత మహాసభ గౌరవ సభ్యులు దుర్గాసి జమ్మయ్య మాస్టారు, బొమ్మాళి గుమ్మయ్య కొత్తూరు దళిత మహాసభ అధ్యక్షులు తొంపల తిరుపతిరావు, ఉపాధ్యాయులు వడమ శ్రీనివాసరావు, కార్యదర్శి పడాల నాగభూషణరావు, కోశాధికారి బొడ్డేపల్లి రామకృష్ణ,విశ్రాంత మండల విద్యాశాఖాధికారి బొడ్డేపల్లి శ్రీను మాస్టార్, సల్ల మన్మధరావు, ముగద మహేంద్రకుమార్, ఎండు నాయుడు, పోలయ్య, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌తో సమావేశం



సోంపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

సోంపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ దాసు మాట్లాడుతూ మండలంలో నిర్మించిన సామాజిక భవనములు పూర్తి చేయాలని, జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇండ్లు త్వరగా పూర్తి చేయాలని, అలానే ప్రతి పంచాయతీ గ్రామాలకు త్రాగునీరు ప్రతిరోజు ఇచ్చేటట్టు శానిటేషన్ చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ కు తెలియజేశారు. ఈ సమావేశంలో ఎంపీపీతో జెడ్పీటీసీ ప్రతినిధి తడక జోగారావు, ఎంపీడీఓ సిహెచ్ ఈశ్వరమ్మ, ఏఈ రమేష్, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ లక్ష్మీనారాయణ, హౌసింగ్ ఏఈ, మండలంలో వివిధ పంచాయతీ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో వీరఘట్టం ముందుండాలి

## మండల ప్రత్యేక అధికారి వీరరాజు


వీరఘట్టం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



వీరఘట్టం మండలం అన్ని రంగాల్లో ప్రగతి పథంలో ముందుండాలని ఇందుకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని జిల్లా ప్రణాళిక అధికారి, ఇటీవల జిల్లా కలెక్టర్ నూతనంగా నియమించిన మండల ప్రత్యేక అధికారి పి.వీర రాజు అన్నారు. శుక్రవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వీరఘట్టం మండలంలో ఎటువంటి సమస్యలు లేని మండలంగా తీర్చిదిద్దాలని, ప్రజలకు అనుకూలంగా ఉండి సేవ చేయాలని ఆయన సూచించారు. శాఖల వారీగా వారి వారి పనులను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ వెళ్తుండాలని ఆయన అన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం వేసవికాలం ఉన్న కారణంగా ఏ గ్రామంలో కూడా తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆయన అన్నారు. అలాగే విద్య, వైద్యం తదితర అంశాలపైన కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వపరంగా జరుగుతున్న పలు పనులను స్వయంగా పరిశీలన చేసి వాటిని వేగవంతం అయ్యే విధంగా కృషి చేయాలన్నారు. ఏ ఒక్కరు కూడా కష్టపడి కాకుండా ఇష్టపడి ఈ మండలాన్ని జిల్లాకే ఆదర్శంగా నిలపాలన్నారు. ఈ సందర్భంగా శాఖల వారీగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందరం సమన్వయంతో ముందుకు వెళ్లి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకునే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు. ఎంపీడీఓ బి.వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయశాఖ ఏఓ జక్కు సౌజన్య, ఎంఈఓ ఆనందరావు, పిఆర్ ఏఈ కళ్యాణదుర్గ, గృహనిర్మాణశాఖ ఏఈ వినోద్‌కుమార్, ఉపాధి ఏపీఓ సత్యంనాయుడు, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ కావ్యశ్రీ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో నైపుణ్యాలతో పాటు సృజనాత్మకత

జలుమూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తోన్న ఇప్పిలి వేణుగోపాలరావుకు (విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం) రాష్ట్రస్థాయి పైలెట్ ప్రాజెక్ట్‌గా ఫిర్కా అనే ఆన్‌లైన్ ప్లాట్‌ఫారంపై వారు శిక్షణ ఇచ్చారు. సమగ్ర శిక్ష, అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీరు ఆధ్వర్యంలో తొలి ఏడాదిలో రాష్ట్రస్థాయిలో సుమారు 258 మంది శిక్షణ పొందిన ఉపాధ్యాయులలో ఇప్పిలి వేణుగోపాలరావుకు ఆరవ స్థానం రావడంతో అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ సంస్థ వారు లాప్‌టాప్‌తో సత్కరించారు. అదే విధంగా ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు కూడా దుశ్శాలువలతో ఆయనను సత్కరించారు. విద్యార్థులలో నైపుణ్యాలతో పాటుగా సృజనాత్మకత పెరిగి నిత్య జీవితంలోని సమస్యలను పరిష్కరించుకోవచ్చునని వేణు మాస్టారు అన్నారు.

# వీరఘట్టంలో 'రెల్లి' గర్జన



## మండలం కేంద్రంలో భారీ ర్యాలీ

వీరఘట్టం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

హేతుబద్ధత లేని వర్గీకరణను తక్షణమే నిలుపుదల చేయాలని, ఎస్సీ వర్గీకరణలో భాగంగా రెల్లి గ్రూపు కులాలకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ మండల కేంద్రం వీరఘట్టంలో రెల్లి గర్జన పేరిట శుక్రవారం భారీ ర్యాలీని నిర్వహించారు. సుప్రీంకోర్టు సూచన మేరకు ఆర్థిక, సామాజిక, ఉద్యోగ, ఉపాధి వెనుకబాటుతనానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అంకెల్లో ఏబిసిడి అక్షరక్రమంలో ప్రాధాన్యత ఇవ్వడం మోసగించడమేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కులగణన చేసిన తర్వాత జిల్లా, జోన్ల వారీగా వర్గీకరణ చేయాలే తప్ప రాష్ట్రాన్ని యూనిట్‌గా చేయడం వల్ల రెల్లి గ్రూపు కులానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు అన్నారు. రాష్ట్రంలో విద్య, ఉద్యోగ నియామకాల్లో ఆర్టికల్ 371 (డి) అనుసరించి జిల్లా, జోన్, రాష్ట్రంలో అవకాశాలు కల్పించాలని వారు కోరారు. 1శాతం రిజర్వేషన్ రోస్టర్ నెంబర్ 2 కు కేటాయించడం వల్ల రెల్లి గ్రూపులో మహిళలకు మాత్రమే అంతంత మాత్రంగా రిజర్వేషన్ వర్తిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూపు ఎ లో మహిళలు లేనప్పుడు గ్రూపు బి మహిళలు క్యారీ ఫార్వర్డ్ చేసి రిజర్వేషన్లు పరోక్షంగా బి గ్రూప్ వారికి అందజేయడం జరుగుతుందని వారన్నారు. ఎ గ్రూపులోని పురుష విద్యార్థులకు విద్య, ఉద్యోగ నియామకాల్లో ఉండదని వారు విచారం వ్యక్తం చేశారు. దీని కారణంగా వారి జీవితం శాశ్వతంగా అంధకారమే అవుతుందని వారన్నారు. ఎందుకంటే ఉత్తరాంధ్రలో 4శాతం రిజర్వేషన్లుకు అర్హత కలిగిన రెల్లి గ్రూపు కులాలకు 1 శాతం కేటాయించడం రెల్లి గ్రూపు 12 కులాల కన్నా తక్కువ జనాభా కలిగిన గ్రూప్ బి మాదిగ కులాలను ఆరున్నర శాతం కేటాయించడం అశాస్త్రీయం అని వారన్నారు. తాము వర్గీకరణకు వ్యతిరేకం కాదని, కాని హేతుబద్ధత లేని వర్గీకరణను మాత్రం తక్షణమే నిలుపుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్సీల వర్గీకరణ చేయకుండా 15% అదనంగా 2011 జనాభాను బట్టి 17 శాతానికి రిజర్వేషన్లు పెంచి కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రెల్లి వీధి నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించి అక్కడ రెవెన్యూ అధికారులకు మెమోరాండంను అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా రెల్లి గ్రూప్ కన్వీనర్ దేవుపల్లి ఆనందరావు, జలుమూరు అమర్‌నాథ్, దన్నాన ప్రకాశరావు, బొమ్మాళి బాబూరావు, దేవులపల్లి ముద్దు దేవపల్లి శంకరరావు, పాలకొండ ధర్మ, బండి రాజేష్, పాలకొండ చిన్నా, బొమ్మాళి ఈశ్వరరావు, కొడియాన అంబేద్కర్, కోలవారాడ రెల్లి కుల సంఘం నాయకులు, సొండి గౌరీశంకర్, రెల్లి కుల పెద్దలు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శనీయం జ్యోతిరావు పూలే సేవలు

## ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

భారతజాతికి జ్యోతిరావు పూలే సేవలు ఆదర్శంగా నిలిచాయని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. శుక్రవారం ఎంపీపీ చాంబర్‌లో జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనుల అభివృద్ధికి మూలం చదువు అని చాటి చెప్పిన మహాత్ముడు జ్యోతిరావు పూలే అని ఆయన చేసిన సేవలు కొనియాడారు. గతంలో బాల్య వివాహాలు సర్వసాధారణంగా జరిగేవి. ముసలివారికిచ్చి పెళ్లి చేయడం వల్ల చిన్నతనంలోనే మహిళలు వితంతువులయ్యేవారు. వీరు వివాహం చేసుకోవడానికి అప్పటి సమాజం అంగీకరించేది కాదు. దీనిని గుర్తించిన పూలే ఎలాగైనా వితంతువులు రెండోసారి పెళ్లి చేసుకుని జీవనం సాగించాలని వితంతు పునర్వివాహాల గురించి పూలే ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చారు. ఈయే స్వయంగా వితంతువులకు వివాహాలు జరిపించేవారని అప్పటి నుంచి వితంతువులకు వివాహాలు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి మహనీయుడుని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సంపతిరావు హేమసుందరరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, హనుమంతు గోవింద్, సింగుపురం వినోద్, పంకు రాము, తర్ర రమణ, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులు వినియోగించుకోవాలి



కోటబొమ్మాళి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

కమ్యూనిటీ హైలింగ్ సెంటర్లులో 40శాతం రాయితీపై అందించిన వ్యవసాయ యంత్ర పరికరాలను యుద్ధ ప్రాతిపదికన రైతులు వినియోగించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి కె.త్రినాధస్వామి అన్నారు. శుక్రవారం మండలం తిలారు గ్రామంలో గల కమ్యూనిటీ హైరింగ్ సెంటర్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల్లో అద్దెకు కావల్సిన పరికరాల వివరాలను నమోదు చేసుకుంటే వాటిని రైతులకు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం వేసవి దుక్కులకు రైతులు ఈ యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఏడిఏ బి.వి.తిరుమలరావు, మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, ఎడిఎ భవాని శంకర్, మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు, విఏఏ ఎం.మాధవి, రైతులు పాల్గొన్నారు.

# ఏఐకేఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

రేగిడి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



రేగిడి ఆముదాలవలస మండలం సంకిలి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నారు జనార్ధనరావు మాట్లాడుతూ 1936 ఏప్రిల్ 11న లక్నో ప్రాంతంలో ప్రథమ మహాసభ జరిగింది. దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన రైతు సంఘాల నాయకులు, రాజకీయాలకతీతంగా లక్నో ప్రాంతంలో జరిగిన మహాసభకు హాజరైన నాయకులు స్వామి సహజానంద సరస్వతి అధ్యక్షుడుగా, ఎన్జీరంగాను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. ఆనాటి బ్రిటిష్ పాలనను అంతమొందించి స్వతంత్ర సంపాదనే ప్రథమ ధ్యేయంగా ఉద్యమాలు పట్టణ ప్రాంతాల్లో మరియు మేధావర్గంతో జరుగుతుండగా అఖిలభారత రైతు సంఘం ఏర్పడడంతో సంఘం మూడు ప్రధాన కర్తవ్యాలను తీసుకుంది. భారతదేశానికి స్వతంత్రం తీసుకురావడం, జమీందారీ విధానాన్ని రద్దు చేయడం, ఆర్థిక సాంఘిక దోపిడీ, పీడనకు వ్యతిరేకంగా గ్రామీణ ప్రాంతంలో పెద్దఎత్తున చైతన్యం నింపి ఉద్యమంలోకి రైతనన్నను తీసుకు రావడంతో భారతదేశ స్వాతంత్ర ఉద్యమం మరో కీలక మలుపు జరిగింది. అదే సందర్భంలో జమీందారీ విధానాన్ని రద్దు చేయాలని, దున్నేవానికే భూములు పంచాలని అదనపు భారాలను పన్నులను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా రైతాంగాన్ని సమీకరించి సంఘ చైతన్యాన్ని చేస్తూ పెద్ద ఎత్తున ఉద్యంలోకి రైతుసంఘం భాగస్వామి అయిందని గుర్తు చేశారు.ఈ సందర్భంగా కొన్ని రైతు హక్కులను సాధించుకోవడం చట్టాలను తయారు చేయడంతోపాటు పంజాబ్ ప్రాంతంలో భాక్రానంగల్ ప్రాజెక్ట్, ఆంధ్రప్రాంతంలో నాగార్జున ప్రాజెక్ట్ వంటి సాగునీటి ప్రాజక్టులను సాధించుకోవడం జరిగింది. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సంఘం గ్రామనాయకులు నారు పట్టాభినాయుడు ఉన్నారు.

# శ్రీచింతామణి అమ్మవారికి వెండి కిరీటం బహుకరణ

కవిటి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



మండల కేంద్రంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ చింతామణి అమ్మవారికి వెండి కిరీటం బహుకరించారు. మండల కేంద్రానికి చెందిన బెందాళం మంగమ్మ, చిట్టిబాబు దంపతులు సుమారు లక్షా 50వేల రూపాయలు విలువ చేసే వెండి కిరీటాన్ని శుక్రవారం ఉదయం వేద పండితుల సమక్షంలో పూజలు నిర్వహించి శ్రీచింతామణి అమ్మవారికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మాజీ జెడ్పీటీసీ బెందాళం రమేష్, మాజీ సర్పంచ్‌లు, పాండవ చంద్రశేఖర్, ఆరంగి మధు, అగ్నికుల క్షత్రియనాయుడు పొల్లాయి లక్ష్మణమూర్తి, ప్రతినిధి పొల్లాయి కృష్ణారావు, గ్రామపెద్దలు బి.రంగారావు, పి.ఉమామహేశ్వరరావు, గొండాల భాస్కరరావు, పిన్నింటి జయరాం, చింతామణి అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మా పాఠశాలను హైస్కూల్‌గా మార్చాలి



కవిటి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మండలంలోని పెద్దకపాసుకుద్ది గ్రామస్తులు మండల విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖాధికారి ధనుంజయ మజ్జికి మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ పాఠశాలను హైస్కూల్‌గా మార్చాలని వినతిపత్రం అందించారు. గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామం పాఠశాలలో 301 మంది విద్యార్థులు చదువుతున్నారు. దీంతో పాటుగా మా గ్రామం నుంచి ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వ పాఠశాలలకు 500 మంది విద్యార్థులు వెళ్లి చదువుకుంటున్నారు. కావున అధికారులు స్పందించి మా గ్రామ పాఠశాలను హైస్కూల్‌గా మార్చాలని కోరారు. ఎంఈఓ సానుకూలంగా స్పందించి పై అధికారుల దృష్టిలో ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# మహిళా స్నేహపూర్వక గ్రామపంచాయతీగా సీతంపేట

సీతంపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త




మహిళా స్నేహపూర్వక గ్రామపంచాయతీగా సీతంపేట ఎంపిక కావడం పట్ల జిల్లా పంచాయతీ అధికారి రాంప్రసాద్ అభినందించారు. శుక్రవారం స్థానిక గ్రామ సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ స్థాయిలో అన్ని లైన్ శాఖలకు చెందిన వారు ప్రతినెల చేయవల్సిన కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా సాధికారత స్వావలంబన సాధించిన రోజే నిజమైన మహిళ స్నేహపూర్వక గ్రామపంచాయతీగా సీతంపేట వర్ధిల్లుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐడి కన్సల్టెంట్ కె.నాగరాజు, డి.ఎల్‌డిఓ యు.గోపాలకృష్ణ, ఎంపీడీఓ టి.కృష్ణారావు, ఈఓ పిఆర్‌ఎన్‌ఆర్‌డి కె.సత్యం పంచాయతీ కార్యదర్శి బి.రామకృష్ణ, సర్పంచ్ హారిక, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్పస్వామి జయంతి వేడుకలు



ఆముదాలవలస, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

అయ్యప్పస్వామి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్వామి అయ్యప్ప జన్మదినం సందర్భంగా ఆముదాలవలస అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామి ఉత్సవ విగ్రహాలకు ఆలయ అర్చకులు భాస్కర్‌శర్మ అభిషేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అయ్యప్పస్వామి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు తమ్మినేని విద్యాసాగర్, అన్నెపు సురేష్, ఎస్.మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధితో పేదలకు మేలు : సర్పంచ్ పూడి లక్ష్మణరావు

కవిటి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామస్థాయిలో ఉన్న పేద ప్రజలకు మేలు చేకూరుతుందని కవిటి మేజర్ పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం కవిటి రాజుగారి చెరువు వద్ద సుమారు 8లక్షల రూపాయల వ్యయంతో ఉపాధి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బెందాళం రమేష్, మాజీ సర్పంచ్ ఆరంగి మధు, కూటమి నేతలు బెందాళం తిరుమలరావు, హరి బెహరా, పొల్లాయి సింహాచలం, తమరాల జయరాం, కమలలోచన, బెహరా, దీపక్ బెహరా, వార్డు మెంబర్ , గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# ఆకట్టుకుంటున్న రామాయణ కథాగానం



ఆముదాలవలస, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మండలం కొత్తవలస గ్రామం కోదండ రామ ఆలయం వద్ద శ్రీరామనవమి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ నెల 6వ తేదీ ఆదివారం నుంచి ఈ ఉత్సవాలు ఆలయం వద్ద ప్రారంభమయ్యాయి. 39 సంవత్సరాలుగా ఆలయం వద్ద శ్రీరామనవమి ఉత్సవాలను కమిటీ సభ్యులు, గ్రామస్తులు, పరిసర గ్రామాల సహాయ సహకారాలతో కమిటీ వారు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద తొమ్మిది రోజులు పాటు సంపూర్ణ రామాయణ కథనాన్ని ఏర్పాటు చేశారు. తిరుపతి వాస్తవ్యురాలు హరికథా కళా ప్రపుర్ణ కుమారి సి.షన్ముఖి భాగవతారిణిచే సంపూర్ణ రామాయణం (వాల్మీకి రామయణ) కథాగానాన్ని ఆలపిస్తున్నారు. ప్రతిరోజు సాయంత్రం 7 నుంచి రాత్రి 10.30 గంటల వరకు కథాగానాన్ని ఆలపిస్తున్నారు. షన్ముఖి ఆలపిస్తున్న కథాగానం గ్రామస్తులను ఆకట్టుకుంటుంది. పిన్న వయసులోనే ముచ్చటగా కథాగానాన్ని ఆలపించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కథాగానం ఈ నెల 14వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వయోలిన్ సహకారం దూసి రమేష్ మాస్టారు అందిస్తుండగా, తబలా వాయిద్య సహకారం తిరుపతికి చెందిన టి.సుబ్రమణ్యం అందిస్తున్నారు. శ్రీరామనవమి ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఈ నెల 15వ తేదీన ఆలయం వద్ద పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

# తల్లికి కొరివి పెట్టిన కూతురు

కంచిలి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



కంచిలి మండలం చిన్నకొజ్జిరియా గ్రామంలో తల్లి చనిపోవడంతో కూతురు కొరివి పెట్టింది. గ్రామానికి చెందిన పొందల జగన్మోహిని (75) అనారోగ్యంతో చనిపోయింది. కుమారుడు శివాజీ బెంగుళూరులో కూలి పని చేస్తూ జీవిస్తున్నాడు. తల్లి మరణించడంతో కొడుకు సరైన సమయంలో రాకపోవడంతో గ్రామస్తుల సహకారంతో కూతురు అన్నీ తానై తల్లి శవానికి కొరివి పెట్టింది.

# ఇరాక్ నుంచి సొంత గ్రామానికి మృతదేహం

కవిటి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



కవిటి మండలం ఆర్.బెలగాంకు చెందిన తిప్పన భుజంగరావు గత నెల 6న మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. సుమారు 36 రోజుల తర్వాత భుజంగరావు మృతదేహం ఆర్.బెలగాం గ్రామానికి చేరుకుంది. దీంతో అతని కుటుంబ సభ్యులు భోరున విలపించడంతో గ్రామమంతా విషాదఛాయలు అలముకున్నాయి. భుజంగరావు మృతదేహం గ్రామానికి చేరుకోవడంలో విశేష కృషి చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌కు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# మాజీ సీఎం జగన్ భద్రతపై కూటమి కుట్రలు

## వైఎస్సార్ సీపీ టెక్కలి సమన్వయకర్త పేరాడ తిలక్

నందిగాం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త




మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి భద్రతపై కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ ధ్వజమెత్తారు. ఈ మేరకు టెక్కలిలో గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. దీంతో ఏదో రకంగా అల్లర్లు సృష్టించి దానిని వైఎస్సార్‌సీపీ మీద నెట్టేయాలని కూటమి నాయకులు చూస్తున్నారని మండిపడ్డారు. దీనిలో భాగంగానే రామగిరి పర్యటనలో మాజీ సీఎం వైఎస్ జగన్ భద్రతను కుదించారని దుయ్యబట్టారు. భద్రత విషయంలో ఎటువంటి తప్పిదాలు జరిగినా, దానికి పూర్తిస్థాయిలో ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. రామగిరి ఎస్సై సుధాకర్ టీడీపీ కార్యకర్తగా వ్యవహరించిన సంగతి సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటే ఆ విషయం హోంమంత్రి అనితకు తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా టీడీపీ నాయకులకు తొత్తులుగా పని చేస్తున్న కొంత మంది పోలీసుల వలన పోలీసు వ్యవస్థకు చెడ్డపేరు వస్తోందన్నారు. దీనికి తగిన మూల్యం చెల్లించుకుంటారని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా వైఫల్యం చెందడంతో నడిరోడ్డుపై ఆ కుటుంబాన్ని జగన్ పరామర్శించడానికి వెళ్లగా, దానిపై హోంమత్రి బాధ్యతారాహిత్యంగా వ్యాఖ్యలు చేయడం సరి కాదన్నారు. అలాగే ఒక మాజీ సీఎం భార్యపై నోటికి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడిన వ్యక్తిపై కేవలం నామమాత్రపు చర్యలతో వదిలేస్తున్నారని మండిపడ్డారు.

12 -4pg9Cheliff:12 -4pg9Cheliff.qxd 4/11/2025 11:56 PM Page 1



# వయసు పెరిగినా తరగని అందం కోసం..

సాధారణంగా ఎదుటివారి మొహం చూసి వాళ్ల వయసును అంచనా వేయచ్చు. అయితే అన్ని సందర్భాల్లోనూ ఇది సాధ్యం కాకపోవచ్చు. కొంత మంది వయసు పెరిగినా సరే.. నవ యవ్వనంగా కనిపిస్తుం టారు. తీరా వాళ్ల అసలు వయసేంటో తెలుసుకొని ఆశ్చర్యపోవడం మన వంతవుతుంది. చైనా బ్యూటీస్ ఇదే కోవకు చెందుతారు. వయసుతో పాటు అందమూ పెంచుకుంటూ పోతున్నా ఈ ముద్దుగుమ్మల సౌందర్య వెనుక.. ప్రాచీన కాలం నాటి సౌందర్య పద్ధతులున్నాయట! మరి, అవేంటో మనమూ తెలుసుకుందాం రండి..,. ముత్యాల్ని మనం జ్యుయలరీలో భాగంగానే చూస్తాం.. కానీ చైనా మహిళలు వీటిని సౌందర్య పోషణలో భాగం చేసుకుంటారట! చర్మాన్ని మెరిపించే గుణాలు వీటిలో ఉండడమే ఇందుకు కారణం. ముత్యాల్ని మెత్తగా పొడి చేసుకుని.. ఆ పొడిని ఫేస్‌ప్యాక్స్‌లో ఉపయో గించడం, ఫేషియర్స్‌లో భాగం చేసుకోవడం.. వంటివి చేస్తుంటారట! ఇక ఈ



పొడితో ఉండే అమైనో ఆమ్లాలు, ఖనిజాలు కొలాజెన్ ఉత్పత్తిని ప్రేరేపించి.. చర్మ కాంతిని పెంచడంలో సహకరిస్తాయి. అంతేకాదు.. చర్మానికి సాగే గుణాన్ని అందించి.. ముడతలు, గీతలు పెంచడంలో సహకరిస్తాయి. అంతేకాదు.. చర్మానికి సాగే గుణాన్ని అందించి.. ముడతలు, గీతలు ఏర్పడకుండా చేసే గుణాలూ ఈ పొడిలో పుష్కలంగా లభిస్తాయంటున్నారు నిపుణులు. అయితే మన దగ్గర కూడా కొంతమంది ముత్యపు పొడిని ఫేషియల్స్‌లో భాగంగా వాడడం చూస్తుంటాం. కానీ చైనా యువతుల మాదిరిగా ఇతర బ్యూటీ ట్రీట్‌మెంట్లలోనూ దీన్ని వాడడం వల్ల సమన్వంగా మెరిసిపోవచ్చని సౌందర్య నిపుణులు సలహా ఇస్తున్నారు.

బియ్యం కడిగిన నీటిని మనలో చాలామంది బయటపడేస్తుంటారు. కొంతమంది మాత్రం తమ సౌందర్య పోషణలో భాగం చేసుకుంటుంటారు. కానీ చైనా మహిళలు మాత్రం వీటిని సౌందర్య పోషణలో భాగంగా వాడుతుంటారట! యుక్త వయసు నుంచే వారికి ఇదో అలవాటుగా మారిపోతుందని అక్కడి సౌందర్య నిపుణులు చెబుతున్నారు. వీటితో రోజూ ముఖాన్ని శుభ్రం చేసుకోవడం, టోనర్‌గా ఉపయోగించడం.. వంటివి చేస్తుంటారట! ఈ నీళ్లు చర్మంలో పిహెచ్ స్థాయుల్ని బ్యాలన్స్ చేసి.. చర్మ రంధ్రాల్ని బిగుతుగా మార్చుతాయి. అలాగే చర్మానికి మెరుపునూ అందిస్తాయి. తద్వారా నవయవ్వనంగా కనిపించవచ్చు.

ఈ రోజుల్లో చాలామంది తమ అందాన్ని ద్విగుణీకృతం చేసుకోవడానికి కొన్ని రకాల టూల్స్‌ని ఉపయోగిస్తున్నారు. గుహషా, జేడ్ రోలర్.. అందులో కొన్ని! అయితే నిజానికి ఇవి చైనీయులు రూపొందించినవే! వాళ్లు ప్రాచీన కాలం నుంచే వీటిని తమ సౌందర్య పోషణలో భాగంగా ఉపయోగిస్తున్నారని అక్కడి నిపుణులు చెబుతున్నారు. జేడ్/క్వార్ట్జ్.. వంటి సహజసిద్ధమైన స్టోన్స్‌తో తయారయ్యే ఈ టూల్స్‌తో చార్మనికి మర్దన చేసుకోవడం వల్ల.. చర్మానికి రక్తప్రసరణ మెరుగుపడు తుంది. తద్వారా ముఖంపై మొటిమలు, మచ్చలు తొలగిపోతాయి.

## సమస్యను పెంచుకోరాదు!

వివాహబంధాన్ని పదికాలాల పాటు కాపాడు కునే బాధ్యత దంపతులిద్దరిదీ, కానీ కొందరు చిన్నచిన్న విభేదాలనూ పెద్ద సమస్యలుగా చేసుకుంటారు. వాటిని పరిష్కరించుకోవాలిగానీ పెద్దది చేసుకోకూడదు అంటున్నారు నిపుణులు. దంపతుల మధ్య ఏర్పడే చిలిపి తగాదాలు కొన్నిసార్లు పెద్దవవుతాయి. అటువంటి సంభాషణలో వచ్చే మార్పును ఇరువురిలో ఏ ఒక్కరు గుర్తించినా దాన్ని అక్కడితో ఆపేయాలి. ఎదుటివారు కొనసాగిస్తున్నా కూడా నిశ్శబ్దంగా ఉంటే చాలు. లేదంటే ఆ చిలిపి తగాదా చివరకు చిలికి చిలికి గాలివానలా మారే ప్రమాదం ఉంది. ఇది భార్యాభర్తలమధ్య తాత్కాలి కంగా దూరాన్ని పెంచుతుంది. ఏ మాట మాట్లా డితే భాగస్వామి ట్రిగ్గర్ అవుతున్నారో గుర్తించాలి. మరో సారి వాటిని మాట్లాడకుండా ఉండటానికి ఎదుటివారు ప్రయత్నిస్తే చాలు. దంప తుల మధ్య సంభాషణ నిత్యం సంతోషంగా సాగు తుంది. ఫిర్యా దులకు స్పందించొద్దు... వైవాహిక బంధంలో భార్యాభర్తల మధ్య వచ్చే కొన్ని సమస్యలకు చుట్టుపక్కలవాళ్లు కారణమవుతుంటారు. ఎదు టివారు చెప్పే ఫిర్యాదులను పరిగణలోకి తీసు కొని భాగస్వామితో కొందరు విభేదాలు పెంచు కుంటారు.

ఇరువురిమధ్య మూడో వ్యక్తికి స్థానమివ్వ కుండా ప్రతి విషయాన్ని దంపతులు మాత్రమే చర్చించు కుంటే సమస్య ఉండదు. అలాగే ఒకరిపై మరొకరికి భరోసా ఉండాలి. అప్పుడే ఇతరుల వల్ల సమస్య లోచ్చే అవకాశం తగ్గుతుంది.

**అవమానించొద్దు....** ఒకరినొకరు విమర్శించుకొని మాటలతో అవమానించకోకూడదు. దీనివల్ల ఎదుటివారి మనసు గాయపడుతుందని గుర్తు పెట్టుకోవాలి. అలాగే గతంలో జరిగిన విషయాలను చెప్పుతూ మాట్లాడే అలవాటును కూడా మానుకోవాలి.

అవతలివాళ్ల వల్ల నష్టం జరిగి ఉండొచ్చు. అలాగని జరిగినవాటిని ఏళ్లు గడుస్తున్నా మనసులో మోస్తూ ఉంటే అది మానసిక అనారోగ్యానికి దారి తీస్తుంది. అంతేకాదు.

ఈ పద్ధతిని మానుకోకపోతే భార్యాభర్తల్లో ఒకరిపై మరొకరికి ప్రతికూల భావన పెరుగుతుంది. ఇగో వద్దు.,... దంపత్తులల్లో తప్పు ఎవరిదైనా ఒకరి నొకరు క్షమించు కోవడం అలవాటు చేసుకోవాలి.

## ఆరోగ్య భాగ్యం

# పెరి ఆనల్ ట్యూబర్ క్యులోసిస్ - ఆసన క్షయ (2)

**రిస్క్ ఫ్యాక్టర్స్ :** సిఫిఫలిస్, క్లామిడియా వంటి సుఖవ్యాధులున ్నప్పుడు రేడియేషన్ థెరపీ, డయాబెటిస్, చర్మవ్యాధి, మితిమీరిన మసాలా రేడియేషన్ థిరపీ , డయాబెటిస్, చర్మవ్యాధి. మితిమీరిన మసాలా ఆహారం తీసుకోవడం, ధూమపానం, సెడెంటరీ జీవనశైలి, హైపర్లిపిడెమియా, మధ్యపానం, హెచ్ఐవి ఎయిడ్స్ ఉన్నవారు మలద్వారం వద్ద శస్త్ర చికిత్స చేయుంచుకున్నవారు, అపరిశుభ్రత, ఆల్కహోలిక్స్‌లో వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది.

**వ్యాధి నిర్ధారణ :** రక్తపరీక్షలు, మూంటాక్స్ టెస్ట్, పర్ క్యుటేనియస్ ట్రాన్స్ పెరినీయల్ సోనోగ్రఫీ, పిస్టులా గ్రామ్ ఎలీసా టెస్ట్, నీడిల్ ఆస్పిరేషన్ సైటాలజీ , కల్చర్, బయాప్సీ, ఆసిన్ ఫాస్ట్ బాసిల్లై టెస్ట్, కోలనో స్కోపీ, పిపిడి టెస్ట్ సిటిస్కాన్, హెచ్ఐవి ఆంటీబాడీటెస్ట్ ద్వార వ్యాధి నిర్ధారణ చేయవచ్చు.

**జాగ్రత్తలు -చికిత్స:** ఆసన క్షయ నిర్ధారణ, చికిత్స ద్వారా కొంత వరకు కష్టమేనని చెప్పవచ్చు. ఆసన ప్రాంతాన్ని శుభ్రంగా పొడిగా ఉంచి ఆసనపరిశుభ్రతని పాటించాలి. అధిక ఫైబర్ ఉన్న ఆహారం తీసుకోవడం, హైడ్రేట్‌గా ఉండడం ద్వారా ప్రేగు కదలికల సమయంలో ఒత్తిడిని నివారించాలి. ఏదైనా అసన అంటువ్యాధులు, గడ్డలు, ప్రేవుల వ్యాధులుంటే తగిన చికిత్స అందించాలి. సురక్షితమైన సెక్స్ ప్రాక్టీసుచేయాలి. లేకపోతే లైంగిక వ్యాధులు ఆసన ఫిస్టులాస్‌కి దారి తీయవచ్చు. ఎక్కువ సేపు కూర్చోవడం మానుకోవాలి. ఇది ఆసన ప్రాంతంపై ఒత్తిడిని పెంచుతుంది. ఫిస్టులా అభివృద్ధికి దోహదం చేస్తుంది. స్విట్జ్ స్నానం మంచిది. శారీరక పరీక్ష, ఫిస్టులా పొడిగింపు ఎంతవరకు ఉంది. స్పిరక్టర్ కండరాలు ఎలా పనిచేస్తాయి. అనిప్రోక్టోస్కోపీ ఆనల్ అల్ట్రా సౌండ్, ఆనల్ ఎండోసోనోగ్రఫీ ద్వారా కనుగొనవచ్చు. మల విసర్జన చేసేటప్పుడు ముక్కడం, టాయిలెట్ సీట్‌పై ఎక్కువ సేపు కూర్చోవద్దు. అడ్వాన్డ్ ఫ్లాప్ విధానం పాటించాలి. జీవన శైలిలో మార్పులు, అనారోగ్యాన్ని తీవ్రతరం చేసే ఆహారాలకి దూరంగా ఉండడం ముఖ్యమైనవి. స్రావాలున్నవారు ఆసనం దగ్గర ప్యాడ్ ధరించాలి. అనారోగ్యాన్ని తీవ్రతరం చేసే ఆహారాలకి దూరంగా ఉండడం అన్ని విధాలా ముఖ్యమైనది. స్పైసీ ఆయిల్ ఫుడ్ తినరాదు. సమతుల్య ఆహారం ,ఫైబర్ ఉన్నవి తినాలి. డీ హైడ్రేషన్ లేకుండా తగిన నీరు త్రాగాలి. మలబద్దకం లేకుండా చూసుకోవాలి. 6 నెలలు ఆంటి ట్యూబర్ క్యులిర్ చికిత్స తీసుకోవాలి. అవసరమైతే ఫిస్టులెక్టమీ శస్త్రచికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. ఫిస్టులా /సైనస్ మళ్లీ తిరగబెట్టకుండా తగిన పోషకాహారం తీసుకోవాలి. సరైన జాగ్రత్తలు పాటించడమే అన్ని విధాలా మంచిది చీము, మ్యూకస్‌స్రావాలు చేరకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి ్స ఉంటుంది.

**చికిత్స : కాల్కేరియాఫ్లోర్ :** వీరి ఆసనం దగ్గర దురద, నొప్పిగా ఉండడం వల్ల రాత్రి మెలకువ రావడం, ఆసనంలో పుండ్లు, ఫిస్టులా ఏర్పడడం. ఫిషర్స్ ఏర్పడడం, మలబద్ధకం, నడునొప్పి, పొత్తికడుపు ఉబ్బరం వంటి లక్షణాలున్న వారికిది మంచి మందు .

**కాల్కేరియా సల్ఫ్ :** నీళ్ల విరేచనాలు, ఫిస్టులా ఆసనం ప్రక్కనే ఏర్పడడం, చీము,రక్తం జీరతో స్రావాలు వచ్చేవారికి, జ్వరం, దగ్గు ఉన్నవారికిది మంచి మందు.

**గ్రాఫైటిస్ :** వీరి ఆసనంలోని జిగురు పొరలు ఆర్చుకొని పోవడం వల్ల మలబద్దకం ఉండి కత్తితో చీల్చినట్టు బాధతో, విపరీతమైన దుర, నొపి ్పతో ఆసనంలో పక్కన పుండ్లు వారికిది మంచి మందు.



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**సైలీషియా :** వీరిలో మలవిసర్జన సక్రమంగా కాదు. ఆసనంలో పుండ్లు ఫిస్టులా, మొలలు, ఆకలి తక్కువుగా ఉండడం, గజ్జలో మాంస గ్రంథుల వాపు, అజీర్ణం, దాహం ఎక్కువుగా ఉండేవారికిది మంచి మందు.

**హైపార్ సల్ఫ్ :** చీము, రక్తం దుర్వాసనతో స్రావాలు వచ్చేవారికి, తరచు జలుబు, జ్వరం ఉంది బరువు తగ్గేవారికిది మంచి మందు. ఇవేగాక వ్యాధి లక్షణ ాల్ని బట్టి (సియోనియా, కాష్టికం, హైడ్రాస్టీసిస్, కాల్కేరియా ఫాస్, కాలీ అయోడ్ మందుల్ని వైద్యపర్యవేక్షణలో వాడుకోవాల్సి ఉంటుంది.

# ద్రాక్షలో రకాలు

మార్కెట్లో ద్రాక్ష పండ్ల సీజన్ నడుస్తున్నది. ఎవరైనా ఈ పండ్లను ఇష్టంగా తింటారు. మన దగ్గర ఆకుపచ్చ, నల్ల ద్రాక్ష రెండు రకాలు లభిస్తాయి. అయితే ద్రాక్ష పండ్లలో వేటి రుచి వాటిదే. నల్లద్రాక్షలో యాంటి ఆక్సిడెంట్లు పుష్కలం. ముఖ్యంగా రెస్‌వెరట్రాల్ అనే యాంటి ఆక్సిడెంట్‌కు ఇవి గనులు. ఇది యాంటి ఇన్‌ఫ్లమేటరీ, క్యాన్సర్‌వ్యతిరేక ప్రభావాలను కలిగి ఉంటుంది. నల్లద్రాక్షలో ఫైబర్, విటమిన్ సి, కె ఎక్కువగా ఉంటాయి. సహజ చక్కెర అయిన ఫ్రక్టోజ్ కూడా ఉంటుంది. వీటిలో పుష్కలంగా ఉండే యాంటి ఆక్సిడెంట్లు మన శరీర కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి. డయాబెటిస్, అల్జీమర్స్, గుండె జబ్బులు, పార్కిన్సన్ తదితర వ్యాధుల ముప్పును తగ్గిస్తాయి. గుండె, మెదడుకు రక్షణగా ఒక పొరను రెస్‌వెరట్రాల్ ఏర్పరుస్తుంది. నల్ల, ద్రాక్ష తొక్కలో ఉండే రెస్‌వెరట్రాల్‌కు వయసు మీద పడటాన్ని తగ్గించే లక్షణాలు ఉంటాయని పరిశోధకులు



చెబుతున్నారు. ఇక విరివిగా కనిపించే ఆకుపచ్చ ద్రాక్షలో విటమిన్ కె, పొటాషియం, ఫైబర్ పుష్కలం. యాంటి ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. వీటిలోనూ యాంటి ఇన్‌ఫ్లమేటరీ, యాంటి కాన్సర్ లక్షణాలు ఉంటాయి. ఆకుపచ్చ ద్రాక్షలో ఉండే గ్లూకోజ్, ఫ్రక్టోజ్ అనే కార్బోహైడ్రేట్లు శరీరానికి శక్తిని ఇస్తాయి. తొక్కలో ఉండే రెస్‌వెరట్రాల్ శరీర జీవక్రియలను మెరుగుపరుస్తుంది. ఓ అధ్యయనం ప్రకారం ఆకుపచ్చ ద్రాక్షలు బరువును ఆరోగ్యకరంగా ఉంచడంలో దోహదపడతాయి. అధిక రక్తపోటు నిర్వహణలోనూ సమర్థంగా పనిచేస్తాయని నిపుణుల మాట. ద్రాక్షలు నల్లవైనా, ఆకుపచ్చవైనా రెండూ విటమన్లు, మినరల్స్, ఇతర పోషకాలకు గనులే. ఆరోగ్య అందించేవే.

# డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా పార్యానగర్, నల్లవల్లి గ్రామాల్లో కదిలిన ప్రజానీకం

### - ఎంఎస్‌డబ్ల్యూ భూసేకరణకు వ్యతిరేకంగా 1187 మంది వినతి పత్రాలు



డంపింగ్ నిర్మాణానికి వ్యతిరేకంగా వినతిపత్రాలు సమర్పించిన గ్రామస్తులు

**మెదక్ (గుమ్మడిదల) ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం ప్యారానగర్ గ్రామంలో గుర్తించబడిన 152 ఎకరాల ప్రభుత్వ భూమిని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయదలచిన సాలిడ్ వేస్టు మేనేజ్మెంట్‌కు బదలాయింపు చేయడాన్ని నల్లవల్లి, ప్యారానగర్ గ్రామస్థులు స్వచ్ఛందంగా వ్యతిరేకతను తెలుపడానికి గుమ్మడిదల మండల తహశీల్దార్‌కు వ్యతిరేకంగా వినతి పత్రాలను సమర్పించడానికి భారీ సంఖ్యలో ప్రజలు మండల కేంద్రానికి శుక్రవారం చేరుకున్నారు. ముందుగానే పరిస్థితిని తెలుసుకొని ఆర్డీవో తహశీల్దార్ కార్యాలయానికి చేరుకోగా జిల్లా అదనపు ఎస్పీ సంజీవరావు, డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ, గుమ్మడిదల, జిన్నారం, ఎఎస్‌లు భారీ బలగాలతో మండల కేంద్రానికి చేరుకొని మండల కార్యాలయాన్ని తమ ఆధీనంలో ఉంచుకొని పరిస్థితులను చక్కబెట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించారు. గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామ పంచాయతీ ప్యారా నగర్ గ్రామంలోని భూమి బదలాయింపును సాలిడ్ వేస్టు మేనేజ్మెంట్ ఏర్పాటుకు చేయడాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానాలు శుక్రవారం ఒక్క రోజే 1187 వ్యతిరేక వినతి పత్రాలు తహశీల్దార్ కార్యాలయంలో సమర్పించారు. చుట్టుపక్కల ఉన్న అన్ని గ్రామ పంచాయతీలు గుమ్మడిదల్ల, కొత్తపల్లి, మంబాపూర్, కొంతపల్లి, దోమడుగు, అన్నారం, వరన్న గూడెం, కానుకుంట, వీరారెడ్డిపల్లి, రామిరెడ్డి బావి, నాగిరెడ్డి గూడెం, అనంతారం, నల్లవల్లి ఆమ్లెట్ గ్రామం ప్యారానగర్, కొత్తపల్లి ఆమ్లెట్ గ్రామం లక్ష్మాపూర్ గ్రామ పంచాయతీలు సాలిడ్ వేస్టు మెనేజ్మెంట్‌కు వ్యతిరేకంగా తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు చిమ్ముల జైపాల్ రెడ్డి, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, తాజా మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్‌లు మాట్లాడుతూ మున్సిపల్ సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్ ఏర్పాటుకు ముందస్తుగా 2006 నాటి పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ అనుమతులు తీసుకోవాల్సి ఉండగా, ఎటువంటి అనుమతులు తీసుకోబడలేదని, రెవెన్యూ రికార్డుల ప్రకారం ప్యారానగర్ మ్యాప్ ప్రకారం బిలా దాక్ష భూములు లేవని, ఇటీవల కాలంలో అటవి భూములను ఆక్రమించికొని రెవెన్యూ రికార్డులు తమకు అనుకూలంగా సృష్టించుకున్నారని, ప్రతిపాదిత పాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్ అటవీ భూమిలో ఉందన్నారు. అటవీ ప్రాంతాన్ని కాలుష్యం చేయకుండా అటవీ ప్రాంతం అనేక రకాల జీవరాశులకు సహజ నివాసంగా ఉందని, ఈ 152 ఎకరాల మొత్తం భూమి నర్సాపూర్ రాయరావు చెరువు, కొండాపూర్ ఊర చెరువు, ఇతర గ్రామాల చెరువులకు పరివాహక ప్రాంతంగా ఉన్నదని, నీటి పారుదల శాఖ వారిచేత గుర్తించడం జరిగిందని, చెరువు కాలుష్యం వల్ల మత్స్య సంపద పూర్తిగా అంతరించి పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ చేరువులపై ఆధారపడిన మత్స్యకారుల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని,

ఈ చెరువు నీటి సరఫరా ద్వారా వివిధ రకాల కూరగాయలు, చిరుధాన్యాలు, తృణ దాన్యాలు, వరి పంటలు పండుతాయని, అలాగే పశువులు, మేకలు, గొర్రెల పెంపకం కూడా ప్రధానంగా ఆధార పడి ఉందన్నారు. అందువల్ల వేస్టు మేనేజ్‌మెంట్ ఏర్పాటు వలన చెరువులు, కుంటలు కలుషిత మయ్యే ప్రమాదం ఉందన్నారు.



# వైద్య వృత్తిని నైతిక విలువలతో నిర్వహించాలి

### కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ పివి.నందకుమార్ రెడ్డి

**సికింద్రాబాద్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** పవిత్రమైన వైద్య వృత్తిని నైతిక విలువలతో నిర్వహించాలని కాలోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ పివి.నందకుమార్ రెడ్డి అన్నారు. గాంధీ మెడికల్ కాలేజ్ 2019 బ్యాచ్ గ్రాడ్యుయేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ పివి.నందకుమార్ రెడ్డి హాజరయ్యారు. పలు విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్‌తో పాటు ఎంబిబిఎస్ పూర్తి చేసిన 2019 బ్యాచ్ వైద్య విద్యార్థులకు డాక్టర్ పట్టాలను అందజేసి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులు ఎంతో నమ్మకంతో వైద్యుల వద్దకు వస్తారని, వారితో ప్రేమగా వ్యవహరించాలని, ఆప్యాయంగా మాట్లాడాలని సూచించారు. 1973 బ్యాచ్‌లో గాంధీ మెడికల్ కాలేజీలో తాను కూడా చదువుకున్నానని, ఈరోజు వైస్ ఛాన్స్‌లర్ హోదాలో ముఖ్య అతిథిగా పాల్గొనడం ఆనందంగా ఉన్నదని అన్నారు. వైద్య విద్యార్థులు పరిశోధన చేయడానికి ముందుకు వస్తే తమ యూనివర్సిటీ ద్వారా వారికి తగిన నిధులను అందించి ప్రోత్స హిస్తామన్నారు. హైదరాబాద్‌లో ఉన్న హెల్త్ యూనివర్సిటీ బ్రాంచు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. డిఎంఈ డాక్టర్ ఎ.నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకమైన గాంధీ మెడికల్ కళాశాల ఖ్యాతిని నూతన డాక్టర్లు మరింత పెంచే విధంగా నడుచుకోవాలని సూచించారు. వైద్య విద్య అభ్యసిస్తున్న వారికి గతంతో పోలిస్తే ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నదన్నారు. దానిని ఉపయోగించుకుని మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఆదిలాబాద్ జిల్లా, బోధ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వైద్యరంగం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. మారుమూల అటవీ ప్రాంతమైన ఆదిలాబాద్ ప్రజలు వైద్యం కోసం పట్టణానికి రావాల్సి వచ్చేదని అన్నారు. 33 జిల్లాలలో 33 వైద్య కళాశాలలు ఏర్పాటు చేసిన కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా కరోనా రెండు దశల్లో గాంధీ ఆసుపత్రిలో లక్షలాదిమందికి వైద్యం అందించి పునర్జన్మ ప్రసాదించారని, అందుకు పనిచేసిన వైద్యులు సిబ్బందిని అభినందిస్తున్నామని అన్నారు. గాంధీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే. ఇందిరా మాట్లాడుతూ 2019 బ్యాచ్ ఎంబిబిఎస్ పూర్తి చేసుకున్న 245 మంది విద్యార్థుల్లో 97 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ ద్వారా తమ కళాశాలకు చెందిన డాక్టర్ దుర్గం కావ్య గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయమన్నారు. గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిహెచ్.ఎన్. రాజకుమారి మాట్లాడుతూ వైద్యరంగంలో వస్తున్న తాజా మార్పులను నూతన డాక్టర్లు ఎప్పటికప్పుడు తెలుసుకో వాలన్నారు. ఈ రంగంలో సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. గాంధీ వైద్య కళాశాల ప్రతిష్టను మరింత చేసే విధంగా వైద్య సేవ అందించాలని ఆమె సూచించారు. అనంతరం నూతన డాక్టర్ల చేత ఆమె ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల హెచ్ఒడిలు డాక్టర్ బి వాల్యా, డాక్టర్ రాజారామ్,

డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ మురళీధర్, గాంధీ అలుమ్ని అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ లింగమూర్తి ఎంపిహెచ్ ఈఓ వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పరమాత్ముని ఆరాధించి మోక్షమొందాలి!

### కాషాయంతో కళ కళ లాడిన శుకబ్రహ్మాశ్రమం

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 11 ప్రభాతవార్త** అనంతమైన పరమాత్ముని ఆరాధించి మోక్షం వెుుందాలని శ్రీనివాస మంగాపురంలోని వశిష్టాశ్రమాధిపతి స్వస్వరూపానందగిరి స్వామి పిలుపు నిచ్చారు. తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్న జీవనది స్వర్ణముఖి వడ్డున వెలసిన శ్రీ శుకబ్రహ్మాశ్రమంలో బుధవారం ఆశ్రమ 75వ వార్షికోత్స వం ఆశ్రమ వ్యవస్థాపకులు విద్యాప్రకాశానందస్వామి 112వ జన్మదిన వేడుకలు, 27వ ఆరాధనోత్స వాలకు దేశ నలు మూలల నుంచి మఠాధి పతులు, పీఠాధిపతులు కదలి వచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి ఆశ్రమం వరకు కాషాయంతో శ్రీకాళహస్తి దివ్యక్షేత్రం కళ కళ లాడింది. ఆశ్రమ పీఠాధిపతి సంపూర్ణానందగిరి స్వామి పర్యవేక్షణలో ఆరాధనోత్స వాల కార్యక్రమాలు సాగుతున్నాయి. ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్స వాలకు విస్తృత స్థాయి ఏర్పాట్లు చేసినట్లు పీఠాధిపతి వివరించారు. శ్రీకాళహస్తిలోని శుకబ్రహ్మాశ్రమం వద్ద విచ్చేసినపీఠాధిపతులు, మఠాధిపతులు, రాజకీయ నాయకులు, భక్తులకు ఆశ్రమంలో ఇటీవలే బాధ్యతలు అప్పగించిన విద్యాస్వరూపా నందగిరి స్వామి సాదరంగా స్వాగతం పలికారు. కాషాయం కండువాలతో సత్కరించారు. ఇక్కడి కార్యక్రమాలకు దేశ నలుమూలల నుంచి పాతికమంది పీఠాధిపతులు హాజరయ్యారు. వారికి విద్యాస్వరూపానందగిరి స్వామి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాప్రకాశానందగిరి స్వామి లేకుండా పాతికేళ్లుగా ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గీతా మకరందం ప్రపంచానికి అందించి పండిత పామరులను తన ప్రసంగాలతో ఆకట్టుకున్న విద్యాప్రకాశానందగిరి స్వామి ఆశయసాధనకు కృషి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆశ్రమం బాధ్యతను పరిపూర్ణానందగిరి స్వామి పర్యవే క్షిస్తున్నారని వివరించారు. శుకబ్రహ్మ శ్రమంలో నిర్వహిస్తున్న వార్షికోత్స వాలకు దేశ నలుమూలల నుంచి పాతికమంది పీఠాధిపతులు హాజర య్యారు. వారికి యతి పూజలు నిర్వహించారు. కాళ్ళు కడిగి సంప్రదాయం మేరకు పాదసేవ చేసారు. తరువాత వారి నుంచి ఆశీర్వదాలు అందుకున్నారు.

ఈ పూజలను ఆర్‌డిఓ కె యస్ రామారావు సతీసమేతంగా నిర్వహించారు. పీఠాధిపతి సంపూర్ణానందగిరి స్వామి వ్యాఖ్యాతగా పాదపూజలు జరిగాయి. పాద పూజలు జరిపారు. ఆశ్రమం అతిధులతో కళ కళ లాడింది. వారికి ఎలాంటి లోటు రాకుండా సేవకులు సేవలందించారు. బోజన వసతులు, బస వసతులను చక్కగా ఏర్పాటు చేసారు. మొదటి రోజు కార్యక్రమాల్లో భాగంగా ఆశ్రమ వ్యవస్థాపకులు పాలరాతి విగ్రహానికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

# టిటిడి ఎస్వీ గోశాలపై దుష్ప్రచారం!



### ఆ గోశాల తిరుపతిలో కాదని టిటిడి ప్రకటన

**తిరుమల,ఏప్రిల్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం తిరుపతిలో నిర్వహిస్తున్న ఎస్వీ గోశాలలో వందలాది ఆవులు మృతిచెందాయని వైసిపి నేత, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన ఆరోపణలు వాస్తవం కాదని, గోశాలలో ఆవులు ఆరోగ్యంగానే ఉన్నాయని టిటిడి ప్రకటించింది. కొంతమంది సామాజిక మాధ్యమాల్లో కావాలనే పనిగట్టుకుని టిటిడిపై. కూటమి ప్రభుత్వ పాలనపై వదంతులు సృష్టిస్తున్నారని టిటిడి ప్రకటించింది. మృతి చెందిన ఆవుల ఫోటోలు టిటిడి గోశాలకు చెందినవి కాదని స్పష్టం చేసింది. కొందరు కావాలనే వేరే ఎక్కడో చనిపోయిన గోవుల ఫోటోలను టిటిడి గోశాలకు చెందిన గోవులంటూ ప్రచారం చేయడం భక్తుల మనోభావాలు దెబ్బతీయడమేనన్నారు. దీన్ని టిటిడి తీవ్రంగా ఖండించింది. ఇలాంటి వదంతులు నమ్మొద్దని అధికారిక ప్రకటన శుక్రవారం విడుదల చేసింది. తిరుపతికి చెందిన వైసిపి నేత, మాజీ ఎంఎల్ఎ ,మాజీ టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తిరుపతిలోని ఎస్వీ గోశాలలో 3నెలల్లో వంద గోవులు మృతి చెందాయని చెప్పడం వాస్తవమెంద అనేది ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. వందకుపైగా ఆవులు మృతి చెందినా దాచిపెట్టారని ఆరోపించారు. అత్యంత పవిత్రంగా కొనసాగుతున్న ఎస్వీ గోశాలలో పరిస్థితి దారుణంగా తయారైందని మండిపడ్డారు. మా పాలకమండలి పాలనలో దాతల ద్వారా ఇతర రాష్ట్రాల నుండి దాదాపు 550 గోవులను తీసుకురావడం జరిగిందన్నారు. ఆ ఆవులు ఇచ్చే 15వేల లీటర్ల పాలను నిత్యం స్వామివారి అన్నప్రసాదం కోసం వినియోగించామని తెలిపారు. ఇప్పుడు పాలు కూడా 5వేల లీటర్లు తిరుమలకు రావడం లేదని మరో సంచలన వ్యాఖ్యలు చేశారు. మరీ దీనిపై టిటిడి అధికారులు చర్యలకు సిద్దమవుతున్నారనేది సమాచారం. టిటిడి మాజీఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దుష్ప్రచారం పై టిటిడి బోర్డు సభ్యుడు, బిజెపి నేత భానుప్రకాశ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడటం తగదన్నారు. అబద్దపు ఆరోపణలు చేయడంకాదని, గోశాల పరిశీలనకు రావాలని కరుణాకర్‌రెడ్డికి భానుప్రకాశ్‌రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం మీడియాప్రతినిధుల సమక్షంలో సవాల్ విసిరారు.

# 'షష్టి పూర్తి' చూడండి.. రవితేజ

నటకిరీటి డా.రాజేంద్రప్రసాద్, జాతీయ ఉత్తమ నటి అర్చన కాంబినేషన్‌లో రూపేష్, ఆకాంక్ష సింగ్ హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం షష్టి పూర్తి. పవన్ ప్రభ దర్శకత్వంలో మా ఆయి ప్రొడక్షన్స్ పతాకంపై రూపేష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మేస్ట్రో ఇళయరాజా ఈ చిత్రానికి సంగీత దర్శకుడు. ఇందులో తొలిపాటను ఆస్కార్ విన్నర్ కీరవాణి రచించగా ఇటీవల విడుదల చేశారు. సంచలన సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ విడుదల చేసిన ఈ పాటకు అద్భుతమైన రెస్పాన్స్ లభించింది. రెండో పాటను మాస్ మహారాజా రవితేజ ఆవిష్కరించి, యూనిట్‌కి బెస్ట్ విషెస్ చెప్పారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ, మా రాజేంద్రప్రసాద్ అన్నయ్య షష్టి పూర్తి చూడండి..



డెఫినెట్‌గా బావుంటుంది. మంచి ఫీల్ గుడ్ సినిమా అవుతుందనిపిస్తోంది. దర్శక నిర్మాతలకు, ఆర్టిస్టులకు అందరికీ ఆల్ ది బెస్ట్ అని చెప్పారు.

ఇరు కనులు కనులు కలిసి మురిసె మొదటి చూపులో
తొలి పిలుపు తగిలి మెరుపు
మెరిసే మనసు నింగిలో

అంటూ రెహమాన్ రాసిన ఈ పాటను ఎస్పీ చరణ్, విభావరి ఆలపించారు. ఆ విశేషాలను దర్శకుడు పవన్ ప్రభ తెలియజేస్తూ సినిమాలో చాలా అందమైన యుగళ గీతం ఇది. ఇళయరాజా బాణీ ఇవ్వగానే నాకు సాగర సంగమంలో మౌనమేలనోయి పాటలాంటి గొప్ప పాట అవుతుందనే అనుభూతి కలిగింది. ఈ ట్యూన్‌కి రెహమాన్ శరవేగంతో సాహిత్యం సమకూర్చారు. ఇళయరాజా ఒక్క కరక్షన్ కూడా చెప్పకుండా ఓకే చెప్పేశారు. ఎస్పీ చరణ్, విభావరితో ఈ పాట పాడించారు. అసలు ట్యూన్ వినగానే నాదీ, రూపేష్ మొహాలు వెలిగిపోయాయి. ఇక మొత్తం పాట రికార్డు అయ్యాక మా మొహాల్లో వెన్నెల కురిసినంత ఆనందం. అసలు ఈ పాట రికార్డింగ్ కూడా చాలా లవ్లీగా, లైవ్లీగా జరిగింది. సింగర్స్ ఎవరిదారిన వాళ్ళు వచ్చి పాడి వెళ్లిపోకుండా ఇద్దరూ పక్క పక్కన నిలబడి ఓ ఫీల్‌తో ఈ డ్యూయట్‌ని ఆలపించారు. కథలో సమ్మిళితమైన ఈ పాట, ఈ సినిమాకే కొత్త అందాన్ని, అనుభూతిని తీసుకొచ్చింది. ఈ పాట చిత్రీకరణని రాజమండ్రిలో ఈశ్వర్ నృత్య దర్శకత్వంలో తీశాం. మంచి ఎండల్లో అందరూ కష్టపడి, ఇష్టపడి ఈ పాట బాగా రావడానికి సహకరించారు. ముఖ్యంగా మా ఛాయాగ్రాహకుడు రామ్ రెడ్డి. మామూలుగానే గోదావరి అందంగా ఉంటుంది. ఇక తోట తరణి కళా దర్శకత్వ నైపుణ్యం వల్ల ఈ పాటలో గోదావరి రెట్టింపు అందంతో కనిపిస్తుంది. మా హీరో హీరోయిన్లు రూపేష్,ఆకాంక్ష సింగ్‌లపై ఈ పాటను చిత్రీకరించాం" అన్నారు. రాజేంద్ర ప్రసాద్, అర్చన, రూపేష్, ఆకాంక్షా సింగ్, కాంతార ఫేమ్ అచ్యుత్ కుమార్, సంజయ్ స్వరూప్, తెనాలి శకుంతల, ఆనంద చక్రపాణి, రాజ్ తిరందాసు, మురళీధర్ గౌడ్, చలాకి చంటి, బలగం సంజయ్, అనుపమ స్వాతి, రుహీనా, అనిల్, కెపె పాల్ రాము, మహి రెడ్డి, శ్వేతా, లత, ప్రవీణ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, అంబరీష్ అప్పాజీ ఇందులో ప్రధాన తారాగణం. షష్టిపూర్తి చిత్రానికి కాస్ట్యూమ్ డిజైనర్: అయేషా మరియం, పబ్లిసిటీ డిజైనర్: అనిల్ భాను, పీఆర్వో: పులగం చిన్నారాయణ, మార్కెటింగ్: టాక్ స్కూప్.

# 'సోదరా' ట్రైలర్ రిలీజ్

వైవిధ్యమైన సినిమాలు, ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే సినిమాల్లో నటిస్తూ హీరోగా తనకంటూ ప్రేక్షకుల్లో ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న కథానాయకుడు సంపూర్ణేష్ బాబు.. ఈ సారి అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో, అన్నదమ్ముల అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న సోదరా సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రంలో సంపూర్ణేష్ బాబుతో పాటు సంజోష్ కూడా ముఖ్యపాత్రలో నటిస్తున్నాడు. సంపూర్ణేష్ బాబు, సంజోష్, ప్రాచీబంసాల్, ఆరతి గుప్తా హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం సోదరా. మోహన్ మేనంపల్లి దర్శకుడు. చిత్రీకరణ పూర్తిచేసుకుని, నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటోన్న ఈ చిత్రం ఏప్రిల్ 25న ఈ వేసవిలో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికి థియేటర్స్‌ల్లో విడుదల కాబోతుంది. కాగా ఈ చిత్రం ట్రైలర్ విడుదల కార్యక్రమం గురువారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ చిత్రం ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు సాయి రాజేష్, కల్ట్ నిర్మాత ఎస్‌కేఎన్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేసి విడుదల చేశారు. ఈ సందర్భంగా సాయి రాజేష్ మాట్లాడుతూ, ఎస్‌కేఎన్ స్పీచ్ విన్న తరువాత ఎమోషన్ అయ్యాను. ఎస్‌కేఎన్ మంచి మనసు నాకు తెలుసు. ఈ సినిమాను ఎంకరైజ్ చేయడానికి తాను ఓ షోను ఏర్పాటు చేస్తానని చెప్పడం నిజంగా గొప్ప విషయం. ఈ సినిమా అందరికి మంచి విజయం అందించాలి. నాకు సంపూ ఉన్న అనుబంధం ప్రత్యేకమైనది. సంపూతో నేను సినిమా తీసి 13 ఏళ్లు అయ్యింది. హృదయ కాలేయం సూపర్‌హిట్ తరువాత సంపూ నన్ను ఆర్థికంగా చాలా ఆదుకున్నాడు.నాకు ఓ కారు, ఇల్లును తాను పెద్ద మొత్తంలో అడ్వాన్స్ కట్టి ఇప్పించాడు. నాకు సంపూ ఎప్పుడూ తోడుగా ఉన్నాడు. సినిమా ఎన్నో మ్యాజిక్కులు చేస్తుంది. సంపూను చూస్తే ఎంతో గర్వంగా అనిపిస్తుంది. తాను సంపాదించుకున్న డబ్బులో అందరికి సహాయం చేస్తుంటాడు. సంపూ నా దృష్టిలో స్టార్. ఏ రోజుకైనా మా ఇద్దరం ఒకరికొకరం ఉంటాం. ఈ సినిమా సంపూ కెరీర్‌లో మంచి విజయం సాధించాలి అన్నారు. ఎస్‌కేఎన్ మాట్లాడుతూ, చిన్న సినిమాను ప్రమోషన్ చేయడానికి వచ్చిన మీడియాకు థ్యాంక్స్. నాకు సంపూ అంటే చాలా ఇష్టం. అందుకే ఈ ఫంక్షన్‌కు వచ్చాను. సంపూకు సాయిరాజేష్ అంటే చాలా ఇష్టం. అందరూ చేస్తున్న ప్రయత్నం విజయవంతం కావాలి అన్నారు. బాబు మోహన్ మాట్లాడుతూ, ఈ సినిమాను ఓ పిక్నిక్‌లా చేశాం. మంచి కుటుంబ అనుబంధాలతో ఈ సినిమా ఉంటుంది. అందరూ తప్పకుండా చూడాల్సిన సినిమా ఇది. చక్కని ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ఇది. ఈ సినిమాను అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను. నేను ఇంతకు ముందు ఎన్ని పాత్రలు చేసినా, అన్ని కామెడీ పాత్రలు ఒకదానికొకటి సంబంధం ఉండదు. సోదరాలో కూడా నా పాత్ర ఏడిపిస్తుంది. అందరి హృదయాలకు హత్తుకుంటుంది. చక్కని, కథ, కథనాలతో, మంచి నటులతో చేసిన సినిమా చూసి అందరూ ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ, ఈ వేడుక చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది. నన్ను ఈ స్థాయిలో నిలబెట్టిన సాయి రాజేష్ ఈ వేడుకకు రావడం హ్యాపీగా ఉంది. అప్‌డేట్ అయిన తమ్ముడు, అమాయకుడైన అన్న మధ్య జరిగే స్వచ్ఛమైన కథ సోదరా. ఇప్పటి వరకు ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది. ఇది నేను రియల్‌లైఫ్‌లో ఎలా ఉంటానో అలాంటి పాత్ర ఇది. అందరూ ఈ సినిమాను ఆదరించి మా అందరికి మంచి విజయమందిస్తారని కోరుకుంటున్నాను అన్నారు. హీరో సంజోష్ మాట్లాడుతూ, ఓ సినిమా కష్టపడి తీసిన సినిమాకు ఎస్‌కేఎన్, సాయి రాజేష్ సపోర్ట్ చేయడం ఎంతో హ్యాపీ. పల్లెటూరికి వెళ్లి ఓ కుటుంబంలో ఇద్దరు అన్నదమ్ములను కలిసి వచ్చిన ఫీలింగ్ కలుగుతుంది. అన్నదమ్ముల బంధం విలువ చెప్పేసినిమా ఇది. తప్పకుండా అందరికి నచ్చుతుంది. బాబు మోహన్ లాంటి సీనియర్ నటుడుతో పనిచేయడం ఎంతో మంచి ఎక్స్‌పీరియన్స్. కథతో స్టార్‌లను క్రియేట్ చేస్తుంటాడు సాయిరాజేష్. ఆ స్టార్ సంపూ. ఆయనతో పనిచేయడం ఎంతో హ్యాపీగా ఉంది. భవిష్యత్‌లో కూడా సంపూ అన్నతో పనిచేయాలని వుంది.




# గ్రాండ్ స్కేల్‌లో 'ఓదెల 2' నిర్మించాం..

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ఓదెల 2లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్‌లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్ ఇది. సంపత్ నంది సూపర్ విజన్‌లో అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. తమన్నా నాగ సాధువుగా, మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రలో కనిపించనున్నారు. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహా ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా టీజర్ ట్రైలర్ అంచనాలని నెక్స్ లెవెల్‌కి తీసుకెళ్ళింది. ఈ వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌లలో ఒకటిగా ఏప్రిల్ 17న ఓదెల2 థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత డి మధు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**ఓదెల 2 ప్రాజెక్ట్ ఎలా మొదలైయింది?** ఓదెల ఫస్ట్ పార్ట్ నేను సంపత్ నందిగారికి తెలియకుండానే చూశాను. చూసి చాలా ఎక్సైట్ అయ్యాను. అనుకోకుండా సంపత్ నందిగారే ఓదెల2 కథని నాతో చెప్పడం జరిగింది. నాకు కంటెంట్ చాలా నచ్చింది. అలా ప్రాజెక్టు మొదలైంది.

**మీరు సినిమాల్లోకి రావడానికి స్ఫూర్తి?** నాకు చిన్నప్పటి నుంచి సినిమా లంటే ఫ్యాషన్ ఉంది. కమర్షియల్‌గా కాకుండా సినిమాపై పాషన్ తోనే ఇండస్ట్రీలోకి వచ్చాను.

**సంపత్ నందితో మీ కొలాబరేషన్ ఎలా ఉంది?** సంపత్ నందితో నాకు మంచి వేవ్ లెంత్ కుదిరింది. భవిష్యత్తులో ఆయనతో మరిన్ని ప్రాజెక్ట్స్ చేయాలని ఉంది. ఒక మంచి ప్రాజెక్టు రావాలంటే ఒక మంచి అండర్ స్టాండింగ్ ఉండాలి. అలాంటి అండర్ స్టాండింగ్ నాకు సంపత్ నందిగారికి మధ్య ఉంది.


నిర్మాత డి మధు

**తమన్నా క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?** తమన్నా అద్భుతమైన పెర్ఫార్మన్స్ ఇచ్చారు. ఫస్ట్ లుక్ తోనే ఆ క్యారెక్టర్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఈ కథ విషయంలో తమన్నా చాలా ఎక్సైట్ అయ్యారు. చాలా హార్డ్ వర్క్ చేశారు. ఏప్రిల్ మే ఎండల్లో చెప్పులు లేకుండా షూటింగ్ చేశారు. కరెక్ట్ టైంలో కరెక్ట్ కథ ఆమె దగ్గరకు వెళ్లిందని నేను నమ్ముతున్నాను.

**ప్రమోషనన్స్‌ని చాలా డిఫరెంట్ ప్లాన్ చేయడానికి కారణం?** నాకు మొదటి నుంచి ఏదైనా వెరైటీగా చేయాలని ఉంటుంది. కాశీలో ఈ సినిమాని లాంచ్ చేశాం. అలాగే మహా కుంభమేళాలో టీజర్‌ని లాంచ్ చేసాం. చాలామంది అది రిస్క్‌తో కూడుకున్న వర్క్ ఏమో అనుకున్నారు. అయితే ఎక్కడైతే రిస్క్ ఉంటుందో అక్కడే సక్సెస్ ఉంటుందని ఉంటుందని నా అభిప్రాయం. నేను సినిమాలపై పాషన్‌తో ఇండస్ట్రీలోకి వచ్చాను. మంచి కథలు కంటెంట్ ఉన్న సినిమాలను సెలెక్టెడ్‌గా చేయాలనేదే నా ప్రయత్నం.

**మీరు కథ వైపు నుంచి ఏవైనా సజెషన్స్ ఇస్తారా?** కచ్చితంగా కథ గురించి మాట్లాడుకుంటాం. చాలా డిస్కషన్స్ జరుగుతాయి. అలాంటిడిస్కషన్ జరిగాయి కాబట్టే ఈ సినిమా అంతా గ్రాండ్‌గా వచ్చింది. తప్పకుండా నేను సెట్స్‌కి వెళ్తాను. సినిమా అవుట్ పుట్ విషయంలో ఎక్కడ రాజీపడకుండా సినిమాని గ్రాండ్ స్కేల్‌లో నిర్మించడం జరిగింది.

**సూపర్ నేచురల్ పవర్స్ ఉన్నాయని మీరు నమ్ముతారా?** నమ్మాము కాబట్టే సినిమా తీశాం( నవ్వుతూ) ఈ సినిమా కథ లాజికల్‌గా ఉంటుంది. ప్రతి దానికి ఒక ఆధారంతోనే చూపించడం జరిగింది. ఇందులో చాలా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉన్నాయి. అవన్నీ కూడా ఆడియన్స్‌ని చాలా సర్ప్రైజ్ చేస్తాయి.

**మ్యూజిక్ గురించి?** అజినీస్ లోక్నాథ్ ఈ జోనర్‌కి పర్ఫెక్ట్ మ్యూజిక్ డైరెక్టర్. చాలా అద్భుతమైనటువంటి మ్యూజిక్ ఇచ్చారు. బ్యాగ్రౌండ్ స్కోరు చాలా పవర్ ఫుల్‌గా ఉంటుంది. సౌందర్ రాజన్ చాలా అద్భుతమైనటువంటి విజువల్స్ ఇచ్చారు.

**ఈ సినిమాలో చాలామంది యాక్టర్స్ ఉన్నారు కదా.. మీకు ఎవరి పర్ఫార్మెన్స్ బాగా నచ్చింది?** ఈ కథలో ప్రతి పాత్రకి ఇంపార్టెన్స్ ఉంటుంది. తమన్నా ఎక్స్రా ర్డినరీ పెర్ఫార్మర్. వశిష్ట క్యారెక్టర్ కూడా చాలా బాగుంటుంది. ఆ రెండు క్యారెక్టర్స్ మధ్య టగ్ ఆఫ్ వార్ లా ఉంటుంది. అలాగే మురళీ శర్మ, శ్రీకాంత్ అయ్యంగార్ హెబ్బా.. ఈ పాత్రలన్నీ కూడా చాలా బాగుంటాయి. ప్రేక్షకులు పాత్రలతో లీనం అయిపోతారు.

**గ్రాఫిక్స్ ఎలా ఉండబోతున్నాయి?** ఇందులో గ్రాఫిక్స్‌కి చాలా ఇంపార్టెన్స్ ఉంది. పంచభూతాల కాన్సెప్ట్‌ని గ్రాఫిక్స్‌లో చూపించడం జరిగింది. ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారు. ప్రేక్షకులకు మంచి సినిమా ఇవ్వాలి ఒక మంచి సక్సెస్‌ని అందుకోవాలని పాషన్‌తో చేసాం.

# ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు'

ఈ సంవత్సరం విడుదల కానున్న భారీ భారతీయ చిత్రాలలో హరి హర వీరమల్లు ఒకటి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. సినీ అభిమానులంతా ఈ చిత్రం కోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. చిత్ర నిర్మాణం తుదిదశకు చేరుకుంది. ప్రస్తుతం రీరికార్డింగ్, డబ్బింగ్ మరియు వీఎఫ్ఎక్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రతి ఫ్రేమ్‌ను జాగ్రత్తగా రూపొందిస్తున్నారు, ప్రతి సౌండ్‌ను చక్కగా ట్యూన్ చేస్తున్నారు మరియు విజువల్ ఎఫెక్ట్స్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. చిత్ర బృందం ఎక్కడా రాజీ పడకుండా, ప్రపంచం మెచ్చే గొప్ప చిత్రంగా మలచడానికి కృషి చేస్తోంది. ఈ వేసవిలో వెండితెరపై మునుపెన్నడూ చూడని అద్భుతమైన అనుభూతిని ప్రేక్షకులకు అందించడానికి చిత్ర బృందం సిద్ధమవుతోంది. దర్శకుడు ఎ.ఎం. జ్యోతి కృష్ణ గత ఏడు నెలలుగా అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు. ఎడిటింగ్ మరియు విఎఫ్ఎక్స్ మొదలుకొని మిగిలిన షూటింగ్‌ను పూర్తి చేయడం వరకు ప్రతి విభాగాన్ని పర్యవేక్షిస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని అనుకున్న సమయానికి ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేలా చేయడంలో జ్యోతి కృష్ణ పాత్ర కీలకం. చారిత్రాత్మక యోధుడు వీరమల్లు పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. అగ్ని లాంటి ఆవేశం, న్యాయం చేయాలనే ఆలోచన ఉన్న యోధుడిగా.. మునుపెన్నడూ చూడని సరికొత్త అవతార్‌లో పవర్ స్టార్ కనిపించనున్నారు. మొఘల్ రాజుల నుండి కోహినూర్ వజ్రాన్ని దొంగిలించడంతో పాటు, ప్రేక్షకుల మనసు దోచుకోవడానికి ఆయన సిద్ధమవుతున్నారు. ఇది కేవలం కథ కాదు.. ఇది ఒక విప్లవం. న్యాయంకోసం యుద్ధం చేయనున్న వీరమల్లు, మే 9వ తేదీన థియేటర్లలో అడుగు పెట్టనున్నారు. హరి హర వీరమల్లు చిత్రం మే 9న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. ప్రేక్షకుల్లో నెలకొన్న భారీ అంచనాల నేపథ్యంలో ఈ చిత్రం సంచలన వసూళ్లు రాబడుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, ఎ.ఎం. జ్యోతి కృష్ణ దర్శకులు. కరోనా మహమ్మారి, పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణం కారణంగా చిత్రీకరణ ఆలస్యమైనప్పటికీ, చిత్ర దర్శకత్వ బాధ్యతలు తీసుకున్న ఎ.ఎం.జ్యోతి కృష్ణ, ఎక్కడా రాజీ పడకుండా వేగంగా హరి హర వీరమల్లు సినిమాని పూర్తి చేస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. కొల్లగొట్టినాదిరో గీతాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.



# ఓటిటిలోకి 'తల్లి మనసు'

మాతృ ప్రేమకు ఏదీ సాటి రాదు. ఆమె మన సంతా బిడ్డల చుట్టూనే పరిభ్రమిస్తూ ఉంటుంది. అలాంటి ఓ తల్లి తపన, భావోద్వేగాలను ఆవిష్కరిస్తూ రూపొందించిన "తల్లి మనసు" చిత్రం ఇటీవల థియేటర్లలో విడుదలైన సంగతి తెలిసిందే. రచిత మహాలక్ష్మి ్మ, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులుగా ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై సీనియర్ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ తొలిసారి నిర్మాతగా మారి, నిర్మించిన చిత్రమిది. పూర్వాశ్రమంలో దర్శకత్వ శాఖలో పనిచేసి, అనుభవం గడించిన వి.శ్రీనివాస్ (సిప్పీ) దర్శకుడిగా పరిచయమయ్యారు. కాగా థియేటర్ ప్రేక్షకుల చేత ప్రశంసలు అందుకున్న ఈ చిత్రం ఇప్పుడు అమెజాన్ ప్రైమ్ ఓటీటీలో ఈ నెల 14న విడుదల కానుంది. ఈ విషయాన్ని చిత్ర నిర్మాత ముత్యాల అనంత కిషోర్ తెలియజేస్తూ, అమెజాన్ ప్రైమ్ ఓటీటీలో ఈ చిత్రం మరింత ఎక్కువ మంది కుటుంబ ప్రేక్షకులకు ఈ చిత్రం చేరువయ్యి, మంచి ఆదరణ చూరగొంటుందన్న నమ్మకం ఉందని అన్నారు. చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ, చాలాకాలం తర్వాత ఓ మంచి చిత్రాన్ని చూశామని ప్రేక్షకులు చెప్పడం తమ యూనిట్‌కు ఎంతో ఆనందాన్ని కలిగించిందని, ఇప్పుడు ఓటీటీ ప్లాట్ ఫారం ద్వారా మిగతా ప్రేక్షకులకు దగ్గరై, తాము ఏదైతే చిత్రం గురించి ఆశించామో ఆ లక్ష్యం నెరవేరుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.



# డైమండ్ లాంటి గ్లామర్ డోస్ నేహా శెట్టి

తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నేహాశెట్టి తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది. డ్రీమ్‌లా కనిపించే ఓ వైట్ లెహంగా లుక్‌లో నెహా చేసిన అటిట్యూడ్ పోస్.. ఫ్యాషన్ వలయంలో ఉన్నవారిని ఆకట్టుకుంది. ఈ లుక్‌లో ఆమె ఐ వాక్‌డ్ అవుట్ ఆఫ్ ఎ డ్రీమ్ బట్ మేక్ ఇట్ ఫ్యాషన్ అని క్యాప్షన్ పెట్టింది. వైట్ లెహంగాలో నెహా షెట్టీ రాయలుక్‌లో బ్యూటీఫుల్ అనే కామెంట్స్ వస్తున్నాయి. ఈ లుక్‌లో ఆమె ఫోటోలపై నెటిజన్ల నుంచి భారీస్పందన వచ్చింది. స్పెషల్‌గా ఆమె క్యారిజ్మా, మేకప్, జ్యుయెలరీ అన్ని బ్యూటిఫుల్‌గా బ్యాలెన్స్ అయ్యాయి. ప్రత్యేకించి ఆమె ఇచ్చిన ఐ ఎక్స్‌ప్రెషన్స్ ఈ ఫోటోలకు ఎనలేని గ్రేస్ తెచ్చాయి. నెహా షెట్టీ కెరీర్ విషయానికి వస్తే.. ఆమె మొదటిగా కన్నడ సినిమాల ద్వారా సినీ ప్రపంచంలోకి అడుగు పెట్టింది. తరువాత తెలుగు ఇండస్ట్రీలో డీజే టిల్లు వంటి సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె గ్లామర్‌తో పాటు ప్రొఫెషనల్ పెర్ఫార్మెన్స్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. రూల్స్ రంజన్, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి వంటి సినిమా ల్లోనూ నెహా నటనకు మంచి మార్కులు వచ్చాయి. ఇక నెహా ఫోటోషూట్ల గురించి ప్రత్యేకంగా మాట్లాడుకోవాల్సిందే.



# 'కృష్ణ లీల' టైటిల్ లాంచ్

యంగ్ ట్యాలెంటెడ్ దేవన్ హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో ఓ సూపర్ నేచురల్ లవ్ స్టోరీ రూపొందుతోంది. ధన్య బాలకృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తోంది. బేబీ వైష్ణవి సమర్పణలో మహాసేన్ విజువల్స్ బ్యానర్‌పై జ్యోత్స్న జి చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కథ మాటలు అనిల్ కిరణ్ కుమార్ జి అందించారు. ఈ సినిమాకి కృష్ణ లీల అనే బ్యాటీఫుల్ టైటిల్ ఖరారు చేశారు. తిరిగొచ్చిన కాలం అనేది ట్యాగ్ లైన్. ఈ సినిమా టైటిల్, మోషన్ పోస్టర్ లాంచ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథులుగా హీరో నిఖిల్, బ్రహ్మశ్రీ ఎల్ వీ గంగాధర్ శాస్త్రి, డిఓపి చోటా కె నాయుడు హాజరయ్యారు. టైటిల్ లాంచ్ ప్రెస్‌మీట్‌లో హీరో నిఖిల్ మాట్లాడుతూ, దేవన్ చాలా పాషన్ ఉన్న యాక్టర్ డైరెక్టర్. హ్యాపీడేస్‌కి ముందు నేను కూడా ఒక మంచి అవకాశం కోసం పతన పడేవాడిని, దేవుడి దయవల్ల నాకు హ్యాపీ డేస్ దొరికింది. అదే దేవుడి దయవల్ల తనకి కృష్ణ లీలతో పెద్ద హిట్ రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మోషన్ పోస్టరు నాకు చాలా నచ్చింది. ఇందులో దేవ్ డిఫరెంట్ సేడ్స్ నాకు చాలా నచ్చాయి. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. అందరూ ఈ టీంని సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. బ్రహ్మశ్రీ ఎల్వీ గంగాధర్ శాస్త్రి మాట్లాడుతూ, జై శ్రీకృష్ణ, దేవన్ చాలా పాజిటివ్ పర్సన్. తనని చూడగానే చాలా పాజిటివ్ వైబ్ వచ్చింది. నిరంతరం ప్రయత్నంలో ఉన్న వాడే ఎప్పటికైనా ఘనవిజయం సాధిస్తాడు. దేవన్ కూడా అలాంటి ఘన విజయం ఈ సినిమాతో సాధిస్తాడనే నమ్మకం ఉంది. ఈ సినిమా రచయిత అనిల్ చాలా సంస్కారవంతులు. కృష్ణ లీల చాలా అద్భుతమైన టైటిల్ అన్నారు. డిఓపి చోటా కె నాయుడు మాట్లాడుతూ, ఈ సినిమా కథనాకు చాలా నచ్చింది. నిర్మాతలు చాలా పాషన్‌తో ఈ కథని చేస్తున్నారు. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. నిఖిల్ ఈవెంట్‌కి రావడం చాలా ఆనందంగా ఉంది. తన లాంటి యంగ్ స్టార్ ఇలాంటి అప్ కమింగ్ యంగ్ స్టార్స్‌ని సపోర్ట్ చేయడం చాలా మంది పరిణామం అన్నారు. హీరో, డైరెక్టర్ దేవన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ముందుగా నన్ను కన్న మా అమ్మా నాన్నలకి కృతజ్ఞతలు. నాకు సినిమా జీవితాన్ని ఇచ్చిన మా నిర్మాతలకు ధన్యవాదాలు. వారికి లైఫ్ లాంగ్ రుణపడి ఉంటాను. ఆయనతోకలవడానికి చాలా ప్రయత్నాలు చేశారు. ఫైనల్‌గా ఆయనని కలిసి ఈసినిమా కథ చెప్పాను అన్నారు.





# ఐపిఎల్‌లో 200 ప్లస్ ఛేజింగ్




## మ్యాచ్‌లలో నయా ట్రెండ్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 18వ సీజన్‌లో ఒక కొత్త ట్రెండ్ కనిపిస్తోంది. ఈ ట్రెండే జట్ల విజయాలకు కారణమవుతోంది. లీగ్‌లో ఆడుతున్న 10 జట్లు కొత్త ఫార్ములానే అనుసరిస్తున్నాయి. ఈ ట్రెండ్ 200 కంటే ఎక్కువ పరుగులు చేసి దాన్ని డిఫెండ్ చేసుకోవడం లేదా ఛేజ్ చేయడంతో ముడిపడి ఉంది. ఈ ఐపిఎల్-2025లో ఇప్పటి వరకూ జరిగిన 23 మ్యాచ్‌లను చూస్తే వీటిలో 10 మ్యాచ్‌ల ఫలితాలు ఇదే ఫార్ములాపై ఆధారపడి ఉన్నాయి. ఇప్పటివరకు 10మ్యాచ్‌లలో జట్లు మొదట బ్యాటింగ్ చేస్తూ 200 కంటే ఎక్కువ పరుగులు చేశాయి. వాటిలో 9 సార్లు ఆ టోటల్‌ను డిఫెండ్ చేసుకున్నాయి. అంటే, 200 ప్లస్ పరుగులు చేసి దాన్ని డిఫెండ్ చేసుకొని గెలవాలనే ట్రెండ్‌ను జట్లు ఫాలో అవుతున్నాయి. అయితే 10 మ్యాచ్‌లలో ఒకసారి మాత్రం ఈ ట్రెండ్‌ను బ్రేక్ చేసిన జట్టు విజయం సాధించింది. అంటే 200 ప్లస్ టార్గెట్‌ను ఛేజ్ చేసింది. ఈ సీజనులో తొలి మ్యాచ్ మార్చి 23న సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మధ్య జరిగింది. హైదరాబాద్ మొదట బ్యాటింగ్ చేస్తూ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 286 పరుగులు చేసింది. ఆ తర్వాత దాన్ని డిఫెండ్ చేసుకొని విజయం సాధించింది. రాజస్థాన్ జట్టు 287 పరుగుల టార్గెట్‌ను ఛేజ్ చేస్తూ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 242 పరుగులు మాత్రమే చేయగలిగింది.

అలాగే 24న లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో 200 ప్లస్ టార్గెట్ ఛేజ్ అయింది. లక్నో మొదట బ్యాటింగ్ చేస్తూ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. బదులుగా ఢిల్లీ 19.3 ఓవర్లలోనే 9 వికెట్ల నష్టానికి 211 పరు గులు చేసింది. 25న 200 ప్లస్ టోటల్ ఉన్న మూడో మ్యాచ్‌కూడా జరిగింది.

గుజరాత్ టైటాన్స్‌తో ఢీకొన్న పంజాబ్ కింగ్స్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది. బదులుగా గుజరాత్ 232 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఇక ఈ నెల 3న 200 ప్లస్ రన్స్ ఉన్న నాలుగో మ్యాచ్ జరిగింది. హైదరాబాద్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో కోల్‌కతా 80 పరుగుల తేడాతో విజయం సాధించింది. నైట్ రైడర్స్ మొదట బ్యాటింగ్ చేస్తూ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 200 పరుగులు చేసింది. బదులుగా దాన్ని డిఫెండ్ చేస్తూ సన్ రైజర్స్ 120 పరుగులకే కట్టడి చేసింది. 4వ తేదీన లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్ మధ్య జరిగిన మ్యాచ్ కూడా 200 ప్లస్ టోటల్ డిఫెండ్ అవ్వడానికి సాక్ష్యంగా నిలిచింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన లక్నో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. బదులుగా ముంబై 191 పరుగులు మాత్రమే చేయగలిగింది. 5న రాజస్థాన్ రాయల్స్ పంజాబ్ కింగ్స్‌పై 205 పరుగులు చేసి దాన్ని డిఫెండ్ చేసుకొని గెలిచింది.

7న రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు కూడా ముంబై ఇండియన్స్‌పై 222 పరుగుల టార్గెట్‌ను డిఫెండ్ చేసింది. 8న లక్నో సూపర్ జెయింట్స్ కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 238 పరుగులు డిఫెండ్ చేసింది. అదే రోజు పంజాబ్ కింగ్స్ చెన్నై సూపర్ కింగ్స్‌పై 219 పరుగులు డిఫెండ్ చేసింది. ఏప్రిల్ 9న గుజరాత్ టైటాన్స్ రాజస్థాన్ రాయల్స్‌పై 218 పరుగుల టార్గెట్‌ను డిఫెండ్ చేస్తూ విజయం సాధించింది.




## బిల్లీ జీన్ కింగ్ కప్‌లో.. మూడో మ్యాచ్‌లోనూ నెగ్గిన రష్మిక

### హాంకాంగ్‌పై 2-1తో గెలుపు

### అంతిక-ప్రార్థన ద్వయం ఓటమి

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక బిల్లీ జీన్ కింగ్ కప్ మహిళల టీమ్ టెన్నిస్ టోర్నీలో హైదరాబాదీ అమ్మాయి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక వరుస విజయాలతో అదరగొడుతోంది. ఆసియా ఓసియానియా గ్రూప్-1లో భాగంగా పుణేలో హాంకాంగ్‌తో జరిగిన మూడో లీగ్ మ్యాచ్‌లో భారత్ జట్టు 2-1తో గెలుపొందింది. ఈ టోర్నీలో భారత్‌కు ఇది రెండో విజయంగా నమోదైంది. హాంకాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ సింగిల్స్‌లో ఒక మార్పు చేసింది. న్యూజిలాండ్, థాయ్‌లాండ్ జట్లతో జరిగిన మ్యాచ్‌లో బరిలోకి దిగిన హైదరాబాద్ ప్లేయర్ యామలపల్లి సహజ స్థానంలో గుజరాత్‌కు చెందిన వైదేహి చౌదరికి అవకాశం ఇచ్చారు. తొలి మ్యాచ్‌లో పోటీపడ్డ వైదేహి 2 గంటల 3 నిముషాల్లో 7-6 (10/8), 6-1తో హో చింగ్ వు పై గెలిచి భారత్‌కు 1-0 ఆధిక్యాన్ని అందించింది.

ఇక రెండో మ్యాచ్‌లో బరిలోకి దిగిన రష్మిక 7-6 (8/6), 2-6, 6-3తో హాంగ్ యి కోడీవోంగ్‌ను ఓడించి భారత్‌కు 2-0తో విజయాన్ని ఖరారు చేసింది. 2 గంటల 27 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రష్మిక ఎనిమిది ఏస్‌లు సంధించి, ఐదు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తొలి సర్వీస్‌ను నాలుగు సార్లు కోల్పోయిన రష్మిక, ప్రత్యర్థి సర్వీస్‌ను మూడుసార్లు బ్రేక్ చేసింది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో, థాయ్‌లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా రష్మిక సింగిల్స్ విభాగంలో వరుస విజయాలను అందుకుంది. ఇక ఫలితం తేలకపోవడంతో నామమాత్రమైన మూడో మ్యాచ్‌లో భారత్‌కు చెందిన అంకిత రైనా-ప్రార్థన తొబారే జోడీ పోరాడినా చివరకు విజయానికి దూరమైంది. 2 గంటల 2 నిముషాల పాటు జరిగిన డబుల్స్ మ్యాచ్‌లో అంకిత-ప్రార్థన ద్వయం 7-6 (7/2), 3-6, 11-13తో సూపర్ టైబ్రేక్‌లో యుడైస్ చోంగ్-హాంగ్‌యికోడీ వోంగ్ జంట చేతిలో ఓటమిపాలైంది.

## ఓపెన్ మాస్టర్స్ సిరీస్ టోర్నీలో.. క్వార్టర్ ఫైనల్లోకి

# ఇండో అమెరికన్ ద్వయం



**న్యూఢిల్లీ:** మోంటెకార్లో ఓపెన్ మాస్టర్స్ సిరీస్-1000 టోర్నమెంట్‌లో క్వార్టర్ ఫైనల్లోకి ఇండోఅమెరికన్ ద్వయం దూసుకెళ్లింది. భారత్ టెన్నిస్ డబుల్స్ ప్లేయర్ రోహన్ బోపన్న, అమెరికా రైజింగ్ స్టార్ బెన్ షెల్టన్ జోడీ ప్రిక్వార్టర్స్ ఫైనల్లో ఇటలీకి చెందిన మూడో సీడ్ సిమోన్ బొలెలీ-ఆండ్రియా వాహాసోరి జోడీకి షాక్ ఇచ్చింది. 96 నిముషాల పాటు జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో బోపన్న-షెల్టన్ జంట 2-6, 7-6 (7/4), 10-7తో సూపర్ టైబ్రేక్‌లో బొలెలీ- వావాసోరి జోడీని బోల్తా కొట్టించింది. మూడు ఏస్‌లు సంధించిన బోపన్న-షెల్టన్ ఐదు డబుల్ ఫాల్ట్‌లు చేశారు. తమ సర్వీస్‌ను మూడు సార్లు కోల్పోయిన ఈ ఇండో అమెరికన్ జంట ప్రత్యర్థి సర్వీస్‌ను ఒకసారి బ్రేక్ చేసింది. క్వార్టర్ ఫైనల్లో ఫ్రాన్స్‌కు చెందిన మాన్యుయెల్ గినార్జ్-మొనాకోకు చెందిన రొమైన్ అర్నియోడో ద్వయంతో బోపన్న-షెల్టన్ జంట తలపడుతుంది. ఈ ఏడాది ఏడో టోర్నీలో ఆడుతున్న బోపన్న డబుల్స్ విభాగంలో ప్రస్తుతం మోంటెకార్లో ఓపెన్‌లో, దోహా ఓపెన్‌లో మాత్రమే క్వార్టర్ ఫైనల్ చేరుకున్నాడు.

## బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో..

# పోరాడి ఓడిన సింధు

**న్యూఢిల్లీ:** ఆసియా ఛాంపియన్‌షిప్-2025లో భారత స్టార్ షట్లర్ పివి సింధుకు నిరాశ ఎదురైంది. తొలి మ్యాచ్‌లో నెగ్గిన సింధుకు హోరా హోరీగా సాగిన రెండో రౌండ్‌లో పరాజయం ఎదురైంది. ఆమె జపాన్‌కు చెందిన యమగుచి చేతిలో 12-21, 21-16, 16-21 తేడాతో ఓడింది. తాజా ఓటమితో సింధు ఆసియా ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. మ్యాచ్ విషయానికి వస్తే జపాన్‌కు చెందిన యమగుచితో సింధు రెండో రౌండ్‌లో ఢీ కొట్టింది. ఈమ్యాచ్‌లో తొలి నుంచి ఆధిపత్యం ప్రదర్శించి యమగుచి సింధుపై మొదటి సెట్‌లో భారీ తేడా 12-21తో నెగ్గింది. ఇక రెండో సెట్‌లో సింధు కమ్ బ్యాక్ ఇచ్చింది. ప్రత్యర్థికి సవాల్ విసురుతూ చురుగ్గా ఆడింది. ఫలితంగా రెండో సెట్‌ను సింధు 21-16తో దక్కించుకుంది. దీంతో ఫలితం కోసం మూడో సెట్ ఆడాల్సి వచ్చింది.

ఈ దూ ఆర్ డై సెట్‌లో సింధు ప్రత్యర్థికి గట్టిగానే బదులిచ్చింది. హోరాహోరీగా సాగిన ఈ సెట్‌లో సింధు ఆఖర్లో పట్టు కోల్పోయింది. చివర్లో యమగుచి 16-24 తేడాతో నెగ్గి మ్యాచ్ సొంతం చేసుకుంది. దీంతో సింధు టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ విధంగానే గత నాలుగు టోర్నమెంట్‌ల్లో సింధు రెండోరౌండ్ దాటకపోవడం గమనార్హం. కాగా సింధు ఓటమితో ఆసియా ఛాంపియన్‌షిప్‌లో భారత్ బ్యాడ్మింటన్ సింగిల్స్ పోరాటం



ముగిసింది. ఇక పురుషుల సింగిల్స్ విభాగంలో కిరణ్ జార్జ్, ప్రియాన్షు రజావత్ కూడా రెండో రౌండ్‌లోనే ఇంటిముఖం పట్టారు. జపాన్ సీడ్ కొడయ్ నరకొను ఎదుర్కొన్న ప్రియాన్షు 14-21, 17-21 వరుస సెట్లలో ఓడిపోయాడు. అదేవిధంగా కుల్వంత్‌తో ఢీ కొట్టిన కిరణ్ 21-19,13-21,16-21 తేడాతోపరాజయం పాలయ్యాడు. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత జోడీ ధ్రువ్ కపిల-తానిషా క్రాస్టో క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించారు. రెండో రౌండ్లో ఈ జోడీ చైనీస్ తైపీకి చెందిన యేహాంగ్-వీ నికోల్ గొంజాలెస్ చాన్‌ను ఢీ కొట్టింది. ఈ రౌండ్‌లో భారత్ జోడీ 12-21 21-16 21-18తో నెగ్గి క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది.

# చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గా ధోనీ

## ఐపిఎల్ టోర్నీకి రుతురాజ్ గుడ్ బై

**న్యూఢిల్లీ:**న ఐపిఎల్-2025, 18వ సీజనులో చెన్నై సూపర్ కింగ్స్‌కు ఇప్పటి నుండి మిగిలిన మ్యాచ్‌ల్లో ఎంఎస్ ధోని కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ విషయాన్ని చెన్నై యాజమాన్యం అధికారికంగా ప్రకటించింది. ప్రస్తుత కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ గాయం కారణంగా ఐపిఎల్‌కు దూరం కావడంతో సూపర్ కింగ్స్ మేనేజ్‌మెంట్ ఈ నిర్ణయం తీసుకుంది. రుతురాజ్ మోచేతికి గాయం కావడంతో ఐపిఎల్ నుంచి పూర్తిగా తప్పుకున్నాడు. కాగా, ఈ సీజన్‌లో




చెన్నై సూపర్ కింగ్స్ ప్రదర్శన పేలవంగా ఉన్న విషయం తెలిసిందే. తొలి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై గెలిచిన చెన్నై ఆ తర్వాత వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో ఓటమి పాలైంది. మరి ఇప్పుడు ధోని కెప్టెన్సీ తీసుకున్న తర్వాత అయినా చెన్నై సూపర్ కింగ్స్ జాతకం మారుతుందో లేదో చూడాలి. అయితే ఉన్నపళంగా రుతురాజ్ గాయపడటం కూడా అనుమానాలకు తావిస్తోంది. గతంలో ఇలాగే రవీంద్ర జడేజాకు కెప్టెన్సీ ఇచ్చి చెన్నై వరుసగా ఓడిపోతున్న క్రమంలో అతన్ని తప్పించి మళ్లీ ధోనికే కెప్టెన్సీని ఫ్రాంఛైజీ యాజమాన్యం కట్టబెట్టింది. ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితి ఉండటంతో సేమ్ సీన్ రిపీట్ అయిందా? నిజంగానే రుతురాజ్ గాయపడ్డాడా? లేదా అతన్ని బలవంతంగా తప్పించారా? అనే డౌట్స్ క్రికెట్ అభిమానుల నుంచి వ్యక్తం అవుతున్నాయి.


# ఈక్విటీల్లోకి ఎంఎఫ్ పెట్టుబడులు డౌన్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి ప్రపంచ ఈక్విటీ మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటున్నాయి. ఈ ప్రభావం మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులపైనా పడింది. వరుసగా మూడో నెలలో కూడా ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లోకి పెట్టుబడులు తగ్గుముఖం పట్టాయి. మార్చి నెలలో ఈ మొత్తం 14 శాతం క్షీణించి రూ.25,082 కోట్లుగా నమోద య్యాయి. మ్యూచువల్ ఫండ్స్ అసోసియేషన్.. యాంఫీ సంబంధిత గణాంకాలను విడుదల చేసింది. ఈ ఏడాది జనవరిలో నెలలో ఈక్విటీ ఆధారిత మ్యూచువల్ ఫండ్స్‌లోకి రూ.39,688 కోట్లు పెట్టుబడులు రాగా.. ఫిబ్రవరిలో ఆ మొత్తం రూ.29,303 కోట్లుగా నమోదైంది. మార్చి నెలలో మరింత క్షీణించి రూ.25,082 కోట్లకు చేరింది. డిసెంబర్‌లో ఈ మొత్తం రూ.41,156 కోట్లుగా ఉండడం విశేషం. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ కేటగిరీలోనే ఫ్లెక్సీక్యాప్ ఫండ్స్‌లోకి మార్చి నెలలో అత్యధికంగా రూ.5,165 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. సెక్టోరల్/ థీమాటిక్ ఫండ్స్‌లోకి ఫిబ్రవరిలో రూ.5,711 కోట్లు పెట్టుబడులు రాగా, మార్చిలో కేవలం రూ.735కోట్లు మాత్రమే వచ్చాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ మ్యూచువల్ ఫండ్స్‌లోకి మాత్రం పెట్టుబడులు స్థిరంగా కొనసాగుతున్నాయి. మిడ్‌క్యాప్స్‌లోకి రూ.3,439 కోట్లు, స్మాల్‌క్యాప్స్‌లోకి రూ.4,092 కోట్లు చొప్పున పెట్టు బడులు వచ్చాయి. అంతకుముందు నెలలో మిడ్‌క్యాప్స్‌లోకి రూ.3,406 కోట్లు, స్మాల్‌క్యాప్స్ లోకి రూ.3,722 కోట్లతో పోలిస్తే ఈ మొత్తం పెరగడం విశేషం. లార్జ్ క్యాప్ ఫండ్స్‌లోకి పెట్టుబడులు ఫిబ్రవరిలో రూ.2,866 కోట్లతో పోలిస్తే రూ.2,479 కోట్లకు తగ్గాయి. గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో ఫిబ్రవరి నెలలో రూ.1,980 కోట్లు రాగా, మార్చి నెలలో రూ.77 కోట్లు తరలిపోయాయి. డెట్ మ్యూచువల్ ఫండ్స్ కేటగిరీ విషయానికొస్తే, మార్చి నెలలో ఏకంగా రూ.2.02 లక్షల కోట్ల పెట్టుబడులు వెనక్కి మళ్లాయి. ఫిబ్రవరిలో రూ.6,525 కోట్లు ఇన్‌ఫ్లోలు నమోదయ్యాయి. మొత్తంగా చూసినప్పుడు ఫిబ్రవరిలో మ్యూచువల్ ఫండ్స్ ఇండస్ట్రీ ఫిబ్రవరిలో రూ.40వేల కోట్ల ఇన్‌ఫ్లోను చూడగా, మార్చి నెలలో నికరంగా రూ.1.64 లక్షల కోట్ల పెట్టుబడులు తరలిపోయాయి. పెద్ద మొత్తంలో పెట్టుబడులు తరలిపోయినప్పటికీ, మ్యూచువల్ ఫండ్స్ ఇండస్ట్రీ నిర్వహణలో ఉన్న ఆస్తుల విలువ (ఎయుఎం) అంతకుముందు నెలతో పోలిస్తే మార్చి నెలలో రూ.64.53 లక్షల కోట్ల నుంచి రూ.65.7లక్షల కోట్లకు పెరగడం గమనార్హం.




# సూచీలు రయ్..రయ్..

**ముంబై, ఏప్రిల్ 11:** ప్రపంచ దేశాలపై విధించిన టారిఫ్‌లకు 90రోజుల పాటు బ్రేక్ వేస్తున్నట్లు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో మన మార్కెట్లు శుక్రవారం దూసుకెళ్లాయి. అమెరికా, చైనా మధ్య ఓవైపు సుంకాల పోరు కొనసాగుతున్నా మన మార్కెట్లు మాత్రం భారీ లాభాల్లో ముగియడం గమనార్హం. అన్ని రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో ప్రధాన సూచీలు బలంగా పుంజుకొన్నాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 1300 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ మళ్లీ 22,800 స్థాయిని దాటింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.7.72 లక్షల కోట్లు పెరిగి రూ.401.54 లక్షల కోట్లకు చేరింది. ఆసియా, జపాన్ మార్కెట్లు నష్టాలు చవిచూడగా.. షాంఘై, హాంకాంగ్ మార్కెట్లు లాభాల్లో ముగియడం గమనార్హం. ట్రంప్ విరామ ప్రకటనతో మరుసటి రోజే మన సూచీలు దూసుకెళ్లాల్సి ఉన్నా, మహావీర్ జయంతి కారణంగా మార్కెట్లు పనిచేయలేదు. దీంతో శుక్రవారం అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ సూచీలు లాభాల్లో ప్రారంభం అయ్యాయి. ఇంట్రాడేలో 75,467.33 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1310.11 పాయింట్ల లాభంతో 75,157.26 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 429.40 పాయింట్ల లాభంతో 22,828.55 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.86.05గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టీసీఎస్, ఏషియన్ పెయింట్స్ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. టాటా స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఎన్టీపీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, రిలయన్స్ షేర్లు రాణించాయి. ఫార్మా, మెటల్ స్టాక్స్ ప్రధానంగా రాణించాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్‌బ్యారెల్ 63.65 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం దూసుకెళుతోంది. ఔన్సు 3248 డాలర్ల వద్ద కొనసాగుతోంది. భారత్ సహా 75 దేశాలపై విధించిన టారిఫ్‌లను ట్రంప్ 90 రోజుల పాటు నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటించడం మన మార్కెట్లకు ఊరటనిచ్చింది. వాణిజ్య యుద్ధ భయాల నేపథ్యంలో ఈ ప్రకటన మార్కెట్లకు కొత్త ఉత్సాహాన్నిచ్చింది.



# పసిడి ధరలు పైపైకి

**ముంబై, ఏప్రిల్ 11:** దేశంలో బంగారం ధరలు భారీగా పెరిగిపోతున్నాయి. గురువారం గరిష్ఠంగా రూ.2940 పెరిగిన గోల్డ్ ధర, శుక్రవారం రూ.2020 పెరిగి ఒక్కసారిగా షాకిచ్చింది. దీంతో దేశంలోని ప్రధాన నగరాల్లో కూడా పసిడి ధరలలో మార్పులు జరిగాయి. హైదరాబాద్, విజయవాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.87,450 వద్ద, 24 క్యారెట్ల బంగారం ధర రూ.95,400 వద్ద నిలిచాయి. చెన్నైలో కూడా బంగారం ధరలు వరుసగా రూ.1850, రూ.2020 పెరిగింది. దీంతో ఇక్కడ 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రేటు రూ.87,450 వద్ద, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.95,400 వద్ద ఉంది. దేశ రాజధాని నగరంలో పసిడి ధరలు 10 గ్రాముల 22 క్యారెట్లకు రూ.87,600, 10 గ్రాముల 24 క్యారెట్లకు రూ.95,550 వద్ద ఉన్నాయి. అదేవిధంగా వెండి ధరలు కూడా కొంత పెరుగుదలవైపు అడుగులు వేశాయి. శుక్రవారం కేజీ సిల్వర్ రేటు రూ.1,08,000కు చేరింది. హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో వెండి ధరలు ఒకే విధంగా ఉన్నప్పటికీ, ఢిల్లీలో మాత్రం కేజీ వెండి ధర రూ.97,100 వద్ద ఉంది.



# వాణిజ్యం

## 'నేను సైతం రెండు సార్లు ఫైన్ కట్టా': నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** భారతదేశంలో ట్రాఫిక్ రూల్స్ కఠినంగా మారుతున్నాయి. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన ఎవరికైనా జరిమానా తప్పదు అని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. నేను కూడా ముంబైలో రెండు సార్లు ఫైన్ కట్టానని రైజింగ్ భారత్ సమ్మిట్ 2025 కార్యక్రమంలో వెల్లడించారు. ఇప్పుడు హైవేల మీద అత్యాధునిక కెమెరాలు, సెన్సార్లు ఉన్నాయి. ఎవరూ తప్పించుకోలేరు. మిమ్మల్ని ఎవరూ రక్షించలేరు. కెమరా ఫోటో తీస్తుంది. జరిమానా తప్పకుండా కట్టాల్సిందే. కఠినమైన ట్రాఫిక్ చలాన్లపై అడిగిన ప్రశ్నకు సమాధానంగా జరిమానాలు ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ప్రవేశపెట్టలేదు. చట్టానికి కట్టుబడి ఉండటానికి తీసుకొచ్చాము. జరిమానాలు పెరిగాయని ప్రజలు అంటున్నారు. అలాంటప్పుడు నిబంధనలను ఉల్లంఘించకుండా ఉండే సరిపోతుందని గడ్కరీ అన్నారు. ప్రభుత్వం 2019లో మోటారు వాహన చట్టాన్ని సవరించింది. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించడం, రవాణా నియమాల ఉల్లంఘనలు పెరగడం వల్ల రోడ్డు ప్రమాదాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కాబట్టి ట్రాఫిక్ ఉల్లంఘనలు తగ్గించడానికి ప్రధాన మార్గం అధిక జరిమానాలు విధించడమే. 2019లో రోడ్డు ప్రమాదం వల్ల మరణించినవారి సంఖ్య సుమారు 1.59 లక్షలు, ఈ సంఖ్య 2022 నాటికి 1.68 లక్షలకు చేరింది. కాబట్టి నియమాలను మరింత కఠినతరం చేయకపోతే, మరణాల సంఖ్య నానాటికి గణనీయంగా పెరిగిపోతుందని గడ్కరీ తెలిపారు. గత సంవత్సరం ట్రాఫిక్ ఉల్లంఘనలను పర్యవేక్షించడానికి, జరిమానాలు విధించడానికి కృత్రిమ మేధస్సుతో పాటు, ఇతర సాంకేతిక టెక్నాలజీని ఉపయోగించాలని గడ్కరీ పేర్కొన్నారు. ఇవన్నీ ఎప్పటికప్పుడు రూల్స్ అతిక్రమించిన వారిని గుర్తించ డంలో సహాయపడతాయి. తద్వారా దేశంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.



# గూగుల్‌లో మళ్లీ లేఆఫ్‌లు..

**వాషింగ్టన్, ఏప్రిల్ 11:** టెక్ దిగ్గజం గూగుల్ మరోమారు లేఆఫ్‌ల ప్రక్రియ చేపట్టింది. తమ ప్లాట్‌ఫామ్, డివైజ్ యూనిట్లలో పనిచేసే వందల మంది ఉద్యోగులను తొలగించింది. ఆండ్రాయిడ్ సాఫ్ట్‌వేర్, పిక్సెల్ ఫోన్లు, క్రోమ్ బ్రౌజర్లలో పనిచేసే ఉద్యోగులపై ఈ వేటు పడినట్లు తెలుస్తోంది. అయితే కచ్చితంగా ఎంతమందిని తొలగించాలన్న విషయంపై మాత్రం స్పష్టత లేదు. కాగా కంపెనీ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో భాగంగా గత రెండేళ్లలో గూగుల్ అనేక మందిని విధుల నుంచి తప్పించింది. గతేడాది డిసెంబరులో మేనేజర్, డైరెక్టర్లు, వైస్ ప్రెసిడెంట్ హోదాల్లో పనిచేస్తున్న వారిలో 10 శాతం మందికి లేఆఫ్‌లు ప్రకటించింది. ఇక ఈ యేడాది ఫిబ్రవరిలో హెచ్‌ఆర్ విభాగం, క్లౌడ్ ఆర్గనైజేషన్‌లో కొంతమందిని తొలగించింది. ఖర్చు తగ్గింపులో భాగంగా కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. గూగుల్‌లో 20శాతం మంది మరింత సమర్థంగా పనిచేయాలని గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ 2022లో వెల్లడించారు. ఆ మరుసటి యేడాదే 12వేల మంది ఉద్యోగులను గూగుల్ తొలగించింది. ఓపెన్ ఎఐ వంటి సంస్థలు సెర్చింజిన్‌ను తీసుకొనునతండడంతో గూగుల్‌కు గట్టిపోటీ తప్పదని విశ్లేషకులు భావిస్తున్న వేళ ఈ తొలగింపులు చేపట్టడం విశేషం. ఇక అమెరికాలో విదేశీ నిపుణులపై ట్రంప్ కఠిన నిబంధనలు అమలు చేస్తున్న సమయంలో ఈ లేఆఫ్ వార్తలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.




# టెస్లా నుంచి కొత్త 'సైబర్‌ట్రక్'

**వాషింగ్టన్, ఏప్రిల్ 11:** ప్రముఖ అమెరికా ఎలక్ట్రిక్ కార్ల దిగ్గజం టెస్లా యుఎస్‌లో కొత్త సైబర్‌ట్రక్ వెర్షన్‌ను విడుదల చేసింది. దీని ప్రారంభ ధరను 69,990 అమెరికన్ డాలర్లుగా నిర్ణయించింది. ఇది ప్రస్తుతం అందుబాటులో ఉన్న మూడు సైబర్‌ట్రక్ మోడళ్లలో చౌకైనదిగా కంపెనీ పేర్కొంది. కొత్త సైబర్ ట్రక్ వేరియంట్‌కు సంబంధించిన రేంజ్, టోవింగ్ సామర్థ్యం, యాక్సిలరేషన్ వంటి స్పెసిఫికేషన్లపై వివరాలు వెల్లడించలేదు. అమెరికాలో 69,990 డాలర్ల ధరతో ఎంట్రీ లెవల్ సైబర్‌ట్రక్ యుఎస్ మార్కెట్లో ఆదరణ పొందుతున్న ఫోర్డ్ ఎఫ్-150 లైటనింగ్, రివియన్ ఆర్1 టి వంటి ఇతర ఎలక్ట్రిక్ మోడళ్లతో పోటీ పడుతుందని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. స్టెయిన్‌లెస్ స్టీల్ ఎక్సోస్కెలెటన్, ఆర్మర్డ్ గ్లాస్, అధునాతన డ్రైవర్ అసిస్టెన్స్ సామర్థ్యాలు సైబర్ ట్రక్‌లో ఉన్నాయని కంపెనీ తెలిపింది. 'ఇవి' విభాగంలో టెస్లా ఆధిపత్యాన్ని కొనసాగించడానికి కంపెనీ కొంత కాలంగా ఒత్తిడిని ఎదుర్కొంటోంది. దీనికి తోడు ఆర్థిక అనిశిచతి, ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ హెచ్చుతగ్గులుండడం వాహన తయారీదారులు ధరలకు సంబంధించి పునరాలోచనలో పడేలా చేశాయి. ఈ నేపథ్యంలో టెస్లా తీసుకున్న నిర్ణయం వినియోగదారులు మరింత సరసమైన ధరలకు కార్లను కొనుగోలు చేసేలా ప్రోత్సహిస్తుందని కొందరు అభిప్రాయపడుతున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.